ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, ఫిబ్రవరి **12, 2009**

ఏడవ సమావేశము, సంపుటము **II** నంబరు **1**

సర్వధారినామ సంవత్సర మాఘ బ. **3 .**

**THURSDAY, THE 12th FEBRUARY, 2009**

**SEVENTH SESSION, VOLUME II, NO.1**

**23 MAGH, 1930 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**గురువారం, ఫిబ్రవరి 12, 2009**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః

విషయం : వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

4. కమిటీ నివేదికల సమర్పణ ః

విషయం : i) అంచనాల సమితి నివేదికలు.

ii) ప్రభుత్వ లెక్కల సమితి నవేదిక .

5. ప్రకటన ః

విషయం : సభా సమక్షంలో ఉంచిన 22 నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మొదలుగు వాటి గురించి.

6. లఘు చర్చ ః

విషయం : సత్యం, మేటాస్, వాటి సంబంధిత సంస్థలలో అక్రమాల గురించి.

7. ప్రకటన ః

విషయం ః ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు గురించి ముఖ్యమంత్రి ప్రకటన.

8. ప్రభుత్వ బిల్లులు ః

విషయం ః (i ) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినిమయ (ఓట్ ఆన్ అకౌంట్) బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

(ii) 2009, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినిమయ (నెం.2) బిల్లు
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

(iii) 2009, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

9. సభా కార్యక్రమము ః

విషయం ః రిటైర్ అవుతున్న గౌరవ సభ్యులకు వీడ్కోలు మరియు ఎన్నికైన సభ్యులకు స్వాగతం గురించి.

10. ఏడవ సమావేశపు గణాంక వివరముల పట్టిక ః

విషయం ః 2-2-2009 నుండి 12-02-2009 వరకు.

11. అనుబంధం ః

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఫిబ్రవరి 12 వ తేది, గురు వారము**

ఏడవ సమావేశపు ఏడవ రోజు

**(సభ ఉ. 10.00 గంటలకు ప్రారంభమైంది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానము అనుమతి గురించి</u>

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్టణం): సార్, ఎడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. దానిపై చర్చకు అనుమతించండి.

మిస్టర్ ఛైర్మన్: పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశంపై మీ పార్టీ మెంబర్ నిన్న సభకు రాలేదు. దానిపై ఎలాగు చర్చ వుంది కదా? మీరు అడిగారు, కానీ వారు సభలో లేరు.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, నేను మెసేజ్ వారికి పంపాను. సభకు వారు వచ్చారు. ఇప్పుడే సభ్యుడు మరియు మంత్రి గారు రహస్యంగా మాట్లాడుకున్నారు.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా): సార్, మంత్రి గారు అన్యాయంగా మమ్మల్ని అరెస్టు చేయించారు.

మిస్టర్ ఛైర్మన్: రాజేంద్ర ప్రసాద్ గారు మీరు అన్ని అన్యాయమనే మాట్లాడుతారు. ప్రతిది మీ దృష్టిలో అన్యాయమే.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ముఖ్యమంత్రి గారి కుమారుడైన శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి మీద కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. అందుచేత, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు, కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వారు నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఆస్తులను సంపాదించారనే ఆరోపణలు వున్నాయి. దానిపై చర్చకు అవకాశం ఇవ్వాల్సిందిగా మేము తమరిని కోరుతున్నాం.

MR. CHAIRMAN: The adjournment motion is no where fit in according to the Rules.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ): సార్, మేము కూడా అందులో భాగంగానే ఎడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం.

మిస్టర్ ఛైర్మన్: ఎలాగు నిన్నటి రోజున మీరు గౌరవ ముఖ్యమంత్రి గారి నుండి కాంప్లిమెంట్స్ పొందారు.

శ్రీ బి.మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్): సార్, నేను చేరుపల్లి సీతారాములు గారికి సర్టిఫికేట్ ఇచ్చినందుకే, గౌరవ ముఖ్యమంత్రి గారి వద్ద నుండి ఆ కాంప్లిమెంట్స్ అందుకున్నాడు.

మిస్టర్ ఛైర్మన్: ప్రతి దాని వెనుక నీవే వుంటావు మోహన్ రెడ్డి గారు. నీవు డీఫ్యాక్టోవి.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మాకు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన కాంప్లిమెంట్స్ కంటే, మోహన్ రెడ్డి గారు ఇచ్చే సర్టిఫికేట్ ముఖ్యం.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్: Any how, ఎట్లాగు బడ్జెటుకు సంబంధించి అప్రాప్రియేషన్ బిల్లు సభకు వస్తుంది. అప్పుడు చర్చకు అనుమతించడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: సరే, మంచిది.

<u>నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

మిస్టర్ ఛైర్మన్: పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గారు అసెంబ్లీకి వెళ్లవలసి వున్న కారణాన మొదటగా వారికి సంబంధించిన ప్రశ్న నెంబరు. 57 (2282) ను టేకప్ చేస్తాం.

<u>అనంతపురం జిల్లా ఒ.డి.సి. మండలంలో రోడ్లు వేయుట</u>

ప్రశ్న నెంబరు: 57 (2282)
సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, శ్రీమతి మసాల పద్మజ, శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి:

గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఒడిసి మండలంలోని ఎగువ చెర్లోపల్లి, పాలెంవాండ్లపల్లి, నల్లగుట్లపల్లి, మారెంవాండ్లపల్లి, ఆకుతోటపల్లి, జెర్రికుంటపల్లి ప్రజలు రోడ్డు సదుపాయం లేనందున చాలా అసౌకర్యానికి గురవుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) పై గ్రామాలకు రోడ్లు వేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

ఇ) అయితే, ఈ పనులను ఎప్పటిలోగా చేపట్టడమవుతుంది?

పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి) :

అ) మరియు ఆ) నల్లగుంటపల్లికి రోడ్డును పిఎంజిఎస్‌పై VII దశ క్రింద మంజూరు చేయడమయింది. ఇతర జనావాసాలకు రోడ్డు వేసే ప్రతిపాదనలు ప్రతిపాదిత ప్రపంచ బ్యాంకు సహాయ ప్రాజెక్టు క్రింద పరిశీలనలో వున్నాయి.

ఇ) మంజూరయిన తరువాత ఈ పనులను వెంటనే చేపట్టడమవుతుంది.

మిస్టర్ ఛైర్మన్: పల్లె రఘునాధరెడ్డి గారు, అక్కడ ప్రెస్ వాళ్లు లేరు. మీరు ఎప్పుడు అటువైపే ప్రెస్ వాళ్లు వున్నారా అని గమనిస్తుంటారు. కానివ్వండి మీ సప్లిమెంటరి.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి (అనంతపూర్): అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రి గారిని నేను చెప్పేటటువంటి సమాచారాన్ని నోట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఏమిటంటే, ఎగువ చెర్లోపల్లి, పాలెం వాండ్ల పల్లి, మారెంవాండ్లపల్లి, ఈ మూడు గ్రామలకు రోడ్డు విషయమై ప్రపంచ బ్యాంకు సహాయ ప్రాజెక్టు క్రింద ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. తరువాత జెర్రికుంటపల్లి, నల్లగుట్లపల్లి గ్రామాలకు కోర్ నెట్‌వర్క్‌లో 2001వ సంవత్సరంలో కవర్ కాకపోవడం వల్ల ప్రియారిటి IIలో పెట్టడం జరిగింది. జెర్రికుంటపల్లి, నల్లగుట్లపల్లి మరియు ఆకుతోటపల్లి గ్రామాల ప్రజలైన రైతులు గానీ, విద్యార్థులు గానీ రోజు దాదాపు ఐదారు వేల మంది రెండు మండల హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లాల్సి వస్తుంది. ఈ రెండింటికి సంబంధించి ప్రపంచ బ్యాంకు సహాయం నిమిత్తమై ప్రతిపాదనలు మూడింటికి సంబంధించి వారి వద్ద వున్నాయి. పిఎంజిఎస్‌పై ప్రియారిటిలో మరో రెండు గ్రామాలున్నాయి. ఈ రెండింటికి దయచేసి నిధులను మంజూరు చేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఇంకొకటి డి.చెక్కవారిపల్లి గ్రామం, నల్లచెరువు మండలం, ఇది ప్రియారిటి ఫేజ్ Iలో వుంది. కురుమాల రోడ్డు ఆరు కిలోమీటర్లు వుంది. ఇవి ప్రియారిటి IIలో వున్నది. వీటి ని కూడా దయచేసి మంజూరు చేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. చంగళ్‌రాయుడు (అసెంబ్లీ): అధ్యక్షా, రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామాత్యులు రాష్ట్రానికి పిఎంజిఎస్‌పై పథకం క్రింద ఎక్కువ నిధులు తీసుకువచ్చినందుకు మొట్టమొదటగా నేను మీ ద్వారా వారికి ధ న్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మళ్లీ ఈమధ్యే, దాదాపు మరో తొమ్మిది వందల కోట్ల రూపాయలకు ఎస్టిమేట్స్ తయారు చేయించి, వాటిని రాష్ట్రానికి తెప్పించే ప్రయత్నంలో వారు వున్నారు. అది కూడా త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాం. దానికి కూడా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కొన్ని గ్రామ పంచాయితీ హెడ్‌క్వార్టర్స్‌కు కూడా రోడ్లు లేనటువంటి పరిస్థితి వుంది. ఉదాహరణకు మా జిల్లాకు సంబంధించి, దొండోపల్లి అనే గ్రామ పంచాయితీ హెడ్ క్వార్టర్స్, అలాగే కె.వి.ఆర్.ఆర్.పురం గ్రామ పంచాయితీ హెడ్ క్వార్టర్స్, మహారాజపురం గ్రామ పంచాయితీ హెడ్ క్వార్టర్స్, ఆ కోర్‌నెట్ సెలెక్టు చేయడంలో, ఆనాడు వున్నటువంటి పరిస్థితుల్లో ఈ గ్రామాలన్నీ ఇంక్లూడ్ చేయకపోవడం వల్ల ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చింది. ఇంకొకసారి మళ్లీ వాటిని రివ్యూ చేసి, కనీసం గ్రామ పంచాయితీ హెడ్‌క్వార్టర్స్ వున్న గ్రామాలకైనా సరే, తారు రోడ్లను వేయించే విషయంలో గౌరవ మంత్రిగారు చర్యలు తీసుకోవాల్సిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు, పల్లె రఘునాధరెడ్డి గారు వారి నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని గ్రామాల్లో రోడ్లు వేసే విషయంలో వారి ఆందోళనను వ్యక్తపరిచారు. వారు అడిగిన రోడ్లనన్నింటి విషయమై ప్రభుత్వం ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టాలనే ఉద్దేశంతో వాటి

ప్రతిపాదనలను ప్రపంచ బ్యాంకు కు ఆమోదానికై పంపడం జరిగింది. ఆ ప్రతిపాదనలు ఇప్పటికే అమెరికా రాజధానైన వాషింగ్‌టన్‌కు పంపడం జరిగింది. మరో రెండు, మూడు మాసాల్లో అవి కార్యరూపం దాలుస్తాయి. వెంటనే ఆ కార్యక్రమాలను అమలుచేయడం జరుగుతోందని గౌరవ సభ్యునికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. వారడిగినటువంటి మరో రోడ్డు డి.చెక్కవారిపల్లి గ్రామానికి సంబంధించినది. మంజూరు చేయడం జరుగుతుంది. ఏదోరకంగా ఏ పథకం క్రింద నైనా ఆ గ్రామానికి సంబంధించిన రోడ్డును మంజూరు చేయడం జరుగుతుందని నేను వారికి తెలియజేస్తున్నాను. ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపే దానికి సంబంధించి సాంక్షన్ ఆర్డర్స్ ఇస్తానని నేను మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్, పిఎంజిఎస్‌పై క్రింద మంజూరు చేస్తారా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: మీకు కావల్సింది గ్రామానికి రోడ్డే కదా? తప్పకుండా ఫలాన స్కీమ్ క్రింద అని చెప్పలేను, ఏ స్కీమ్ క్రింద నైనా సరి వారడిగిన ఆ గ్రామానికి రోడ్డు మంజూరు చేయడం జరుగుతుంది. నా వద్ద ఇంకా పూర్తి సమాచారం లేదు. ఈ నెల 18వ తేదిన ఢిల్లీలో పిఎంజిఎస్‌పై పథకానికి సంబంధించి సమావేశం వున్నది. సుమారు 760 కోట్ల రూపాయలకు పంచాయితీరాజ్ రోడ్ల కు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి.

ఉ. 10.10

ఇవి కనుక ఆ లిస్టులో ఉంటే సరే లేకపోయినా కూడా ఏదో ఒక స్కీం క్రింద ఏదో ఒక ఫండు పెట్టి ఈ రోడ్డు వేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. నేను విమర్శించడం కాదు. చెంగళరాయుడు గారు కూడా చెప్పారు. ఒక్కొక్క గవర్నమెంట్‌కు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. మా గవర్నమెంట్ ఈ రోడ్ల సెక్టారుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. గ తంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 9 సంవత్సరాలలో పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ క్రింద 2,495 కోట్ల, 16 లక్షల రూపాయలు వారు ఖర్చు పెడితే, మేము రోడ్లని కూడా పెద్ద ఐటం క్రింద తీసుకున్నాం కాబట్టి ఒక్క పంచాయతీ రాజ్ క్రిందనే ఈ సంవత్సరం ఇప్పటివరకూ, 6,186 కోట్ల 74 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ అసెంబ్లీ కాల వ్యవధిలోనే మరో రూ. 800 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నాము. పనులు సమకూర్చి డబ్బు ఖర్చు పెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. సభ్యులు ఒకసారి పునరాలోచన చేసి, కోర్ నెట్‌వర్క్‌తో చేర్చే ప్రయత్నం చెయ్యాలన్నారు. తప్పకుండా పునరాలోచన చేసి, రెండవ సారికూడా అధికారులను రమ్మని చెప్పి, కోర్ నెట్‌వర్క్‌లో అన్నింటిని చేర్చడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ :- అధ్యక్షా, మేము చేసిన విజ్ఞప్తికి, మంత్రిగారిని మా సమస్యలు పరిష్కరించమని ఆదేశాలు ఇచ్చినందుకు ప్రథమంగా మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మంత్రిగారు సాల్వ్ చేస్తానని హామీ ఇచ్చి, వెనక నుంచి పోలీసులను పంపించి, మా జిల్లాలో ఉన్న సర్పంచులని, నాలుగు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నటువంటి వారిని దౌర్జన్యంగా అరెస్ట్ చేసి తీసుకువెళ్లి గాంధీ ఆసుపత్రిలో పెట్టించారు. సమస్యలు పరిష్కరించమన్నాము కానీ, దీక్షా శిబిరాలు ఎత్తివేయించమనలేదు.

(అంతరాయం)

అక్కడ ఉన్న గ్రామాలలోకి వెళ్లి సర్పంచులని, ఎం.పి.టి.సి.లని అడగమనండి. నిధులు ఒక్క రూపాయి కూడా రావడం లేదు. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధ్యక్షా సర్పంచులు 32 డిమాండ్లు పెట్టారు. కనీసం దానిలో 5, 6, 10 అన్నా పరిష్కరిస్తే ప్రభుత్వానికి పేరు ఉంటుంది. ఇప్పటి ప్రభుత్వం కూడా చివరి దశలోకి వచ్చేసింది. ముఖ్యమంత్రిగారు తొలి సంతకం హామీ ఇచ్చారు. మలి సంతకం దశకు చేరుకున్నారు. ఇప్పటికన్నా అధికారాలు ఇవ్వమని అడుగుతుంటే మంత్రిగారు ఇందిరాపార్కు దగ్గరకు వెళ్ళి సర్పంచులకు చెక్ పవర్ ఇచ్చామని చెప్పారు. మేము 1996వ సంవత్సరంలోనే చెక్ పవర్ తెచ్చుకున్నాము. ఇచ్చిన చెక్ పవరే ఇచ్చామని మంత్రిగారు మళ్ళీ ప్రకటించడం జరిగింది. అలాగే ఈ రోజు ఇందిరా పార్కు దగ్గర ఎం.పి.టి.సి.లతో మీటింగ్ పెట్టించారని తెలిసింది.

(అంతరాయం)

Q. No. 51 (2237)
Q. No. 52 (2213)

MR. CHAIRMAN :- Q. No. 1 is postponed.

Q. No. 2 is also postponed at the request of the member only.

<u>పురపాలక సంఘాలలో కార్మికుల సర్వీసుల క్రమబద్ధీకరణ</u>

ప్రశ్న నెం. 53 (2191)
శ్రీ చేరుపల్లి సీతారాములు;

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ,

(అ) రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో గల కార్మికుల లబ్ధి కోసం కార్మిక చట్టాలను సక్రమంగా అమలుపరచడం లేదన్న విషయం వాస్తవమేనా,

(ఆ) 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వ్యక్తుల సర్వీసులను జి.ఓ.నెం. 202, 112 ననుసరించి క్రమబద్ధీకరించాల్సి వున్న విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయితే, వారి సర్వీసులను క్రమబద్ధీకరించకపోవడానికి గల కారణాలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు.):

(అ) లేదండీ.

(ఆ) అవునండీ.

(ఇ) 22.4.94 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్. నెం. 212, 21.7.97 తేదీ గల జి.ఓ.ఎం. ఎస్. నెం. 112లలోని షరతులను పాటించిన ఎన్ఎంఆర్‌లు / పార్ట్‌టైం కార్మికులందరి సర్వీసులను మునిసిపాలిటీలు, కార్పోరేషన్లలో స్పష్టమైన ఖాళీల లభ్యతను బట్టి క్రమబద్ధీకరించడం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, మంత్రిగారు రెండవ ప్రశ్నకు అవునండి అన్నారు. ఆచరణలో అమలు జరగడంలేదు. 2, 3 అంశాలు తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. జి.ఓ. నెం. 212, 112 ప్రకారం ఒక సంస్థలో 5 సంవత్సరములు పని చేసిన వారిని రెగ్యులర్ చేయాలని ఉన్నది. కానీ ఆ ప్రకారంగా అమలు జరగడం లేదు? అమలుకోసం చర్యలు తీసుకుంటారా అనేది ఒక ప్రశ్న. ఇక రెండవది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకి 2,601 జీ.ఓ. ప్రకారం వేతనాలు ఇస్తామని, మున్సిపల్ శాఖా మంత్రిగారి సమక్షంలో ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందాన్ని ఈ రోజువరకూ అమలుచేయడం లేదు. ఎప్పటిలోగా అమలుచేస్తారని తమరి ద్వారా అడుగుతున్నాను. ఈ కాంట్రాక్ట్ కార్మికులకు 02.05.01 ప్రకారంగా, రూ. 3,900 కనీస వేతనం ఇవ్వాలి. కానీ ఆ విధంగా ఇవ్వడం లేదు. ఉదాహరణకి నల్గొండ జిల్లాలో కాంట్రాక్ట్ వర్కర్స్‌కి రూ. 3,300 ఇస్తున్నారు. అదే సందర్భంలో సూర్యాపేటలో రూ. 2,760 ఇస్తున్నారు. స్టేట్ వైడ్‌గా ఇది అమలు జరగడం లేదు. కారణం ఏమిటి? నల్గొండలో అమలు జరుగుతున్నది. రాష్ట్రంలో ఎక్కడా అమలు జరగడం లేదు. మంత్రిగారు ఈ మధ్య కాలంలో సమ్మె చేశారు, ఈ విషయం మీద చర్చలు జరిగాయి, అమలు చేస్తున్నామంటున్నారు. ఒక మునిసిపాలిటీలో అమలు జరుగుతున్నది. రాష్ట్రంలో అమలు జరుగడం లేదు. దీనికి గల కారణం ఏమిటి? దీనిపైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా అని తమరి ద్వారా అడుగుతున్నాను. అనేక మున్సిపాలిటీలలో మూడు నెలల నుంచి ఆరు నెలల దాకా జీతాలు ఇవ్వడం లేదు. జీతాలు ఇవ్వకపోవడానికి గల కారణాలు ఏమిటి? గౌరవ ముఖ్యమంత్రిగారు, రోశయ్య గారు కూడా చెప్పారు. ప్రతి నెల ఒకటవ తేదీ నాడు జీతాలు అందాలని. కానీ మున్సిపాలిటీలలో చేసే వారికి మూడు నెలల నుంచీ, ఆరు నెలల దాకా జీతాలు ఇవ్వనటువంటి పరిస్థితి ఎందుకు వస్తున్నదని? దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. జీ.ఓ.నెం. 1289 ప్రకారం పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ., ఐడెంటిటీ కార్డు ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. జీ.ఓ.లు వస్తున్నాయి, అమలు జరగడం లేదు. ఒప్పందాలు కుదురుతున్నాయి, అమలు జరగడం లేదు. నేను చెప్పిన 5, 6 అంశాలలో మంత్రిగారి ద్వారా తగిన సమాధానం ఇప్పించడమే కాదు, అమలు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) :- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన మూడవ ప్రశ్నకు సమాధానంలో ఒక వైవిధ్యం ఉన్నదని భావిస్తున్నాను. జీ.ఓ. 112 చెప్పినది ఏమిటంటే, అప్పటి ఆ జీ.ఓ.లో 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. అనగా 1989లో చేరిన వారికి – ఇప్పుడు 2009 సంవత్సరంలో 20 సంవత్సరాలు అయినది. ఇప్పుడు ఏమి చెబుతున్నారంటే, స్పష్టమైన ఖాళీల లభ్యతకు లోబడి అన్నారు, అంటే ఆ జీ.ఓ. పర్పసే డిఫీట్ అవుతుంది. 20 సంవత్సరాలు పనిచేస్తున్నవారు ఈ రోజు స్పష్టమైన ఖాళీ ఉందో, లేదో తేల్చలేకపోవడం అంటే కార్మికుల జీవితాలతో ఆడుకోవడమే అవుతుంది. ఇది బాధ్యతారాహిత్యం అవుతుంది. ఖాళీల లభ్యతతో నిమిత్తం లేకుండా, జీ.ఓ. 112 ని నూరు శాతం ఇంప్లిమెంట్ చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు ఇస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 10.20

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, సీతారాములు గారు అడిగిన మొదటి అనుబంధ ప్రశ్నలో మునిసిపాలిటీలలో అమలు జరగడం లేదని చెప్పారు. ఏ మునిసిపాలిటీలో అమలు జరగడం లేదో చెప్పినట్లైతే, దానిపై మేం తప్పకుండా చర్య తీసుకుంటాము. సానిటేషన్ వర్కర్సుకు రూ. 390 లు చెల్లించడం జరుగుతుంది. సూర్యాపేటలో అమలు జరగడం లేదని అన్నారు. ఆ విషయంలో మేం వెంటనే తప్పకుండా చర్య తీసుకుంటాం. యూనిఫారంగా యిది అన్ని చోట్లా జరగాలి. లభ్యతను బట్టి అంటే వున్నటువంటి వారిలో 5 సంవత్సరాల సర్వీసు దాటిన వారందరినీ కూడా ఎక్కడైతే ఖాళీలున్నాయో అక్కడ వారందరినీ కూడా అబ్జార్వ్ చేస్తున్నాము. పెర్మినెంటుగా చేస్తున్నాము. కాని ఆ విధంగా కొన్ని చోట్ల జరగలేదని సభ్యులు అంటున్నారు. 10 సంవత్సరాలు అయినా జరగలేదని వారంటున్నారు. అది వాస్తవం కాదు. వాటిని గురించి స్పెసిఫిక్‌గా చెప్పినట్లైతే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వాళ్ల యొక్క ఆర్గనైజేషన్ వారు మెమొరాండం యిచ్చారు, చర్చించారు.

శ్రీ కోనేరు రంగా రావు : దాని మీద చర్చించాము. జీవో కూడా ఇష్యూ చేయబోతున్నాము. అవన్నీ కూడా తప్పకుండా అమలు జరుపుతాము. ఆ విధంగా అమలు జరిపేందుకు రెండు మూడు రోజులలో జీవోను కూడా ఇష్యూ చేయబోతున్నాం సీతారాములు గారూ.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, కొన్ని చోట్ల థర్డ్ పార్టీ వారు ఎంగేజ్ చేస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాదులోనే గ్రేటర్ హైదరాబాదు కార్పొరేషన్‌లో ఈ విధంగా థర్డ్ పార్టీ వారి దగ్గర పని చేస్తున్నా వారు సుమారుగా 10 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా వారున్నారు. వీరు మునిసిపల్ కార్పొరేషన్ దగ్గర డ్రా చేసేటువంటి అమౌంటు చాలా ఎక్కువ. కానీ అక్కడున్న ఎంప్లాయీస్‌కు మినిమం రూల్స్ కూడా అప్లై చేయడం లేదు. మినిమం వేజెస్ కూడా యివ్వడం లేదు. అలాగే పి.ఎఫ్. కాంట్రిబ్యూషన్ కూడా ప్రతి వారూ చేయాలి. అది కూడా వారు చేయడం లేదు. మునిసిపల్ కార్పొరేషన్ అలాంటి వారిపై యాక్షన్ తీసుకోవడానికి అవకాశం లేదని చెబుతున్నది. కాని దీనిలో లేబర్ యాక్ట్, రూల్స్ అమలు జరపడం లేదు కాబట్టి, థర్డ్ పార్టీ వారు అయినా సరే, తమ వద్ద 10 సంవత్సరాలుగా పని చేస్తున్నారు కాబట్టి, వ౦స దగ్గర థర్డ్ పార్టీ వర్కర్సుగా పని చేస్తున్న ఏజెన్సీ తాలూకు వర్కర్సుకు కూడా ఈ రూల్స్ అన్నీ అప్లై అయ్యేట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే వారి తాలూకు రైట్స్ అన్నీ కూడా పోయే పరిస్థితి వస్తుంది. తర్వాత, చాలా మంది ఇటీవల ఫేవరిటిజం కింద పోతున్నారు. సంవత్సరం, రెండు సంవత్సరాలు, కంటింజెన్సీ కింద చేస్తున్న వారిని కూడా రెగ్యులరైజ్ చేయడం జరుగుతోంది. అందుచేత, 10 సంవత్సరాల నుంచి ఎక్కడో పని చేస్తున్న థర్డ్ పార్టీ వారిని కూడా ఏదో ఒక పరిస్థితిలో, స్టేజ్‌లో వారిని కార్పొరేషన్ ఎంప్లాయీస్‌గా డిక్లేర్ చేయవలసిన నెసెసిటీ వుంది. దానికి గాను ఒక మార్గాన్ని వెదకవలసిన అవసరం వుంది. లేదంటే వారు ఎక్కడికీ పోయే పరిస్థితి లేదు. తుమ్మితే ఊడిపోయే ముక్కులాగా , నీవు జీతం అడుగుతున్నావు కాబట్టి, రేపటి నుంచి నువ్వు రాకు , నిన్ను ఉద్యోగంలోంచి తీసేస్తున్నాము. నీవు వెళ్లిపోవాలనేటువంటి స్థితి ఏర్పడుతుంది. అలాగే, కార్మిక హాస్పటల్స్ వున్నాయి. వాటి తాలూకు ప్రొవిజన్ కూడా వారికి కల్పించడం లేదు. సో, వీటన్నింటికీ కూడా కార్మికులకు ప్రొవిజన్ కల్పించే విధంగా మంత్రి గారు చర్య తీసుకుంటారా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, జి.హెచ్.ఎమ్.సిలో జీతాలు చెక్స్ ద్వారా యివ్వడం జరుగుతోంది. ఈ థర్డ్ పార్టీ వారు కూడా తప్పకుండా నిబంధనలను అనుసరించి , ప్రావిడెంట్ ఫండ్ కాని, లేక ఇన్స్యూరెన్సు గాని వాళ్లకు జీతాల్లోంచి కట్టవలసిందే. ఆ విధంగా వారు ఈ విధంగా నిబంధన పాటించకపోతే, వారిని డిస్క్వాలిఫై చేస్తాము. ఇలాంటివి ఏమైనా మీ దృష్టికి వచ్చినట్లైతే అని మాకు తెలియజేస్తే, జీవో 212 ద్వారా అర్హులైన అందరికీ తప్పకుండా యివన్నీ అమలు జరగడానికి కావలసిన ఆదేశాలు యిస్తాము. అవి అమలు జరుగుతాయి. స్పెసిఫిక్‌గా అమలు జరగనివి వుంటే వాటిని , వీరభద్ర రావు లాంటి వారు మాకు తెలియజేస్తే మేం తప్పకుండా వెంటనే చర్య తీసుకుంటాము. సభ్యులు సీతారాములు గారు మూడు నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. అటువంటి విషయాలేమీ మా దృష్టికి రాలేదు. మీ యూనియన్సు వున్నాయి. వాళ్లందరూ ఎప్పటికప్పుడు మమ్మల్ని కలుసుకుంటూ వుంటారు. కాబట్టి, నాకు తెలిసి అలాంటిదేదీ లేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విధంగా మూడు నెలలు, ఆరు నెలలు జీతాలు రానటువంటి సంఘటనలు ఎక్కడా లేవు. ఒక వేళ చిన్న చిన్నవి జరిగినట్లుగా మా దృష్టికి వచ్చినట్లైతే తప్పకుండా మేం చర్యలు తీసుకుంటాము. కొన్ని చర్యలు కూడా తీసుకున్నాము. కాని నేను ఈ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత యింతవరకూ ఈ విధంగా 3 నెలలూ, 6 నెలలూ జీతాలు రావడం లేదనేటువంటి సంఘటనలు ఎక్కడా జరగలేదు. భువనగిరిలో సకాలంలో జీతాలు యివ్వడంలేదని సభ్యులు సీతారాములు గారు చెబుతున్నారు. వారు చెప్పిన విషయాన్ని గురించి నేను తప్పకుండా వెరిఫై చేస్తాను. అలా జరిగినట్లుగా వుంటే తప్పకుండా వారికి జీతాలు యిచ్చే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

శ్రీ బి. కమలాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టండీ. మునిసిపాలిటీకి సంబంధించింది కాకుండా అవుట్ సోర్సింగ్ ఎంప్లాయ్‌మెంట్ యివ్వడంలో వేరే వేరే డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి కూడా ఈ ఉద్యోగాలున్నాయి. గవర్నమెంటు వద్ద అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఎక్కువ డబ్బు తీసుకుని , ఉద్యోగులకు తక్కువ జీతాలు యిస్తున్నారు, మరియు వారికి కావలసిన కండిషన్సు కూడా సరిగా చూడని పరిస్థితులున్నాయి. దీని మీద గవర్నమెంటు ఒక పాలసీపరంగా, విధాన పరంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈ ప్రశ్న లాస్ట్ వీక్‌లో వుండెను. కాని , ఆఖరికి వుంది కాబట్టి, తమరు డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అని అన్నారు. కాని సందర్భం వచ్చింది కాబట్టి ఈ ప్రస్తావన తీసుకు వస్తున్నాను. ప్రభుత్వం దీని గురించి ఒక పాలసీపరంగా, ఒక విధానపరంగా చర్య తీసుకోవలసిన ఆవశ్యకత వుంది అధ్యక్షా.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, కమలాకర రావు గారు జనరల్ పాలసీ గురించి చెప్పారు. మా డిపార్ట్‌మెంట్‌లో ఏదైనా వుంటే మేం తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, ఈ విషయమై, మిగతా డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి సి.ఎమ్. గారి దృష్టికి తీసుకు వెడితే పరిష్కారం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ) : అధ్యక్షా, చిన్న క్వశ్చనండీ. ఈ అవుట్ సోర్సింగ్ తీసుకోవడంలో రిజర్వేషన్సు కుడా పాటించడం లేదు. రిజర్వేషన్ పాటిస్తే, ఈ రెగ్యులరైజేషన్ చేయడంలో మా వాళ్లకు కొంచెం న్యాయం జరుగుతుందని, ఆ రకంగా ప్రభుత్వం దృష్టిసారించ వలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : పద్మగారు చెప్పింది ఏమంటే మా వాళ్లకు కూడ న్యాయం జరుగుతుంది అంటే, అవుట్ సోర్సింగ్‌లో వుండే లేబరంతా కూడా మనవాళ్లే. అందుచేత ఎప్పుడూ వారికి న్యాయమే జరుగుతుంది.

శ్రీ కసుకుల జనార్దన రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, ఈ కార్పొరేషన్ లేబర్ రెగ్యులర్ లేబర్ కాకుండా, చాలా మటుకు కొన్ని కార్పొరేషన్సులో కాంట్రాక్టు లేబర్‌గా తీసుకుని కాంట్రాక్టు యివ్వడం జరుగుతోంది. ఈ కాంట్రాక్టర్సు మినిమం వేజెస్‌ను కూడా పాటించడం లేదు. వాళ్లకు వేతనం కూడా యివ్వడం లేదు. మంత్రి గారు తాము చెక్స్ ద్వారా పేమెంట్ యిస్తున్నామంటున్నారు. చాలా మటుకు ఉద్యోగులకు చెక్స్ ద్వారా పేమెంట్ యిస్తున్నారు. కానీ కాంట్రాక్టర్సుకు ఏబేసిస్ మీద యిస్తున్నారో , అది కాంట్రాక్టరుకే యిస్తున్నారు. మరి కాంట్రాక్టరు దగ్గర వున్న వర్కర్సుకు పేమెంట్ సరిగా జరగడంలేదు. మినిమం వేజెస్ కూడా యివ్వడం లేదు. దాని గురించి వర్కర్సు గట్టిగా అడిగితే, రూల్స్ ప్రకారం ఉద్యోగం లేదంటున్నారు. వారికి ఏ ఫెసిలిటీస్ కూడా అందడం లేదు. హాస్పటల్ ఫెసిలిటీ గాని, ప్రావిడెంట్ ఫండు ఫెసిలిటీ గాని వారికి దొరకడం లేదు. కాబట్టి ఈ విషయమై మంత్రి గారు ఏమైనా చర్యలు తీసుకుంటారా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, సాధ్యమైనంత వరకూ కాంట్రాక్టు బేసిస్ మీద యిచ్చేటువంటి థర్డ్ పార్టీని రద్దు చేసేందుకే తగ్గించేందుకే ప్రయత్నాలు చేస్తున్నాము. చాలా భాగం తగ్గించాము. ఒక వేళ వున్నా, వాళ్లందరికీ నిబంధనల మేరకే జీతాలు యివ్వడం జరుగుతోంది. వారికి చెక్స్ యిస్తున్నాం . వాళ్ల దగ్గర పని చేస్తున్నప్పటికీ కూడా, మునిసిపాలిటీలలో వారి వద్ద గ్రూప్స్‌గా ఏర్పాటు చేసుకోవలసిందిగా చెబుతున్నాం. కాబట్టి, మునిసిపాలిటీలలో ఏ విధమైనటువంటి అవకతవకలూ జరిగేందుకు అవకాశం లేదు. జి.హెచ్.ఎమ్.సిలో చెక్స్ ద్వారా జీతాలు చెల్లించడం జరుగుతుంది. దీని మూలంగా కాంట్రాక్టర్సు ఏ విధంగానూ తప్పులు చేయడానికి అవకాశం లేదు. సభ్యులు ఏవైనా అలా జరిగితే మాకు చెప్పండి. జనార్దన రెడ్డి గారు ఆ విషయం మా దృష్టికి తీసుకు వస్తే, వెంటనే మేం జి.హెచ్.ఎమ్.సి లో మరియు ఇతర మునిసిపాలిటీలలో కూడా అమలు చేయడానికి ఆమోదిస్తున్నాము. అమలు జరుపుతున్నాము. అందుచేత మేం యిచ్చే ధనం సక్రమంగా అందజేయబడుతోంది, అలాగే సక్రమంగా అమలు చేయకపోతే తప్పకుండా థర్డ్ పార్టీని డిస్మిస్ చేస్తాము, తొలగిస్తాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా కంప్లైంట్సు రావాలని చెబుతున్నారు కాబట్టి, ఆర్‌జెడి లకు డైరెక్షన్సు యిచ్చి, అన్ని మునిసిపాలిటీస్‌లోనూ, కార్పొరేషన్సు లోనూ ఇది స్ట్రిక్టుగా అమలు చేస్తున్నారా లేదాన్నదానిని మీరు ఎగ్జామిన్ చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లైతే అది సెటిల్‌రైట్ అవుతుంది. కంప్లైంట్సు రావాలనే కాకుండా , అన్నీ జరుగుతున్నాయా లేదాన్న దానికి ఒక సారి ఇన్‌స్పెక్ట్ చేసేందుకు ఆర్‌జెడీస్‌కు డైరెక్షన్సు యిస్తారా లేదా?

ఉ. 10.30

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, సమావేశాల చివరి రోజు, మంత్రిగారు సభలోకి రావడానికి ఎన్ని రోజులు పడుతుందో. మునిసిపాలిటీల్లో సక్సెస్ స్కూల్స్‌లో పోస్టులు తెచ్చుకొంటామని

చెప్పారు. కానీ తెచ్చుకోకుండా చాలా ఇబ్బంది పడ్డారు. కనీసం ఎడ్యుకేషన్ శాఖ శ్రద్ధ వహించి ఆ స్కూల్స్‌లో ఏపి క్లాస్‌లను ఏర్పాటు చేస్తారు?

(మైక్ లేకుండా మాట్లాడారు)

శ్రీ కోనేరు రంగారావు : వీరభద్రరావుగారు చెప్పినట్లు, అన్ని మునిసిపాలిటీల్లోనూ, ఇది అమలు జరపాలని ఆదేశాలు ఇస్తాము. ఇంకేమైనా అమలు జరుగకుండా ఉంటే, దానిపైన గట్టి చర్యలు తీసుకొంటాము.

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ (తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, ఔట్ సోర్సింగ్ విషయం ప్రస్తావనకు వచ్చింది, కాబట్టి, ఒక విషయం చెపుతాను. అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగనియామకాలు జరుపుతూ, కాంట్రాక్టర్‌కి ఉద్యోగుల జీతాలను ఇచ్చేస్తున్నారు. ఆ సొమ్ము ఉద్యోగులకు వెళ్లడం లేదు. సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ద్వారా కంప్యూటర్ ఆపరేటర్స్‌ని అప్పాయింట్ చేశారు. వారికి ప్రభుత్వ జి.ఓ. ప్రకారం రూ.5500లు జీతం ఇవ్వాలి. కానీ కాంట్రాక్టర్లు కేవలం రూ.2500 మాత్రమే ఇస్తున్నారు. మేము కలెక్టర్, ఈస్ట్ గోదావరి జిల్లా వారితో మాట్లాడి ఆయనచే రూ.5500లు ఇప్పించడానికి ఫైల్ అప్రూవ్ చేయించాము. కానీ సర్వశిక్షా అభయాన్ వారు కేవలం మూడు వేల రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్పి, అది కూడా నేటి వరకు ఇవ్వలేదు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికైనా తీసుకువెళ్లి కనీసం, రూ.5500ల చొప్పున ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మా డిపార్ట్‌మెంట్ పరిధిలో అటువంటిది జరిగి ఉంటే, అది మా నోటీస్‌కి తెస్తే తప్పకుండా చర్యలు తీసుకొంటామని చెప్పాను. సర్వశిక్షా అభయాన్ మా సబ్జెక్ట్ కాదు.

MR.CHAIRMAN: Now, we are going to next question.

<u>కత్తిపూడి – కాకినాడ ఎన్.హెచ్. ఫైవ్ రోడ్డు పనులు</u>

ప్రశ్న నెం.54 (2348)
శ్రీ గిడుగు రుద్రరాజు, శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఎన్.హెచ్ – 214 పై కత్తిపూడి, కాకినాడ మధ్య రోడ్డును అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆ) అయితే, పనులు ఎప్పుడు ప్రారభిస్తారు. ఎప్పటికి పూర్తవుతాయి :
ఇ) ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ఎన్.హెచ్. 214 పై కాకినాడలో బైపాస్ రోడ్డును వేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి.జీవన్‌రెడ్డి):

అ) అవునండి.

ఆ) ఎన్.హెచ్.214పై కత్తిపూడి, కాకినాడల మధ్య ప్రస్తుతమున్న రోడ్డును మెరుగుపరచడానికి పటిష్టపరిచే రెండు పనులను మంజూరు చేయడమయింది. సదరు పనులను 2009, మార్చి నెలలో ప్రారంభించి, 2009 మే నాటికి పూర్తిచేయాలని ఆదేశించడమయింది.

ఇ) అవునండి.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : అధ్యక్షా, ఈ నేషనల్ హై వే 214 కృష్ణా జిల్లాలోని పామర్రు నుండి కత్తిపూడి వరకు ఉంది. ఈ ఎన్.హెచ్.5, విశాఖపట్టణానికి, మా ప్రాంతానికి ఉభయ గోదావరి జిల్లాల ద్వారా వెళుతుంది. చాలా ప్రదేశాల్లో ఈ బై పాస్ రోడ్లను నిర్మించాల్సిన ఆవశ్యకత ఉంది. కాకినాడ పట్టణాన్ని తీసుకొంటే, రోజుకి నాలుగు చక్రాల వాహనాలు, ద్వి చక్ర వాహనాలు కాకినాడ టౌన్‌లోకి వచ్చేవి ఒకటిన్నర లక్షకు పైగా ఉన్నాయి. ఇవి రావడం వల్ల లోకల్‌గా ఉన్న ట్రాఫిక్ స్థంభించే పరిస్థితి ఉంది. కాబట్టి కాకినాడకు ఒక బై పాస్ రోడ్డు నిమిత్తం వెంటనే చర్యలు గైకొనాలని కోరుతున్నాను. అలాగే ముమ్మిడివరం, అమలాపురం, భీమవరంలకు సంబంధించిన బై పాస్ రోడ్లను నిర్మించే యోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. పాసర్లపూడి, బాడపూరు ఈ రెండింటికి సంబంధించి ఒక బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది. దాని పనులు వేగవంతం చేయడానికి బడ్జెట్‌లో అలకేషన్స్ ఇచ్చారా? ఇస్తే ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, కాకినాడ బై పాస్‌రోడ్డు ప్రతిపాదన కేంద్రప్రభుత్వ ఆమోదం పొందడం జరిగింది. ఇది 16 కి.మీ.ల లెంథ్ ఉన్న బైపాస్ రోడ్డు. దీన్ని ఏర్పాటు చేయడానికి రూ.72కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. 2009-10 ఆర్థిక సంవత్సరానికి ఈ బై పాస్ రోడ్డు మంజూరు పొంది, త్వరితగతిన పనులు చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ముమ్మిడివరం ఇతర పట్టణాలకు సంబంధించిన బై పాస్ రోడ్ల గురించి విజ్ఞప్తి చేశారు. తప్పకుండా వాటికి సంబంధించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ బి. నారాయణరావు (అసెంబ్లీ) : భీమవరం బై పాస్ రోడ్డు ఏ దశలో ఉందో చెపుతారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి : కాకినాడ, అమలాపురం, భీమవరం మూడు పట్టణాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. బైపాస్ రోడ్డు నిర్మాణం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాబోయే 2009-10 సంవత్సరంలో దీనికి కావాల్సిన నిధులు సమకూర్చుకొని బై పాస్ రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఎన్.హెచ్. 7, ఎన్.హెచ్. 9 హై వే రాజీవ్ రహదారిగా నాగ్‌పూర్ హై వే ఎంతో కాలంగా మంజూరై ఉన్నాయి. అవి పూర్తి కాకుండా ఉన్నాయి. హెవీ లారీ ట్రాఫిక్ సికింద్రాబాద్ నుండి హైదరాబాద్‌లోకి రావడం వల్ల యాక్సిడెంట్స్ ఎక్కువగా అవుతున్నాయి. ఈ రోడ్డు ఎప్పటి వరకు పూర్తి అవుతుందని మీ ద్వారా మంత్రి గార్ని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, ఎన్.హెచ్.9కి సంబంధించి పూనా – ముంబాయి హైవే పనులు పూర్తి కాబడి వాహనాలను కూడా వదలడం జరిగింది. ఎన్.హెచ్ 7కి సంబంధించి కేంద్ర ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ శ్రీ టి.ఆర్. బాలు గారు కొత్తూరు నుండి కొత్తకుంట వరకు రోడ్డుని నిన్ననే ప్రారంభించారు. ఎన్.హెచ్. 9 కి సంబంధించి కోర్టు వివాదం ఉండడం వల్ల జాప్యం జరుగుతోంది. ఎన్.హెచ్.7 లింకింగ్ టు చందా–నాగపూర్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయి. రాజీవ్‌రహదారికి సంబంధించిన టెండర్ ప్రక్రియను చేపట్టడం జరిగింది. ఫైనాన్షియల్ బిడ్ కాల్ చేశాము. మార్చ్ 25 నాటికి టెండరు ప్రక్రియ పూర్తి చేసుకొని, ఏప్రియల్, మే మాసాల్లో పనులు పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

## టోల్ రుసుము వసూలు

ప్రశ్న నెం. 55 (2325)
శ్రీ ఎన్. చినరాజప్ప, ఎస్. రాఘవరావు, సి. వరప్రసాద్.

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. బిఓటి లేదా పిపిపి విధానాలపై టోల్ ఫీజు వసూళ్ళు చేసే టోల్ గేట్ల వివరాలేమిటి ;

ఆ. టోల్ గేట్ల పూర్తి వ్యయాన్ని రాబట్టుకొన్నప్పటికీ టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజును వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ. అయితే, ఆ వివరాలేమిటి;

ఈ. జాతీయ రహదారుల రోడ్లను నిర్వహించేందుకు, ఆక్రమణలను తొలగించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి;

ఉ. గత రెండు సంవత్సరాల కాలంలో టోల్ గేట్ల కాంట్రాక్టుల ద్వారా వచ్చిన రాబడి ఎంత?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి) :

అ. రాష్ట్ర రోడ్డులకు సంబంధించి ఇప్పటి వరకు ఈ క్రింది పనుల కోసం 9 టోల్ గేట్లు పని చేస్తున్నాయి.

1. తూర్పుగోదావరి జిల్లాలోని యానం – ఎదురులంక మధ్యలో గోదావరి నదిపై వంతెన నిర్మాణం.
2. తూర్పుగోదావరిలో మండపేట పట్టణానికి బైపాస్ రోడ్డు ఏర్పాటు.
3. ఆదిలాబాదు జిల్లాలోని బాసర – లక్ష్సెట్టిపేట రోడ్డులో 32/4 కి.మీ. 37/8 కి.మీ. వద్ద హైలెవెల్ వంతెన పునర్ నిర్మాణం.
4. సింగిల్ ప్యాకేజీగా హైదరాబాదు – గుంటూరు రోడ్డులో (1) 24/6 కి.మీ. (2) 252/6 కి.మీ. (3) 255/2 కి.మీ. (4) 258/10 కి.మీ.లలో 4 హెచ్ఎల్‌బిల నిర్మాణం.

5. ఆదిలాబాదు జిల్లాలో కాశిపేట మండలం, సోమగూడెం గ్రామం సమీపంలో రాళ్ళవాగుపై కాశిపేట – మాణిక్‌పూర్ రోడ్డులో 2/2-4 కి.మీ. వద్ద హెచ్ ఎల్ బి నిర్మాణం.

6. నల్గొండ జిల్లాలో సూర్యాపేట – అశ్వారావుపేట రోడ్డులో 27/2-4 కి.మీ. వద్ద మామిలగూడెం వాగుపై హెచ్ ఎల్‌బి పునర్ నిర్మాణం.

7. నల్గొండ జిల్లాలో మహబూబ్‌నగర్ – నల్గొండ రోడ్డుపై 110/2-4 కి.మీ. వద్ద ఉప్పు వాగుపై హెచ్‌ఎల్‌బి నిర్మాణం.

8. పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు – జంగారెడ్డి గూడెం రోడ్డులో 12/6 కి.మీ. వద్ద గుండేరు వాగుపై హెచ్‌ఎల్‌బి నిర్మాణం.

9. కృష్ణా జిల్లాలో పులిగడ్డ గుంటూరు జిల్లాలో పెనుముడిని కలుపుతూ కృష్ణా నదిపై వంతెన నిర్మాణం.

పైన పేర్కొన్నవే కాకుండా, 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 493.000 కి.మీ. నుండి 524/000 కి.మీ. వరకు (నెం.9 జాతీయ రహదారి) పూణె – హైదరాబాదు రోడ్డు ఫోర్ లేనింగ్' జాతీయ రహదారికి సంబంధించిన పని కోసం మాత్రమే బిఓటి ప్రాతిపదికన టోల్‌ను వసూళ్లు చేయడమవుతున్నది.

(ఆ, ఇ) రాష్ట్ర రహదారులకు సంబంధించి టోల్ ఫీజును వసూళ్లు చేయడం లేదు. వంతెనలు, రోడ్డుల కోసం 1999, ఆగష్టు – 2003, అక్టోబరు మధ్య కాలంలో కుదుర్చుకున్న రాయితీ ఒప్పందాలలో నిబంధించినట్లుగా, నిర్దిష్ట రాయితీ కాలానికి టోల్ ఫీజును వసూలు చేయడమవుతున్నది.

జాతీయ రహదారులకు సంబంధించి, ఒప్పంద షరతుల ప్రకారం, దానిపై మొత్తం ఖర్చులు భరించేటట్లు టోల్ ఫీజును వసూలు చేయడమవుతున్నది. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :-

| టోల్ గేటు | ప్రాజెక్టు వ్యయం (రూ. లక్షలలో) | వసూలు చేసిన మొత్తం టోల్ ఫీజు (రూ. లక్షలలో) | రిమార్కులు |
|---|---|---|---|
| 7వ నెంబరు జాతీయ రహదారి నాగ్‌పూర్ – హైదరాబాదు రోడ్డులో చాందా నదిపై 190/2-4 కి.మీ వద్ద వంతెన. | రూ. 545.00 | రూ.1065.47 (2002 మార్చి నుండి 31-10-2008) | టోల్ వసూళ్లు కొనసాగుతున్నాయి. |
| మెదక్ జిల్లా, రుద్రారం గ్రామంలో 9వ జాతీయ రహదారి పూణె – హైదరాబాదు సెక్షను పై 502/4 కి.మీ. | రూ. 252.13 | రూ. 2299.95 | 1-4-2008 |

ఈ. న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ షిప్పింగ్, రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సమకూరుస్తున్న నిధులతో ప్రణాళిక, ప్రణాళికేతర రెండింటి క్రింద పనులు చేపట్టడం ద్వారా రోడ్లను నిర్వహించడమవుతున్నది. భూమి నియంత్రణను రాష్ట్ర పిడబ్ల్యుడి (రికార్డుల ప్రకారం రైట్ ఆఫ్‌వే లభ్యతను) క్రింద ఉంచుకొని ఆక్రమణలను తీసివేయడమవుతున్నది. ఆక్రమణలను తొలగించడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది.

ఉ. రాష్ట్ర రహదారుల విషయంలో 27-11-2004 నుండి టోల్ గేట్ల ద్వారా ఎటువంటి రాబడిని ఆర్జించలేదు. 27-11-2004 తేదీనాటి టిఆర్అండ్‌బి (ఆర్-1) శాఖ, జిఓఎంఎస్‌నెం. 171 ద్వారా రాష్ట్ర రోడ్డులపై శాఖాపరమైన టోల్ గేట్లు మూసివేయడమయింది.

జాతీయ రహదారుల విషయంలో, గత రెండు సంవత్సరాల కాలంలో టోల్ గేట్ల కాంట్రాక్టుల ద్వారా ఆర్జించిన రాబడి ఈ క్రింది విధంగా ఉన్నది.

| టోల్ గేటు | గత రెండు సంవత్సరాలలో వసూలు చేసిన మొత్తం (రూ. లక్షలలో) | |
|---|---|---|
| 7వ నెంబరు జాతీయ రహదారి నాగ్‌పూర్ – హైదరాబాదు రోడ్డులో చాందా నదిపై 190/2-4 కి.మీ. వద్ద వంతెన | 2006-07<br>2007-08 | రూ. 2,01,87,758<br>రూ. 2,03,88,341 |
| మెదక్ జిల్లా, రుద్రారం గ్రామంలో 9వ జాతీయ రహదారి పూణె – హైదరాబాదు సెక్షనులో 502/4 కి.మీ. | 2006-07<br>2007-08 | రూ. 3,11,00,000<br>రూ. 3,09,00,000 |

ఉ. 10.40

శ్రీ ఎన్. చిన రాజప్ప (తూర్పుగోదావరి) : అధ్యక్షా, యానాం – ఎదుర్లంక బ్రిడ్జికి సంబంధించి నేషనల్ హైవేలో వుంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో చూపెట్టడం జరిగింది. అయితే, ఆ బ్రిడ్జి కట్టి నప్పుడు టోల్ టాక్స్ వసూలు చేసుకోవడానికి 20 సంవత్సరాలు కాంట్రాక్టు అగ్రిమెంటు తీసుకోవడం జరిగింది. ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు ఒక 5 సంవత్సరాలు ఎక్స్‌టెండ్ చేసి రేట్ తగ్గించాలని కోరడం జరిగింది. దాని ప్రకారం కాంట్రాక్టరు ఒప్పుకుని రేటు తగ్గించడం జరిగింది. ఆ రేటు ప్రకారం రూ. 90 వెళ్లడానికి రావడానికి పడుతుంది, దానిని యిప్పుడు రూ. 60 గా చేయడం జరిగింది. అంటే 90 రూపాయలనుంచి 60 రూపాయలుగా చేయడం జరిగింది. 5 సంవత్సరాలు పెంచేందుకు ఈ రేటును తగ్గించడం జరిగింది. అయితే, దీనికి ప్రభుత్వం స్పందించలేదని మరల రేటు పెంచడం జరిగింది. యిది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించింది అయితే, ఈ కాలాన్ని 5 సంవత్సరాలకు పెంచుకుని టోల్ ను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత వుందని చెప్పి మీ ద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. అలాగే నేషనల్ హైవేలకు సంబంధించి టోల్ గేట్స్ వున్నాయి, వాటికి కూడా రేట్స్ ఎక్కువగా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 8 రోడ్సును నాలుగు వేస్‌గా చేయాలన్న ఉద్దేశ్యంతో వుంది. దానికి కూడ ప్రభుత్వం టోల్ గేట్స్ విధించాలని నిర్ణయం తీసుకుంది. దానికి కనీసం 50 పైసల నుంచి రూ. 5 వరకూ వసూలు చేయాలని

నిర్ణయం తీసుకోవడం వలన రేటు ఎక్కువగా వుంది. భవిష్యత్తులో దీని వలన టోల్ గేట్ రేటు పెరుగుతుంది కాబట్టి దానిని కూడా పరిశీలించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్సులో గేటు దగ్గర మెయిన్ రోడ్డు దగ్గర రెండు అడుగులు గుంటగా రోడ్డు వుంది. బండ్లు పైకి ఎక్కడానికి చాలా యిబ్బందిగా వుంది. క్లచ్‌ప్లేట్స్ విరిగి పోతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ అక్కడే తిరుగుతూ వుంటారు. అందువల్ల అక్కడ రోడ్ లెవెల్‌కు 5 లేక 6 అడుగులు లెవెల్ చేసి, 100 మీటర్సు స్లోప్ చేస్తే బాగుంటుంది. దానిని పరిశీలిస్తారా?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, రామి రెడ్డి గారు చెప్పిన విషయాన్ని ఈ రోజే బిల్డింగ్ సి.ఇ.ఓ తో మాట్లాడి తప్పకుండా రెక్టిఫై చేయిస్తాను. అలాగే, గౌరవ సభ్యులు యానాం – ఎదుర్లంక గురించి చెప్పారు. టోల్ కలెక్షన్ గురించి చెప్పారు. వాస్తవంగా డేట్ ఆఫ్ అగ్రిమెంట్ 6 వ తేదీ అక్టోబర్, 1998 నుంచి వుంది. ఈ టోల్ కలెక్షన్ అన్నది అగ్రిమెంట్‌కు అనుగుణంగా మాత్రమే వసూలు చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు టోల్ తగ్గింపు చేస్తూ కాల వ్యవధిని పెంచవలసిందిగా కోరారో... I will inquire into that. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ప్రస్తుతం వసూలు చేస్తున్న టోల్స్ అన్నీ కూడా , 2004 కంటే పూర్వం ఒప్పందం కుదుర్చుకున్నవి. కాబట్టి ఆ నిర్ణీత కాల వ్యవధి ముగిసే వరకూ దానిని మూసి వేసే అధికారం మనకు లేదు. రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ వైజ్‌గా ఎక్కడెక్కడైతే టోల్ వసూలు చేయడం జరుగుతుందో అవన్నీ మూసి వేయడం జరిగింది. కేవలం డైరెక్ట్‌గా కన్సేషనల్‌గా చేస్తున్నటువంటి అగ్రిమెంట్ మాత్రం కాల వ్యవధి ముగిసే వరకు వేచి చూడవలసిన పరిస్థితి వుంది. కావాలంటే మీకు ఈ 9 వంతెనలకు డేట్స్ ఎప్పుడు ముగుస్తాయో కూడా తెలియజేస్తాను. దాని ప్రకారం చేయడం జరుగుతుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు: సార్, మంత్రి గారు యానాం – ఎదుర్లంకకు సంబంధించి రిప్రెజెంటేషన్ యివ్వమని చెప్పారు. ఆల్ రెడీ గతంలో మేం ముఖ్యమంత్రి గారికి యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అప్పుడు కన్సర్న్ ఆఫీసర్స్‌కు డైరెక్షన్ యిచ్చారు. జనత్ హుస్సేన్ గారు ధాని మీద రిమార్క్స్ రాయడం జరిగింది. ఒకసారి దానిని కన్సిడర్ చేయాలి, ఎందుకంటే మాకు ఎలక్షన్ ఇయర్ ఒకటి వుంది. ప్రజలకు ఆల్‌రెడీ ఇంతకు ముందు రూ. 60 తగ్గించిన తర్వాత యిప్పుడు మళ్లీ రూ. 90 కి పెంచడం అనేది అక్కడ కామన్ పబ్లిక్‌లో, ముఖ్యంగా చిన్న వెహికిల్సు వారు , ఫోరు వీలర్సు, మారుతీ కారు గల వారు కూడా రెగ్యులర్‌గా కాకినాడకు వెళుతూ వుంటారు. అక్కడ ట్రాఫిక్ వుంటుంది కాబట్టి , ఈ విషయంలో విశాల హృదయంతో ఆలోచన చేసి, అవసరం అయితే డ్యూరేషన్ పెంచి ఈ అమౌంటును తగ్గించవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, , శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయవాడ వరకూ నేషనల్ హైవేపై వున్న ఈ వంతెనకు టోల్ గేట్స్‌కు సంబంధించి యిందులో ఎందుకో మెన్షన్ చేయలేదు. ఎన్.హెచ్. 5 కి సంబంధించి సుమారు 8 టోల్‌గేట్స్ వున్నాయి. వీటిలో కొన్ని విశాఖ పట్నం టు అనకాపల్లి మధ్యనున్న రోడ్డు ఏషియన్ డెవలెప్‌మెంట్ బ్యాంకు ఫైనాన్సుతో నిర్మించబడింది. ఆ రోడ్డు తాలూకు అమౌంటు రికవరీ పూర్తి అయిందా లేదా? అయిపోతే ఈ టోల్‌గేట్‌ను ఎత్తి వేస్తారా లేదా? మిగిలిన టోల్‌గేట్స్ తాలూకు పరిస్థితి ఏమిటి? దాని మీద ఎంత రికవరీ అయింది? ఇంకా ఎంత రికవరీ రావలసి వుంది? తర్వాత ఆక్రమణలో వున్నాయి. నేషనల్ హైవే మీద కూడా ఆక్రమణలు అప్పుడే వచ్చేస్తున్నాయి. తమకు ఈ

విషయం తెలియజేయడం, తమురు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. కాని, దాని మీద ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఎన్.హెచ్. వారు మాత్రం చర్యలు తీసుకోవడం జరగలేదు.

అలాగే మెయిన్టెనెన్సు చార్జీలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిస్తుంది. ఆ యిస్తున్నటువంటి దానిని స్వాహా చేసేస్తున్నారు. దాని నీట్ నెస్ గాని, మెయిన్టెనెన్సు గాని వుండే పరిస్థితి లేదు. ఎక్కడికక్కడ తవ్వేస్తున్నారు. అక్కడ గ్రీనరీ మెయిన్టెయిన్ చేయాలి. పరిస్థితి కూడా లేదు. కాబట్టి దాని మీద ఒక చెకప్ చేసి, అసలు వచ్చినటువంటి నిధులను దానికి ఖర్చు పెడుతున్నారా లేదా ఎంత ఖర్చు పెడుతున్నారన్న విషయాలను మన వాళ్లు కూడా సూపర్వైజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారికి సూచిస్తున్నాను.

శ్రీ యలమంచలి వెంకట బాబూ రాజేంద్ర బాబు : అధ్యక్షా, ప్రధానంగా టోల్గేట్స్ వద్ద కలెక్షన్సుకు 5 లేక 6 బూత్స్ను పెట్టినా కూడా అక్కడ వారు అన్నీ తెరవకుండా ఒకటో రెండో మాత్రమే తెరవడం జరుగుతోంది. దానివల్ల చాలా ఎక్కువ వెహికిల్సు ఆగిపోవడం మూలంగా, అక్కడ సమయం వృధా అయిపోతోంది. మనం ఎన్.హెచ్. వేలో ఫైవ్ లైన్సు, 4 లైన్సు వేసుకున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతోంది. ఆయిల్ కన్జంప్షన్ ఎక్కువవుతున్నది, అక్కడ చాలా టైం వెయిట్ చేయవలసి వస్తున్నది. కాబట్టి ఈ విషయమ్మై మంత్రి గారిని అబ్జర్వ్ చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే, టోల్ గేట్స్ వద్ద చాలా ఎక్కువగా స్పీడ్ బ్రేకర్సు వేస్తున్నారు. అసలు మీరు యిచ్చిన స్పెసిఫికేషన్సు ప్రకారం ఎన్ని వేయాలి? అలాగే ఎన్.హెచ్. 5 లో ఏలూరు వద్ద బైపాస్ రోడ్లో ఒక రెండు కిలో మీటర్సు రోడ్ చాలా డ్యామేజ్ అయి, అప్ అండ్ డౌన్స్ వచ్చి , హై వే కదాని చాలా స్పీడ్గా వెడుతూవుంటే , చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ రోడ్ బాగా డ్యామేజ్ అయింది దానిని కూడా మంత్రి గారు అబ్జర్వ్ చేయాల్సి వుంది.

అలాగే, కృష్ణా జిల్లా కీసర దగ్గర టోల్గేట్ ఒకటి వుంది అది ప్రభుత్వం వారి ద్వారా నడుస్తున్నదా లేక ప్రెయివేటు వారు నడుపుతున్నారా? అక్కడ వసూలు ఎవరు చేస్తున్నారు? అక్కడ అక్రమంగా టోల్గేట్ను వాళ్లు నిర్మించిన రోడ్డుకన్నా ఎక్కువ కలుపుకుని ఎక్కువ వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. దానిపైన కూడా చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ గురించి ఇప్పటిదాకా శ్రీ దాచూరి రామిరెడ్డిగారు చెప్పారు. వారు చెప్పినట్లు, ఆ గేటు ఒక్కటి కాదు, బషీర్బాగ్ నుండి వచ్చేది కూడా కలిపి రెండు గేట్లు ఉండేవి. ఒకే గేటు నుండి రావడం పోవడం అప్పుడప్పుడు ఇబ్బందవుతుంది. మరి ముఖ్యంగా, సెషన్స్ సమయంలో కూడా రావడానికి రెండేసి గంటలు పడుతున్నది. అన్నింటికీ రెండు గేట్లు ఉన్నాయి. బందిఖానాలాగా అక్కడ మాత్రం ఒకటే గేటు ఉన్నది. ఇంకొక గేటు కూడా ఓపెన్ చేపిస్తే, రావడానికి, పోవడానికి బాగుంటుంది. కౌన్సిల్కు కూడా ఒకే గేటు ఉన్నది. గౌరవ సభ్యులు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నదని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

MR.CHAIRMAN: You are connecting the question to M.L.A. gate. I will leave it to the Minister. Any time you can go to the Minister. He is concerned to every Member,

he can do it in no time. The question does not need any debate. I can get it done within no time.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, మీరన్నట్లు, అది తమరి ఆధీనంలో ఉంది కాబట్టి, మీరే ఉత్తర్వులు జారీ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఈ జాతీయ రహదారులకు సంబంధించి, there are two types of roads. One is National High Way. The other one is National High Way Authority of India. National High Way Upgrade చేయబడిన తదుపరి, National High Way Authority of India take over చేయడం జరుగుతుంది. నేను ఇచ్చిన వివరాలు ఏదైతే ఉందో, నేషనల్ హైవే అట్లాగే, మన రాష్ట్ర పరిధిలో ఉన్న టోల్‌కి సంబంధించి ఇవ్వడం జరిగింది. ఈ నేషనల్ హై వే అథారిటీ ఆఫ్ ఇండియా డైరెక్ట్‌గా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో మోనిటర్ చేయడం జరుగుతుంది. నేషనల్ హైవేకి సంబంధించి, మన రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఏదైతే ఉందో, ఆ రోడ్ల నిర్వహణ మెయింటింగ్ చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకి సంబంధించిన టోల్ సమస్యలను లేవనెత్తడం జరిగింది. అది నేను తెలుసుకొని, వారికి వివరాలను పంపిస్తాను. ఈ నేషనల్ హైవే నిర్వహణకు సంబంధించి, గత సంవత్సరం రూ.80 కోట్లు నిధులను విడుదల చేయడం జరిగింది. జాతీయ రహదారుల రోడ్ల నాణ్యతకు సంబంధించి, సాధ్యమైనంతవరకూ మెయింటింగ్ చేస్తున్నాం. అధ్యక్షా, మీరు కూడా గమనించండి. నేషనల్ హైవే -9 ఏదైతే ఉందో, వాస్తవంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, వాటిని చేపట్టినప్పటికీ కూడా, టెండర్ ప్రక్రియలో జాప్యం కావడంతో, దాని నిర్వహణకుగాని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో, రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా కలిపి, ఆ రోడ్లను మెయింటింగ్ చేయడం జరిగింది. ఇకా ఎదురులంకకు సంబంధించి, గౌరవ సభ్యులు గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశామని మనవిచేసారు. నేను దానిని తెప్పించుకొని పరిశీలిస్తాను.

Q. No. 56 (2342)
Q. No. 58 (2230)

MR.CHAIRMAN: Next question 56 (2342) Lakshmi Durgesh Prasad and Gidugu Rudra Raju. The question is withdrawn, then I am going to next question. Question No. 57 is already answered by Panchayat Raj Minister. The question No. 58 (2230) is withdrawn by the Member.

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో బి.ఓ.టి. విధానం

ప్రశ్న నెం. 59 (2367)
శ్రీ ఎం.వి.ఎస్. శర్మ,

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కొన్ని ప్రదేశాలలో కమర్షియల్ కాంప్లెక్సులు /బస్సు డిపోలను నిర్మించే విషయంలో బిఒటి పద్ధతిని అవలంబంచాలని ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ) :

అ) అవునండీ.

ఆ) కార్పొరేషన్ ఇప్పటివరకు రాష్ట్ర మంతటా 11 బిఓటి ప్రాజెక్టులను అప్పగించింది. ఆ వివరాలను దిగువ పేర్కొనడమయింది.

| వరుస సంఖ్య | ప్రదేశం | విస్తీర్ణం ఎకరాలలో |
|---|---|---|
| 1 | డిస్పెన్సరీ, మద్దిలపాలెం, విశాఖపట్నం | 3.15 |
| 2 | ద్వారకా బస్ స్టేషన్, విశాఖపట్నం | 0.56 |
| 3 | సెంట్రా బస్ స్టేషన్ (జనతా వెయిటింగ్ హాల్) తిరుపతి | 0.06 |
| 4 | బస్ స్టేషన్, ఒంగోలు | 0.50 |
| 5 | ఓల్డ్ బస్ స్టేషన్, చిలకలూరిపేట | 0.63 |
| 6 | బస్ స్టేషన్ (సౌత్ – వెస్ట్ బ్లాకు), బాపట్ల | 0.53 |
| 7 | ఓల్డ్ బస్ స్టేషన్, కరీంనగర్ | 1.73 |
| 8 | ఓల్డ్ బస్ స్టేషన్, మహబూబ్ నగర్ | 0.67 |
| 9 | బస్ స్టేషన్, పాకాల | 0.03 |
| 10 | ఓల్డ్ బస్ స్టేషన్, విజయవాడ | 0.70 |
| 11 | ఓల్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు, ముషీరాబాద్, హైదరాబాదు | 9.14 |

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: అధ్యక్షా, వీటిలో గౌరవ మంత్రిగారు చెప్పిన వివరాలు పూర్తిగా లేవని, నేను భావిస్తున్నాను. వీటిలో ఏ ఏ ప్రాంతాలలో బిఒటి ఇచ్చారనేది పెర్కొన్నారు తప్పా, ఆ పార్టీలు ఎవరు ఆ terms and conditions ఏమిటి అనేది ఇవ్వలేదు. ఉదాహరణకు, ప్రోఫిట్ షేరింగ్ టైపా, లీజు తీసుకొని ఇస్తారా, సొంతంగా చేసుకునే పద్ధతులున్నాయా, వాటి మీద ఆర్టీసీకి వచ్చే ఆదాయం ఏమిటి, ఇటువంటి వివరాలను ఇవ్వలేదు. అలాగే, బిఒటి పద్ధతిలోకి పోవడం అనేది, ఆర్టీసీ తీసుకున్నప్పుడు, దానికేమైనా కొన్ని general guidelines evolve చేసారా? చేసినట్లయితే ఆ గైడ్‌లైన్స్ తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఇక ఆఖరి పాయింట్, విశాఖపట్నం, ద్వారకా బస్ స్టేషన్ కాంపెక్స్ మరియు మద్దెల పాలెం డిస్పెన్సరీ, ఈ రెండు ప్రాంతాలను బిఒటి క్రింద ఇచ్చారు. ఇప్పుడు ద్వారకా బస్ స్టేషన్‌లో ఆ బిఒటి ఇచ్చిన అరెకరం స్థలంలో నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణం జరుగుతున్న దశలోనే, ప్రయాణీకుల రాకపోకలన్నింటినీ , వాళ్లు చాలా అడ్డగోలుగా నియంత్రించారు. ఇప్పుడు ప్రయాణీకుల వెహికల్స్ పార్కింగ్ చేసుకునే స్పాట్లన్నీ ఎత్తివేసారు. ప్రయాణీకులు ఎక్కడో రోడ్డు మీద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని అంటున్నారు. ఆ ద్వారకా బస్ స్టేషన్ రీ–డిసైన్ చేసి, దానిని ఎక్స్‌ప్యాండ్ చేసే ఆలోచన ఉందా? ఉంటే అవతలిప్రక్కన పాత జైలు స్థలం ఉంది. అది తీసుకొని ఎక్స్‌ప్యాండ్ చేస్తే బాగుంటుంది. లేదంటే, ఆ ప్రాంతమంతా చాలా భయంకరంగా ట్రాఫిక్ జామైపోతుంది. ఆర్టీసీ బస్సులే లోపటికి, బయటకి రాకపోకలు చేయలేని పరిస్థితి వస్తుంది. మొత్తం 17.7 ఎకరాల స్థలం బిఒటిలో కెపరౌతుంది. ఇది కొన్ని వందల కోట్లు ఖరీదు చేసే స్థలం. ఆర్టీసీకి దీనివల్ల లాభం వచ్చే పద్ధతిలో ఇది జరుగుతున్నదా, లేదా అనేది కూడా, ఇందులో ఉన్న వివరాలను బట్టి, అర్థం కావడం లేదు. గనుక గౌరవ మంత్రిగారిని తెలియాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : అధ్యక్షా, బస్ స్టేషన్ల నిర్మాణం, ఆఫీసుల కన్‌స్ట్రక్షన్స్, ఇవన్నీ ఆర్టీసీలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ టేకప్ చేస్తుంది. కాని సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో,

ఏఈలకి, డిఈలకి, ఇఈలకీ, అసిస్ట్ చేయడానికి, దాదాపు 20 సంవత్సరాలకు పూర్వం నుండి రెగ్యులర్‌గా, కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న, లేబర్ 165 మంది ఉన్నారు. తమరి ద్వారా ఆ లిస్ట్‌ను కూడా గౌరవ మంత్రిగారికి సమర్పిస్తున్నాను. ఆ 165 మంది దాదాపు 20 సంవంత్సరాలకు పైగా సర్వీసు పూర్తిచేసారు. చాలా అన్యాయం, వాళ్లకు ఏజ్ బార్ కూడా అయిపోయింది. వేరే చోట ఎక్కడ కూడా వారికి ఉద్యోగాలు రావు. ఒకవేళ అలా ఉద్యోగాలు వచ్చినా కూడా, కొన్ని సంవత్సరాలలో వాళ్లు రిటైరైపోతారు. వాళ్ల రెగ్యులరైజేషన్ గురించి గౌరవ మంత్రిగారు నిర్ణయం తీసుకోవాలని నేను తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (వరంగల్) : అధ్యక్షా, ఈ బస్ డిపోలను కమర్షియల్ ప్రాంతాలుగా చేస్తున్నటువంటి రిపోర్టు ఇచ్చారు. ఎక్కడైతే బస్ డిపోల అవసరం ఉన్నదో, అక్కడ బస్ డిపోల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతుందని ఇంతవరకు చెప్పారు. కాని, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఉదాహరణ, మా జిల్లాలో భూపాల్‌పల్లి అనే గ్రామం ఉంది. అది పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. అక్కడి ప్రజల సౌకర్యార్ధం, బస్ డిపో నిర్మాణం చేపడతారా లేదా, ఈ సందర్భంగా తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగళ్ రాయుడు: అధ్యక్షా, ప్రైవేటు రంగంలో ఇవ్వాళ, ఒక బస్సు కొనుక్కుంటే, వచ్చే సంవత్సరానికి ఆ యజమాని ఇంకో బస్సును కూడా కొనుక్కోగలుగుతున్నాడు, అంటే డబలౌతుంది. ఇక్కడ బస్సులలో లాభం ఉందో లేదో గాని, ఈ మధ్య నూరు కోట్ల ఆదాయం వచ్చిందని నేను న్యూస్ పేపర్లో చదివాను. ఆ నూరు కోట్లలో, ఒక రూ.50 కోట్లను వెచ్చించి, ఆ డ్రైవర్లకు ఎదైనా చిన్న చిన్న ఇళ్లు కట్టిచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా, బస్టాండ్స్‌లో చిన్న బంకులు పెట్టుకున్న వాళ్ళకు కూడా పెద్ద ఆదాయాలు వస్తున్నాయి. బస్సులలో లాభం వస్తున్నాయో, నష్టాలొస్తున్నాయో, నాకు తెలియదు. కాని, ఆ అంగళ్లను పెట్టుకున్నందువల్ల ఆర్‌టీసీకి మంచి ఆదాయాలు వస్తున్నాయి. చాలా కమర్షియల్ కాంప్లెక్సులను డెవలప్‌చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒక వేళ మీరు చేయలేని పరిస్థితులలో, టూరిజమ్ డిపార్ట్‌మెంటునైనా ఆహ్వానించి, వారి ద్వారానైనా కట్టించి, మంచి ఆదాయాన్ని పొందే విధంగా ఆర్‌టీసీ చర్యలు చేపట్టాలని నేను కోరుతున్నాను. తిరుపతిలోనైతే, ఆర్‌టీసీ వారికి కావాల్సినంత స్థలముంది. దానిని సద్వినియోగం చేసుకుంటే, నెలకు కోటి రూపాయల అందులోనే ఆదాయం వస్తుంది. దానిని ప్రాపర్‌గా తీసుకోవలసిన బాధ్యత ఆర్‌టీసీ మీద ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ. 11.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, శర్మ గారు చెప్పినట్లు BOT(Built, Operate, Transfer) ఈ ప్రాపర్టీ ఏదైతే ఉందో APSRTC కే ఉంటుంది తప్ప ప్రైవేటు వాళ్లకు మాత్రం వెళ్లదు. 33 years terms and conditions లో కన్సల్టెంట్స్‌ను అపాయింట్ చేయడం జరిగింది. ఈ కన్సల్టెంట్స్ రాష్ట్రం మొత్తంలో ఉన్నటువంటి అన్ని RTC డిపోలలో కాని లేకపోతే పట్టణాలలో ఉన్నటువంటి ఇంపార్టెంట్ ప్లేసెస్‌లో ఉన్నటువంటి పెద్ద పట్టణాలలో కాని ఆయా ప్రాంతాలు సర్వే చేసి ఏ ప్రాంతాలలో ఏ వ్యాపారానికి ఎక్కువ అనుకూలంగా ఉంటుంది, ఏ వ్యాపారం పరిస్థితుల దృష్ట్యా RTC కి ఎంతవరకైతే మనం దాన్ని అఫ్రెంట్ ఆఫ్ అమౌంట్ ఫిక్స్ చేయవచ్చు, monthly lease amount గా ఫిక్స్ చేయవచ్చు అనేటటువంటిది ఈ కన్సల్టెంట్స్ ఫిక్స్ చేసిన దాని

మీదట మొత్తం టెండర్స్ పిలుస్తారు. టెండర్స్ పిలిచిన తర్వాతనే ట్రాన్స్‌పరెంట్ మోడ్‌లోనే జరుగుతుంది. ప్రాపర్టీ మరియు దీని మీద వచ్చే ఆదాయం అంతా కూడా ఆర్.టి.సికే ఉండిపోతుంది.

2005-2006 లో అప్‌ఫ్రంట్ అమౌంట్ రూ.71.21 లక్ష, లైసెన్స్ ఫీజు రూ.101.26 లక్షలు, టోటల్‌గా రూ.172.47 లక్షలు APSRTC కి వచ్చింది. 2006-2007 లో రూ.226.65 లక్షలు APSRTC కి వచ్చింది. 2007-2008 లో రూ.268,51 లక్ష వచ్చింది. 2008-2009 లో రూ.10,22.75 లక్షలు ఆదాయం వచ్చింది. ఈ ఆదాయం అంతా కూడా ఆర్.టి.సి కే పోతుంది తప్ప దీంట్లో ఒక్క పైసా కూడా ప్రభుత్వానికి వచ్చినట్టుగా కాదు. ఎందుకంటే గత అయిదు సంవత్సరాలలో కూడా ఆర్.టి.సిలో చార్జెస్ పెంచకుండా, ప్రజల మీద భారం వేయకుండా, non-commercial income పెంచుకుని, వాళ్ల ఎఫీషియెన్సీని పెంచుకుని పని చేయండని ప్రభుత్వ పరంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ ఆదేశాల మేరకు వాళ్లు non-commercial income, దాని ఎఫీషియెన్సీని ఇంప్రూవ్ చేసుకోవడంతోపాటు నాన్ కమర్షియల్ ఇన్‌కమ్ కూడా దాని మీద తెచ్చుకుని ప్రజల మీద భారం పడకుండా ఆర్.టి.సిని లాభాల దిశగా తీసుకువెలుతున్నాం.

ఇంకా వివరాలు అడిగారు ఏయే ప్రాంతాలలో ఎవరెవరికి ఇచ్చారు అన్నదాని గురించి అడిగారు. డిస్పెన్సరీ మద్దెలపాలెం, చందన బ్రదర్స్, విశాఖపట్టణం, ద్వారకా బస్ స్టేషన్, విశాఖపట్టణం, అంబికా ఎంపైర్, ఏలూరు, సెంట్రా బస్ స్టేషన్, తిరుపతి, శ్రీ డి.బి నరేంద్రబాబు, హైదరాబాదు, బస్ స్టేషన్, బంగోల్, శ్రీ బి.శ్రీమన్నారాయణ,ఒంగోల్, బస్ స్టేషన్ చిలకలూరుపేట, మోడ్రన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, చిలకలూరుపేట, బస్ స్టేషన్, బాపట్ల, కె.రఘుపతి, హైదరాబాదు, ఓల్డ్ బస్ స్టేషన్, కరీంనగర్, ఫాతిమా మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు, ఓల్డ్ బస్ స్టేషన్, మహబూబ్‌నగర్, కనదుర్గా కాంప్లెక్స్, మహబూబ్‌నగర్, బస్ స్టేషన్, పాకాల, యం.నరేష్ రెడ్డి, పాకాల, ఓల్డ్ బస్ స్టేషన్, విజయవాడ, అంబికా ఎంపైర్, చెన్నై, ఓల్డ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు, ముషీరాబాద్, మెస్సర్స్ సోమా, SVEC కన్‌స్ట్రక్షన్స్, సోమా, హైదరాబాదు సిటీ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు.

ద్వారకా బస్ స్టేషన్‌లో అక్కడ కన్‌స్ట్రక్షన్ వల్ల బస్ ఆపరేషన్స్‌లో కొన్ని ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు, నేను వాటిని పరిశీలించి అటువంటి ఇబ్బందులు లేకుండా చేయమని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం ఉన్నటువంటి ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఈ రాష్ట్రంలో కొన్ని బస్ డిపోలు ఓపెన్ చేయాలని కార్పోరేషన్ నిర్ణయం తీసుకున్నది. దాంట్లో భాగంగానే భూపాల్‌పల్లి కూడా వుంది. మరి కన్వీనియన్స్‌ను బట్టి, ఉన్నటువంటి ఫైనాన్షియల్ పొజీషన్ బట్టి కూడా ఒక్కొక్కటి కొత్తగా ఓపెన్ చేస్తున్నారు. రీసెంట్‌గా కర్నాటకలోని మడకసిర వద్ద అర్జంటుగా డిపో అవసరం అని, అందుకు అగ్రిమెంటు ఉండటం వల్ల అక్కడ కొత్తగా డిపో ఓపెన్ చేయడం జరిగింది. ఇవ్వాళ ప్రొద్దున్నే ముఖ్యమంత్రిగారు ఉ. 8.30 కు రెవ్యూ చేసి ఒక నిర్ణయం తీసుకున్నారు. 2001 సంవత్సరం నిర్ణయం మేరకు రాష్ట్రంలో ఇంతకు ముందు మూసివేసిన 14 డిపోలను తిరిగి ఓపెన్ చేయమని అంతే కాకుండా రేపు ఉదయానికే 50% of the operations ఆ బస్ డిపోలలో జరగాలనే నిర్ణయం కూడా ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా సభ్యులు చెప్పిన మిగతా విషయాలను కూడా పరిశీలిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యం.వి.యస్. శర్మ:- సెంట్రల్ గైడ్‌లైన్సు BOT దాని మీద ఇచ్చే దానికంటే జనరల్ గైడ్‌లైన్సు ప్రభుత్వం ఏమన్నా రూపొందిస్తే వాటిని సభ ముందు ఉంచుతారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః- ఇది ప్రభుత్వానికి ఏం సంబంధం లేదు. కార్పోరేషన్ కన్సల్టెంట్సును అపాయింట్ చేసింది. కన్సల్టెన్సీ ఇచ్చిన దాని ప్రకారం కార్పోరేషన్‌కు ఫీజిబిలిటీని బట్టి కార్పోరేషన్ గైడ్‌లైన్సు ఫిక్స్ చేస్తుంది తప్ప ఇందులో ప్రభుత్వానికి ఏ విధమైన సంబంధం లేదు అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గైడ్‌లైన్స్ అన్నీ పత్రికలలోనే వస్తాయి. అది ఏం సీక్రెట్ కాదు.

అధ్యక్షా, ఇంతకు ముందు రాధాక్రిష్ణయ్యగారు కార్పోరేషన్‌లో టెంపరరీగా పనిచేస్తున్న ఎంప్లాయీస్‌ను రెగ్యులర్ చేయడం గురించి అడిగారు. ఈ టెంపరరీ వర్కర్స్ అందరు కూడా కాంట్రాక్టర్స్ దగ్గర పని చేశారు. కార్పోరేటర్ల దగ్గర కాంట్రాక్టు చేసిన వాళ్లు కాదు. సపోజ్ ఒక కాంట్రాక్టరు బిల్డింగు కన్‌స్ట్రక్షన్ గురించి ఒక అగ్రిమెంటు తీసుకుంటే ఆ బిల్డింగు కాంట్రాక్టరు దగ్గర పని చేసినటువంటి వర్కర్స్ అన్నారు. దాని గురించి కూడా ఇంతకు ముందు నేను అధికారులతో చర్చించడం జరిగింది. మీరు కూడా ఒకసారి డైరెక్షన్ ఇచ్చారు, ఆ డైరెక్షన్ చర్చించడం జరిగింది. వాళ్లు ఎక్కడ కూడా కార్పోరేషన్ రోల్‌లో ఉన్నటువంటి ఎంప్లాయీస్ అనేటటువంటిది కాదు. కాని రాధాక్రిష్ణయ్య గారు చెప్పింది సింపతెటిక్‌గా ఆలోచన చేయాల్సిందే, ఎందుకంటే 20 సంవత్సరాలుగా కార్పోరేషన్‌లో పని చేసిన పరిస్థితి వున్నది. దాన్ని నేను పరిశీలిస్తాను అధ్యక్షా. ఎందుకంటే ఆయన ఇంతకు ముందు అడిగిన దానికి ఇప్పుడు చెప్పి న దానికి ప్రాపర్‌గా ఎక్స్‌ప్రెస్ చేసిన పరిస్థితి కాదు. ఎక్కడెక్కడైతే ఎలిజిబిలిటీ వుందో డ్రైవరు, కండక్టర్లను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటున్నారు కదా, ఎలిజిబిలిటీ, క్వాలిఫికేషన్ ఉన్నటువంటి వాళ్లను రెగ్యులర్ చేయడానికి ఆలోచన చేయమని రాధాక్రిష్ణయ్య గారు అడిగారు. నేను దాన్ని పరిశీలిస్తాను అధ్యక్షా.

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు (విజయనగరం) :- అధ్యక్షా, ప్రయాణీకుల సౌకర్యార్థం మా కాన్‌స్టిట్యూయెన్సీ తెర్లాంలో బస్ కాంప్లెక్సు కట్టడం జరిగింది. అది అద్దెకు ఇచ్చినందువల్ల గ్రామానికి సెంటర్‌లో ఉన్నటువంటి దానికి ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు మీద ఉండవలసి వస్తుంది. అది లీజ్ క్యాన్సిల్ చేసి ప్రయాణీకుల సౌకర్యార్థం, ప్రజల కోసం అది మళ్లీ RTC నడపాలని మా రిక్వెస్టు. అది ఇంత వరకు ఏం జరుగలేదు. దయచేసి మంత్రి గారిని కోరేది ఏమిటంటే బస్ కాంప్లెక్సును ప్రయాణీకులు మరియు ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని కోరుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్:- అది కాదండీ మనకు పి.ఏ. లు ఇస్తారు, కరెస్పాండెన్సు, అలవెన్సులు ఇస్తారు. You can make correspondence with the Minister, he can give the information, so that you can further write to the Minister. అన్ని విషయాలు పాలసీలకు సంబంధించి, కాన్‌స్టిట్యూయెన్సీలకు సంబంధించినవి, ఓట్ ఆన్ అకౌంట్, జనరల్ డిస్కషన్, క్వశ్చన్ అవర్, మొదలైనవన్ని మాట్లాడతారు. That you come to me, then I will clarify.

శ్రీ రెడ్డిగారి వెంకట్రామారెడ్డి (నిజామాబాద్) :- అధ్యక్షా, మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే RTC కాంపౌండులను బస్ డిపోలకు చాలా మటుకు గ్రామ స్థాయిలో గ్రామాభివృద్ధి కమిటీలతో డొనేషన్స్ చేయడం జరుగుతోంది. Now, in the interest of the public ప్రజల, ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన RTC compounds ను కమర్షియల్ చేయడం వల్ల ఎంత పొల్యూట్ అవుతుందంటే చెప్పలేకుండా వుంది. దీనికి ఒక ప్రత్యేకమైన రూల్స్, percentage of area should be fixed. 10%, 15%, 25% బిల్డింగ్సు కట్టాలి, మిగతా 25% లో బిల్డింగ్సు కట్టడం అంటే అందులోకి బస్సు పోదు, బస్సు రాదు చాలా ఇబ్బంది

అవుతుంది కాబట్టి కేవలం RTC లాభాలే ముఖ్యం కాదు, ప్రజల సౌకర్యాలను కూడా గమనించాల్సిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ బి. రాధాక్రిష్ణయ్య :- అదే విధంగా కార్పోరేషన్‌లో దాదాపుగా 400 మంది పని చేస్తుంటే వాళ్లకు ఒక అవకాశం ఇచ్చి కొంత మందిని రెగ్యులర్ చేశారు. మినిస్టర్ గారు చెప్పినటువంటి నేచర్‌లో ఏ టైప్ ఆఫ్ వర్కర్స్‌ను చేస్తున్నారు? అదే విధంగా గతంలో కొంత మందికి అవకాశం ఇచ్చి పర్మినెంట్ చేయడం కూడా జరిగింది. మిగిలిన వాళ్లు 165 మంది వున్నారు. కొందరికి already చేశారు, ఇక మిగిలిన వారు వున్నారు. కార్పోరేషన్‌లో ఎంప్లాయ్‌నంటే డైరెక్టు కాంట్రాక్టరు, త్రూ కాంట్రాక్టరు ఏమిటి సార్? Anything as per the regulations and definitions; the employer is directly or indirectly appointed through a contractor; whatever it is, he is a worker. He has put in a service of 240 days.

ఉ. 11.10

ఈరోజు కండక్టర్లు, డ్రైవర్లు, ఎల్.డి.సిలు, యు.డి.సిలు 165 మంది ఉన్నారు. They are eligible for all the posts. వీళ్లకు ఇంటర్వ్యూస్ కండక్ట్ చేసి తీసుకోమనండి. వీళ్లు అవసరం లేకపోతే 25 ఏళ్ల నుండి ఎందుకు ఉన్నారు? ఆఫీసర్లు మంత్రులను డైవర్ట్ చేస్తున్నారు.

MR. CHAIRMAN: You are a leader. మీరు డిబేట్ చేస్తే ఎట్లా? లాస్ట్ టైం నేను మిమ్మల్ని పర్మిట్ చేసాను. తరువాత మీరు రిపోర్ట్‌తో హౌస్‌కు రాలేదు. It is not your question. ఇది శర్మ గారి క్వశ్చన్. మినిస్టర్ గారు రిప్లై చెబుతారు.

శ్రీ కన్నాలక్ష్మీ నారాయణ : అధ్యక్షా, తెర్లాంకి సంబంధించి గౌరవసభ్యులు మాట్లాడారు. అక్కడ ఇటుకబట్టీలకి స్టేషన్‌ని లీజుకిచ్చారు. అక్కడ ఇన్‌కన్వీనియెంట్‌గా ఉందని చెప్పారు. దానిని పరిశీలించమని ఇంతకు ముందే చెప్పాను. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. నేను ఇప్పుడే ఆర్.టి.సి అధికారులను ఆదేశిస్తాను. రాధకృష్ణయ్య గారు ఎలిజిబిలిటీ పర్సన్స్ అని అన్నారు. సపోస్ మనం ఒక హౌస్ కట్టుకుంటాము. దానిని ఒక మేస్త్రీకి కాంట్రాక్ట్‌కి ఇస్తాము. మేస్త్రీల దగ్గర వారు పనిచేస్తారు తప్ప కార్పొరేషన్ దగ్గర పని చెయ్యరు. రాధకృష్ణయ్య గారి రిక్వెస్ట్ ఏమిటంటే, కాంట్రాక్ట్ బేసిస్ మీద డ్రైవర్లను, కండక్టర్లను తీసుకుంటున్నారు అదే విధంగా ఈ 165 మందిలో ఎవరైతే ఎలిజిబుల్ పర్సన్స్ ఉన్నారో వాళ్లకు ఇంటర్వ్యూలు కండక్ట్ చేసి తీసుకోమని చెప్పారు. ఆ విషయమై పరిశీలించమని కార్పొరేషన్ వారికి చెబుతాను.

<u>ఏ.పి.యు.ఎస్.పి.తో బి.ఎఫ్.ఐ.డి. గ్రాంట్</u>

ప్రశ్న నెం. 60 (2174)
శ్రీ ఎన్. ఇంద్రసేన్ రెడ్డి,

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ఏ.పి.యు.ఎస్.పి, మున్సిపల్ పరిపాలన శాఖలకు సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలలో కాలయాపన కారణంగా వాటి డిఎఫ్.ఐ.డి గ్రాంట్లు రద్దయిన విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, రద్దయిన నిధుల పరిమాణం ఎంత,

ఇ. సదరు ప్రాజెక్టు అమలును సమీక్షించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా, గ్రాంట్లు రద్దవడానికి బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు ) :

అ. లేదండీ. బ్రిటన్ ప్రభుత్వం డిఎఫ్ఐడి ఆర్థిక సహాయంతో 2000-01 నుండి 2007-08 వరకూ గల కాలంలో పేదల కాలంలో పేదల కోసం ఆంధ్రప్రదేశ్ పట్టణ సేవలను అమలుపరచడమయింది.

ప్రాజెక్టు మొత్తం నిర్వహణ వ్యయం రు. 742.22 కోట్లు. అందులో ఆర్థిక సహాయంగా రు. 525.34 కోట్లు, సాంకేతిక సహకారం క్రింద రు. 221.88 కోట్లుగా వుంది. ఆర్థిక సహాయం క్రింద రు. 5 25.34 కోట్లను కేటాయించగా రూ. 600.68 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. అందులో రూ. 534.08 కోట్లను డిఎఫ్ఐడి తిరిగి చెల్లించింది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించింది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేన్ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా ఇప్పుడు మంత్రి గారు సమాధానం ఇచ్చారు. మొదటి ప్రశ్నకి లేదండీ అని జవాబిచ్చారు. వచ్చిన డబ్బు ఎక్కడెక్కడ ఖర్చుబెట్టారో డీటెయిల్డ్ రిపోర్ట్ మా సభ్యులందరికీ ఇస్తే బాగుంటుంది. డబ్బు సరిగ్గా ఖర్చు పెట్టలేదని నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది. డీటెయిల్డ్ రిపోర్ట్ అందరికీ ఇస్తే నెక్ట్స్ టైం హౌస్‌లో డిస్కస్ చేయవచ్చు. 700 కోట్ల రూపాయల డబ్బు పేద వాళ్లకు ఎక్కడెక్కడ ఖర్చుపెట్టారో దానికి సంబంధించి డీటెయిల్డ్ రిపోర్ట్ ఇవ్వమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇది మంచి స్కీమ్. మనం సరిగ్గా దీనిని వినియోగించుకుంటున్నామా లేదా అనేది అందరి సభ్యులకీ తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, డబ్బు దుర్వినియోగమువ్వడం లేదని, ఈ స్కీమ్ గురించి ఆన్సర్‌లో చెప్పాను. దీనికి 747.22 కోట్ల రూపాయలు మొత్తం ఎస్టిమేట్. ఇంగ్లాండ్ ప్రభుత్వం వారు ఇవ్వడానికి నిర్ణయించారు. వారు ఇచ్చింది ఎంత అంటే 525.34 కోట్ల రూపాయలు. మా ప్రభుత్వం అధనంగా 600.68 కోట్ల రూపాయలు చెల్లించారు. మిగతా అమౌంట్ వారు ఇవ్వలేదు. మనం ఆ అమౌంట్‌ని ఖర్చుపెట్టాము. డీటెయిల్డ్ రిపోర్ట్ కావాలని గౌరవసభ్యులు అడిగారు. ఆ రిపోర్ట్ మా దగ్గర ఉంది. తప్పకుండా వారికి సర్క్యులేట్ చేస్తాను. లక్ష జనాభా ఉన్నటువంటి 42 పట్టణాలలో ఈ స్కీమ్‌ని అమలుపరచడం జరుగుతోంది. ఇది పేదరిక నిర్మూలన కోసం. అంటే పట్టణాలలో ఎక్కడైతే స్లమ్ ఏరియాస్ ఉన్నాయో అక్కడ అనేక రకాలైన పథకాలను మనం అమలుపరుస్తున్నాము. ఆ ఏరియాస్‌ని డెవలప్ చెయ్యడానికి మనం చేస్తున్నాము. మహిళల కోసం ప్రత్యేకంగా మనం ఇంప్లిమెంట్ చేశాము. స్వయం సహాయక సంఘాలను కూడా మనం ఏర్పాటు చేయడం

జరిగింది. వారికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. ఆ పట్టణాలలో ఉన్నటువంటి స్లమ్ ఏరియాస్‌ని నిర్మూలించి మెరుగుపరచడానికి ప్రయత్నం జరిగింది. ఇంద్రసేన్ రెడ్డి గారు డీటెయిల్డ్ రిపోర్ట్ కావాలని అన్నారు. ఆ పట్టణాల పేర్లు చెబుతాను. అక్కడ ఏ కార్యక్రమాలు జరిగాయో నన్ను చదివి వినిపించమంటే చదివి వినిపిస్తాను. కానీ, దానికి అరగంట సమయం పడుతోంది. మీరు పర్మిషన్ ఇస్తే తప్పకుండా వారికి డీటెయిల్డ్ రిపోర్ట్ ఇస్తాను. మాకు ఇవ్వడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. ఈ రిపోర్ట్‌ను జిరాక్స్ తీయించి మెంబర్స్ అందరికీ ఇస్తాను. ఇవ్వాల్టితో సభ ముగుస్తుంది. తరువాత నేను ఉండను, ఉన్న వాళ్లు చెబుతారు.

శ్రీ ఎన్. ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చాలా బ్రహ్మాండంగా చెప్పారు. చాలా సంతోషం. పేపర్ రూపంలో అందరి సభ్యులకు సమాచారం అందిస్తే బాగుంటుంది. అవసరమైతే కమిటీ తరపున వెళ్లి మేము ఇన్స్‌పెక్ట్ చేస్తాము. తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ థంపింగ్ మెజారిటీ అధికారంలోకి వస్తుంది. ఎందుకంటే, చిరంజీవి, చంద్రబాబు నాయుడు గార్లకు రాజయోగం లేదు.

అధ్యక్షా, ఒక చిన్న విన్నపం. శాసనమండలి సభ్యులు ఆఫీసర్లకు, మంత్రులకు లెటర్స్ రాస్తున్నా వాటికి రిప్లై రావడం లేదు. What is this? సో అండ్ సో యాక్షన్ విల్ బీ టేకెన్ అని రిప్లై ఇవ్వొచ్చు కదా. రీసెంట్‌గా నేను రెండు, మూడు లెటర్లు రాసాను.

ఉ. 11.20

MLA Colony దగ్గర వున్నటువంటి విజయ కో ఆపరేటివ్ సొసైటీ వున్నరోడ్డు ఏదైతే వుందో, ఆ రోడ్డు గుండా ప్రయాణం చేయడం చాలా కష్టతరమౌతోంది. Roads are very horrible. శాసన సభ్యులకు, శాసన మండలి సభ్యులకే ఆ పరిస్థితి వుంటే, ఇంక సామాన్య ప్రజల యొక్క పరిస్థితి ఏమిటి? మేము ఏమైనా చర్య నిమిత్తం రెప్రెజెంటేషన్స్ అధికారులకు ఇచ్చినప్పటికి,వాటిపైన చర్య తీసుకున్నటువంటి సందర్భాలు లేనే లేవని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, వారి అధ్యక్షతన అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పరచి, ఆ సమావేశానికి మమ్మల్ని కూడా ఆహ్వానించినట్లైతే, వాటి వివరాలను పూర్తిగా వారి ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

అదే విధంగా అధ్యక్షా, నాది ఇంకో మనవి ఏమనగా, సభలోని అందరు సభ్యులు నన్ను పదే, పదే ప్రస్తావిస్తున్నారు, విషయమేమిటంటే యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మాత్యులు, శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి గారు సభలో వున్నారు కాబట్టి, నిన్న ప్రస్తావించినటువంటి అంశం ఏమిటంటే, సభ్యులకు ఫతే మైదాన్ క్లబ్‌లో సభ్యత్వం కల్పించే విషయం. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే సభ్యులందరికి ఆ క్లబ్‌లో సభ్యత్వం కల్పించి వారి ఋణం తీర్చుకొనేవిధంగా చూడవలసిందిగా నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, డి.ఎఫ్.ఐ.డి. గ్రాంట్ల గురించి మునిసిపల్ కార్పొరేషన్‌కు వెళ్లింది ఈ ప్రశ్న. కానీ, వారు, గౌరవ సభ్యులు ఇంద్రసేన్ రెడ్డి గారు లెటర్స్ వ్రాసామని అంటున్నారు. వారు ఆ లెటర్ కాపీని మాకందినట్లైతే, దాన్ని మేము పరిశీలన చేస్తాం. ఇంత వరకు మాకు రాలేదు. అందుచేత మరి ఇంత హారిబుల్‌గా వున్నట్టుగా వారు చెబుతున్నారు. ఇంద్రసేన్‌రెడ్డి గారు ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు క్రొత్తగా వచ్చారు. చాలా

మంది సభ్యులు అక్కడ వున్నారు. వారు అందరు కూడా పరిస్థితి అలా వుందనే సమాచారాన్ని మాకు ఇంతవరకు ఇవ్వలేదు. శాసన సభలో ఎమినిటీస్ కమిటీని వేశారు. ఆ విషయం కూడ తమరికి తెలుసు. ఆ కమిటీకి నేను ఛైర్మన్‌గా వున్నాను. ఆ విషయంలో అధికారులతో మేము చాలా సార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ఏమైనా ల్యాప్‌సెస్ వున్నట్లైతే, వాటిని పూర్తి చేయడానికి మేము ప్రయత్నాలు చేశాం. ఇంకా అలాంటివి ఏమైనా వున్నట్లైతే, అందరితో కాదు గానీ, సభ్యులు, ఇంద్రసేన్ రెడ్డి గారిని, అధికారులను సమావేశానికి పిలిచి, ఈ విషయంలో డిస్కస్ చేసి, ఏమైనా పొరపాట్లున్నట్లైతే, వాటిని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించడానికి వారి సమక్షంలోనే రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దాడి వీరభద్రరావు గారు మీ సప్లిమెంటరి ఏమిటి?

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, తమరు ఒక మంచి assurance హౌస్‌కు ఇచ్చారు. ఏమిటంటే సభ్యులకు సంబంధించిన ప్రశ్నలు ఏమైనా వుంటే, వాటిని డిపార్టుమెంట్లకు వ్రాయండని, మంత్రులకు వ్రాయండని, సమాధానాలు రాకుంటే, I will come to your risk అని చెప్పారు. అది చాలా విలువైనది.

మిస్టర్ ఛైర్మన్: ఆ విషయం బూదాటి రాధాకృష్ణయ్య గారు అడిగినప్పుడు చెప్పడం జరిగింది. ఇప్పుడు మీరు చెప్పిన విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, అందుకు నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Yesterday, he was sitting with me in my Chambers and taking my assistance also.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, గతంలో కూడా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు చాలా సార్లు రిపీటెడ్‌గా ప్రభుత్వ శాఖలకు జి.ఓ.లే ఇష్యూ చేసేవి. శాసన సభ్యులకు గానీ, శాసన మండలి సభ్యులకు గానీ వారు సభల్లో అడిగేటటువంటి ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను వెంటనే వారికి ఇవ్వాలనే ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి. కానీ వాటి విషయమై వివిధ శాఖలు రెస్పాండ్ కావడం లేదు. అదే విధంగా శాసన మండలికి సంబంధించి, శాసన మండలి సభ్యులు ఇచ్చినటువంటి లెటర్స్‌కు, ప్రశ్నలకు, కాల్ లెటర్స్ మరియు ఇతరత్రా ఫార్మ్స్ వివిధ శాఖలకు ఇచ్చిన సందర్భాలున్నాయి. వాటికి కూడా సమాధానాలివ్వవలసిందిగా గతంలో ప్రభుత్వ శాఖలకు తమరు ఆదేశాలిచ్చారు. ఆదేశాలిచ్చినప్పటికీ, కొంత మంది అధికారులే రెస్పాండ్ అవుతున్నారు తప్ప, మిగిలిన వారు రెస్పాండ్ కావడం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి రెండింటిపైన కూడా తమరు తగిన చర్య తీసుకోవల్సిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : భూపాల్ రెడ్డి గారు, మంత్రి గారు సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ఇంతకు ముందు పోస్ట్‌ఫోన్ అయినటువంటి ప్రశ్న శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు గారికి సంబంధించిన ప్రశ్న నెంబరు. 17 (2206).

## మత్స్యశాఖ కార్యనిర్వాహక ఇంజనీరుచే పనుల నిర్వహణ

ప్రశ్న నెంబరు. 17 (2206)
శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచంరెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మత్స్య పరిశ్రమ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తున్న వెలుగుబంటి సూర్యనారాయణ కోట్లాది రూపాయల విలువైన అక్రమ ఆస్తులను కలిగి వున్నాడని చేసిన ఆరోపణలపై జరిపిన విచారణల నిర్ధారణలను తెలియజేస్తారా;

ఆ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సూర్యనారాయణ చేపట్టిన పనుల వివరాలు, వివిధ శాఖలలో ఆయనకు కేటాయించిన పనుల వివరాలు సభాసమక్షంలో వుంచుతారా;

ఇ) విచారణలో దోషులుగా తెలియవచ్చిన వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ మండలి బుద్ధప్రసాద్) :

అ) 1998వ సంవత్సరంలో రూ.15,67,883/- విలువగల ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు అవినీతి నిరోధక శాఖ నిర్ధారించింది. ప్రభుత్వం దీనిపై విచారణకు ఆదేశించింది. అవినీతి నిరోధక శాఖ న్యాయ స్థానంలో ఈ కేసు పెండింగులో వుంది. మరల 12-12-2008వ తేదీన అవినీతి నిరోధక శాఖ శ్రీ వి.సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (యు/ఎస్) మరియు వారి బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించింది. సుమారు రూ. 3.40 కోట్ల విలువగల ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు సోదాలో నిర్ధారించింది. అవినీతి నిరోధక శాఖ నుండి ప్రాథమిక నివేదిక అందవలసి వుంది. 12-12-2008 నుండి ఇప్పటికే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (యు/ఎస్) శ్రీ వి. సూర్యనారాయణ జ్యుడీషియల్ కస్టడీలో వున్నారు.

ఆ) ఈ శాఖ వద్ద ఇప్పటి వరకు లభ్యంగా వున్న సమాచారం క్రింది విధంగా వుంది.

**(రూ. కోట్లలో)**

| శాఖ | సంవత్సరం | కేటాయింపు | విడుదలలు |
|---|---|---|---|
| వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ | 1999-2008 | 58.24 | 50.87 |
| మార్కెటింగు శాఖ | 2005-2006 | 2.00 | 1.75 |
| ఇ.ఎస్.ఐ. | 2006-2007 | 14.29 | వర్తించదు |
| మైనారిటీల సంక్షేమ శాఖ | 2008-2009 | 9.80 | 2.45 |
| ఎ.పి.ఆర్.ఇ.ఇ. సొసైటి | 2006-2008 | 13.12 | 13.12 |
| పశుసంవర్ధక శాఖ | 2003-2009 | 12.00 | 12.00 |
| విద్యా (జెడ్.జి.ఎస్.) శాఖ | 2008-2009 | 2.00 | 2.00 |

| | | | |
|---|---|---|---|
| మొత్తం (ఇతర శాఖలు) | | 111.45 | 82.20 |
| మత్స్య పరిశ్రమల శాఖ | 1996-2007 | 28.53 | 28.53 |
| మొత్తం (ఇతర శాఖలు + మత్స్య పరిశ్రమలు) | | 139.98 | 110.73 |

---

ఇ) మత్స్య పరిశ్రమల శాఖ ఇంజనీరింగు విభాగంలో తెలియవచ్చిన అక్రమాలపై విచారణ జరపడానికి విచారణ కమీషన్‌గా హైకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ ఐ. పాండురంగారావు గారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. ఈ ఉత్తరువులను 29-12-2008 తేదీ గల ప్రధాన పరిపాలన (ఎల్ అండ్ ఓ) శాఖ ఎం.ఎస్.నెం. 749 జి.ఓ.లో జారీ చేసింది. విచారణకు నిర్దేశించబడిన విచారణ అంశాలు ఈ విషయాన్ని తెలియజేస్తాయి. సదరు కమీషన్ నివేదిక అందిన తరువాత, ఈ నివేదికను సభా సమక్షంలో వుంచిన తరువాత తదుపరి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: అధ్యక్షా, సమాధానంలో ఇచ్చినటువంటి వివరాల్లో టోటల్ తప్పు వుంది. గౌరవ మంత్రి గారిని చూడవలసిందిగా సభాధ్యక్షుల వారి ద్వారా నేను వారిని కోరుతున్నాను. ఒక చోట రూ.58.00 కోట్లు అన్నారు. ఇంకోచోట రూ. 112.00 కోట్లు అని అన్నారు. ఇంకా రూ.128.00 కోట్లు అని అన్నారు. ఇవే దాదాపు రూ. 200.00 కోట్లు అవుతాయి. దాని గురించి కొద్దిగా తెలియజెప్పాలిసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఒక శాఖలో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒక బహుముఖ ప్రజ్ఞాశాలిగా, పదమూడు, పదహేనేళ్ల నుంచి ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వమనే సమస్యలేకుండా అన్ని ప్రభుత్వాల హయాంలో కూడా యధేచ్చగా ప్రభుత్వ ధనాన్ని మేస్తూ వుంటే, ఆయా ప్రభుత్వాలు ఆయా స్థాయిల్లో బాధ్యతారహితంగా వ్యవహారించడం వల్ల, ఈ ఎలుగుబంటి సూర్యనారాయణ – ఆ పేరే ఎలుగుబంటిలాగ మీద పడే విధంగా – చాలా ప్రభుత్వ శాఖల్లో వారు పడి మేసినట్టు వెలుగులోకి వచ్చింది. దురదృష్టవశాత్తు పశుసంవర్ధకశాఖ మంత్రి గారైన శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారినే నేను ప్రశ్న అడగవలసి వచ్చింది. I am only sorry for it. కానీ, ఎన్ని శాఖల్లో వీలైతే అన్ని శాఖల్లో ఆయన వారి పేరున జి.ఓ.లు ఇచ్చారు. చాలా ఆశ్చర్యకరమైనటువంటి విషయం. 1998వ సంవత్సరంలో ఇతన్ని దౌర్భాగ్యుడని పట్టుకుంటే, ఎ.సి.బి. వారు రైడ్ చేసి కోర్టులో ఇతను రూ. 15.00 లక్షలకు పైగా అక్రమ ఆస్తులు కల్గి వున్నాడని నిర్ధారించిన తరువాత, ఇతన్ని ఉద్యోగంలో నుండి సస్పెండ్ చేసారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని చూస్తే అందరు భయపడుతారే, మరి ఈ వెలుగుబంటి సూర్యనారాయణ గారు భయపడలేదు ఎందుకు? Because, చాలా మందికి ఆనాటి ప్రిన్సిపల్ సెక్రటరీస్ దగ్గరి నుంచి ఈనాటి ఛీఫ్ సెక్రటరీ దగ్గరి వరకు చాలా లావాదేవీలు ఆయనతో కల్గివున్నాయని పత్రికల్లో వార్త కథనాలు వెలువడ్డాయి.

ఉ. 11.30

అధ్యక్షా, ఎలుగుబంటి సూర్యనారాయణమీద ఈ ప్రభుత్వానికి ఏమి ప్రేమ ఉందో నాకు తెలియదు. మంత్రిగారు ఇప్పుడే చదివి వినిపించారు చాలా శాఖలు చూడండి, బి.సి. సంక్షేమ శాఖ, మార్కెటింగ్ శాఖ, ఇ.ఎస్.ఐ., మైనారిటీల సంక్షేమ శాఖ, ఎ.పి.ఆర్.ఇ.ఐ. సొసైటీ, పశు సంవర్ధక శాఖ, విద్య, మత్స్య శాఖ దాదాపు మొత్తం 9 శాఖల మంత్రులకు ఈయన మీద ఇంత ప్రేమ ఎందుకండి? ఆయన ఏమన్నా అంత ఎక్స్‌పర్టా?

అతను ఇన్ని శాఖలలో ఎలా చొరబడ్డాడు? ఆయన పేరు మీద జీ.వో.లు ఎందుకు ఇచ్చారు? ముఖ్యమంత్రిగారికి కూడా 2006లో ఫైలు వచ్చింది. ఆయన దానిమీద నోట్ చేశారు. ఎలుగుబంటి సూర్యనారాయణకి ఆర్థికపరమైన వాటిలో ఈయన జోక్యం లేకుండా చూడండి అని ఆయన ఎండార్స్ చేశారు. 2008 లోనూ, ఇప్పుడూ బయటపడ్డాడు. 1998 నుంచి తినడానికి, ఉండడానికి అధికారులు ఏర్పాటు చేస్తూ ఉంటే, ఇంకా మంత్రులకు ఏమన్నా ఉందేమో తెలియదు. ఆంధ్రదేశం అంతా సరసాదేవి ఎఫైర్ తరువాత, ఎలుగుబంటి ఎఫైర్ వచ్చిన తరువాత అవినీతి ఏమిటని కోడై కూస్తోంది. ఇన్ని శాఖలు ఏమైపోతున్నాయి. ఎందుకని ఆయన పేరుమీదనే జీ.వో. ఇస్తున్నారు? ఏ శాఖ ఉంటే ఆ శాఖకే ఫండ్స్ కేటాయించవచ్చు. ఆయన కరస్పాండెంట్స్ లేటర్ వ్రాస్తే మేం చాలా బాగా పనిచేస్తున్నాం కాబట్టి, అధికారం ఉన్న మంత్రికి లెటర్ వ్రాశానని రిప్లై ఇస్తున్నారు. నా అభిప్రాయం అధికార పదవులలోఉన్న, బాధ్యతాయుతమైనటువంటి వారు, మంత్రివర్గ స్థాయిలో ఉన్నటువంటివారు, ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్నటువంటి వారు ఇందులో ఇన్‌వాల్వ్ అవడం వలనే ఆఫ్టాల్ ఒక ఇ.ఇ. అందరిని ఛాలెంజ్ చేసేటట్లు రిప్లై వ్రాసినటువంటి పరిస్థితిని చూస్తున్నాం. నేను మీ ద్వారా మంత్రిగారికి అనుబంధ ప్రశ్న వేసేది, నాకేమీ పాండురంగారావుగారి మీద అగౌరవం ఏమీ లేదు. ఇన్ని శాఖలలో తిన్న వారికి మళ్ళీ ఆయనకేదో చాలా బాధ్యతలున్నాయని చెపుతున్నారు నాకు తెలిసినంతవరకు 10-15 కమీషన్లు లీడ్ చేశారు. ఒక సిటింగ్ జడ్జితో ఎంక్వైరీ చేయించండి.

(అంతరాయం)

మీ ద్వారా నేను కోరేది ఇప్పుడు ఆయనకు బెయిల్ దొరకలేదు. జైల్లోనే ఉన్నారు. నాకు తెలుసు. బెయిల్ దొరకకుండా కొంతకాలం జైల్లోనే ఉండనివ్వండి. ఆయన బయటకు వస్తే ఈ సాక్ష్యాలన్నీ హరించుకుపోయే ప్రమాదం ఉంది. ఆయనకి ఈ శిక్ష సరిపోదు, ఇంకా పెద్ద శిక్ష కావాలి. మన శాఖలలో ఉన్నటువంటి అధికారుల యొక్క లాలూచి వలన, మన అలసత్వం వలన ఈ ప్రభుత్వంలో అవినీతి పెచ్చుపెరిగిపోయిందనే అంశం చాలా స్పష్టంగా బయటకు వస్తున్నది. దయచేసి ఆయన మీద కఠినంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

SRI KANUMURU BAPIRAJU (ASSEMBLY) : With due respect to my Honorable friend Nageswara Rao garu I want to say that …ఎలుగుబంటి సూర్యనారాయణ గారి గురించి కథలు వింటున్నాం, ఇవాళ స్వయంగా వినడం జరిగింది. He has not mentioned the name of Principal Secretary. కానీ చివర్లో చీఫ్ సెక్రటరీ అని అనడం జరిగింది. Sir, we all know that in this House, we have the privilege to talk about anybody, but the officers could not enjoy similar privilege. They are helpless. Therefore, through you, my honest request is…మనం జీవితంలో ఒక మనిషిని బాధ పెట్టి, ఆనందపడడం చాలదు సార్. We know the concerned officer. నర్సాపూర్ సబ్ కలెక్టర్‌గా మాకు తెలుసు. కృష్ణా జిల్లా సబ్ కలెక్టర్‌గా తెలుసు. ఒక ఇంటిగ్రిటీతోటి జీవితాంతం గడిపిన వ్యక్తి, ఈ ఆఖరి రోజులలో ఇలాంటి అపవాదుతో గడపడం నాకు కష్టంగా తోచి, మీ పర్మిషన్ అడిగాను తప్ప వేరొకటి కాదు. Therefore, through you, I would like to request the Hon'ble Member to kindly keep this aspect in mind. What he says. అది ఇన్ఫర్మేషనే తప్ప అలిగేషన్ కాకుండా ఉంటే I will be thankful to him. Thank you Sir.

శ్రీ పుట్టా నరసింహారెడ్డి (కడప) : సూర్యనారాయణ రెడ్డి 122 కోట్లలో తప్పు చేశారు, సస్పెండు చేశారు. ఆయన క్రింద పనిచేసిన ఉద్యోగులు తప్పు చేస్తేనే కదా ఈయన సంతకాలు చేసేది, రిలీజ్ చేసేది. జే.ఈ.ల మీద, డీ.ఈ.ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోరు? వాళ్లు తప్పుడు రికార్డులు ఇస్తే, వాళ్లు బిల్లులు తెస్తేనే ఈయన చెక్కు ఇచ్చి సంతకం చేసేది. కావున క్రింద స్థాయిలో ఉన్న ఉద్యోగుల మీద కూడా యాక్షన్ తీసుకోవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, సమాధానంలో విలువగల ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు అవినీతి నిరోధక శాఖ నిర్ధారించి దీనిపై చర్య తీసుకున్నామని ఉంది. మా పాయింట్ ఏమిటంటే ఇన్ని శాఖలకు సంబంధించినటువంటి పనులు ఆ మత్స్య శాఖ ఈ.ఈ.గారికి ఎందుకు అప్పగించినట్లు? వివిధ డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. పని చేయగలిగిన అవకాశం ఉంది. వీళ్ళకి ఇంత అవకాశం ఉన్నతరువాత ఆ ఎలుగుబంటే ఎందుకు దొరికినట్లు? ఎలుగుబంటి పేరు మాత్రం బాగుంది. వివిధ శాఖలు వాళ్ళకు ఎందుకు ఇచ్చారు? కారణాలు ఏమిటి? వాటి మీద విచారణ, మరియు చర్యలు తీసుకోవాలి. పనులు నాణ్యంగా లేవని పై అధికారుల దృష్టికి నివేదికలు అందినట్లుగా పత్రికలలో కథనాలు వచ్చినాయి. మాకు ఇచ్చిన సమాధానాలలో ఆ అంశము లేదు. వీళ్ళకు పనులు ఇవ్వద్దని, లోపాలున్నాయి, నాణ్యత లేదని, వివిధ సందర్భాలలో ఎండార్స్ చేసింది. అయినా కూడా వాటిని ప్రక్కకి పెట్టి ఆ ఎలుగుబంటికే పనులు ఇవ్వడానికి గల మతలబు ఏమిటి? దీనికి సంబంధించిన విషయంలో సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక విషయం ఇతరుల మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇంత జరిగినా కూడా వ్రాసింది ఏమిటంటే 3.40 కోట్ల విలువ కలిగిన ఆస్తులు ఎక్కువ ఉన్నాయనే పేరుతో అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. ఆస్తులు ఎక్కువ ఉన్నవారు చాలా మంది ఉన్నారు. ఈ 8 శాఖలలో 110.73 కోట్ల రూపాయల పనులు ఇస్తే ఇప్పటివరకూ ఎన్ని పనులు అయినాయి? అవినీతికి పాల్పడినవారిపై ఏ మేర చర్య తీసుకున్నారు? ఈ అంశం ప్రక్కకు పోయి, క్రొత్త విషయాన్ని ప్రభుత్వం ముందరకు తీసుకువస్తున్నది. వీటికి సంబంధించినటువంటి బాధ్యులు అందరిపైనా విచారణ జరపవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ ఉంది కదా? ఇన్ని సంవత్సరాలు ఇంత నాణ్యతతో పనులు జరుగుతుంటే ఆ డిపార్ట్‌మెంట్‌ని మూసి వేశారా? లేకపోతే ఇప్పుడు క్రొత్తగా తెరవాలా? ఎప్పుడు, ఎలా రికవర్ చేస్తారు అనేటటువంటిది కూడా మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 11.40

శ్రీ జి. తిప్పే స్వామి (అసెంబ్లీ) : అధ్యక్షా, యానిమల్ హజ్బండరీ చాలా ప్రాముఖ్యమైన విషయం. మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, అనంతపూర్ జిల్లాలో యానిమల్ హజ్బండరీ ద్వారా ముఖ్యమంత్రి ప్యాకేజ్ ఒకటి యిస్తున్నారు. ఇప్పుడే మా నియోజక వర్గం నుంచి ఫోన్ వచ్చింది. 50 మంది రైతులు కర్ణాటకలో పశు వులను కొనడానికి పోతే, సిఎమ్ ప్యాకేజ్ కింద 10 వేల రూపాయల విలువగల ఆవును 20 వేల రూపాయలకు యిస్తామని, లేకపోతే బయటకు పొండి అంటున్నారు. 50 శాతం సబ్సిడీ వుంది. చాలా అన్యాయం. అందు వల్ల మంత్రి గారిని కోరేదేమంటే కర్ణాటకలో కొనుక్కుంటే అక్కడ కొనుక్కోమనండి. ఏజెంట్సుకు కొనమని అధికారం యిచ్చేస్తే వారు 10 వేల రూపాయల ఆవును 20 వేల రూపాయలుగా చెబుతున్నారు. మీకందరకూ ఇది తెలుసు. మంత్రి గారిని పర్సనల్‌గా కోరుతున్నాను. 50 మంది రైతులు అక్కడ ఏడుస్తున్నారు. రైతు

లకు ఎక్కడైనా కొనుక్కోవచ్చునని చెప్పండి. కర్ణాటకలోనైనా సరే. ఏజెన్సీ లేకుండా చూడాలి. రైతులకు అన్యాయం కాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బుద్ధ ప్రసాద్: అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వర రావు గారికి కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం నాకు వుంది. ఎందుకంటే ఈ అంశం మీద ఇప్పటికైనా వివరణ యిచ్చే అవకాశం నాకు కలిగింది. రాజకీయా లకు అతీతంగా ఆలోచన చేసి, ఇలాంటి తప్పులు జరిగివుంటే, భవిష్యత్తులో జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరి మీదా వుంది. నా వద్ద వున్న సమాచారాన్ని మీ ముందు వుంచడానికి నేను సిద్ధంగా వున్నాను.

ఈ సూర్య నారాయణ గారు ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్‌లో సివిల్ సూపర్‌వైజర్‌గా 1-4-1985లో నియమింపబడి అసిస్టెంటు ఇంజనీరుగా తేది 24-9-1986 నుంచి పదోన్నతి పొందారు. 1-5-1991 నుంచి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా రీడిజిగ్నేట్ చేయడం జరిగింది. సూర్యనారాయణ 10-7-1992 నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందారు. 25-1-1995 నుంచి మత్స్య శాఖలో ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టులో డెప్యుటేషన్ మీద వెళ్లి 31-12-2000 వరకూ అక్కడ పని చేశారు. 28-10-1998 న ప్రభుత్వం ఆయనను మాతృ సంస్థఅయిన ఫిషరీస్ సంస్థకు తిప్పి పంపడం జరిగింది. దీనిని వ్యతిరేకిస్తూ ఆయన హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. హైకోర్టు కొట్టివేసింది. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ నెం . 166 -168 / 2002 దాఖలు చేయగా 18-1-2002 న యథాతథ స్థితి కొనసాగించ వలసిందిగా ఉత్తర్వులు యిచ్చింది. ఈ చరిత్ర అంతా ఎందుకంటే, ఎందుకు చర్య తీసుకోలేదంటే, ఈ పూర్వాపరాలు తెలుసుకోవలసిన అవసరం వుందని చెబుతున్నాను. నిజానికి యింత చెప్పవలసిన అవసరం లేదు కాని చెబుతున్నాను. దాని మీద హైకోర్టు డివిజన్ బెంచి 12-8-2003 న సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేసింది. ఆయన చేపట్టిన పనులలో జరిగిన అక్రమాలను గురించి, ఆదాయానికి మించి వున్న ఆస్తుల గురించి మొత్తం 6 కేసులు పెండింగులో వున్నాయి. ప్రాధాన్యత కలిగిన ఏ పనులనూ వారికి అప్పగించవద్దని విజిలెన్సు కమీషనరు సలహా యిచ్చారు. ఈ విషయమై యథాతథ స్థితిని కొనసాగించవలసిందిగా సుప్రీం కోర్టు యిచ్చిన ఉత్తర్వులకు సవరణ తెచ్చుకునే వరకూ విజిలెన్సు కమీషనర్ సలహాను అమలు చేయలేమని 27-9-2006 న లా సెక్రటరీ గారు అభిప్రాయపడ్డారు. సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయించ వలసిందిగా అడ్వ కేట్ ఆన్ రికార్డుకు ప్రభుత్వం కనీసం 23 లేఖలు రాసింది. 22-8-2007 న సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి ని సత్వర విచారణ కోసం పిటిషన్‌ను ఫైల్ చేయడం జరిగింది. ఈ విషయంలో చాలా తరచుగా సుప్రీంకోర్టు అడ్వ కేట్‌ను సంప్రదించడం జరిగింది. సుప్రీం కోర్టు 10-11-2008 న ఈ సత్వర విచారణ పిటిషన్‌ను కొట్టివే సింది. ఎ.సి.బి. దర్యాప్తు, విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ , డైరెక్టర్ గారి విచారణ పూర్తయ్యే వరకూ ఆయనను సస్పెండు చేస్తూ జీవో ఎమ్మెస్ నెంబర్ 122 పశు సంవర్థక పాడి పరిశ్రమ, మత్స్య శాఖ 17-12-2008 న ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. సూర్య నారాయణకు ఆంధ్ర ప్రదేశ్ సి.సి.ఎ. నిబంధ నలు వర్తించవని హైకోర్టు తీర్పు జారీ చేసిన నేపథ్యంలో సి.సి.ఎ.రూల్సు ప్రస్తావన లేకుండా ప్రభుత్వానికి గల స్వతఃస్సిద్ధ అధికారాలతో ఆయనను సస్పెండు చేశారు. సూర్య నారాయణ 12-12-08 నుంచి ఇప్పటి వరకూ జ్యుడీషియల్ కస్టడీలో వున్నారు. ఇదీ సుప్రీం కోర్టుకు సంబంధించిన పూర్వాపరాలు.

ఇకపోతే, ఈ మత్స్య శాఖలో సూర్య నారాయణ గారిపై అప్పటికే అభియోగాలు వున్నందున ఆర్థిక పరమైన అధికారాలను గౌరవ ముఖ్యమంత్రి గారు నవంబర్ 2006 లో తొలగించారు. తదుపరి మత్స్య

శాఖ కమీషనర్ గారు అప్పటికే చేస్తున్న పనులను మధ్యలో నిలిపి వేయడం వల్ల వాటిని మరొక శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేయించడం సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో మధ్యలో ఆపిన పనులను 2007 జూన్‌కి పూర్తి చేయగలమని ప్రభుత్వానికి 31-3-2007 తేదీన నివేదిక పంపడం జరిగింది. ముఖ్యమంత్రి గారు యిచ్చిన ఆదేశాలను దృష్టిలో వుంచుకొని అంతవరకూ జరుగుతున్న పనులను కమీషనరు గారు చెప్పిన విధంగా 30-6-2007 నాటికి పూర్తి చేసి ఇక మీదట ఏ విధమైన పనులను ఇ.ఇ కి యివ్వకూడదని నేను ఈ శాఖకు వచ్చిన వెంటనే 30-4-2007 న ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నేను 26-4-2007 న మంత్రిగా పదవీ స్వీకారం చేశాను. నేను ఈ శాఖకు వచ్చాక మొట్టమొదటగా తీసుకున్న నిర్ణయాలలో యిదొకటి.

నిజానికి ఎ.సి.బి. వారు సుప్రీం కోర్టుకు వెళ్లినప్పుడు వారితో పని చేయించకూడదు. కాని గతంలో పూర్వ ప్రభుత్వం గాని, తర్వాత ప్రభుత్వం గాని ఆలోచన చేయలేదు. అయితే, నేను వచ్చాక చేయడానికి కూడా ఒక కారణం వుంది. దీనిలో విచారించవలసిన విషయం – సూర్య నారాయణ చేస్తున్న పనులు రాష్ట్రం అంతా వ్యాపించి వున్నప్పటికీ ఆయన మీద ఎటువంటి ఫిర్యాదూ లేదు, మన శాసన సభ్యుల నుంచి గాని, ప్రజాప్రతినిధుల నుంచి గాని. రెండవది, శాసన సభలో ఒక్కసారి కూడా దీని మీద చర్చ జరగలేదు. ఇదే మొదటి సారి మనం చర్చించడం, దాని మీద ప్రశ్న రావడం. అలాంటప్పుడు ఎటువంటి ఫిర్యాదూ లేనప్పుడు నేను ఎందుకు చర్య తీసుకున్నానంటే నేను రాగానే 4 రోజులకు ఈ ఫైలు వచ్చినప్పుడు, అంతకు ముందు 2006 లో ముఖ్య మంత్రి గారు ఆర్థిక అధికారాలు యివ్వవద్దని చెప్పడంతో జరిగిందని తెలిసింది. మా నియోజక వర్గంలో ఇతడు కొన్ని పనులు చేశాడు. బి.సి. హాస్టలు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్. ఈ రెండూ కూడా ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు లేకుండా అసంపూర్తిగా మిగిల్చివేయడం జరిగింది. అందుచేత నా స్వానుభవంలో ఇతను చేసిన పనులన్నీ యిలాగే వుంటాయని నేను వెంటనే నిర్ణయం తీసుకోవడానికి అది ఒక కారణం. అంతేగాని ఎవరి ఫిర్యాదు మీదో తీసుకున్న చర్య కాదు. నేను స్వతఃస్సిద్ధంగా తీసుకుని చేసిన ఆలోచన. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పనులు వ్యాపించి వున్నప్పటికీ వివిధ శాఖల నుంచి మనం పరిశీలించవలసిన బాధ్యత మన మీద వుంది ప్రజాప్రతినిధులుగా. ఎక్కడైనా పొరపాటు జరిగితే మనం ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలి. నేను ఈ అంశం గురించి చాలా రోజుల నుంచి ఆవేదన పడుతున్నాను. ఎందుకంటే మేం ఎవరం కూడా పట్టించుకోలేదు, ఎవరూ కూడా సమగ్రంగా ఆలోచన చేయడం లేదు, ఎక్కడ ఏ పని జరిగినా అవి నాణ్యతా ప్రమాణాల మేరకు జరుగుతున్నాయా లేదాని మనం కూడా గుర్తించవలసిన అవసరం వుంది. ఏదో ఒక అంశం బయట పడిన తర్వాత దానిని గురించి మాట్లాడటం కాకుండా మన నియోజక వర్గాలలో ఏ ఏ పనులు జరుగుతున్నాయో చూసుకుంటే బాగుంటుందని మనవి చేస్తూ 30-6-2007 నాటికి ప్లానుకు సంబంధించినవి గాని, నాన్ ప్లాన్‌కు సంబంధించినవి గాని పూర్తి చేసి, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ పనులే కాక మరి ఏ యితర శాఖకు చెందిన పనులు కూడా చేయకుండా మేం ఉత్తర్వులు జారీ చేశాం. అయితే మా శాఖకు సంబంధించి నంతవరకూ కట్టుదిట్టంగా కార్యక్రమం చేసి ఒక నిర్ణయం మేము తీసుకోవడం జరిగింది.

ఈ రోజు పంచాయతీ రాజ్ శాఖ విస్తృతంగా వుంది. ప్రతి మండలానికి ఏ.ఇ.లు, డి.ఇ.లు వుంటారు. క్రింది స్థాయిలో కూడా పనులు సక్రమంగా జరగకపోతే ప్రజా ప్రతినిధులు నిలదీసే అవకాశం వుంటుంది. మిగతా శాఖలకు అటువంటి అవకాశం వుండదనే ఉద్దేశ్యంతో మత్స్యశాఖకు, పశు సంవర్ధకశాఖకూ సంబంధించిన పనులను అన్నింటినీ పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే, ఆ శాఖలో కూడా పనులు సక్రమంగా జరగడం లేదని తెలిసినపుడు మళ్లీ మేము

17-9-2007 న ఉత్తర్వులు జారీ చేశాము. అవేమిటంటే పశు సంవర్ధక శాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ మరియు మత్స్య శాఖకు సంబంధించిన అన్ని ఇంజనీరింగ్ పనులను సత్వరం పూర్తి చేయడానికి వీలుగా జిల్లాలలో అందుబాటులో వున్న వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేయించడానికి జిల్లా కలెక్టర్లకు అధికారం యివ్వడం జరిగింది. జిల్లా కలెక్టరు ఏ ఏజెన్సీ ద్వారా సత్వరంగా చేయించడానికి ఆస్కారం వుంటుందో ఆ ఏజెన్సీని ఆయనే గుర్తించి ఆయనే చేయించే విధంగా ఆదేశాలు యిచ్చాము. ఆ రకంగానే ఈ 14 నెలల నుంచి అనగా 2007 లో ఉత్తర్వులు జారీ చేసినప్పటి నుంచీ మా శాఖ పనులు ఇంజనీరింగ్ విభాగం అయినా, మత్స్య శాఖ ఇంజనీరింగ్ విభాగమయినా వారికి మేము పనులు యివ్వలేదు. జిల్లా కలెక్టర్లకు అధికారాలిచ్చి వారి ద్వారా పనులు చేయించడం జరిగింది.

నేనెందుకు సమాధానం చెప్పవలసి వచ్చిందంటే దురదృష్టవశాత్తూ ఆయన మా ఇంజనీరింగ్ విభాగంలో వున్నాడు కాబట్టి. పొరపాటు ఎక్కడ జరిగిందంటే వివిధ శాఖల వారు మమ్మల్ని సంప్రదించకుండా అతనికి పనులు యిచ్చారు. ఇవ్వడానికి కారణాలు ఏమిటంటే గత ప్రభుత్వం హయాములోనే బి.సి. వెల్ఫేర్ నుంచి అతనికి పనులు యిచ్చినప్పుడు అప్పుడు కూడా వారు మత్స్య శాఖను సంప్రదించలేదు.

ఉ. 11.50

సంప్రదించకుండా ఇ.ఇ.కి ఇచ్చి వెళ్లిపోయారు. అది తప్పు. ఈ విధంగా చేయరాదు. ఎందుకంటే, ఇతర శాఖలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలంటే ఆ డిపార్ట్‌మెంట్‌ల మధ్య జరగాలి. ఏ ప్రభుత్వ శాఖ అయిన, మత్స్య శాఖ ఇంజనీర్స్‌తో తమ పనులు చేయించుకోవాలంటే, తప్పనిసరిగా మత్స్యశాఖ కమీషనర్ అనుమతితోనే జరగాలి. ఆర్థికపరమైన లావాదేవీలన్నీ మత్స్యశాఖ కమీషనర్ ద్వారానే జరిపించాలి. కానీ, మత్స్యశాఖకు తెలియకుండా ఇ.ఇ. సూర్యనారాయణకి కాంట్రాక్ట్‌లు ఇవ్వడం జరిగింది. విచారకరమైన విషయమేమంటే, ఏ శాఖ వారు ఏ ఏ పనులు ఇచ్చారో మాకు తెలియని పరిస్థితి ఉంది. సభ్యులు ప్రశ్న వేసిన తరువాత, అన్ని శాఖల నుండి క్రోడీకరించిన సమాచారాన్ని తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కేసు విషయమై ముఖ్యమంత్రి గారు స్పందించి, మనం ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించి ఏ విధంగా పనులు ఇచ్చారని, దీని విషయమై సమగ్రమైన విచారణ జరిపించాల్సి ఉందని భావించి, రిటైర్డ్ హై కోర్టు జడ్జీ శ్రీ పాండురంగారావు గార్ని సభ్యుడిగా ఎంక్వైరీ కమీషన్‌ని నియమిస్తు, జి.ఓ. నెం.749, తేదీ 29.12.2008, సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. మత్స్య శాఖలోని ఇంజనీరింగ్ విభాగము, ఇతర శాఖల పనులు, అవకతవకలు, ఎవ రైన వ్యక్తులు, సంస్థలు అనైతిక లాభార్జన చేశారనే అంశాలపై విచారణ జరిపి, రిపోర్టు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం ఈ జీ.ఓ.ద్వారా కోరింది. కమీషన్ వారు విచారణ కొనసాగిస్తున్నారు. వీరి రిపోర్టు రాగానే శాసనసభ, శాసన మండలి ముందు ఉంచి, సంబంధిత సంస్థల, వ్యక్తులపై చర్యలు తీసుకొంటాము.

గౌరవ సభ్యులు సీతారాములు గారు మాట్లాడారు. వారి ఆలోచనలు దీంట్లో ఉన్నాయి. ఈ ఎంక్వైరీలో మొదటి అంశంగా, పశు సంవర్ధక మరియు మత్స్యశాఖ వారి ఆదేశాలకు వ్యతిరేకంగా ఇతర శాఖల నుండి మత్స్య శాఖకు ఇంజనీరింగ్ పనులు ఎందుకు ఇవ్వడం జరిగింది, రెండవ అంశం, ఇతర శాఖల మిగిలిన పనులు ఇప్పటి వరకు మొత్తం ఎన్ని మత్స్య శాఖకి కేటాయించారు, మూడవది, పైన తెలిపిన పనులు మత్స్యశాఖకు కేటాయించడంలో ఏ వ్యక్తి లేదా సంస్థ న్యాయ లేదా చట్ట సమ్మతం కాని వ్యవహారాలను లేదా అక్రమ సంపాదనకు పాల్పడితే, అట్లైన అటువంటి వారిని గుర్తించడం, చివరగా ఏమి చెప్పారంటే, పైన తెలిపిన అక్రమాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి సలహా ఇవ్వమని ఈ సంఘాన్ని కోరడం జరిగింది. ఈ ప్రభుత్వం

నిర్దిష్టంగా ఉంది. ఇట్లా కొన్ని సంఘటనలు తిరిగి తలెత్తకుండా, తుడిచిపెట్టాలన్న ఉద్ధేశ్యంతో ఈ రోజు ఈ కమీషన్‌ని నియమించడం జరిగింది. కమీషన్ విచారణ ప్రారంభించింది. కమీషన్ విచారణే కాకుండా, ఈ రోజు సూర్యనారాయణ ఏ పనులు చేపట్టారు, ఆ పనులపై కూడా నేడు విజిలెన్స్ వారితో విచారణ చేయిస్తున్నాము. ప్రజా ప్రతినిధుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. మా శాఖ నుండి మేము విజిలెన్స్ వారిని కోరాము. సూర్యనారాయణ చేసిన పనులను పరిశీలించి, రిపోర్టు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగింది. విజిలెన్స్ శాఖ కూడా వారి కార్యక్రమాలు చేస్తున్నది. సూర్యనారాయణ అక్రమ ఆస్థులపై ఎ.సి.బి. విచారణ జరుగుతోంది. ఇంతకు ముందు నేను ఆనాటికి ఉన్న సమాచారాన్నే చెప్పడం జరిగింది. నిన్ననే మధ్యంతర రిపోర్టు మాకు వచ్చింది. సూర్యనారాయణ దగ్గర ఆదాయానికి మించిన ఆస్థులు ఐదుకోట్ల 39 లక్షల రూపాయలు ఉన్నాయని తెలిసింది. అంతకుముందు మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం, దాదాపు మూడు కోట్ల రూపాయలుగా చెప్పడం జరిగింది. యింక్వైరీ జరుగుతున్నప్పుడు కొత్త కొత్త విషయాలు వెలుగు లోకి వస్తున్నాయని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంది. కాబట్టే, అతనిపై విచారణకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ రోజు నిషేదం ఉత్తర్వులు చేయడం నా తప్పు అన్నట్లుగా వ్యవహారం చేస్తున్నారు. నిషేధం ఉన్నా పట్టించుకోని శాఖలను తప్పకుండా పాండురంగారావు గారి కమీషన్ గుర్తిస్తుంది. సూర్యనారాయణ చేసినటువంటి వ్యవహారాలు భవిష్యత్తులో జరగకుండా కూడా చక్కని నివేదిక వస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీనిమీద షార్ట్ డిస్కషన్ అలౌ చేయమని అడిగాము. అయినప్పటికీ పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌ని తీసుకు వచ్చి దీన్ని అలౌ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రి గారు చాలా ఆవేదనతో మాట్లాడారు. We appreciate him.

(అంతరాయం)

ఈ విధంగా అందరు మంత్రులు, వారి వారి శాఖల్లో జరిగిన విషయాలపై ఆందోళన, ఆవేదనలను వ్యక్తం చేస్తే దీనికి మరింత... ఇంత అన్యాయం జరిగే పరిస్థితి ఉండదు. ఏ మంత్రినైనా అభినందిస్తే ఎవరూ భరించలేరు.

మిస్టర్ ఛైర్మన్ : బాపిరాజు గారు ఒప్పుకొంటారులేండి.

శ్రీ దాడి వీరభద్రరావు : రాజు గారు ఒప్పుకొంటారు. మంత్రి గారు ఒక మంచి మాట అన్నారు. ఎమ్.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లు వారి వారి నియోజకవర్గంలో సూర్యనారాయణ గారు పనులు జరుపుతున్నప్పుడు పరిశీలన చేసి ప్రభుత్వం దృష్టికి తెస్తే బాగుండేది కానీ, కంప్లైంట్స్ ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడేమౌతోందంటే, గతంలో జిల్లాపరిషత్, ప్లానింగ్ బోర్డులు ఉన్నప్పుడు, జిల్లాలో ఉన్న పనులు ఏ డిపార్ట్‌మెంట్‌లో ఏ పనులు ఏ గ్రాంట్‌లో మంజూరయ్యాయనే సమాచారం ఎమ్.ఎల్.ఏ.లకు ఎమ్.పి.లకు సర్క్యులేషన్‌లో వెళుతుండేది. ఇప్పుడు ఆ సిస్టమ్ లేదు. ఎవరికీ తెలియడం లేదు. ఎక్కడైనా పనులు జరుగుతుంటే ఏమైనా పనులు చేస్తున్నారా అని మనం అడగాల్సి వస్తోంది. అడిగితే ఏవో పనులు జరుగుతున్నాయని, ఎంత అమౌంట్ మంజూరైందంటే తెలియదని అక్కడి వారు చెపుతున్నారు. అక్కడ ఉన్న అధికారిని అడిగితే, ఇన్ఫర్మేషన్ చట్టం క్రింద మీరు ధరఖాస్తు చేసుకోండి అంటున్నారు. ఎమ్.ఎల్.ఏ.లకు ఇన్ఫర్‌మేషన్ చట్టం క్రింద అడిగి తెలుసుకోవాల్సిన పని లేదు. ఇంతకు ముందు మీరు మాట్లాడుతూ, మీకు

రిప్లై రాకపోతే నా దగ్గరకు రండి రిప్లై తీసుకోడానికి అన్నారు. ఒకవేళ అలా రాకపోతే, ప్రివిలేజ్ క్రింద మీరు డెప్యూటి ఛైర్మన్‌కి రెఫర్ చేసే పరిస్థితి ఉంది. అటువంటిది కాకుండా, ప్రతి వారికి ఒక అలవాటైపోయింది. ప్రతిదీ ఇన్ఫర్మేషన్ చట్టం క్రింద అడగాలి, ఎమ్.ఎల్.ఏ., ఎమ్.పి.లను అదే ప్రశ్నిస్తున్నారు. వర్క్స్ ఏమి జరుగుతున్నాయో తెలియని పరిస్థితి ఈ రోజు రావడం జరిగింది. ఏ గ్రాంట్ క్రింద ఎంతుందో తెలియదు. ఎవరు పనులను చేసి ఎంత డ్రా చేస్తున్నారో తెలియదు. కాంట్రాక్టర్ యుగమైపోయింది. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వర్క్స్ ఏవైతే అలాట్ చేశారో ఎవైతే పనులు టేకప్ చేసిందో ఈ వర్క్స్‌ని మీరు క్యాన్సిల్ చేశారా? లేదా? ఎవరి డిపార్ట్‌మెంట్ పనులు వారు వేరే డిపార్ట్‌మెంట్స్‌కి ఎంట్రస్ట్ చేసుకొనే పద్ధతిలో వెళుతున్నారా? ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వారు అక్రమంగా ఎంట్రస్ట్ చేసిన పనులను రద్దు చేయాల్సిన బాధ్యత ఉంది. దీని విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలి. మీరు రద్దు చేయరు. మీరు సంబంధిత డిపార్ట్‌మెంట్‌తో సంప్రదించి వాటిని రద్దు చేయాల్సిన బాధ్యత మీరు తీసుకోవాల్సి ఉంది.

రెండవది, ఇంత వరకు ఐదు కోట్ల రూపాయలు అక్రమ ఆస్థులు వచ్చాయి. వాటిని కాన్ఫిస్‌కేట్ చేశారా లేదా? చేయకపోతే, ఇవన్నీ కూడా తప్పుడు రిజిస్ట్రేషన్స్‌కి వెళ్లే పరిస్థితి వస్తుంది. ఈ ప్రాపర్టీస్‌పై రిజిస్ట్రేషన్స్ బ్యాన్ చేసి విషయమై ఒక ఉత్తర్వుని రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద మీరు జారీ చేయాల్సిన అవసరం ఉంది. దీని నిమిత్తం మీరు రిజిస్ట్రేషన్ శాఖకు ఒక లెటర్ వ్రాయాలి. Registration Department వారు in turn they have to issue another G.O., ఈ రిజిస్ట్రేషన్స్ జరుగకుండా బ్యాన్ చేసే విధంగా వారు ఒక జి.ఓ. జారీ చేయాలి. ఎవరైతే వర్క్స్ తీసుకొన్నారో... మీరు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ఎవరు వర్క్స్ ఇచ్చారో వారు హ్యాపీగా ఉన్నారు. అక్రమంగా వర్క్స్ ఇచ్చిన ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ ఏమయ్యారు? మంత్రులు ఏమయ్యారు? జీఓ ఇష్యూ చేస్తే మంత్రి సంతకం ఉంటుంది. మంత్రి సంతకం లేకుండా ఇస్యూ చేయడానికి లేదు. వారు ఏ రకంగా జీఓ.లు జారీ చేశారు? వారు బాధ్యులు కాదా? మంత్రులు ఇప్పటికైనా మేలుకొని, పనులను ఎందుకు రద్దు చేయడం లేదు? ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ మమ్మల్ని మిస్‌లీడ్ చేశారని, ఈ రకంగా చేశారని ఇప్పటికైనా వారుఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేయవచ్చు కదా. అదీ లేదు. ముఖ్యమంత్రి గారు ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ కూడా, ఈ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ కూడా లెక్క చేయకుండా కేవలం ఒక ఇ.ఇ. తాలుకా డైరెక్ట్ నెగోసియేషన్స్ వల్ల ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్, మంత్రులు ఆర్డర్స్ ఇచ్చారంటే, వారిపై ఏరకమైన చర్య తీసుకొంటున్నారు? టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో అది ఇన్‌క్లూడ్ చేయాలి. దీనికి బాధ్యులైన ఐఏఎస్. మరియు మంత్రులను ఐడెంటిఫై చేయాలన్న విషయాన్ని కూడా terms of referenceలో include చేయాలి. అది ఎందుకు చేయలేదు? ఐ.ఏ.ఎస్.లు, ఆఖరుకి చీఫ్ సెక్రెటరీ గారు... ఆయనకు ఎంతవరకు ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందో తెలియదు. ఆయన ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందా, లేదా అన్నది మనం చర్చించాల్సిన సమయం కాదు. ఏది ఏమైనా ఆ లెవల్‌లో ఎలిగేషన్స్ వచ్చాయి. ప్రిన్సిపాల్ సెక్రెటరీ, సెక్రెటరీ, డైరెక్టర్, చీఫ్ సెక్రెటరీ మరియు మంత్రి .....

మ. 12.00

దీని మీద ఎవరికీ కింది స్థాయిలో ఎంక్వయిరీ చేసే అధికారం లేదు. కాబట్టి సిటింగ్ హైకోర్టు జడ్జితో ఎంక్వయిరి జరిపించడానికి చర్య తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, విషయాలు అన్నీ ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. లోతుగా చర్చించాలంటే ధర్మ యుద్ధమే చేయాలి. అనుమానం లేదు. మరి బాపిరాజు గారేమో పేర్లు ప్రస్తావించ

వద్దన్నారు. పేర్లు ప్రస్తావించే పరిస్థితి నాకు కూడా లేదు. ప్రస్తావించ వలసిన పరిస్థితి వస్తే మీకు చెప్పకుండా చేయను.

అధ్యక్షా, ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ 2002 డిసెంబరు 27 వ తేదీన జీవో నెంబర్ 122 ద్వారా ఫలానా మత్స్య శాఖకు చెందిన ఇంజనీర్‌కే పనులు అప్పచెప్పండని పశు సంవర్థక శాఖకు డైరెక్షన్ యిస్తున్నారు. ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో ఆయన ఫలానా శాఖకే పనులు అప్పగించమని చెబుతున్నారు. Principal Secretary was involved. జీవో కూడా ఆయన ఇష్యూ చేశారు. ఆయన అన్నట్లు ఏమిటబ్బా ఇంత మొన గాడు ఎక్కడ నుంచి వచ్చాడు అనిపిస్తుంది. తన ఇన్‌ఫ్లుయెన్సుతో కొట్టిస్తాడో తిట్టిస్తాడో తెలియదు. ఇప్పుడు కూడా మిమ్మల్ని మమ్మల్ని ఏంచేస్తాడో తెలియదు. ఎందుకంటే పెద్ద వాళ్లు అంటున్నారు, ఈ 10 ఏళ్లలో ఎవరూ ఇతనిని ఏమీ చేయలేదని. కాని 10 ఏళ్ల క్రితం పట్టుకున్నారు కదా. సి.ఎమ్. గారి దృష్టికి వెళ్లింది కదా. ఆయన కూడా నోట్ ఫైల్ మీద రాశారు ఈయనకు ఆర్థిక పరమైన హక్కులు యివ్వవద్దని. అయినా సరే మరో రెండేళ్లు గడిచాయి. ఇప్పుడు రూ. 5 కోట్లతో దొరికాడు. నా ఉద్దేశ్యం రూ. 30 లేక 40 కోట్లు దొరకాలి అతని దగ్గర. అతను చాలా మందిని ఇన్వాల్వ్ చేశాడు. పేర్లు చెప్పడానికి లేదు. సిటింగ్ జడ్జి ద్వారా చేస్తే ఆయన ధైర్యంగా చేస్తారు. ప్రస్తుతం ఉన్న వారి ఇంటిగ్రిటీ గురించి నేను క్వశ్చన్ చేయడం లేదు. నాకు కూడా ఆయన తెలుసు.

( శ్రీ పాల్వాయి గోవర్థన రెడ్డి నుంచి అభ్యంతరం )

గోవర్థన రెడ్డీ నీకు ఏమిటి అభ్యంతరం? సార్, మా ఫ్రెండుకేదో ఇబ్బంది వున్నట్టుగా వుంది. నేను కోరుతూ వున్నాను ఇటీజ్ మై బర్త్ రైట్. అతడు ఇన్‌ఫ్లుయెన్సు చేస్తున్నాడు. పెద్ద పెద్ద వాళ్లకు సంబంధ బాంధ వ్యాలున్నాయి. ఆయనకే ఆశ్చర్యంగా వుంది, నాకూ ఆశ్చర్యంగా వుంది. అయినా సరే ధైర్యం చేసి ఆన్సర్ చేస్తు న్నారు. వెలుగులోకి తెస్తున్నారు. I am also appreciating. 10 ఏళ్ల కాలం నుంచి ప్రభుత్వం కన్నుగప్పి పదుల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన ఒక ఇంజనీరు మీద చర్య తీసుకోవడానికి ఈ ప్రభుత్వం యిబ్బంది పడుతోంది. దీనికి ఫుల్ స్టాప్ పెట్టడానికే మరొకసారి సిటింగ్ జడ్జి ద్వారా విచారణ చేయించడానికి ఆదేశాలు యిస్తే మంచిదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. సెపరేట్‌గా చర్చ జరగాల్సిన ఎజెండాని ఒక క్వశ్చన్ కింద మార్చేశారు. నా పాయింట్ ఒక్కటే. మంత్రి గారు చెప్పిన సమాధానంలో అంతా బాగానే వుంది అన్నట్టు చెప్పారు. చిన్న చిన్న విషయాలు తెలియజేశారు. మంత్రి గారు ఒక మాట చెప్పారు. ఎమ్మెల్యేలు గాని, ఎమ్మెల్సీలు గాని ఒక్క ఫిర్యాదూ చేయలేదన్నారు. అదే సమయంలో తన అనుభవంలో తన నియోజక వర్గంలో నాణ్యత లేని పనులు చేశాడని చెప్పారు. నేనడుగుతున్నాను, ఎవరూ ఫిర్యాదు చేయకపో యినా తన నియోజక వర్గంలో చేసిన పాపాలకైనా స్పందించి వారంతట వారే చర్యలు తీసుకోవచ్చు కదా? అప్పుడెందుకు తీసుకోలేదు? మంత్రి గారికి వారి మీద మమకారం ఎందుకుంది? ఈ విషయం గురించి మంత్రి గారు సమాధానం చెప్పాలి. అంతా మంచి వాళ్లే కాని జరగాల్సినవి జరిగిపోయాయి. మంత్రి గారు ఎందుకు చర్య తీసుకోలేదు? ఇన్ని పాపాలు చేస్తూ వుంటే ఎందుకు చర్య తీసుకోలేదు? ఆ చర్యలు సరిపోవు. సిటింగ్ జడ్జి చేత విచారణ జరిపించండి.

MR. CHAIRMAN : Don't waste the time. Please take your seat. The matter has come to his notice. The Minister is there to answer.

శ్రీ ఎమ్. బుద్ధ ప్రసాద్ : సీతారాములు గారికి విషయాన్ని రాజకీయం చేయాలనే తప్ప మరొకటి కనిపించడం లేదు. మా నియోజక వర్గంలో జరిగింది నిజమే, కాని అది నేను మంత్రి అయ్యాక కాదు. ప్రతి పక్షంలో నేను శాసన సభ్యుడిగా వున్నప్పుడు, తెలుగు దేశం ప్రభుత్వం వున్నప్పుడు జరిగిన కార్యక్రమం యిది. దీని మీద నేను రిపోర్టు యివ్వలేదని వారు ఎందుకనుకుంటున్నారు? నేను కలెక్టరుకు రిపోర్టు యివ్వడం జరి గింది. ఆ నాటి కలెక్టరు ప్రభాకర రెడ్డి గారు వచ్చి పరిశీలించడం కూడా జరిగింది. నేను రాజకీయం చేయాలనుకోవడం లేదు కాబట్టి గాని, ఇంకా మాట్లాడాలంటే, ఆ భవనాలను నిర్మాణం చేసింది ఆ నాటి మంత్రి గారి సోదరుడే. నేను రిపోర్టు చేయకపోవడం అన్నది లేదు. దానికి జిల్లా కలెక్టరు బాధ్యుడు. నేను చెప్పాక జిల్లా కలెక్టరు వచ్చి చూడటం జరిగింది, దాని మీద పనులు పూర్తి చేయించడం జరిగింది. అది నా మనసులో వుంది. నేను చెప్పేది చెప్పాను. నేనేమీ వాస్తవాలను దాయలేదు. ఫిర్యాదు చేయలేదని మీరెందుకనుకుంటు న్నారు? శాసన సభ్యుడిగా నేను ప్రతిపక్షంలో వున్నప్పుడు ఫిర్యాదు చేయడం జరిగింది.

సార్, సిటింగ్ జడ్జి గురించి డిమాండు చేశారు. కానీ, మీకు తెలుసు. సుప్రీం కోర్టు ఒక తీర్పు యిచ్చింది. సిటింగ్ జడ్జలను యిటువంటి పనులకు వినియోగించవద్దని. అందువల్ల రిటైర్డ్ జడ్జిని వేయడం జరిగింది. ఆ విషయం మీకు కూడా తెలిసే అడుగుతున్నారు. ఈ రిటైర్డ్ జడ్జి కూడా సామాన్యుడు కాడు. కాబట్టి సమగ్రంగా నిర్దిష్టంగా విచారణ జరుగుతుందని విశ్వాసంతో మేం వున్నాము.

ఇందాక దాడి వీరభద్ర రావు గారు చెప్పారు, మినిస్టర్లను, ఐఏఎస్ ఆఫీసర్లనూ కూడా బాధ్యుల్ని చేస్తే బాగుంటుందని. అంటే, దానిలో పేర్లు చేర్చక పోయినా, దాని మీద సంతకం పెడితే ఆ శాఖ మంత్రికి కూడా బాధ్యత వస్తుంది. సంబంధిత అధికారులకు కూడా వస్తుంది. అందులో అనుమానం లేదు. పొరపాట్లు ఏమైనా జరిగితే, ఎటువంటి పరిస్థితుల్లో కూడా వేరే విధంగా జరగదని కూడా మనవి చేస్తున్నాను. ఏది ఏమైనా యిటువంటి పరిస్థితులు భవిష్యత్తులో జరగకుండా చూడాలి.

వీరభద్ర రావు గారు ఇందాక ఒక విషయం గురించి చెప్పారు. ఏమేమి వర్క్సు జరుగుతున్నాయో మాకు తెలియడం లేదని అన్నారు. ప్రతి జిల్లా పరిషత్తు సమావేశంలో ఏ ఏ పనులు జరుగుతున్నాయో ఆయా శాఖలు సంబంధించిన జాబితాలు యిస్తాయి. అయితే దురదృష్టవశాత్తూ జిల్లా పరిషత్తుల్లో మత్స్యశాఖపై చర్చ జరగదు. అది ఒక సమస్య. నేను కూడా జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు సమావేశాలకు వెళుతున్నాను. ఏవో రెండు శాఖల మీద చర్చ జరిగి ముగిసిపోతుందేతప్ప మత్స్య శాఖ మీద ఎప్పుడూ అక్కడ చర్చ జరగడం నేను చూడలేదు. అందుచేత సమాచారం లేదని కాదు. నియోజక వర్గంలో జరిగే పనులు శాసన సభ్యుడికి తెలియకుండా వుండవు. కాబట్టి కొన్ని విషయాలు ఆత్మ విమర్శ చేసుకుని ఇప్పటికైనా సమగ్రమైన ఆలోచనతో యిటువంటి పరిస్థితులు ముందు ముందు రాకుండా, రాజకీయాలకు అతీతంగా చర్యలు చేపట్టి నాణ్యతా ప్రమాణాలతో పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత మనమీద వుందని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Item no. 2 in the Agenda is deemed to have been laid on the Table of the House.

సభాసమక్షంలో ఉంచిన పత్రాలు

1. A copy of the Statement on Half Yearly Review trends in receipts and expenditure in relation to the Budget at the end of the Half Year of the Financial Year 2008-2009, as required under Section 11 (1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005,

2. A copy of Annual Statement of Accounts of Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2004.2005 in compliance with the Section 104 (4) of the Electricity Act, 2003 and

3. A copy in each of the Annual Administration Report of Andhra Pradesh Khadi and Village Industries Board for the years 1998-99 to 2002-2003 and 2003-04 to 2007-08, in compliance with Section 22 (2) of Andnra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

MR. CHAIRMAN: Now the House is adjourned for tea for 15 minutes.

(The House then adjourned for tea for 15 minutes, at 12.09 pm)

మ. 1.00

(**THE HOUSE RE-ASSEMBLED AT 1.08 P.M. WITH THE HON'BLE CHAIRMAN IN THE CHAIR.)**

Mr. CHAIRMAN : Committee reports are deemed to have been laid on the Table of the House.

కమిటీ నివేదికల సమర్పణ

**(i)** అంచనాల సమితి నివేదికలు

Sri B. Kamalakar Rao : Member of the committee a estimates : Sir, i beg to lay on the table of the house.

" A copy in each of the 6th, 7th and 8th reports of the committee on estimates on Minorities, welfare, yourth services & sports and Housing Departments for the year 2006-2008".

MR. CHAIRMAN : Reports presented.

**(ii)** ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక

SRI CH. SUDHAKAR RAO, Member of the committee on Public Accounts". Sir, I beg to lay of on the Table of the House.

"A copy of the Eleventh report of the committee on Public Accounts (2007-2008) on Regularisation of Excess Expenditure over voted Grants and changed Appropriation Accounts for the year 1992-1998 to 2003-2004".

MR. CHAIRMAN : Report presented.

ప్రకటన

సభా సమక్షంలో ఉంచిన 22 నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – మొదలగు వాటి గురించి

MR.CHAIRMAN: I am to announce to the House that as per practice answers to 22 starred questions, 2 un-starred questions and 7 Short Notice Questions which were not included in the list till 12th February, are placed on the table of the House. They shall form part of the proceedings of this House.

I am to announce to the House that in respect of the Starred, Un-Starred, and Short Notice Question and Notices under Rule, 70. and 311 admitted and communicated to the department for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members and copy to the Department.

Now, short discussion.

మ.1.10

లఘు చర్చ

సత్యం, మేటాస్, వాటి సంబంధిత సంస్థలలో అక్రమాల గురించి

శ్రీ దాడి వీరభద్రరావుః- అధ్యక్షా, ఇటీవల భారత దేశంలో ఉన్నటువంటి యువతకు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి యువతకు చాలా ఆశ్చర్యకరమైనటువంటి పరిణామాలు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది. సుమారుగా 500 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉద్యోగాలు వస్తాయి, స్థిరపడతాం, ఆర్జించుకుంటాం, మన కుటుంబాలు బాగుపడతాయి అనుకున్నటువంటి యువత ఇవ్వాళ ఫ్రస్టేషన్‌లో వచ్చేటటువంటి పరిస్థితి రావడం జరిగింది. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు ఇంజనీరింగ్ కాలేజెస్‌ను ఎక్కువగా పెట్టి కర్నాటక, తమిళనాడు మొదలైన ప్రాంతాలకు మన విద్యార్థులు వెళ్లవలసిన అవసరం లేకుండా ఒక విధమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగింది. దాని వల్ల ఆంధ్రప్రదేశ్‌లో వుండే అనేక మంది విద్యార్థులు జాతీయంగానూ, అంతర్జాతీయంగా ఇతర దేశాలలో కూడా మంచి ఉద్యోగాలు పొంది వున్నారు. వాళ్లను చూసి మన జీవితాలు బాగుపడతాయి అని ఆశించే రోజులు వుండెను. ఇటీవల పార్టీ ఆఫీసులో ఒక రిఫరెన్సుకు వచ్చినప్పుడు గ్రామాలలో యువకుల సంఖ్య ఎంత అని చంద్రబాబునాయుడు గారు అడిగినప్పుడు మాలో ఒక నాయకుడు అతని ఊరు పేరు నాకు జ్ఞాపకం రావడం లేదు మా ఊరిలో అంతా పెద్దవాళ్లే గాని కుర్రవాళ్లు లేరు అని చెప్పారు. అంటే ఆయనకు కోపం వచ్చింది. ఇదేంటి కుర్రవాళ్లు లేకపోవడం ఏమిటి, యూత్ లేని విలేజెస్ ఏముంటుంది అని అంటే లేదు సార్ ప్రమాణం చేసి చెబుతున్నాను మా ఊరిలో వున్నవాళ్లందరు పేరెంట్సు వున్నారు. మా ఊరు చాలా చిన్న ఊరు. ఆ ఊరిలో వున్న కుర్రవాళ్లందరు విదేశాలలో చదువుకుంటున్నారు. అక్కడి నుంచి డబ్బులు పంపిస్తున్నారు. తల్లిదండ్రులు ఇక్కడ వుంటున్నారని చెప్పడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో ఎక్కువ మంది యువత క్వాలిఫై అయిన వాళ్లు ఉద్యోగాలు సంపాదించుకోవడం జరిగింది. నేను ఒకసారి ట్రైన్‌లో వెళుతుంటే అయిదుగురు అమ్మాయిలు కనిపించారు. ఎక్కడికమ్మా వెళుతున్నారంటే సత్యం కంప్యూటర్స్‌లో ఉద్యోగం వచ్చిందండీ అన్నారు. మీరు ఏం చదువుకున్నారు అని అంటే B.Tech (Electrical) చదువుకున్నామన్నారు. ఇదేంటమ్మా మిమ్మల్ని ఎలక్ట్రికల్ వింగ్‌కేమైనా వేశారా అని అడిగితే లేదు సార్ మాకు సత్యం కంప్యూటర్స్‌లో కంప్యూటర్స్‌కు

సంబంధించి క్వాలిఫైడ్ పీపుల్ శార్టేజ్ వచ్చింది, అందుచేత మమ్మల్ని అలో చేసి జాబ్ ఇచ్చారు. మాకు ఆరు నెలలు ట్రైనింగ్ ఇస్తారట. ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత మాకు పోస్టింగ్ ఇస్తున్నారండీ. సంవత్సరానికి రూ.5 లక్షల ప్యాకేజీ యివ్వడానికి నిర్ణయించారు అన్నారు. ఈ విధంగా ఎవరూ ఊహించనటువంటి అనూహ్యమైన మార్పులు యూత్‌లో రావడం జరిగింది. కాని ఇవ్వాళ పరిస్థితి చూస్తే ఏ రకంగా అయితే లుంబినీ పార్కులో బాంబు పేళుల్లు జరిగాయో దాన్ని మించినటువంటి బాంబు పేలుడు ఇవ్వాళ మనం చూడటం జరిగింది.

సత్యం కంప్యూటర్స్ కొలాప్స్ అయ్యే పరిస్థితి చూసినట్లైతే ఇది సత్యం కంప్యూటర్స్‌కు ఎంత నష్టం అన్నది ప్రక్కన పెడదాం, ఈ రాష్ట్రంలో వున్న యువత ఎంత నష్టపోయారన్నది మనం ఆలోచించాల్సిన విషయం. ఇవ్వాళ పేరెంట్సు గాని, స్టూడెంట్సు గాని షాక్ తినే పరిస్థితిలో వున్నారు. చదువుకున్న స్టూడెంట్సు మాకు ఫ్యూచర్ వుంటుందా అండీ అనే పరిస్థితి. అసలే వరల్డ్‌లో వుండే ఆర్థిక ఇబ్బందులు. అమెరికాలో ఒబామా ఎవరూ మా దేశానికి రావడానికి వీలు లేదు, అవుట్ సోర్సింగు వ్యాపారం తగ్గించాలి, ఇండియన్స్‌ను వెనక్కి పంపించండి, ఇక్కడున్నటువంటి వారికి ఎంప్లాయ్‌మెంటు క్రియేట్ చేయండి అని బయటికి పంపించే పరిస్థితులలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఏవైతే వున్నాయో ఆ కంపెనీస్‌లో ఉద్యోగాలు తొలగించడం ప్రారంభించారు. ఇండియాలో వున్న సాఫ్ట్‌వేర్ కంపెనీలలో కూడా బిజినెస్ తగ్గిపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నది. ఆ విధంగా తొలగించిన తర్వాత మళ్లీ రెండు నెలలు పోయిన తర్వాత రండి అంటే పోనీ ఈ రెండు నెలలూ సర్వీసులో వుండేలాగా చూడండి, రెండు నెలల తర్వాతనే మేం వస్తాం, ఈ రెండు నెలలూ మీరు జీతాలు ఇవ్వవలసిన అవసరం లేదు అంటే సరే జీతాలు ఇవ్వనవసరం లేకుండా రోల్స్‌లో వుండే విధానంలో సత్యం కంప్యూటర్స్ కాని, విప్రో కంపెనీ కాని, ఇన్ఫోసిస్ కాని లేదా మరో కంపెనీ కాని ఇవన్నీ కూడా అగ్రిమెంటు కుదుర్చుకోవడం జరిగింది.

ఇటువంటి పరిస్థితులలో ఇవ్వాళ సత్యం కంప్యూటర్స్ ఒక్కసారిగా ఏమైందని చూసినట్లైతే మనకు ఆశ్చర్యకరంగా వున్నటువంటి పరిస్థితి. మొట్ట మొదట ఈ కంపెనీ బయట పడాలి. అందరూ ఆశించేటటువంటిది. ఈ కంపెనీ కొలాప్స్ అవ్వాలని ఎవరూ కోరుకోవడం లేదు. ఈ కంపెనీ నిలబడాలి. ఈ కంపెనీ తాలూకు ప్రభావం పడితే ఇతర కంపెనీలు విప్రో, ఇన్ఫోసిస్ మొదలైన వాటికి కూడా ప్రమాదం వచ్చే పరిస్థితి వుంది. ఎంతో మంది నిరుద్యోగులయ్యే పరిస్థితి వస్తుంది. కాలేజెస్ అన్నీ కొలాప్స్ అయ్యే పరిస్థితి వస్తుంది. ఎడ్యుకేషన్ రంగమే పూర్తిగా పాడయ్యే పరిస్థితి వచ్చింది. అందువల్ల దీన్ని ఏదో ఒక రకంగా నిలబెట్టుకోవాలనే ధ్యాస అందరిలోనూ ఇవ్వాళ యునానిమస్‌గా వుండటం అనేది జరిగింది. ఈ కంపెనీని నిలబెడితే అన్ని కంపెనీలు నిలబడతాయి. దీన్ని ఏదో ఒక రకంగా గట్టెక్కించాలన్నది అటు ప్రభుత్వం కానివ్వండి, ఇటు ప్రజలు కానివ్వండి అందరు కూడా కోరుకునే విషయం.

ఇవ్వాళ చూసినట్లైతే రక రకాల సిట్యువేషన్స్ మనకు కనిపిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు అయితే సత్యం కంప్యూటర్స్‌ను బ్యాన్ చేసిన పరిస్థితి. సుమారు పది సంవత్సరాలకు వ్యాపారం ఇవ్వడానికి వీలు లేదు అని సత్యం కంప్యూటర్స్‌ను బ్యాన్ చేసినటువంటి పరిస్థితులు. దానితో పాటుగా మరో రెండు కంపెనీలను కూడా బ్యాన్ చేసిన పరిస్థితులు కూడా రావడం అనేది జరిగింది. ఈ పరిస్థితి ఏ రకంగా వచ్చింది, దానికి కారణం ఏమిటంటే ప్రపంచ బ్యాంకు అన్నట్లుగా మీరు బిజినెస్ సంపాదించుకోవడం కోసం మా ప్రపంచ బ్యాంకు ఉద్యోగులకు మీరు అవినీతిని ప్రోత్సహించారు. డబ్బు మీరు ఆఫర్ చేశారు. ప్రపంచ బ్యాంకు ఉద్యోగులను కూడా అవినీతిపాలు చేసిన వారు కాబట్టి సత్యం కంప్యూటర్స్‌ను మేం బ్యాన్ చేయడం జరిగిందనేది only on

the charges of corruption, offering of the corruption, దాన్ని మేం బ్యాన్ చేశాము అని వారు స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది.

MR.CHAIRMAN:- Whether it is attemptive to correupt or corrupted?

శ్రీ దాడి వీరభద్రరావుః- మొత్తం మీద మీరు మా ఉద్యోగస్థులను అవినీతి పరులను చేయడానికి ప్రయత్నించినందుకు అని వచ్చింది సార్. మరి already ఇచ్చేశారో లేదో అన్నది ఆ వివరాలు స్పష్టంగా రాలేదు. మొత్తం మీద ఈ చార్జెస్ మీదనే వాళ్లు దీన్ని బ్యాన్ చేయడం జరిగింది. మరో రెండు కంపెనీలు కూడా బ్యాన్ చేసే పరిస్థితి రావడం అన్నది జరిగింది. సత్యం కంప్యూటర్స్ రాజుగారు వున్నారంటే వారు సడన్‌గా ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. వారు మైటాస్ కంపెనీని కొనుగోలు చేయడానికి చేసినటువంటి ప్రయత్నం ఒకసారి వెలుగులోకి తీసుకురావడం జరిగింది. చక్కగా వున్న సత్యం కంప్యూటర్స్‌ను దానికి అటాచ్ చేసి తీసుకురావడానికి ప్రయత్నం చేయడం, దానితో వీధిలో పడటం, దీని మీద కాంట్రిబ్యూట్ అయిన ప్రజలందరు షేర్ హోల్డర్స్ అందరు కూడా రివోల్ట్ అవ్వడం, తీవ్రమైనటువంటి వ్యతిరేకత రావడంతో ఈ కుంభకోణం వెలుగులోకి రావడం అనేది జరిగింది. లేకపోతే ఇది వచ్చి వుండేది కాదు. ఆయన ఆ ప్రయత్నం చేసి వుండకపోతే ఇప్పటికి కూడా తెలిసుండేది కాదేమో. చివరికి ఆయన గత్యంతరం లేని పరిస్థితులలో ఆయన స్టేట్‌మెంటు ఇవ్వడమనేది కూడా జరిగింది. ఆయన స్టేట్‌మెంటుతో ఇదంతా కూడా నేను చేసినటువంటిదే, ఇవన్నీ కూడా చేయక తప్పని పరిస్థితులలో నేను చేశాను అని చెప్పి సత్యం కంప్యూటర్స్‌ను, ఆ స్థాయి నిలబెట్టడం కోసం నేను ఏదో చేశాను అని చెప్పడం జరిగింది. రూ.7 వేల కోట్ల రూపాయల వరకు కూడా దుర్వినియోగం జరిగిందని ఆయన అంగీకరించడం జరిగింది. అది నిజానికి ఆయన అంగీకరించింది అదే ఫిగరు. కాని డీటైల్స్‌లోకి వెళ్లినట్లైతే ఇంకా ఎన్ని వేల కోట్ల రూపాయలు స్కాం ఇందులో కనిపిస్తుందో మనకు తెలియని పరిస్థితులు కనబడుతున్నాయి. అన్ని రకాలుగా కూడా చూసినట్లైతే చాలా బాధాకరమైన పరిస్థితి మనకు కనిపిస్తుంది. దీన్నుంచి బయటపడడానికి వెంటనే ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? మొట్టమొదటిసారిగా నాకు విశాఖపట్టణంలో తెలిసిన వెంటనే నేను స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది. వెంటనే ఈ సంస్థను నిలబెట్టాలి, నిలబెట్టడానికి తగినటువంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం అవనివ్వండి, కేంద్ర ప్రభుత్వం అవనివ్వండి వీటన్నింటిని కూడా తీసుకోవడం అవసరమని చెప్పడం జరిగింది.

మ. 1.20

భారతదేశంలో గతంలో ఏవైతే స్కామ్స్ ఉన్నాయో వాటిని మించిన స్కామ్‌గా వరల్డ్ రికార్డ్‌గా క్రియేట్ అయ్యింది. హర్షద్ మెహతా సెక్యూరిటీ కుంభకోణం 4100 కోట్లరూపాయలతో జరిగింది. సి.ఆర్.బి క్యాపిటల్ 1031 కోట్లరూపాయలు, 2000వ సంవత్సరంలో యు.ఎస్. 64 కుంభకోణం 3300 కోట్లరూపాయలతో, కేతన్‌పరేఖ్ కుంభకోణం 3800 రూపాయలతో, సత్యం కంప్యూటర్స్ ఏడు వేల కోట్ల రూపాయలతో, బోఫోర్స్ కుంభకోణం 69 కోట్ల రూపాయలతో, లాలూ ప్రసాద్ గడ్డి కుంభకోణం 700 కోట్ల రూపాయలతో జరిగింది. ఆరోజు ఇన్ని కుంభకోణాలు జరిగాయి. స్టాంపుల కుంభకోణం గురించి నేను హౌస్‌లో ఎక్స్‌పోజ్ చేసాను. ఏది ఏమైనా భారతదేశంలో అన్ని కుంభకోణాల కంటే మించిన కుంభకోణం సత్యం కుంభకోణం. దానిని డామినేట్ చేసే కుంభకోణం ఏద్తైనా ఉంటే రిఫర్ చెయ్యండి. ఇటువంటి పరిస్థితులలో దీనిని ఏ విధంగా ట్యాకిల్ చెయ్యాలో చెప్పండి. మేటాస్‌కి దీని తాలుకా నిధులన్నీ డైవర్ట్ చేసినట్లు కనబడుతోంది. ముఖ్యమంత్రి గారు సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేశారు. అకౌంట్స్ సీజ్ చెయ్యడం జరిగింది, రెయిడ్స్ చెయ్యడం జరిగింది. కర్నాటకలో అదే విధంగా ఇతర ప్రాంతాలలో ఇతను కొన్న భూముల విషయాలను బయట పెట్టడం జరిగింది. సుమారు 8 వేల

నుండి 10 వేల ఎకరాల భూములను కొన్నట్లుగా సి.బి.సి.ఐ.డి దర్యాప్తులో తేలింది. సత్యం, మేటాస్‌కి ప్రభుత్వం 3166 ఎకరాల భూమలిచ్చింది. ఇన్ని కంపెనీస్‌ని సత్యం ఫ్లోట్ చేసిందంటే ఆశ్చర్యకరం. వీటన్నింటికీ ఎర్నింగ్ సోర్స్ ఓన్లీ సత్యం. సత్యం అమౌంట్ అంతా తీసుకెళ్లి ఆయనకి ఇస్తే ఆయన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారిగా కన్వర్ట్ అయిపోయారు. ఒక కాంట్రాక్టర్‌గా కన్వర్ట్ అయ్యారు. ప్రపంచంలోనే వింత ఇది. ఇటువంటి వింతను ఇవ్వాళ మనం చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇతరత్రా ఆస్తులను అక్కడ పెట్టడం జరిగింది. కొన్ని వందల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ సి.బి.సి.ఐ.డి సీజ్ చేశారు. వాటికి సంబంధించి ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్ అవ్వకుండా చర్యలు తీసుకున్నట్లు పేపర్‌లో రావడం జరిగింది. సి.బి.ఐ ఎంక్వయిరీ జరుగుతుంది. సెబీ వాళ్లు సత్యం కంప్యూటర్స్ యాజమాన్యాన్ని ఇంటరాగేట్ చేయడానికి అవకాశం లేకపోయింది.. సెబీ వాళ్లు ఇంటరాగేట్ చేయడానికి అనుమతి కూడా రాకపోతే సుప్రీంకోర్టుకి వెళ్లి అనుమతి తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఫ్రీగా ఏ ఏజెన్సీ అయిన ఎంక్వయిరీ చేసే విధానానికి మన ప్రభుత్వం గాని, కేంద్రప్రభుత్వం గాని ఈజీగా అనుమతించే పరిస్థితి ఎందుకు రావడం లేదనే అనుమానాలు వస్తున్నాయి.

అధ్యక్షా, సి.బి.ఐ ఎంక్వయిరీ వేయాలని మేము అడిగాము. అరవై ఆరు దేశాలలో ఉన్న కంపెనీ ఇది. అవసరమైతే ఇంటర్‌పోల్ ఏజెన్సీల ద్వారా ఎంక్వయిరీ చేయించాలని అడిగాము. ఏమీలేకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సి.బి.సి.ఐ.డితో ఎంక్వయిరీ చేయిస్తే ఏమి వస్తుంది? ఇది ఇంటర్నేషనల్ ఇష్యూ. It is not a state issue. It is not a national issue. అరవై ఆరు దేశాలతో సంబంధం ఉంది. ఈ విషయమై ముంబై కోర్టులో, సుప్రీంకోర్టులో, టెక్సాస్ కోర్టులో కేసులు వేశారు. టెక్సాస్ కోర్టులో కేసు వేసినప్పుడు అక్కడ న్యాయకోవిదులు చెప్పిన ప్రకారం సత్యం కంప్యూటర్స్ యజమానికి రెండు వందల సంవత్సరాల ఇంప్రిజన్‌మెంట్ ఇవ్వాలని అన్నారు. ఇది గ్రేవ్ మిస్టేక్ ఇన్ క్రైం. It is a global issue. అటువంటి గ్లోబల్ ఇష్యూపై ఏమి చెయ్యడానికని సి.బి.సి.ఐ.డి వారు ఎంటర్ అయ్యారని అడుగుతున్నాను. దీనంతటికీ కారణం ఏమిటంటే, మెయిన్‌గా సత్యం కంప్యూటర్స్ ఆ సాఫ్ట్‌వేర్ బిజినెస్‌ని చేసుకోనివ్వకుండా ప్రభుత్వం కంప్యూటర్ కంపెనీలను, సాఫ్ట్‌వేర్ కంపెనీలను పిలిచి రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రింద కన్వర్ట్ చేసి వాళ్లకు భూములు, వర్క్స్ ఇచ్చి మీరు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకోండి, కాంట్రాక్ట్స్ చేసుకోండి, జలయజ్ఞానికి సంబంధించిన వర్క్స్ చేసుకోండి అని 36 వేల కోట్ల రూపాయల వర్క్స్‌ని మేటాస్ సంస్థకు అప్పజెప్పడం జరిగింది. ఈ డబ్బంతా వాటాగా పెట్టడం జరిగింది. ఆశకు అంతు లేదు. ఓవర్‌గ్రీడింగ్. ఇన్నాళ్లు సంపాదించిన ఖ్యాతి కంటే డబ్బే ముఖ్యమని ఆయన ఆలోచించి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రాధాన్యతనిచ్చారు, కాంట్రాక్టర్‌గా బ్రతకడానికి ప్రాధాన్యతనిచ్చాడు, డబ్బు ఈజీగా ఎర్న్ చేసుకోడానికి ప్రాధాన్యతనిచ్చాడు. లక్షల మంది జీవితాలను పణంగా పెట్టడానికి ఆయన ఏమాత్రం వెనుకాడలేదు. ఇది ఎవరు చేశారు ఎందుకు చేశారు అనే విషయాన్ని పక్కన పెడదాము. అతనిని కరప్ట్ చేసి, కరప్షన్ వైపు వెళ్లేలా చేసి, డబ్బు లాలస చూపించి, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా కన్వర్ట్ చేసిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మనవిచేస్తున్నాను.

సత్యం కంప్యూటర్స్ ఒకటే కాదు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఇంకా ఉన్నాయి. ఇతర సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ల్యాండ్స్ ఇవ్వడం జరిగింది. వాటికి సంబంధించిన కుంభకోణం ఎప్పుడు బయటకి వస్తుందా అని ఆందోళనగా ఉంది. ఇన్‌ఫోసిస్ వారు కూడా రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి దిగారు. అవి ఎప్పుడు కొలాప్స్ అవుతాయా అని ఆందోళనగా ఉంది. ఇవన్నీ ఆందోళనకరంగా మారే పరిస్థితులు వస్తున్నాయి. రామలింగరాజును ఆనాడు బిల్‌క్లింటన్ పక్కన కూర్చోబెట్టారని సభ్యులు అంటున్నారు. ఆ పాపం మీది కాదా అంటారు. ఆనాటికి ఆయన రియల్‌ఎస్టేట్ వ్యాపారి కాదు. అప్పటికీ సాఫ్ట్‌వేర్‌లో ఇండస్ట్రియలిస్ట్‌గా, ప్రపంచంలోనే ఖ్యాతి గాంచిన వాడు

కాబట్టి ఆయన్ని వేదిక మీద కూర్చోబెట్టడం జరిగింది. మేము వారిని ఆనర్ చెయ్యడం జరిగింది. అంతమాత్రాన మేము తప్పు చేసినట్లు కాదు. ప్రభుత్వం డబ్బుతో సత్యం కంప్యూటర్స్ సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్లుగా 108 సర్వీసులు, 104 సర్వీసులు నడుపుతున్నారు. ఈ విధంగా నడుపుతుంటే కళ్లు ఆర్పకుండా చూస్తున్నారు. ఖ్యాతి ఎవరిది? (*)

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

మూడు నెలలు పోతే అన్నింటిపై విచారణ జరిపిస్తాము. అన్నీ బయటకు వస్తాయి. Please wait for three months. మూడు నెలలు ఆగండి

ఛైర్మన్ : వీరభద్రరావు గారు కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ దాడి వీరభద్రరావు : సభ ఆర్డర్‌లో లేదు సార్. నేను కంక్లూడ్ చేస్తాను.

మ. 1.30

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, సభకు ఆటంకం కల్గిస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వారు మాట్లాడిన మాటల్లో అభ్యంతరాలుంటే నేను వాటిని కరెక్ట్ చేస్తాను. వాటిని రికార్డుల్లోకి వెళ్లకుండా చూస్తాను. I will correct it. దాడి వీరభద్రరావు గారు మీరు త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ప్రభుత్వం మీద విమర్శలు చేస్తే, తట్టుకోవడానికి కొంచెం సహనం వుండాలి. ఇలాంటి పరిస్థితి రాకూడదు.

(అంతరాయం)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: సార్, ప్రతిపక్ష సభ్యుడు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ ఈవెనింగ్ సెషన్ వుంది. దాడి వీరభద్రరావు గారు తొందరగా కంక్లూడ్ చేయండి.

(అంతరాయం)

---

(*) Expunged as ordered by Chair.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, కాస్త సభ్యులను కూర్చోమని చెప్పండి. కంక్లూడ్ చేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : చెప్పేదేమిటంటే దాడి వీరభద్రరావు గారు, మీరు మాట్లాడే సత్యం కంప్యూటర్స్ విషయంలో నాంపల్లి కోర్టులో విచారణ జరుగుతోంది. కేసు నమోదై విచారణ జరుగుతున్న కారణాన దానిపై ఇక్కడ సభలో చర్చపెట్టి ఆరోపణలు చేయడం ఎందుకు? కంక్లూడ్‌కు రండి దాడి వీరభద్రరావు గారు.

శ్రీ దాడి వీరభద్రరావు: సరే సార్. ఇప్పుడు సత్యం కంప్యూటర్స్ మీద, మేటాస్ మీద రెండింటికి లింక్ వుందని చెప్పి కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించింది. రెండింటిపై ఎంక్వయిరీ ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. నేను కోరేదేమిటంటే, రెండింటి విచారణకు సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయడానికి మన ముఖ్యమంత్రి గారు కూడా మొట్టమొదట మాకు అభ్యంతరం లేదని అన్నారు. మొన్నేమో ఎంక్వయిరీ వేయమని అన్నారు. అందుచేత ఇమ్మీడియెట్‌గా సి.బి.ఐ. ఎంక్వయిరీకి వేయాలనేదే మా డిమాండ్. రెండవ విషయమేమిటంటే, ఇంటర్‌పోల్ లెవెల్‌లో కూడా ఎంక్వయిరీ జరిపించాలి. ఎందుచేతనంటే అంతర్జాతీయంగా వున్నటువంటి సమస్య కాబట్టి, ఆ లెవెల్‌లో కూడా విచారణ జరిపించాలనేదే మా డిమాండ్. ఎందుకంటే ఇది మీ తాలూకు, మా తాలూకు తలెత్తిన సమస్య కాదు. ఇది ఈ రాష్ట్రంలోని, దేశంలోని యువత భవిష్యత్తుకు సంబంధించిన విషయం. కాబట్టి మన దేశ ప్రతిష్ట, మన రాష్ట్ర ప్రతిష్ట , మన తెలుగు వారి ప్రతిష్ట అంతర్జాతీయంగా దెబ్బతినకూడదన్న భావం పెట్టుకుని, దీనికి తగినటువంటి పరిష్కారం కొరకు, దీనిపై వెంటనే సి.బి.ఐ.తో విచారణ జరిపించాలనేది మొదటిది. రెండవ విషయం, మేటాస్ కంపెనీకి ఏ ఆస్థులనైతే తరలించారో, ఆ తరలించినటువంటి ఆస్థులను బ్లాక్ చేసి, వాటిని సీజ్ చేసి, ఆ ప్రాపర్టీస్‌ను సత్యం కంప్యూటర్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడానికి తగినటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకుని, సత్యం కంప్యూటర్స్‌ను బలోపేతం చేయడానికి ప్రయత్నం చేయవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానికి తగినటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా కూడ నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఆ విషయంలో వారు కంప్లైంట్ చేయకపోవడం కూడా తప్పే కదా?

శ్రీ దాడి వీరభద్రరావు: సత్యం కంప్యూటర్స్‌తో మేటాస్ కంపెనీ భాగస్వామ్యం వున్నదనేది నిర్థారణ అయింది కాబట్టి, మేటాస్ కంపెనీ ఇన్ని చిక్కుల్లో ఇరుక్కుపోయింది కాబట్టి, ఇన్ని ఆరోపణలున్న కారణాన, తను భాగస్వామ్యంలో వున్నటువంటి మేటాస్ కంపెనీకి ఇచ్చిన పనులనన్నింటిని కూడ రద్దు చేయాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను. తరువాత వారు చెబుతున్నట్టుగా '108' విషయం, మేము చెబుతుంది కాదు, నాకు తెలిసిన విషయాన్నే ఇక్కడ సభలో చెప్పడమనేటటువంటిది జరిగింది. ఇది నిరాధారమైనటువంటి ఆరోపణ కాదు. అవసరమొచ్చినప్పుడు ఆరోపణ చేస్తాను. '108' వాహనంలో డబ్బు బెంగుళూరుకు తరలింపబడింది అని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి : వీరభద్రరావుగారు, '108' వాహనం ప్రజలకు ఎంతో ఉపయోగకారిగా వుంది. దాని గురించి అనవసరంగా తప్పుగా పదే, పదే మాట్లాడుతున్నారు. కాబట్టి మాట్లాడిన మాటలను ఉపసంహరించుకొండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: టి.జి.వి. కృష్ణారెడ్డి గారు మీరు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, సత్యం కంప్యూటర్స్ అనేది, బి.రామలింగరాజు గారి తండ్రిగారైనటువంటి బి. సత్యనారాయణ రాజు గారి పేరు మీద స్థాపించబడినటువంటి సంస్థ. బైర్రాజు సత్యనారాయణ రాజు గారు 1959-60వ సంవత్సర ప్రాంతంలోనే హైదరాబాద్ నగరంలోని జీడిమెట్ల ప్రాంతంలో పొలాలు కొనడం, అమ్మడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమనేది ఆయనకు ఒక దినచర్యగా మారింది. ఇక్కడేగాకుండా కృష్ణా జిల్లాలో గాని, గుంటూరు జిల్లాలోగాని, తరువాత గోదావరి జిల్లాల్లోగాని పొలాలు కొనడం, అమ్మడమనేది ఆయనకు అదొక హాబి.

(శాసన పరిషత్తు ఉపాధ్యక్షులు, శ్రీ మహమ్మద్ జానీ గారు అధ్యక్ష స్థానంలో వున్నారు).

మరి రామలింగరాజు గారు సాంకేతిక విద్యను అభ్యసించిన తరువాత ఒక కంపెనీని స్థాపించారు. ఆయన కంపెనీని స్థాపించినటువంటి క్రమంలోనే ఆయనకు ప్రభుత్వంతో పరిచయాలు ఏర్పడడం, ఆ పరిచయాల్లోని ప్రక్రియలో భాగంగానే పలు విధాలైనటువంటి లబ్ధి పొందేటటువంటి కార్యక్రమాలను చేపట్టడం, చేపట్టిన తరువాత ఎప్పుడైతే ప్రభుత్వంలో వున్నటువంటి అధికారులు గానీ, అప్పుడు వున్నటువంటి మంత్రులు కానివ్వండి, వాళ్లకు కొన్ని విధాలైనటువంటి కన్సెషన్స్‌కూడ వారికి ఇవ్వడం ఆరంభమైంది. గతంలో మాట్లాడినవారు చెప్పినటువంటివిగాకుండా, విద్య గురించి చెప్పాలనంటే, నేదురుమిల్లి జనార్ధన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నటువంటి రోజుల్లో సాంకేతిక పరంగా విద్యాసంస్థలను స్థాపించడానికి పర్మిషన్స్ ఇచ్చినప్పుడు, ఈ విద్య గురించి పోట్లాడినటువంటి నాయకులు ఆరోజున కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్లు తెచ్చి, మెడికల్ కాలేజీలుగానీ, ఇంజనీరింగ్ కాలేజీలు గానీ స్థాపన చేయకుండా చేసినటువంటి ప్రక్రియ జరిగినందువలననే విద్యా రంగంలో ఇక్కడికి చెందినటువంటి విద్యార్థులందరు కూడా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లి చదువుకొనాల్సినటువంటి దుస్థితి మనందరికి తెలిసిన విషయమే. అదే అబ్జక్షన్ చేసినటువంటి వారు, రెండు నాలుకల ధోరణితో అప్పుడేమో ప్రైవేటు విద్యా సంస్థలు వద్దని, విద్యను అమ్ముకునేటటువంటి పద్ధతి వుండకూడదనే సిద్ధాంతంతో బయలుదేరిన వాళ్లు, వాళ్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇదే విద్యను, మెడికల్ కాలేజీలను, ఇంజనీరింగ్ కాలేజీలను పలు విధాలైనటువంటి మిగితా ఉన్నత విద్యకు సంబంధించినటువంటి అన్ని కాలేజీలనన్నింటిని కూడ ప్రైవేటుగా ప్రోత్సహించి, పలు విధాలుగా లబ్ధి పొందినటువంటిది కూడా అందరికి తెలిసినటువంటి విషయమే. అదేదో గొప్ప తనంగా చాటి చెప్పుకుంటున్నప్పుడు, అదే విధంలో ఈ విద్యను కొనసాగించినటువంటి ప్రక్రియలోనే కుంభకోణాలు కూడ జరిగినాయి. నూతన కాలేజీల ఏర్పాటు విషయంలో కుంభకోణాలు జరిగినాయి. ఎన్ని కాలేజీల ఏర్పాటులో

కుంభకోణాలు జరిగినవో కూడ పేపర్లల్లో వచ్చిన విషయం కూడా అందరికి తెలిసినటువంటిదే. క్రొత్త మెడికల్ కాలేజీలను మంజూరు చేసినప్పుడు డబ్బులు ఎన్ని చేతులు మారాయో కూడా అందరికి తెలిసిందే. కుంభకోణాలు గురించి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు కానీ, అందులో భాగమైన తెల్గి కుంభకోణం గురించి చెప్పలేదు, దొంగనోట్ల రామకృష్ణ గారి కుంభకోణం గురించి చెప్పలేదు, కోలా మోహన్ గారి లాటరీ కుంభకోణం గురించి చెప్పలేదు, అట్లాగే రెండెకరాల భూమి కల్గినటువంటి వ్యక్తి నాలుగువేల కోట్ల రూపాయలకు ఎట్లా అధిపతి అయ్యాడో ప్రస్తావించలేదు. అవన్నీ ప్రస్తావించకుండా వేరే ఎక్కడో కేంద్ర ప్రభుత్వంలో జరిగినటువంటి విషయాలను, ఏ దేశంలోనో జరిగినటువంటి విషయాలను సభలో తీసుకువచ్చి ప్రస్తావించారు.

మ. 1.40

ఆ ప్రస్తావనలో భాగంగానే సత్యం కంప్యూటర్స్ అనే సంస్థచే పంపబడిన డబ్బుతో చదువుకున్న వాళ్లపై ఆరోపణలు కూడా ఉన్నాయి. విదేశాలలో చదువు కోసం 30 కోట్ల డబ్బు డొనేషన్ క్రింద కట్టి, ఒక పెద్ద నేత కొడుకుని చదివించినటువంటి దాఖలాలు కూడా పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. సత్యం కంప్యూటర్స్ అధినేతని ఆ నాడు బిల్ క్లింటన్ గారిని, బిల్ గేట్స్ గారిని తీసుకువచ్చినప్పుడు ఆ సమయంలో మన దేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త జే.ఆర్.డి. టాటా గారిని క్రింద ఉంచి, ప్రోటోకాల్ కూడా తీసివేసి, బిల్ క్లింటన్ గారి ప్రక్కన కూర్చోపెట్టినటువంటి ఘనత వారికే దక్కింది కానీ , మేము చేయలేదు ఆ పని.

(అంతరాయం)

ఆ రోజున మన సభ్యులే అంటున్నారు, చాలా గౌరవమైన వ్యక్తి ఈ రోజున మారారని, అంటే చెట్టు వేసింది ఎప్పుడు? పెరిగింది ఎప్పుడు? ఫలాలు వచ్చింది ఎప్పుడు? ఏ సమయంలో వచ్చింది?

(అంతరాయం)

తెలుగు దేశం కార్యకర్తల ఐడెంటిటీ కార్డులకి నాలుగు దఫాలుగా రూ. 100 కోట్లు సమర్పించిన ఘనత కూడా మీదే. ఆధారాలు అన్నీ చూపిస్తాం. ప్రజాకోర్టులో నిలబడెతాము. రేపు ప్రజా కోర్టులో తలవంచుకునేది ఎవరో కూడా తేలే రోజు వస్తున్నది. ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుస్తుంది. కొంచెం ఓపిక పట్టండి.

(అంతరాయం)

కుంభకోణంలో అగ్రస్థానం వహించింది మీరు. రెండు ఎకరాల నుంచి నాలుగు వేల కోట్లకి ఎదిగింది మీరు. ఇన్‌కంటాక్స్ కట్టలేని వారు నాలుగు వేల కోట్లకి మీరు ఎదిగారు. సత్యం కంప్యూటర్స్ సంస్థని స్థాపించింది 1985లోనే. అలాగే దినదినాభివృద్ధి చెంది ఒక ఒరవడిలో ప్రవేశించింది. ఎవరి ప్రభుత్వ కాలంలో అభివృద్ధి చెందింది. ఆ అభివృద్ధి చెందినప్పుడే 2003వ సంవత్సరంలో ఒక పార్లమెంట్ సభ్యుడు ఈ కుంభకోణాన్ని గురించి ప్రస్తావించినప్పుడు కళ్లు మూసుకున్నది ఎవరు? ఆ రోజునే కళ్లు తెరిచి, దీని గురించి దర్యాప్తు చేసినట్లయితే ఇది ఇంతదూరం వచ్చేది కాదు.

(అంతరాయం)

ఆ తరువాత ఆయన తనంతట తాను తప్పు చేశానని, ఆయనంతట ఆయన బయటకు వచ్చి, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా, కేసులు పెట్టి, సి.బి.సి.ఐ.డి. కి అప్పగించడమే కాకుండా, దర్యాప్తు కూడా చేపట్టింది. కేంద్ర ప్రభుత్వానికి కూడా తగు చర్యలు తీసుకోవలసిందిగా, మన్మోహన్ సింగ్ గారికి విజ్ఞప్తి చేసింది. ఒకటే ధ్యేయం 50,000 మంది నిరుద్యోగులుగా మిగలకుండా, వాళ్లు బజారు పాలు కాకుండా, ఆ సంస్థని నిలబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి, ముగ్గురు డైరెక్టర్లని నియమించి, ఆ సంస్థని ముందుకు తీసుకురావాలని ప్రభుత్వం తగిన చర్యలు కూడా చేపట్టిన విషయం మనందరికీ తెలిసిందే. దొంగతనం జరిగితే, దొంగతనం చేసినవాడే దొంగ, దొంగ అని అరిచాడుట. అలానే తెలుగుదేశం ప్రభుత్వం వారు ఆ రోజున దొంగలై, ఇప్పుడు దొంగ, దొంగ అని అరుస్తున్నారు. ఆ రోజున మీకు ముడుపులు ఇచ్చినప్పుడు మహా రాజు. సత్యం కంప్యూటర్స్ ఆ రంగంలో గణనీయమైన ప్రఖ్యాతిని పొందింది. ఆయన నుంచి క్లాసులు చెప్పించుకుని, పొగిడినటువంటి మీరే ముద్దు వచ్చినప్పుడు చంకనెత్తుకున్నారు. మేము చంకనెత్తుకోలేదు, దించనూ లేదు. తప్పు చేసినప్పుడు తప్పు చేశారని ప్రభుత్వానికి అప్పగించాము, బహిర్గతం చేశాము. మీరు ఆరోపణలు చేసింది దానిలో 108 అంబులెన్స్‌ల గురించి. దీనిలో కేవలం ఐదు శాతం మాత్రమే వాళ్ళ కాన్‌ట్రిబ్యూషన్. మిగిలిన 95 శాతం ప్రభుత్వమే భరిస్తున్నదనేది మీరు కూడా గతంలో ఎన్నోసార్లు చదివారు. ఇప్పుడు ఆరోపణ చేశారు. దీనికి నిలబడి, ఛాలెంజింగ్‌గా తీసుకుని మీరు నిరూపించకపోతే, మీరు ఏ విధమైన శిక్షకి పాల్పడతారో మీరే తేల్చి చెప్పండని చెబుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సర్వశ్రీ రాయపాటి శ్రీనివాస్, శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి అర్జీలను గౌ. డిప్యూటీ ఛైర్మన్‌కు సమర్పించారు.)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, సమయం 1.45 అయింది. చర్చ ఎటూ కాకుండా అవుతుంది. ఇప్పుడు సభని ముగించి, తిరిగి సాయంత్రం సమావేశం అయినప్పుడు ఈ చర్చ ప్రారంభించుదామా?

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ :- మినిస్టర్ గారు ఏమి సమాధానం చెపుతారు?

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (సమాచార, సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖా మంత్రి) :- అధ్యక్షా, ప్రభుత్వం జవాబు చెప్పేందుకు సిద్ధంగా ఉంది. సాయంత్రం బిజినెస్ ఉంది కాబట్టి ఈ చర్చని ఇప్పుడే పూర్తి చేయవలసిందిగా మిమ్మల్ని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

మ.1.50

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, సత్యం కంప్యూటర్సు గతంలో ఒక ప్రెస్టీజియస్ సంస్థ. ఐ.టి. రంగ అభివృద్ధిలో ప్రధానమైన బాధ్యత కొంత కాలం వహించారు. చాలామందికి ఉద్యోగ వసతి కల్పించారు. ఐ.టి. వ్యాప్తి చెందడానికి కొంత తోడ్పడ్డారు. గతంలో కొంత సేవ చేశారు. కొత్త సంవత్సరం 2009 ప్రారంభంలో అపశృతులు ఎక్కువైపోయాయి. సత్యం అసత్యంగా మారిపోయింది. డిసెంబరు 16వ తేదీన సత్యం కంప్యూటర్సు మేటాస్‌లో వాటాలను కొనుక్కోడానికి ఏర్పాట్లు చేస్తూ ఒక ప్రకటన చేశారు. That has created an alarm. అందులో వున్న వాటాదారులు, షేర్‌హోల్డర్సు అలర్ట్ అయి, భారతదేశాన్ని మేల్కొలి

పేరు. లెక్క బాగానే నడిచింది 15వ తారీఖు వరకూ. మాకైతే ఇన్ని విషయాలు తెలియవు. ఇప్పుడు దుర్బుద్ధితో కొంత బాధ్యతారాహిత్యంతో వ్యవహారాలలోస్లోగా ప్రవేశించి, ఆయనకై ఆయన 7వ తేదీన ఒక ప్రకటన చేశాడు. ఆ తర్వాత ఒక ఫైన్ మార్నింగ్ డి.జి. గారి ఆఫీసుకు వెళ్లి లొంగిపోయారు. లేదు అరెస్టు చేశామని ముఖ్యమంత్రి గారన్నారు. లేదని జానారెడ్డి గారన్నారు. లొంగిపోయినా అరెస్టు చేసినా అసలు ఆయన ఎందుకు డి.జి. గారిని ప్రిఫర్ చేసుకున్నారు? లొంగిపోవడానికి కోర్టులున్నాయి. లొంగిపోవడానికి స్వేచ్ఛ ఉంది. డి.జి. ఆఫీసు ఎవరు ఎరేంజ్ చేశారు? Why has he preferred to go to Director General of Police0? There is something fishy even in his arrest అనిపిస్తోంది. మీ హయాంలో జరిగింది, లేక మా హయాంలో జరిగింది అంటే, ఎవరి హయాములో జరిగినా Govt. is a continuous one. మొన్న కూడా ఒక అంశం మీద మాట్లాడినపుడు చెప్పాను. నాకు తెలిసినంత వరకూ 2002 లో మేటాస్ కంపెనీ స్టార్టు చేసి, వేరే పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు, వేరే నాయకత్వం ఉన్నపుడు దాని టర్నోవరు రూ.292 కోట్లు అని అఫీషియల్‌గా చెప్పారు. లెక్కల్లో ఉండాలి. ఇప్పుడు అన్నీ కాన్ఫిస్కేట్ చేశారు కాబట్టి అన్నీ వారు చెబుతారు. ఈవేళ 2008 వచ్చేసరికి ఆయనకు దుర్బుద్ధి పుట్టింది. కారణాలు ఏవైనా కానీ ఈ షేర్ వేల్యూ పెంచుకుంటూ పోయారు. లేని దానిని ఉన్నట్లు చూపించారు. లేని అప్పులు వసూలు అయినట్లు, లేని వడ్డీలు వచ్చినట్లు చెప్పారు. రాకుండానే చాలా చాలా బాగా నడుస్తున్నట్లు, ఇన్‌ఫ్లేట్ చేయడానికి కృత్రిమ ఆస్తులను సంపాదించినట్లు భారతదేశ ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేశారు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అది కృత్రిమం ఎట్లా అవుతుంది? ఒక వ్యక్తి 6,800 ఎకరాల భూమిని సంపాదించుకున్న వ్యక్తి. సైకలాజికల్‌గా బిహేవ్ చేశాడు. అది కృత్రిమం కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఓకే. మీరే మాట పెట్టాలనుకుంటే ఆ మాట పెట్టండి. నాకు అబ్జెక్షను ఏమీ లేదు. మీ కరెక్షనును అంగీకరిస్తున్నాను. పర్పస్‌ఫుల్‌గా కావాలనే చేశారు. మొన్న కూడా చెప్పాను, మనలను నమ్మించడానికి చేసిన ప్రయత్నం. నిజానికి ఈ సత్యం పేరును తిరగేసి మేటాస్‌గా పెట్టినపుడే ఆయనకేదో ఆలోచన ఉండి వుండాలి. మొదటి నుంచీ ఇన్‌ఫ్లేట్ చేస్తూ వచ్చాడు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వుంది.

(అంతరాయం)

ఆలా అందుకనుకోవాలండీ? ఇప్పుడు మీరు చేస్తున్న ప్రయత్నం how you are reacting? This will show a bad precedent one day. బయటకు ఏం సంకేతాలు వెడతాయి? You want to suppress it? Don't try to do it.

(శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డిల నుంచి అభ్యంతరాలు)

Padma Raju garu, with due respect to you and Indrasain Reddy garu, Sir, చాలా బాధ్యతతో వారి అభిప్రాయాలను కూడా దృష్టిలో వుంచుకుని మాట్లాడేను. కొన్ని పేషన్స్. వీటిని ఎన్నికలలో ఉపయోగించుకోవాలనే ఆలోచనలు. అరెస్టు విషయంలో కూడా రహస్యాలెందుకండీ? ఎవరు అరెస్టు చేశారో చెప్పకూడదా? ఎవరు అరెస్టు చేశారన్న విషయంలో కరెక్షన్సు ఎందుకొచ్చాయండీ? తెలియాలి. నేనైతే ఎవరికీ ఆపాదించడానికి సిద్ధంగా లేను. It is an uncertain society. అసలు ఈ ఇష్యూని బాధాకరంగా డిస్కస్

చేస్తున్నాము మనం. మీ ప్రభుత్వ హయాంలో అనేక విషయాలలో మీరు బాగా చేస్తున్నామని చెబుతున్నారు. బాగా గవర్న్ చేస్తున్నామని, సమర్ధవంతంగా చేస్తున్నామని, నీతివంతంగా చేస్తున్నామని, అభివృద్ధి పథం వైపు ప్రయాణిస్తున్నామని, మూడు పువ్వులూ ఆరు కాయలుగా పరిపాలన వున్నదంటున్నారుగా. మీ హయాములూ నాలుగున్నర ఏళ్లు గడచిపోయాయి. మీ హయాములో కూడా ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యత, మేటాస్ కంపెనీ పెట్టాక, అది పెరిగిన విధానం చూస్తే, 2002 సంవత్సరంలో రూ.292 కోట్లు ఉన్న ఆ కంపెనీకి మీ ప్రభుత్వ పరంగా, whether it is Machilipatnam Port, whether it is Metro Rail, whether it is Jala Yagnam or whether it is Nellore Air Port లేకపోతే ఇంకొకటి, మొన్న కూడా చెప్పాను, హైవే రోడ్ల నుంచి ఇంత ఎక్స్‌పర్టయిజ్, ప్రైవేట్ ఏజెన్సీలుంటాయి, వారినీ వీరినీ తెచ్చి పెట్టామని చెప్పడం వంటివి వుంటాయి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: కన్సార్టియం ఉంటుంది. one more thing it is very transparent. Global tenders were called. The tenderers participated in it. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎవరినీ సపోర్టు చేయడం లేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ తనని ఎవరూ చూడటం లేదను కుంటుందట. ఇప్పుడదే ఆలోచన. మీరు తప్పులు చేస్తూ మిమ్మల్ని ఎవరూ చూడటం లేదనే ఆలోచన వైపు మీరు పోతే మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందుకు వెడుతున్నాం మనం. When we are just going to the polls పబ్లిక్ ఒపీనియన్ తెలుసుకునే పరిస్థితులలో ఇటువంటివి బయట పడినపుడు నిష్కర్షగా ఉండటానికి ప్రయత్నం చేయాలి కదండీ? పబ్లిక్‌ను చూసి అయినా భయపడాలి కదండీ? You are answerable. మీ హయాంలో అనుభవం లేని వారికి మెట్రోరైలు ఇచ్చారని శ్రీధరన్ చెప్పారు. ఛాలెంజ్ చేశాడు. ఏమర్థం అవుతోంది ఈవేళ? మళ్లీ చీఫ్ సెక్రటరీ గారి చేత అంతా బాగానే వున్నదనే మాట చెప్పించవచ్చు. We are studying it అని చెప్పవచ్చు. మెట్రో రైలు గురించి ఈ స్టడీ ముందే ఎందుకు చేయలేదండీ?

(శ్రీ రుద్రరాజు పద్మరాజు నుంచి అంతరాయం)

పద్మరాజు గారూ. నన్ను కూర్చోమంటే కూర్చుంటాను. నేనేమీ ప్రొవోక్ కాను. బాధ్యతగా ఉన్న అంశాలే మీ వద్దకు తీసుకువస్తున్నాను. మీరు ఏదైనా చెప్పదలిస్తే చెప్పండి.

మ. 2.00

మీరు సమయం తీసుకొని సమాధానం చెప్పవచ్చు. వారికి ఎక్కడికో డ్రైవ్ చేయాలని ఉండి ఉండవచ్చు. మీరు చెప్పినట్లు మేము చెప్పలేము. ఈ ప్రభుత్వాన్ని బలపరుచుకోవాలని మీకు ఉంది. అంతా బాగానే జరిగింది, మాకేమీ భయం లేదు అంటున్నారు. ఏమీ లేకపోతే ఎందుకు భయపడాలి? ప్రభుత్వం భయపడుతోంది. ఆ రోజు ఇడుపుల పాయ భూముల వివరాలు బయటకు చెప్పకుండా భయపడ్డారు. ఈ రోజు మళ్లీ భయపడుతున్నారు. ఈ మధ్య కాలంలో నాకు తెలిసినంతవరకు మీరు భయపడలేదు. ఇప్పుడు భయపడుతున్నారు. ఎందుకంటే, ఆంధ్రదేశ ప్రజలు ..........

(అంతరాయం)

మేము బయటకు వెళ్లినందుకే మీరు బాధ పడుతున్నారు. 2004వ సంవత్సరంలో మీకు సహాయం చేశాము. నేడు మీ వెంట ఒక్కరు కూడా లేరు. ఆనాడు మా సహాయం లేకుండా మీరొక్కరే ఆ పార్టీని ఓడించేవారా? Tell me the truth. were you in a position to do that?

(అంతరాయం)

'సత్యం' గురించి చెపుతున్నాము. మీరు మమ్మల్ని ఎదురుకోలేక, మేము ఎక్కడికో వెళ్లామని బాధ పడుతున్నారు. మేమెక్కడికీ వెళ్లలేదు. మేము అన్నీ సవ్యంగానే చెపుతాము. You should not get disturbed. హడావిడి పడాల్సిన అవసరం లేదు. మెట్రోరైల్ విషయంలో.... వారు అనవసరంగా తప్పుడు పని చేశారేమో అన్న అభిప్రాయంతో ఉన్నాను. వారికి ఎక్స్‌పీరియన్స్ లేకపోయినా సరే, ఆ కంపెనీకి కట్టపెట్టడానికి ఇన్‌ఫ్లూయన్స్ చేశారనే అభిప్రాయ పడుతున్నాను. పోర్టు, రోడ్లు, జలయజ్ఞంలో చేసిన ప్రయత్నాల విషయాలన్నీ విచారించాల్సిన అవసరం ఉంది. లోతుగా యింక్వైరీ చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు అవి సక్రమంగా జరిగాయా లేదా తెలుస్తుంది. సత్యం కంప్యూటర్స్ ప్రాథమికంగా స్థాపించిన నాటి పరిస్థితి నేడు లేదు. చాలా మార్పు చెందుతూ వచ్చింది. ఇప్పుడు బహుముఖంగా, లిబరలైజేషన్, ప్రైవెటైజేషన్ వల్ల ఊహించలేనన్ని మార్పులు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి. అనీల్ అంబానీ, ముఖేష్ అంబానిల ఆస్తులంతా కలిపి 50వేల కోట్లు అన్నారు. ఇప్పుడు చెరొకరు రెండు వందల కోట్లు సంపాదించారని అంటున్నారు. షేర్ వాల్యూ పెరిగిందని అంటున్నారు. తగ్గితే తగ్గిందని అంటున్నారు. ఎంత ఇన్‌ఫ్లేట్ చేసి షేర్ విలువ చెప్పారు. అసలు కృత్రిమంగా ఆస్తిపాస్తులు పెంచుకోడానికి మైటాస్ కంపెనీని కొనుగోలు చేసి, దానిని camouflage చేయడానికి ప్రయత్నం చేశారు. షేర్ హోల్డర్స్ అంగీకరించకపోవడం వల్ల అసలు విషయం బయట పడింది. ఎప్పుడైతే ఆ ప్లాన్ మిస్ ఫైర్ అయిందో, ఇప్పుడు నిజాలు బయటకు వస్తున్నాయి. ఇప్పుడు సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ అన్నారు. అవసరమైతే సి.బి.ఐ. యంక్వైరీ వేడతామని అంటున్నారు. వేయండి మీరు ఎంత పారదర్శకంగా ఉంటే అంత మంచిది. సొసైటీకి మంచిది. మీరు తప్పు చేశారు. అనవసరమైన ప్రాధాన్యత ఇచ్చి డబ్బుని జనరేట్ చేయడానికి మీకు కావాల్సిన వాటిలో పెట్టుబడులు పెట్టించుకోడానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ముందు ఈ రోజు అది బయట పడింది. మీరు ఆన్సర్ చేయాల్సిన పరిస్థితిలో ఉన్నారు. ఇక్కడ పొరపాటు జరిగిందని మేము చెపుతుంటే, మీ హయాంలో మీరేమి చేశారు, మీరేమి చేశారని వారినన్నారు. కారణాలేమైనా వారి హయాంలో బయటకు రాలేదు. ఈ నాలుగు సంవత్సరాలు మీరు పరిపాలన చేశారు కదా. So, you have to accept the responsibility. మీరు సి.బి.ఐ. యింక్వైరీ చేయించడానికి సిద్ధపడితే మంచిది. ప్రభుత్వం తప్పులు అంగీకరిస్తే మంచిదన్న అభిప్రాయంతో నేను ఉన్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఇది రూ.7800 కోట్లకు సంబంధించిన కుంభకోణం. 66 దేశాల్లో వీరికి సంబంధించిన సంస్థలు ఉన్నాయి. 56వేల మంది ఉద్యోగులు ఇందులో పనిచేస్తున్నారు. అంటే, దీనికి ఒక విశాలమైన ప్రాతిపదిక ఉన్నది. ఇది చాలా పెద్ద కుంభకోణం. దీన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది. ఖండించడమే కాదు, ఇటువంటి పనులకు బాధ్యులైన వారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. దురదృష్టమేమంటే, మీరు తప్పు చేశారంటే, మీరు తప్పు చేశారని, మీ కాలంలో జరిగిందంటే, మీ కాలంలో జరిగిందని అనుకొంటున్నారు. దీని వల్ల అసలు పాపం చేసిన వారు బయటపడే ప్రమాదం ఉంది. ఏ మాత్రం నిజాయితీ ఉన్నా తెలుగుదేశం హయాంలో తప్పులు జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలి. అలాగే ఇప్పుడు మీ హయాంలో

తప్పులు జరిగితే కూడా చర్యలు తీసుకోవాల్సిందే. ఈ తగాదాల వల్ల అసలు రాజులు రాజులుగానే ఉండే పరిస్థితి వస్తున్నది. జైళ్లలో కూడా రాజులుగా బ్రతుకుతున్నారన్న కథనాలు వస్తున్నాయి. ఇటువంటి కుంభకోణాలకు పాల్పడిన వారు, ఎందుకు ఆ గౌరవం పొందగల్గుతున్నారు? మన లోపాలవల్లే అటువంటి వారు ఆ గౌరవాన్ని పొందగల్గుతున్నారు. మనం తగిన విధంగా రియాక్టై, రాజకీయాలతో నిమిత్తం లేకుండా వారి యెడల కఠినంగా వ్యవహరిస్తే, ఇటువంటి దొంగలు జవాబుదారీగా ఉండే అవకాశం ఉంటుంది. ఆ విధంగా మనం వ్యవహరించలేకపోయామనేది చాలా బాధాకరమైన విషయం. మనం కొన్ని విషయాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. టి.డి.పి. హయాంలో 292 కోట్ల పనులు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు అంటున్నారు. ఇప్పుడు రూ.38వేల కోట్ల విలువైన పనులు కాంగ్రెస్ వారు ఇచ్చారని కథనాలు వస్తున్నాయి. అధికారపూర్వక మైన కథనాలు కూడా వస్తున్నాయి. వీరేమి చెపుతున్నారు, ఆ నాడు బడ్జెట్‌ని ఆధారంగా చేసుకొని ఇంత పర్సంటేజీ, ఇప్పుడు ఇంత పర్సంట్ ఎట్లా అవుతోంది. ఆ పర్సంటేజీ లెక్కల ప్రకారమైన ఎవరు తప్పుచేస్తే వారిపైన చర్యలు తీసుకోవాలా వద్దా? ఆ విధమైన బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందా, లేదా? ఇంత పెద్ద కుంభకోణం జరిగితే, ఈ కుంభకోణానికి సంబంధించిన డబ్బులు ఎవరెవరి దగ్గరకు వెళ్లాయని అడిగితే, వీరి దగ్గరకు పోయాయని వారు, వారి దగ్గరకు పోయాయని వీరు అనడం వల్ల అసలు సమస్యలు వస్తున్నాయి. ఎవరి దగ్గరకు పోతే ఏమి, బోనులోపెట్టాలి. వారింత, వీరింత తిన్నారని, ఎవరూ సుద్ద పూసలు కారని ప్రజలనుకొంటున్నారు. అందులో వాస్తవాలు ఉండవచ్చు. కాదనడానికి అవకాశాల్లేవు. ఈ పరిస్థితుల్లో ఆర్థికపరమైన కుంభకోణాలు భయంకరంగా జరుగుతున్న పరిస్థితుల్లో వాస్తవాలను పరిశీలించాలా వద్దా? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల్లో, వారికి ఎన్నెన్ని పనులు ఇచ్చారు? ప్రొద్దున మంత్రి గారు మాట్లాడుతూ, వీరి విషయంలో ఒక్కరైనా కంప్లైంట్ ఇవ్వలేదన్నారు. కంప్లైంట్ ఇవ్వకుండా ఉంటే నేనేమి చేయాలని అన్నారు. ఈ రోజు జరిగిందేమిటి, ఆయనపై కంప్లైంట్ ఇచ్చిన వారెవరూ లేరు. ఆయనంతట ఆయనే నేను రూ.7800కోట్ల రూపాయల తప్పు చేశాను, నేను పులిస్వారీ చేశాను, ఆఖరుకి పులే నన్ను తిన్నది అన్నారు.

మ. 2.10

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఫైల్‌లో వుండి , మీరు కూడా ఏమీ యివ్వలేదని సరిగానే గుర్తు చేశారండీ. కాని మొన్న మేము సత్యం రామలింగ రాజు గారికి సంబంధించి, మైటాస్ గురించి , పెద్దలు కోనేరు రంగారావు గారి కమిటీ సిఫారసుల ప్రకారం 56 లక్షల ఎకరాలుంటే, వాటిని పేద ప్రజలకు పంచిపెట్టడానికి మీకు యింకా చెయ్యి రాలేదు కాని, ఆకుల రాజయ్య ద్వారా పవర్ ఆఫ్ ఎటార్నీ పొంది కొన్ని వేల ఎకరాల భూమిని , అది రాచకొండ గుట్టలు, నల్గొండ జిల్లాలో వున్న భూమిని యిదే మైటాస్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయడానికి కావలసిన ఏర్పాట్లు మాత్రం చేయడం జరిగింది. 2006 సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి, హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు, నల్గొండ, రంగా రెడ్డి, హైదరాబాదు జిల్లాల కలెక్టర్లుకు మా పార్టీ తరఫున రాసిన లేఖలు వచ్చినటువంటి సమాధానాలు మీకు యివ్వడం జరిగింది సార్. We are very much after that. దురదృష్టవశాత్తూ,ఎందుకో వేల వేల ఎకరాల భూములు సంపన్న వర్గాలకే, పెద్ద కంపెనీలకే తగలపెట్టడడానికి ఈ ప్రభుత్వం యిష్టపడుతోంది. ఇప్పుడు అది కూడా ఇన్వాల్వై వుంది. మేం సరైన టైం లో చెప్పినప్పటికీ వారు చర్య తీసుకోలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇప్పుడు ఈ అప్పగించినటువంటి పనులు గనుక మనం పరిశీలిస్తే దీనిలో అనుమానాలకు అవకాశం వుంది. ఉదాహరణకు , విశాఖపట్నం, కాపులపాడు మార్కెట్‌లో

రూ. 200 కోట్ల విలువ చేసే 5 ఎకరాల భూమి ఈ ప్రభుత్వం వారికి రూ. 5 కోట్లకే కట్టబెట్టింది అనేది నిజమా కాదా? అదే విధంగా రూ. 13 వేల కోట్ల విలువ చేసే మెట్రో రైల్ ప్రాజెక్టుకు వారు 30 సంవత్సరాలలో రూ 31,500 వేల కోట్లు సర్కారుకే యిస్తామని టెండర్ వేయడం జరిగింది. అంటే అర్థం ఏమిటి? మనమనడమే కాదు యిందులో సంపద ఏవిధంగా కొల్లగొట్టాలన్న అంశం ఇమిడి వుంది. ఈ విషయాన్ని అఖిల భారత స్థాయిలో ఒక అధికారి శ్రీధరన్ గారు కూడా అన్నారు. వారు అయ్యా, ఇది 270 ఎకరాల భూమి, ప్రభుత్వానికి సంబంధించిన దానిని కొట్టేయాలన్న ఉద్దేశ్యంతో వారు టెండరు వేశారు, ఇందులో లోపం వుంది, ఇది రాజకీయ కుంభకోణం కిందకు దారితీసే ప్రమాదం వుందని కూడా వారు చెప్పడం జరిగింది. వారు ఆ రోజు ఆ విధంగా చెబితే వారి పదవి ఊడ పీకేశారు తప్ప ఇతని మీద చర్య తీసుకున్న దాఖలాలు లేవు. అసలు ఎందుకు చెప్పారు, ఏమిటి అని పరిశీలిస్తే .............

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, వారు మెట్రో రైలు ప్రాజెక్టు గురించి చెప్పారు. అసలు ఈ మెట్రో రైలు ప్రాజెక్టు చాలా పకడ్బందీగా ఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్స్‌ని ఆహ్వానించి , దాని మీద చర్చలు జరిపి, ఫిల్టర్ చేసి ఐదుగురిని కమిటీ వేసి , ఐదుగురి టెండర్సు ఎలవ్ చేస్తే, ఒకాయన వేయలేదు. నలుగురు వేశారు. అందులో ఈయన కూడా ఒకరు. అయితే, శ్రీధరన్ గారు కన్సల్టెంట్. అగ్రిమెంట్ అదీ అంతా అయిపోయిన తర్వాత, యిది కాదని చెప్పడం ఏమిటి? వారు గొప్పవారు కాదని, ఆయన ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారు కాదని మేం అనడంలా. అంతా అయిపోయిన తర్వాత అభ్యంతరం చెప్పడం కాదు. అంతకు ముందు వారు కన్సల్టెంట్‌గా వుండి ఎప్పుడైనా, ఏ సందర్భంలో అయినా అభ్యంతరం చెప్పారా? చెప్పమనండి మన సీతారాములు గారిని. ఎప్పుడూ చెప్పలేదు. అంతా కంప్లీట్ అయిపోయిన తర్వాత , ఒకళ్లు రూ. 200 కోట్లు యివ్వమని చెప్పారు. మరొకళ్లు రూ. 400 కోట్లు యివ్వమన్నారు. ఆయన 30 సంవత్సరాలుగా మేం టోల్‌గేట్ లాగా నడుపుకుని, దాని మీద వచ్చేటువంటి ఆదాయంతో మేమే రూ. 32 కోట్లు గవర్నమెంటుకు యిస్తామని చెప్పి ముందుకు వస్తే, నేషనల్ ప్లానింగ్ కమిషన్ కూడా దానిని ఎప్రిషియేట్ చేసింది. కర్ణాటక ప్రభుత్వం , మద్రాసు,బెంగాలు వారు కూడా వెళ్లి మాకు ఏదైనా యివ్వండని అడిగితే, ఇదుగో ఆంధ్ర దేశం ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. వారిని అనుసరించి మీరు మెట్రో రైలు పెట్టుకోండి అని ప్లానింగ్ కమిషన్ వారు చెప్పడం జరిగింది. ఈ శ్రీధరన్ గారి కంటే కూడా ఉన్నతమైనటువంటి వారు అక్కడ కూడా వున్నారు. వారు సలహా యిస్తే, మీరు ఇలాంటి వ్యవహారంలో కూడా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో కూడా కుంభకోణం వుందని , ప్రభుత్వానికి యిచ్చే డబ్బులో కూడా ఏదో కుంభకోణం వుంది అనడం ఏమిటి? ఆయనేదో దొంగ నోట్లు ముద్ర వేసి మాకిస్తాడేమోనని అనడం బాగాలేదు. మీరు విద్యావంతులు, ఉన్నతమైన రాజకీయ నాయకులు, అనుభవం కలిగిన వారు దాని విషయంలో కూడా మీరు ఈ విధంగా చేస్తే బాగలేదండీ. అందుచేత మీరు చేసేటువంటి విమర్శ న్యాయమైంది కాదని నేను కన్సర్న్‌మినిష్టరుగా చెప్పదలచుకున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు కోనేరు రంగా రావు గారు మాట్లాడారు. ఇది రాజకీయ కుంభకోణం కిందకు దారితీసే ప్రమాదం వుందని శ్రీధరన్ గారన్న మాటలు తమరి దృష్టికి తీసుకు రావడం జరిగింది. వారు చెప్పినటువంటి అంశాలనైనా పరిశీలించాల్సిన అవసరం వుందా లేదా? అనుభవజ్ఞులు చెప్పిన దానిలో నిజం ఎంత అబద్ధమెంత అని పరిశీలించుకుంటే ప్రభుత్వం ప్రతిష్ఠ పెరుగుతుంది. ప్రజలకు ఆదాయం పెరగడానికి ఆస్కారం వుంటుంది. కాని చెప్పినటువంటి వారు నేరస్తులని, చెప్పిన ప్రతి ఒక్కరి మీద బురదజల్లడం, ఎదురుదాడి చేయడం ఆచారం అయిన తర్వాత ఎవరు ధైర్యంగా చెబుతారు? అందుకని ఆ విషయాన్ని కూడా పరిశీలించాలి. వారు ఇంకో మాట కూడా చెప్పారు. ఇది పాడినిచ్చి పాలకోసం

వెంపర్లాడుతున్నట్లు వున్నది అని చెప్పారు. మనకున్న ఆస్తులు వారికి ఒప్పచెప్పి , వాళ్ల చుట్టూ తిరిగే పనిగా వుందని కూడా శ్రీధరన్‌గారు చెప్పినటువంటి అంశం వుంది.

శ్రీ కోనేరు రంగారావు : సీతారాములు గారూ, ప్రధానమైన ప్రాజెక్టు కట్టేప్పుడు, దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ యివ్వవలసిన మినిమం రెస్పాన్సిబిలిటీ ప్రభుత్వానికి వుంటుంది. ఒక ప్రెస్టేజి యస్ ప్రాజెక్ట్ అది. దేశంలో ఒక ప్రెస్టేజియస్ ప్రాజెక్టు పెట్టేప్పుడు దానికి కావలసిన ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్‌ను మనం యిచ్చాం. ఆ పొలం ప్రైయివేటు వారిది కాదు. మన గవర్నమెంటుది కూడా మనం యిచ్చాం .

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, కడపపలో రూ. 125 కోట్ల పని ఆ కంపెనీ వారికి నామినేషన్ యిచ్చారు. ఏ కారణం చేత యిచ్చారు? అదే విధంగా మైటాస్ కన్సార్టియానికి 6,226 వేల ఎకరాల భూమి అప్పగిస్తూ, మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి బాధ్యతలు కట్టపెట్టడంలో ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఇన్ని ఆరోప ణలు వచ్చినప్పుడు, ఆ సంస్థకు యింత శక్తి వుందా లేదా అన్నది, వీరికి యివ్వాలా లేదాన్న విచక్షణ చేయవలసిన అవసరం వుంది. అయినప్పటికీ, విచక్షణలేకుండా అలాంటి వారికి పనులు అప్పగించారు.

ఇందులోనే పొంగిలేరు నుంచి గిలకల దండికి పోర్టు నిర్మాణం ప్లేస్ మార్చాలంటే రూ. 375 కోట్లను అదనంగా ఈ కంపెనీ వారు ప్రభుత్వానికి చెల్లించాలి. అయితే, అధికారులు అది లీజును ఆధారం చేసుకుని ఫైనల్ చేస్తే మంచిదని అన్నారు. అంటే, ఈ ప్రభుత్వానికి నగదు చెల్లిస్తామని వారు హామీ యివ్వడం జరి గింది. ఆ విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగింది. అంటే ప్రజలకు సంబంధించిన ఆస్తులను, సంపదను ఏదో ఒక రకంగా కంపెనీకి కట్టబెట్టడానికి అత్యుత్సాహాన్ని ప్రదర్శించిన పరిస్థితి వుంది. చట్టపరంగా వుందా అంటే, అలా లేదు. చట్ట పరిధిలో కొన్ని అంశాలు వుండవచ్చుగాక. చట్టాన్ని ఆధారం చేసుకుని అనేక పాపాలు చేస్తున్నటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. చివరగా నాకున్న అభి ప్రాయం, యిప్పటికైనా ఈ ప్రభుత్వం ఈ సంస్థకు యిచ్చినటువంటి పనులను రద్దు చేసే అవకాశం వుందా?

వీళ్లకున్నటువంటి ఆస్తులన్నింటినీ మనం స్వాధీనం చేసుకుని, సత్యం సంస్థని , ఆ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి వుందా లేదా? అందుకోసం, ఆ ఉద్యోగుల భద్రత కోసం ఈ ప్రభుత్వం ఏమాలోచిస్తున్నది? ఈ విషయాన్ని కూడా వారు చెప్పాలని కోరుతున్నాను.

చివరగా జరిగిన ఈ కుంభకోణాన్ని గురించి సరైన విచారణ చేసి, వాస్తవాలను బయటకు తీసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేను డిమాండు చేస్తున్నాను. ముఖ్యంగా యింత పెద్ద చర్చ జరగడానికి కారణం ఏమిటంటే , ఈ ప్రభుత్వానికి, ఈ సంస్థలకు సంబంధం వుంది కాబట్టే ప్రజలలో తీవ్రమైన చర్చ జరుగుతోంది. దీని మీద నిజాయతీగా సర్వే చేసి, విచారణ చేసి, తగు విధంగా చర్యలు తీసుకో వాలని తమరి ద్వారా మరొకసారి డిమాండు చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, సమయం చాలా అయిపోయింది. నేను ఎక్కువ టైం తీసుకోను. ఒకటి రెండు నిమిషాలలో ముగిస్తాను. మా మిత్రులు చెప్పిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. నాకు ఒక చిన్న డౌట్ వుంది. గత 30 సంవత్సరాలలో యిటువంటి కమిటీలు వేయడం, ఎంక్వయిరీలు వేయడం జరి

గింది. ఒక్కరినైనా జైలులో పెట్టినట్లు గాని, ఉరి తీసినట్లుగాని ఉందా? ఏమీ జరగలేదు. ఇప్పుడు కూడా ఏమీ జరగదు.

మ. 2.20

మీరు ఏ కోర్టునైనా పెట్టండి, సిబిఐని పెట్టండి, హైకోర్టుని పెట్టండి, సిటింగ్ జడ్జిని పెట్టండి, రిటైర్డ్ జడ్జిని పెట్టండి. ఎందుకంటే, భారత దేశంలో పొలిటికల్ డ్రామా ఆడటం ఎక్కువైపోయింది. అందువల్ల, ఇప్పుడు కూడా ఏమి జరగదని నేను అనుకుంటున్నాను. అయినా, మన చట్టాలను ఇంకా మార్చాలి. మన గడ్డ మీద పెట్టిన ఏ కంపెనినైనా చెక్ చేసే అధికారం మనకుండాలి. మనకు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ మరియు పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీలలో ఆడిట్ చేసే అధికారం ఉంది. ఇటువంటి కమిటీలకు అది లేదు. అందువల్ల, మన చట్టాలను మార్చి, మన గడ్డమీద పెట్టే, ఏ రకమైన కంపెనీనైనా మన గవర్నమెంట్ అదుపులోకి తీసుకోవడానికిగాని, చెక్ చేయడానికి గాని చట్టాలను కట్టుదిట్టం చేయకపోతే, భవిష్యత్తులో కూడా ఏమీ జరగదు. అందువల్ల మా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ముందుగా వాళ్ల ఆస్తులు, మనం ఏవైతే ఇచ్చామో ఆ పొలాలను, అవన్నీ లాగేసి, పేదవాళ్లకు పంచండి. చట్టాలను కట్టుదిట్టం చేసి, వాళ్ల మీద క్రిమినల్ చర్యలు తీసుకోండి. ముందుగా చట్టాలను కట్టుదిట్టం చేసి, ఒక్కళ్లనైనా శిక్షించాలని నేను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (ఖమ్మం) : అధ్యక్షా, సత్యం కంప్యూటర్స్, బహుళజాతి సంస్థ, మల్టీ నేషనల్ కంపెనీ. ఆంధ్రప్రదేశ్ నుంచి సత్యం కప్యూటర్స్ చాలా పెద్దఎత్తున పెరిగి, ప్రపంచ వ్యాప్తంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలందరికీ మంచి పేరు తీసుకువచ్చినటువంటి సంస్థగా, మనందరికీ మొన్నటివరకూ తెలిసినటువంటి సత్యం. ఈ సత్యం రామలింగరాజు గారు, వారికై వారే బయటకి వచ్చి, " దీంట్లో ఫ్రాడ్ జరిగింది, నాకైనేను ఎక్కువగా లాభాలను చూపించుకొని, అందరినీ మోసం చేసాను, దీనిని నేను మోయలేకపోతున్నానని" చెప్పి, ఆయనకై ఆయన, బయటకు వచ్చి, చెప్పేంతవరకు కూడా, ఈ రాష్ట్రంలోగాని, ఈ దేశంలోగాని, ప్రపంచంలోగాని, ఎవరికీ కూడా సత్యం మీద ఏమాత్రం ఇసుమంతైనా అనుమానం ఎక్కడా కనిపించలేదు. ఆయన చెప్పిన తరువాతనే అన్ని రకాల రాజకీయ పార్టీల నాయకులు, పత్రికలు ఇంటర్ నేషనల్‌గా అందరూ మాట్లడటం మొదలు పెట్టారు.

మల్టీ నేషనల్ కంపెనీలో జరుగుతున్న ఫ్రాడ్ ఏవిధంగా జరుగుతుంది, ఎట్లా జరుగుతుంది, దానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి బాధ్యత ఉంటుందా, ఉండదా అనే విషయాలను మాత్రం బాధ్యత కలిగిన రాజకీయ పార్టీల నాయకులుగాని, ప్రతిపక్ష నాయకులుగాని, ఎవరూ ఈ సందర్భంగా మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. ఇటువంటి కంపెనీలు, ఈ మధ్య కాలంలో చాలా వస్తున్నాయి. వీటిని నమ్మి చాలా మంది ప్రజలు, ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెడుతున్నారు. ఉద్యోగులు జాయినవుతున్నారు, ఆర్డర్స్ ఇస్తున్నారు. వీటి మీద సీరియస్‌గా మనం చర్చించాల్సిన అవసరమున్న సందర్భంలో, కేవలం, దీనిని రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారు. గౌరవ సభ్యులు చేరుపల్లి సీతారాములు గారు నిన్న మాట్లాడారు. I fully agree with him. మనం బాధ్యతాయుతంగా, ఫ్రాడ్ చేసే వాళ్లను ఏవిధంగా అరికట్టాలి. వాళ్లను ఏవిధంగా, శిక్షించాలి. ఆ ఫ్రాడ్ జరగకుండా కావలసిన మెకానిజాన్ని ఏవిధంగా డెవలప్ చేయాలనే విషయాలను మాట్లాడకుండా, గౌరవ ప్రతిపక్ష నాయకులు –I don't mind quoting Sri Nara Chandra Babu Naidu Garu - నేను సిఇవో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని ఒకప్పుడు చెప్పారు. సిఇవో అంటే బహుళజాతి సంస్థకి అడ్మినిస్ట్రేటర్‌గా ఉండేటటువంటి వారు. సిఇవో అని చెప్పుకున్నా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఒక

బహుళజాతి సంస్థలో ఆడిటింగ్ విధానం ఎట్లా జరుగుతుంది, వాళ్ల లాభనష్టాలు ఏవిధంగా బయటకు తెలుస్తాయి, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం ఉంటుందనే విషయాలు తెలియదని నేను అనుకోవడం లేదు. కాని తెలిసి కూడా, దీనికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి సంబంధం ఉందని, దీనిని రాజకీయం చేసి, ఏదో విధంగా, ప్రభుత్వం పై బురదజల్లాలనే ఆలోచనతో మాట్లాడారే.. అది మాత్రం చాలా బాధాకరమైన విషయంగా నేను భావిస్తున్నాను.

శ్రీ పి. యాదగిరి (అసెంబ్లీ) : అధ్యక్షా, వాళ్లు పార్టీ ఫండ్ ఇచ్చారు.

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నీకిస్తారు, ఆయనకిస్తారు, అందరికిస్తారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, సత్యం విషయంలో ముందుగా అసలు బాధ్యత కలిగిన పార్టీల వాళ్లెవరైనా మాట్లాడాల్సింది. ఇంటర్నల్ ఆడిట్ చేసేటువంటి వాళ్లను గాని, ఈ ప్రైజ్ వాటర్ హౌస్ కూపర్ వాళ్ళను గానీ, క్వార్టర్లీ చేసే ఆడిటింగ్‌లో ఎట్లా తప్పు జరిగింది, గత ఏడెనిమిది సంవత్సరాలుగా, యాన్యువల్‌గా వాళ్లు చేసే ఆడిటింగ్‌లో ఏవిధంగా పొరపాట్లు జరుగుతున్నాయి, బ్యాంకర్స్, వాళ్ల దగ్గర ఉన్న కరెంట్ ఎకౌంట్స్‌గాని, ఫిక్స్‌డ్ డిపాజిట్లుగాని, అయిదారు వేల కోట్ల రూపాయలు ఉన్నాయని, ప్రతి మూడు మాసాలకు వాళ్లు రిపోర్ట్స్ పంపిస్తున్నారు, అవి ఎట్లా జరుగుతున్నాయి, ఇది ఒక్క సత్యం కంప్యూటర్స్‌లోనే జరుగుతుందా, లేకపోతే మిగతా కంపెనీలలో కూడా జరగడానికి ఆస్కారం ఉందా, ఉంటే వాటిని ఏవిధంగాబయటకు తీయాలనే ఆలోచన చేసి, దానికి బాధ్యులైన ఆడిటర్స్‌ను ముందుగా అరెస్ట్ చేసి, మిగతా వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని చెప్పాల్సింది పోయి, ఇది డైరెక్ట్‌గా ముఖ్యమంత్రిగారికి సంబంధం ఉంది అంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఏమైనా ఇంటర్నల్ ఆడిట్ చూస్తాడా? సత్యం కంపెనీలకు ఆర్డర్స్ ఇచ్చింది స్టేట్ గవర్నమెంట్ కాదే. సత్యం కంప్యూటర్స్‌కి ల్యాండ్ అలాట్ చేసారంటే, ఆరోజు మీరు ప్రపంచ వ్యాప్తంగా బెస్ట్ అఫ్ ది బెస్ట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నింటినీ కూడా, ఇక్కడికి తెచ్చి, వాళ్లందరికీ ల్యాండ్ అలాట్ చేసి, సాఫ్ట్‌వేర్‌ని డెవలప్ చేయమని చెప్పారు. ఆ ప్రోసెస్‌లో మీరు చేసారు. ఆ తరువాత కొద్ది కాలంలో, వాళ్ల దగ్గర 50 వేలకు పైగా ఎంప్లాయిస్ ఉన్నారు కాబట్టి, కొద్దిగా మావాళ్లు ఇచ్చారు.

ఇంకపోతే, మైటాస్‌కి ల్యాండ్ ఇచ్చారు, వర్క్స్ ఇచ్చారని చెబుతున్నారు. మైటాస్‌కి ఎక్కడ ల్యాండ్ ఇచ్చారండి? మైటాస్‌కి ప్రభుత్వం ఎక్కడా ల్యాండ్ ఇవ్వలేదే? పోతే మైటాస్‌కి వర్క్ ఇచ్చారని చెబుతున్నారు. డైరెక్ట్‌గా పిలిచి నామినేషన్ మీద ఇచ్చారా? కన్‌సార్షియం, ఇంటర్ నేషనల్ బిడ్స్‌ని పిలిచారు. ఓపెన్ ఆక్షన్‌లాగా పేపర్లో ఇచ్చారు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ అన్నారు. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలన్నింటినీ పిలిచారు. అందులో వాళ్లు పార్టిసిపేట్ చేసారు. వాళ్ల అకౌంట్స్ చూసారు. వాళ్లు చూపించిన కాగితాలు, వాళ్ల బ్యాగ్రౌండ్ చూసారు. దాని ప్రకారం lowest of the low bid ఎవరుంటే వాళ్లకిచ్చారు.

ఇకపోతే, పెద్దలు మాట్లాడుతూ, ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకోవాలన్నారు. దీంట్లో నాకు తెలిసినంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా తప్పులు చేసిన పరిస్థితి కనబడలేదు. నాకు తెలిసినంతవరకూ, ఆడిటింగ్‌లో స్టేట్ అకౌంటెంట్ జనరల్ వెళ్ళి, బహుళజాతి సంస్థలలో అకౌంట్స్ చూసే పరిస్థితి ఉండదు. అట్లాగే, మైటాస్‌కి ఇచ్చిన వర్క్స్‌లో కూడా, నాకు తెలిసినంతవరకు గ్లోబల్ టెండర్స్ ద్వారా ఇచ్చారు కాబట్టి, అక్కడ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా తప్పులు చేసిన పరిస్థితి కనబడలేదు.

తరువాత మెట్రో రైల్ గురించి మాట్లాడారు. మెట్రో రైల్ విషయంలో నేను పూర్తిగా మంత్రిగారితో ఏకీభవిస్తున్నాను. మెట్రో రైల్ అనేది it is a novel concept, first time స్టేట్ గవర్నమెంట్‌గాని, సెంట్రల్ గవర్నమెంట్‌గాని, ఎక్కడ ఇన్‌వెస్ట్‌మెంట్స్ రూపంలో, ఒక్క పైసా కూడా ఇవ్వకుండా, వాళ్లే ముందుకు వచ్చి కన్‌సార్షియంతో ఒక్క మైటాస్ ఒక్కటే కాదండి. గ్లోబల్‌గా దీని మీద రెప్యుటేషన్ ఉన్న మిగతా కంపెనీలన్నీ కూడా, ముందుకు వచ్చి, బిఒటి పేరు మీద, మేము కట్టి, ఆ రైల్ వే –ట్రాక్ వేయడానికి, కావలసిన ల్యాండ్ ప్రభుత్వం ఇస్తే, ట్రాక్ వేయడానికి భూమి ఇవ్వకుండా ట్రాక్ వేయలేరుకదండి. వాళ్లు ల్యాండ్ ఇచ్చేసి, 35 సంవత్సరాల తరువాత తిరిగి ప్రభుత్వానికి కొంత డబ్బులు కడతాం, ట్రాక్‌ని, రైల్‌ని అన్నింటినీ handover చేస్తామని చెప్పేస్తే, that is best proposal అని ఇచ్చారు తప్పా, ఎక్కడా తప్పు చేసిన విషయం లేదని నేను భావిస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : అధ్యక్షా, సత్యం, మైటాస్, దాని మీద చర్చకు వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ఈ హౌస్‌లో మాట్లాడారు. కాని ఒక విచారించదగిన విషయం ఏమిటంటే, పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారు గాని, దాడి వీరభద్రరావుగారు గాని, చేరుపల్లి సీతారాములుగారు గానీ, దాచూరి రామిరెడ్డిగారు గాని, ఎవరు కూడా ఈ సత్యం కంపెనీ గురించి, దానిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, భద్రత గురించి ఎవరూ మాట్లాడలేదు. చాలా దురదృష్టకరం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : నేను మాట్లాడాను కదండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: అధ్యక్షా, అదేవిధంగా, దానిలో ఇన్‌వెస్ట్ చేసిన లక్షలాది మంది షేర్ హోల్డర్ ఉన్నారు, వారి గురించి మాట్లాడలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: సత్యాన్ని కాపాడమనంటే, దాని అర్థం ఏమిటండి?

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: అధ్యక్షా... అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: రిప్లై ఇవ్వండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: అధ్యక్షా, సామాన్యంగా ఈ డెమోక్రటిక్ కంట్రీలో చాలా సమస్యలు గాని, స్కాములుగాని, చర్చకు వచ్చినప్పుడు, చర్చలో ఏది ప్రాధాన్యత కలిగిన అంశంగా తీసుకోవాలో రాజకీయ నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంటుంది. Satyam Company is different, Ramalinga Raju's Satyam management is different. రామలింగరాజు గారితోబాటు, మేనేజింగ్ డైరెక్టర్ రామరాజుతోబాటు అప్పుడున్న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గాని, మేనేజ్‌మెంట్‌గాని, తప్పులు చేసిందిగాని, సత్యం కంపెనీ తప్పు చేయలేదు. సత్యం కంపెనీలో ఉన్న ఉద్యోగస్తులు, వారి విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారు. కంపెనీ మీద విశ్వాసంతో లక్షలాది మంది షేర్ హోల్డర్స్ ఇన్‌వెస్ట్ చేసారు. వాళ్లను ప్రొటెక్ట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు మనందరి మీద ఉందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు, గౌరవ సభకు తెలియజేస్తున్నాను. ఎందుకొరకంటే, దాదాపు 53 వేల మంది ఉద్యోగస్తులు, ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. లక్షలాదిమంది షేర్ హోల్డర్స్ ఉన్నారు. అందులో 22 వేల మంది మన ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నారు.

ప్రభుత్వానికి ప్రతి విషయంలో కూడా విధివిధానాలు ఉంటాయి. సత్యం కంపెనీకి మన రాష్ట్ర ప్రభుత్వం, మన రాష్ట్రంలో 3 స్థలాలను ఇచ్చింది. మొదటి స్థలం మీకు అందజేయబడ్డ నోట్‌లో కూడా ఉన్నది.

మ. 2.30

ఆరోజు ఉండబడిన ప్రభుత్వం 26 సెప్టెంబరు 2002 సంవత్సరాన అవుట్‌లెట్ ప్లాన్‌లో 35, 36 ప్లాట్ నెంబరు రెండు ఎకరాల విస్తీర్ణం కలది వారికి ఆరోజు MOU చేస్తే 21 మే, 2004న హ్యాండ్ ఓవర్ చేశాం. అదే విధంగా దాని తర్వాత మళ్లీ దానికి అనుగుణంగా దానికి ఆనుకొని వున్న స్థలాన్ని 12 అక్టోబరు 2004 నాడు 35-A ప్లాటును రెండు ఎకరాల 79 సెంట్లను 25 జనవరి 2007 నాడు, వారికి స్వాధీనం చేయడం జరిగింది. అదే విధంగా 17 మార్చి 2006 నాడు అలాట్ చేయబడ్డ 22,24,25, 29 నుంచి 33 ప్లాట్లను 14 ఎకరాల 93 సెంట్లను వారికి 20 ఏప్రిల్ 2006 నాడు హైదరాబాద్ పట్టణంలో హైటెక్ సిటీ దగ్గర హైటెక్ అవుట్‌లేలో వాళ్లకు ఇవ్వబడ్డాయని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను.

అదే విధంగా వైజాగ్‌లో ఆరు ఎకరాల యాభై సెంట్లు పాత పి.బి & ఐ.డి ఆసుపత్రికి 10 మే, 2005 నాడుMOU ద్వారా APICC భూమిని కేటాయించడం జరిగింది. దాని తర్వాత ఐ.టి సెజ్ సర్వే నెం. 319 తొట్లకొండ హిల్స్ కాపుల ఉప్పాడ గ్రామం లో 50 ఎకరాలు కేటాయించబడింది. అది 10.05.2005 తేదీన MOU ద్వారా APICC భూమిని కేటాయించడం జరిగింది. దాని తర్వాత కొన్ని అబ్జెక్షన్స్ వచ్చాయి. అవి ఏమిటంటే న్యావీకి సంబంధించినటువంటి భూమి అని అబ్జెక్షన్ చేసిన తర్వాత ఈ మధ్యనే మన ప్రభుత్వ భూమిని వేరే డిపార్టుమెంట్లకు కేటాయించిన దానిని వారికి ఇవ్వడం జరిగింది. ఇంకా ప్రాసెస్‌లో వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన భూమి సత్యం కంపెనీకి గాని, మేటాస్ కంపెనీకి గాని దాని అనుబంధ కంపెనీలు ఏవైతే వున్నాయో ఆ కంపెనీలకు వేటికి ఇవ్వలేదు, సత్యం కంపెనీస్‌కు ఇచ్చినవి ఈ మూడు స్థలాలు మాత్రమేనని చెప్పి మీ ద్వారా సభకు తెలియపరుస్తున్నాను. ప్రైవేట్ స్థలాలు 25 ఎకరాలకు పైగా వున్న దానిని స్పెషల్ ఎకనామిక్ జోన్ క్రింద కన్వర్ట్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టుకుంటే దాన్ని రికమండ్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి పంపుతుంది. అందులో భాగంగా బహదూర్‌పల్లి సర్వే నం. 62/1 కుత్‌బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లాలో 26 ఎకరాల 25 సెంట్లు ఏదైతే వుందో దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. కేంద్ర ప్రభుత్వం 11 సెప్టెంబరు 2006 తేదీన సెజ్‌గా ప్రకటించింది. అదే విధంగా మేటాస్ కంపెనీ కూడా వారి స్వంత భూములను SEZ గా కన్వర్ట్ చేసేటందుకు ఇక్కడి నుంచి పంపించడం జరిగింది. దాంట్లో 73 ఎకరాల 76 సెంట్లు అందాజా, బాచుపల్లి గ్రామం, కుత్‌బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లాలో - ఇది వారి స్వంత భూమి - 13 జూన్ 2007 నాడు ఐ.టి సెజ్‌గా ప్రకటించింది. దాని తర్వాత 35 ఎకరాల ఐ.టి సెజ్ గుడ్ల పోచంపల్లి గ్రామం, మేడ్చల్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ కేంద్రానికి పంపిస్తే 13 జూన్ 2007 నాడు ఐ.టి సెజ్‌గా ప్రకటించబడింది. అదే విధంగా 39 ఎకరాల 35 సెంట్లు ఐ.టి సెజ్ గోపన్నపల్లి గ్రామం, శేర్‌లింగంపల్లి మండలంలో - ఇది కూడా వారి స్వంత భూమే - దాన్ని 20 ఏప్రిల్ 2007 నాడు ఐ.టి సెజ్‌గా ప్రకటించబడింది. ఇంతకు తప్ప ప్రభుత్వం చేసిన సహకారం కాని, సహాయం కాని లేదు. ఇది మాత్రమే చేశాం. సత్యంకు మూడు స్థలాలు కేటాయించబడ్డాయి. మేటాస్‌కు, ఐ.టి సెజ్‌కు గాని ఇక్కడి నుంచి రికమండ్ చేయబడ్డాయి. అన్ని కంపెనీలకు సెజ్‌ల గురించి ఏ విధంగా చేస్తామో ఆ విధంగా రికమండ్ చేయబడిందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా మచిలీపట్టణం పోర్టును అభివృద్ధి పరచుటకు రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించిన 66.57 crores ప్రాజెక్టు ఏదైతే వుందో BOT క్రింద తూర్పు గోదావరి జిల్లా సఖినేటిపల్లిలో, పశ్చిమ గోదావరి జిలా నర్సాపురం నందు కలుపుతూ నర్సాపురం వద్ద గోదావరి నదికి గల వశిష్ట ఉప నదిపై రెండు లేన్‌ల వంతెనకు సంబంధించిన డిజైను, నిర్మాణం, పెట్టుబడి, ఆపరేషను, నిర్వహణ పనుల నుద్దేశించి దీన్ని కూడా మేటాస్‌కు ఇవ్వడం జరిగింది. అదే విధంగా గండికోట డ్యామ్ నిర్మాణం, SH ముంపు మంగపట్నం నుండి తూగుమంచిపల్లి వరకు అంటే SH 31 లో జీరో కిలో మీటరు నుంచి ముప్పై కిలో మీటర్ల వరకు రోడ్డు వేసే పనిని సాగునీటి శాఖ ఆర్ అండ్ బి శాఖకు అప్పగించింది. ఆ ప్రాజెక్టు వ్యయం రూ.121 కోట్లు. ఇది గౌరవ సభ్యులు సీతారాములు గారు చెప్పినట్లు దాని నామినేషన్ మీద 0.88% తక్కువ రేటు చొప్పున రూ.90.15 కోట్లకు నామినేషన్ ప్రాతిపదికపై ఇది M/s. Mayts Infra Limited కు అప్పగించడం జరిగింది. దీనికి ఒకటే కారణం అధ్యక్షా గండికోట డ్యామ్ ఏదైతే నిర్మాణంలో వుందో దీనిని కరువు ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. దీని వ్యయం రూ.3 వేల కోట్లు. ఈ రోడ్డు వెయ్యని పరిస్థితిలో ఆ మూడు వేల కోట్లు దేనికి కేటాయింపబడ్డదో, ఖర్చు చేయబడ్డదో ఆ డ్యామ్ నిరుపయోగంగా ఉంటుందని చెప్పి అత్యవసరంగా ఈ పనిని తీసుకోవడం జరిగింది. అందులో ఈ పనికి అంచనా వ్యయం కన్నా 0.88% తక్కువ ఇవ్వడం జరిగింది. ఎవరైతే అక్కడ పని చేస్తున్నారో ఆ కంపెనీకి ఆ రూ.3 వేల కోట్ల ప్రాజెక్టు పని ఇవ్వడం సమంజసమని అందరితో ఆలోచించిన తర్వాతనే దానిపైన నామినేషన్ ఇవ్వడం జరిగిందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా NH-5 ఒంగోల్, చిలకలగూడ సెక్షన్‌లో 1232.128 కిలో మీటర్ల వద్ద బాక్స్ కల్వర్ట్‌ను నిర్వహించే పనిని మేటాస్‌కు, NCC Joint Venture కు నామినేషన్ ప్రాతిపదికపై అత్యవసరంగా చేపట్టేటందుకు ఇవ్వడం జరిగింది. ఈ శాఖ పనులు ఎప్పుడైనా అప్పగించినప్పుడు, కార్య విధానాలు, మార్గదర్శక సూత్రాలన్నింటిని తగు రీతిగా పాటిస్తూ కాంట్రాక్టర్ యొక్క ఆర్థికపరమైన, సాంకేతికపరమైన సామర్థ్యాలను మదింపు చేసిన తర్వాతనే ప్రకటించడం జరుగుతుంది. ఈ పనులన్నీ కూడా అదే విధంగా చేశాం.

మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో కూడా పెద్దలు గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడారు. దాని వివరాలు కూడా మీకు చెబుతాను. అదే విధంగా అవుటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు కూడా ఈ మేటాస్ కంపెనీకే ఇవ్వడం జరిగింది. హైదరాబాదు మహానగర నీటి సరఫరా మురుగు పారుదల ప్రాజెక్టు మౌలానా అబ్దుల్ కలాం, హైదరాబాదు సృజల స్రవంతి పథకం కూడా మేటాస్ అండ్ జాయింట్ వెంచర్స్‌కు కేటాయించడం జరిగింది. ఎ.పి జెన్‌కోకు సంబంధించిన నాగార్జునసాగర్ టేల్‌పాండ్ డ్యామ్ ప్రాజెక్టు రూ.86 కోట్లు కూడా వీరికి యివ్వడం జరిగింది.

108, 104 అదే విధంగా FDHF ఈ మూడు ప్రతిష్ఠాకరమైన సంస్థలు ఏవైతే వున్నాయో వాటిని కూడా గతంలో సత్యం వారే ప్రారంభించారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం దీన్ని 95% డబ్బు ఇచ్చేసి, అంబులెన్సులను కొనిచ్చేసి ఈరోజు ప్రజల ఆరోగ్యం ఏ విధంగా చూస్తున్నారో అందరికి తెలుసు దేశంలో ఉండబడిన మంత్రులు, ప్రభుత్వాలు కూడా ఈరోజు వచ్చి ప్రశంసించడమే కాకుండా వారి రాష్ట్రాలలో కూడా ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్న సంగతి ఒకసారి మనవి చేస్తున్నాను.

అదే విధంగా రామలింగరాజు గారు అతని కుటుంబ సభ్యులు సత్యం కంప్యూటర్స్ నడుపుతున్నారని ఆరోపిస్తున్న 325 కంపెనీల జాబితా వుంది. అందులో 109 కంపెనీలకు సంబంధించిన భూమి లావాదేవీలు వున్నట్లు మా రెవెన్యూ రిజిస్ట్రేషను ఆఫీసు వారు సమాచారం తెలియపరచినా దాని విలువ రూ.10993.78 కోట్లు అని చెప్పి ఈ సందర్భంగా సభకు తెలియపరుస్తున్నాను.

అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డిగారు ఈ స్కామ్ గురించి తెలిసిన వెంటనే స్పందించడం జరిగింది.

మ. 2.40

తను ఢిల్లీలో ఉన్నా కూడా రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించాలనే ఆలోచనతో, బాధ్యతతో రాజశేఖర రెడ్డి గారు అధికారులను విచారణ చెయ్యమన్నారు. సి.బి.సి.ఐ.డికి కేసును అప్పజెప్పారు. ఈ కంపెనీ మేనేజ్‌మెంట్ ఏ విధంగా అవకతవకలకు పాల్పడ్డారు, ఈ కుంభకోణానికి బాధ్యులు ఎవరు, దీని వెనుక ఎవరున్నారు ఒకసారి ఆలోచించాలని నేను గౌరవసభ్యులను కోరుతున్నాను. ఎవరైనా సరే, మన పిల్లలు తప్పు పని చేస్తే అప్పుడే సరిదిద్దాలి. అప్పుడే వారు జీవితాలలో తప్పు చేయకుండా ఉంటారు. రిపబ్లికన్ పార్టీ ప్రెసిడెంట్ మిస్టర్ రాందాస్, ఎం.పి మార్చి 13, 2003 నాడు సత్యం కంప్యూటర్స్ వారు ఫ్రాడ్ చేస్తున్నారు, తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని అంటే అప్పటి ప్రభుత్వం స్పందించలేదు. ఆయన పార్లమెంట్‌లో ప్రస్తావించారు. ఆగస్టు 12, 2003 నాడు అప్పుడున్న ప్రధాని వాజ్‌పేయ్ గారికి, ఫైనాన్స్ మినిస్టర్ జస్వంత్ సింగ్ గారికి ఉత్తరాలు కూడా రాయడం జరిగింది. వాటిపై కూడా స్పందన లేదు. దీనికి ఒకే కారణం ఉంది. అప్పుడున్న మన ముఖ్యమంత్రి గారు ఈ విషయమై చొరవ తీసుకోకుండా వారిని కాపాడే ప్రయత్నం చేశారు. అదే విధంగా 23, సెప్టెంబర్2003 నాడు సెబీ ఛైర్మన్ వాజ్‌పేయ్ గారికి కూడా లెటర్ రాయడం జరిగింది. ఒక్కరు కూడా యాక్షన్ తీసుకోలేదు. సత్యం కుంభకోణం ఇప్పుడు బయటకి వచ్చింది. ఇప్పుడు డిఫెక్ట్స్ బయటకి వచ్చాయి. 2008వ సంవత్సరం ఫిబ్రవరిలో వరల్డ్ బ్యాంకు దృష్టికి వచ్చినప్పుడు ఏ విధమైన చర్య తీసుకోలేనందుకు ఇంత పెద్ద స్కామ్ బయటకి వచ్చిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఫిబ్రవరి, 2008న వీళ్లు చేసిన అవకతవకలు బయటకి వచ్చాయి. సెప్టెంబర్ వరకూ కూడా ఏ విధమైన చర్యలూ తీసుకేలేదు. సెప్టెంబర్‌లో పర్మిట్ చేశారు. ఈ ఫ్యాక్ట్స్ ఆ రోజే వచ్చినట్లయితే షేర్‌హోల్డర్ కొంత జాగ్రత్త పడేవార ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2008 ఫిబ్రవరిలో ప్రపంచ బ్యాంకు దృష్టికి వచ్చినప్పుడు వారు చర్య తీసుకున్నట్లయితే అరవై లక్షల డాలర్ల కాంట్రాక్ట్ వీరికి దక్కేది కాదని చెబుతున్నాను. 2002 సంవత్సరంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా మన రాష్ట్రానికి వచ్చినప్పుడు బిల్‌క్లింటన్ పక్కన, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పక్కన ఏ స్థాయిలో రామలింగరాజుని కూర్చోబెట్టారని అడుగుతున్నాను. టాటా అధినేతను క్రింద కూర్చోబెట్టారు. ప్రొటోకాల్ మరచిపోయి రామలింగరాజుని ఆ విధంగా కూర్చోబెట్టారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించబట్టే ఈరోజు ఇంత పెద్ద ఫ్రాడ్ జరిగింది. రాజశేఖరరెడ్డి గారు ఈ విషయం తెలియగానే ఈ కేసును సి.బి.సి.ఐ.డికి అప్పగించడం జరిగింది. అంతేకాకుండా ప్రధానమంత్రి గారితో మాట్లాడి సి.బి.ఐ విచారణ జరిపించాలని కోరారు. సి.బి.సి.ఐ.డికి ఈ కేసును అప్పజెప్పిన వెంటనే మా అధికారులు చర్యలకు పూనుకొని ఎంక్వయిరీ చేశారు. మిసెస్ లీనా మన్‌గత్ W/o నరహరిసింగ్ మన్‌గత్ సి.ఐ.డి పోలీసు స్టేషన్‌లో ఒక కంప్లెయింట్ బుక్ చేశారు. వెంటనే ఎఫ్.ఐ.ఆర్ చేయబడింది. 2/2/2009న అండర్ సెక్షన్స్ 120(b), 406, 420,467,471(a)

IPC క్రింద బుక్ చెయ్యడంతోపాటు వారిని అరెస్ట్ చెయ్యడం జరిగింది. జనవరి 7వ తేదీన ఈ విషయం బయటకి వస్తే, 8వ తేదీన పేపర్‌లలో వచ్చింది. 9వ తేదీన రామలింగరాజు గారిని, రామరాజులను అరెస్ట్ చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. 10వతేదీన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అయిన శ్రీనివాసును, జనవరి 22వ తేదీన వెంకట గోపాలకృష్ణ రాజును, జనవరి 23న ఎస్.గోపాలకృష్ణన్ గారిని, జనవరి 24న టి. శ్రీనివాస్ గార్లను అరెస్ట్ చేయడం జరిగిందని, విచారణ చేయిస్తున్నారని సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సి.బి.ఐ ఎంక్వయిరీ చేయించాలని ప్రధాన మంత్రిని అడగడం జరిగింది. వారికి ఉత్తరం రాయడం జరిగింది. ఈ మధ్యనే మళ్లీ రెండవ ఉత్తరం కూడా రాయడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రధానమంత్రి గారు వెంటనే స్పందించి తన సీనియర్ కేబినెట్ మినిస్టర్లను పిలిపించి చర్చించారు. ఉద్యోగస్తుల సంక్షేమం ముఖ్యం, వారి భద్రత ముఖ్యం, ఇన్వెస్టర్స్ యొక్క అభివృద్ధిని కాపాడాలని సమాలోచన చేశారు. ఏ విధంగా కాపాడాలని ఆలోచించారు. విశ్వాసనీయత ఉండాలని ప్రధానమంత్రి, వారి సీనియర్ కేబినెట్ మినిస్టర్స్‌తో మాట్లాడడం జరిగిందని ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను. సత్యం సంస్థ ఉద్యోగస్తుల జీతభత్యాలను గురించి కూడా ఆలోచించారు. ప్రతి నెలా 520 కోట్ల రూపాయలు ఇందుకు అవసరం అవుతుంది, వీరికి భద్రత కల్పించాలని, వర్కింగ్ క్యాపిటల్ కావాలని అందుకు సుమారు 2000 కోట్ల రూపాయలు కావాలని ఆలోచన చేశారు. అప్పుడున్న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ను తీసేసి కొత్తగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌ని నియమించారని సభ్యులకు తెలియజేస్తున్నాను. మన కేంద్రంలో ఉన్న ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్స్‌కి రెఫర్ చెయ్యడమే కాక సి.బి.ఐ విచారణ చేపడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అప్పుడున్న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఆడిటర్లపై కఠిన చర్య తీసుకోవలసిన అవసరం ఉందని భావించి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మినిస్టర్ ఆఫ్ కంపెనీస్, మినిస్టర్ ఆఫ్ కామర్స్ వంటి వారు స్పందించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారని మనవిచేస్తున్నాను. నిష్ణాతులైన వ్యక్తులను ఈరోజు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా అపాయింట్ చెయ్యడం జరిగిందని, బోర్డ్‌ని రీ కాన్స్‌టిట్యూట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. హెచ్.డి.ఎఫ్.సి ఛైర్మన్ దీపక్, కిరణ్, అచ్యుతన్, తరుణ్ దాస్ ఫార్మర్ సి.ఐ, ప్రెసిడెంట్ అండ్ ఎకానమిస్ట్, మనోహరన్, సెబీ, బాలకృష్ణన్, ఎల్.ఐ.సి గార్లను అదే విధంగా ఈ సంస్థలో పనిచేసే సీనియర్స్‌ని అంటే 15 సంవత్సరాల అనుభవం గల ఏ.ఎస్. మూర్తి, అడ్వైజర్‌ను ఫైనాన్స్ సి.ఎఫ్.ఓగా అదే విధంగా మురుగప్పన్ గారిని నియమించి కొత్త బాడీని రీ కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. ఉద్యోగుల సంక్షేమం, భద్రత అదే విధంగా ఇన్వెస్టర్స్ ఇన్వెస్ట్ చేసిన డబ్బుకు భద్రత కల్పించే ప్రయత్నం కూడా చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ. 2.50

ఇంకొక శ్రీ హోమి ఖురోఖాన్ గారు కూడా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా వున్నారు. అదేకాక, ఈ సందర్భంగా మీకు నేను మనవి చేసేదేమిటంటే, ఏది చేసినా కూడ ఈ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా చేస్తుంది. ఐ.టి. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ కంపెనీస్‌కు గాని, ఇండస్ట్రీస్ కంపెనీస్‌కు గానీ, అవసరమైన భూములను పరిశ్రమల స్థాపనకు కేటాయించే విషయంలో పూర్తిగా ట్రాన్స్‌ఫెరెన్సీతో అలాట్‌మెంట్ చేయడం జరుగుతోంది. ప్రభుత్వానికి ఒక పద్ధతి వుంటుంది. ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీకి భూమి కావాలంటే, సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించే విషయంలో వారిని ఎంకరేజ్ చేసే విషయంలో ప్రభుత్వం ఐ.సి.టి. పాలసీని సపరేట్‌గా చేసింది. ఈ పాలసీలో దాదాపు ఇరవై ఒక్క మందితో కన్సల్‌టేటివ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కన్సల్‌టేటివ్ కమిటీ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీస్ అనే కమిటీ వుంటుంది. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులతో సీనియర్ ఆఫీసర్లతో కమిటి కూడుకుని వుంటుంది. ఐ.టి. ఇండస్ట్రీని స్థాపించాలనే ఉద్దేశ్యంతో ఎవరైనా కంపెనీని రిజిస్టర్ చేసిన తరువాత,

భూమి అలాట్‌మెంట్ విషయమై ప్రభుత్వం వద్దకు వస్తే, ఆ విషయంలో కమిటీలో వున్న వీరంతా కలిసి అన్ని కోణాల్లో పరిశీలన చేసి ప్రభుత్వానికి సిఫారస్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వానికి రెకమెండ్ చేసిన తరువాత తుది పరిశీలన జరిపి అలాట్‌మెంట్ చేసే ప్రక్రియ కొరకు దాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయల సంస్థ (APIICL) కు పంపడం జరుగుతుంది. ఏపిఐఐసి ద్వారానే ఐ.టి.ఇండస్ట్రీస్‌కు భూమి కేటాయింపు జరుగుతుంది. అదే విధంగా రాష్ట్రంలో ఏ కాంట్రాక్టు చూసినా, ఏ పనులు ఏ ప్రభుత్వ శాఖ నుంచి వచ్చిన పనులన్నింటిలో, కార్య విధానాలు, మార్గదర్శక సూత్రాలనన్నింటిని తగు రీతిలో పాటిస్తూ కాంట్రాక్టు యొక్క ఆర్థిక పరమైన, సాంకేతికపరమైన సామర్థ్యాలను మదింపు చేసిన తరువాతనే పనులను అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా హైదరాబాద్ మెట్రో రైలు మార్గం ప్రాజెక్టు విషయం గురించి ఒకసారి సభలో సభ్యులకు వివరంగా మీ ద్వారా తెలియజేయాలనుకుంటున్నాను. ఆ విషయాన్ని ఇదివరకే మా గౌరవ సహచర మంత్రివర్యులు, శ్రీ కోనేరు రంగారావుగారు చెప్పారు. ఆ విషయంలో మనవి చేసేదేమిటంటే, ఆ రైలు ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్టర్ల దగ్గర నుండి గ్లోబల్ టెండర్స్‌ను పారదర్శకంగా పిలవడం జరిగింది. ప్రభుత్వం ఏ పనిలోనైనా పారదర్శకంగా చేస్తుంది. ఆ ప్రాజెక్టుకు సంబంధించి, ఫైనాన్షియల్ బిడ్‌లో నాలుగు కంపెనీలు పార్టిసిపేట్ అయినాయి. అందులో యస్.ఆర్. కన్‌స్ట్రక్షన్ శ్రీ అనీల్ అంబానీ గారి రిలయన్స్ ఎనర్జీ కంపెనీ మరియు అదే విధంగా సిమెన్స్ కంపెనీ, ఇటాలియన్ తై డెవెలప్‌మెంట్ పి.ఎల్.సి. కంపెనీ, పార్టిసిపేట్ అయినాయి. అందులో మేటాస్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ వారి గురించి కన్‌ఫ్యూజ్ వుంది అధ్యక్షా. మీ ద్వారా సభకు అందుగురించే తెలియజేస్తున్నాను. ఏమిటంటే, యస్.ఆర్. కన్‌స్ట్రక్షన్ వారు ఈ ప్రాజెక్టు పని చేసేందుకు, రూ. 3,100.00 కోట్లు ఇచ్చినట్లైతే పనులు చెపడతామని చెప్పడం జరిగింది. గ్రాంటు క్రింద నిధులను ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ అనిల్ అంబానీ గారికి సంబంధించిన కంపెనీ అయిన రిలయెన్స్ ఎనర్జీ కంపెనీ వారు రూ. 2,811.00 కోట్లు గ్రాంటుగా ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరారు. సిమెన్స్ కంపెనీ వారు రూ. 250.00 కోట్లు ప్రభుత్వానికి ఇస్తామని అన్నారు. కానీ, నవభారత్ వెంచర్స్, ఇటాలియన్ తై డెవెలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, మేటాస్ ఇన్‌ఫ్రా లిమిటెడ్, ఈ నాలుగు కంపెనీలు కలిసి కంబైన్డ్‌గా ఫామ్ చేసిన కన్‌సల్టెన్సీ ఈ ప్రాజెక్టుకు సంబంధించి పనులను అప్పగించినట్లైతే, రూ. 30,311.00 కోట్లు ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధంగా వుందంటే, సభ్యులు కొద్దిగా ఆలోచించాల్సి వుందని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఆ విధంగా రూ. 30,311.00 కోట్లు ప్రభుత్వానికి ఇచ్చే కన్‌సల్టెన్సీకి పనులను అప్పగించడం జరిగింది. ప్రభుత్వం ముప్పై ఐదు సంవత్సరాల లీజ్‌పై వారికి ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన అజమాయిషీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా రాష్ట్ర ప్రభుత్వానికే వుంటుందని కూడా సభకు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో సభ్యులు ఒకసారి ఆలోచించాల్సిందిగా నేను కోరుతున్నాను. ఏమిటంటే, నిజంగా వీరికి గాకుండా వేరే కంపెనీకి లీజ్‌కు రైల్ ప్రాజెక్టు ఇచ్చినట్లైతే, ముప్పై వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఇస్తామని చెప్పి, మేటాస్ వారు వచ్చారు, ఎందుకు ఇవ్వలేదని చెప్పి, ఎందుకు వేరే కంపెనీకి ప్రాజెక్టు అప్పజెప్పారని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని వేల కోట్ల రూపాయలు అధికారులు, ప్రభుత్వ పెద్దలు కలిసి అవినీతి చేశారనో, కుంభకోణం జరిగిందనో ఇంకా నానా విధాలుగా ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టేవారు కాదా అని నేను ప్రభుత్వం తరుపున అడుగుతున్నాను. అందువల్లనే, ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినా కూడా పారదర్శకంగా చేస్తుంది. మాది పారదర్శక ప్రభుత్వమని నేను ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. (సభలో చప్పట్లు). ఈ విషయంలో గౌరవ సభ్యులు మంచి సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నాను. ఇంకొక విషయాన్ని సభ్యులకు మనవి చేస్తున్నదేమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం

గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ, భారత ప్రధానమంత్రి, శ్రీ మన్మోహన్ సింగ్ గారు గానీ, రాష్ట్ర ముఖ్యమంత్రిగారైన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు గానీ, ఉద్యోగుల భద్రత, వారి సంక్షేమం, ఇన్వెస్టర్స్ యొక్క భద్రత గురించే ఆలోచించి కార్యక్రమాలను చేస్తున్నారు. మీరు ఎన్ని విధాలుగా బురదజల్లే కార్యక్రమాలు చేపట్టినా, ప్రభుత్వం ఆ విషయంలో వెనక్కుతగ్గే ప్రసక్తే లేదని చెప్పి ఈ సందర్భంగా నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే రూ. 16,000.00 కోట్లు ఇచ్చాం. తప్పకుండా మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రిస్టేజియస్‌గా తీసుకుని పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అది మా ప్రభుత్వ లక్ష్యం.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మంత్రి గారు, శ్రీ దాడి వీరభద్రరావు గారు ఏదో అడుగుతున్నారు. చూడండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : అడగండి, శ్రీ దాడి వీరభద్రరావు గారు.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు (మౌలిక సదుపాయములు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి) : సార్, నావైపు నుంచి కూడా రెండు క్లారిఫికేషన్స్ వున్నాయి. అవి అయిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి. ఏమిటంటే, పోర్ట్స్ డిపార్టుమెంటు గురించి నేను చెప్పాల్సిన విషయాలు సభకు చెప్పిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి. వారికి కూడా క్లారిఫై అవుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : నేను ఏమి మిమ్మల్ని అడగదలచుకోలేదు. పోర్ట్స్ డిపార్టుమెంటుకు సంబంధించి ఏమి మిమ్మల్ని అడగనులేండి.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు : అట్లా కాదు సార్, మచిలీపట్నం పోర్ట్స్‌కు సంబంధించిన ఇష్యూస్ శ్రీ చేరుపల్లి సీతారాములు గారు అడిగారు. నేను కూడా దానికి సంబంధించిన క్లారిఫికేషన్స్ చేసిన తరువాత మీరు మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : ఏమైనా వుంటే నేను అడిగినప్పుడు చెప్పండి మంత్రి గారు. అంతేగాని మధ్యలో ఎట్లా చెబుతారు ? మీరు ఛైర్మన్‌నే డైరెక్టు చేస్తారా ? అవసరముంటే నేను అడుగుతాను అప్పుడు చెప్పండి ?

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మళ్లీ బడ్జెట్‌కు సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లు పాస్‌కు సంబందించి సభ సాయంకాలం ఐదు గంటలకు సమావేశం కావల్సి వుంది కాబట్టి ఎక్కువ టైమ్ నేను తీసుకోకుండా ముగిస్తాను. కొద్దిగ ఒపిక పట్టండి. త్వరగా నా క్లారిఫికేషన్స్ ముగిస్తాను. ఓన్లీ డిమాండ్స్ మాత్రమే అడుగుతున్నాను.

సార్, ఇప్పుడు, ఇది ఇంటర్నేషనల్ ఎకనామిక్ అఫెన్స్ క్రింద డిక్లేర్ అయింది. గ్లోబల్ క్రైమ్ క్రింద డిక్లేర్ అయింది. ఆవేళ సత్యం రామలింగరాజు గారు బిల్ క్లింటన్ ప్రక్కన కూర్చొనప్పుడు, ఆయన ఏమి క్రిమినల్ కాదు, ఆయన క్రైమ్స్ లాంటివి చేసిన సందర్భాలు లేవు. ఆయన ఇవాల్టి పరిస్థితి వేరు. ఈ పరిస్థితుల్లో ఆయన ఒక క్రిమినల్ క్రింద ఆయనంతకాయనే డిక్లేర్ చేసుకున్నారు. నేను ఒక నేరస్థుడిని అని

చెప్పి. So, Off late గా జరిగినటువంటి విషయం. ఆ వేళ బిల్ క్లింటన్ ప్రక్కనకూర్చుంటే ఏమీ తప్పు కాదు. ఎందుకంటే అంతర్జాతీయంగా సాఫ్ట్ వేర్ రంగంలో ఖ్యాతిగడించిన వారు సత్యం రామలింగం రాజు గారు.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : మీరు అడిగేది ఏమిటో డైరెక్టుగా అడగండి. ఇందాక చెప్పారు కదా ఈ విషయాలన్నీ. మీ డిమాండ్స్ చెప్పండి. మంత్రి గారు క్లారిఫై చేస్తారు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, డిమాండ్స్ చెబుతున్నాను. Now, I am going for demands. ఇప్పుడు విచారణ నిమిత్తమై సి.బి.ఐ.కి వ్రాసారు. మీరు తలచుకుంటే ఇమ్మీడియెట్‌గా విచారణ అయిపోతుంది. ఇప్పుడు కేసుకు సంబంధించి రిపోర్ట్సును సి.బి.ఐ.కి ఎప్పటిలోగా ప్రభుత్వం స్వాధీనం చేస్తారు? సి.బి.ఐ. వాళ్లు ఇప్పటికే కేసు విచారణలో కొంత పురోగతి సాధించారు. సి.బి.ఐ. ప్రభుత్వానికి ఏమైనా ఇంటీరియం రిపోర్టును ఇచ్చిందా? సి.బి.ఐ. వారు ఇప్పటికే విచారణ కొంత చేశారు. సామాన్యంగా ఇప్పటికే ఇంటీరియం రిపోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చి వుంటారు. ఏమైనా ఇచ్చారా? ఒకవేళ ఇచ్చివుంటే, దాన్ని మీరేమైనా సాయంత్రం లోగా టేబుల్ ముందు పెడతారా?

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : ఎట్లా పెడతారండి విచారణ జరుగుతున్నప్పుడు?

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇంటీరియమ్ రిపోర్టు గురించి చెబుతున్నాను. వినండి. ఓ.కే. మీ ఇష్టం, మా డిమాండ్స్ అవి. తరువాత మీరు భూములకు సంబంధించి మేటాస్ ఇన్‌ఫ్రాకు 6,222 ఎకరాలు ఇచ్చారు. మేటాస్ ప్రాపర్టీస్‌కు 400 ఎకరాలు ఇచ్చారు. టోటల్‌గా ఇన్‌ఫ్రా డిపోస్, ఫోర్ట్ కి 2,500 ఎకరాల చొప్పున, మా దగ్గర వున్నటువంటి ఇన్‌ఫర్మేషన్, స్టాటిస్టిక్స్ ప్రకారం మొత్తం 9,000 ఎకరాలను వీరికి కేటాయించినట్టుగా తెలుస్తుంది. ఇవాళ ఇది క్లీన్ ఇమేజ్ వున్నటువంటి కంపెనీ కాదని నిర్ధారణ అయింది. దీని మీద ఎంక్వయిరీస్ వున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎంక్వయిరీ వుంది. సి.బి.ఐ. విచారణ జరుగుతుంది, అన్ని రకాల విచారణలు ఇవాళ వున్నాయి. దీనితో సంబంధం వున్నటువంటి కంపెనీయే మేటాస్ కంపెనీ. ఇది స్పష్టమైంది. కాబట్టి దీన్ని రద్దు చేయాల్సినటువంటి పరిస్థితి, అవసరం వుంది. Almost చిన్న, చిన్న తప్పులు చేస్తేనే కంపెనీలను, పనికి మాలిన కంపెనీలను బ్లాక్ లిస్టులో పెడతాం. ఈ కంపెనీ విషయానికొస్తే, కొన్ని లక్షల కోట్ల రూపాయల దుర్వినియోగంతో సంబంధం వున్న కంపెనీ ఇది. దీన్ని రద్దు చేయాల్సినటువంటి అవసరం వుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిమిత్తం, లేదా ఇతర వ్యాపారాల నిమిత్తం అలాట్ చేసిన ల్యాండ్స్‌ను రద్దు చేస్తారా ? తరువాత ఇంత వరకు రూ. 54,000.00 కోట్ల విలువ చేసే పనులను ఈ కంపెనీకి అప్పగించడం జరిగింది. ఈ రూ. 54,000.00 కోట్ల విలువ చేసే పనులను వివిధ కంపెనీలకు గానీ, లేదా ఈ కంపెనీ యొక్క సిస్టర్స్ కంపెనీలకు, ఈ కంపెనీతో సంబంధం వున్న కంపెనీలకు అప్పజెప్పడం జరిగింది. దీని మీద ఆరోపణలు వున్నాయి, మామూలు అఫెన్సెస్ కాదు, ఎకనామిక్ అఫెన్సెస్ వున్నాయి, క్వాలిటి కంట్రోల్‌కు సంబంధించిన అఫెన్సెస్ కాదు, కాబట్టి వీటిని, ఈ అలాట్‌మెంట్ ఆఫ్ వర్క్సునన్నింటిని ప్రభుత్వం రద్దు చేస్తుందా? రద్దు చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకుంటారా?

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : సార్ ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ విషయంలో సి.బి.ఐ.తో ఎంక్వయిరీ చేయించమని గౌరవ భారత ప్రధాన మంత్రికి లేఖ వ్రాసారు. త్వరలోనే సి.బి.ఐ. ఎంక్వయిరీ కంప్లీట్ అవుతుంది. సి.బి.ఐ. ఎంక్వయిరీనే కాదు, దానితో పాటుగా, ఇంటర్‌పోల్ ఎంక్వయిరీ, అంటే C.B.I. will take the assistance of Interpol in this regard. అందుగురించే ఆ విషయంలో అనుమానపడాల్సింది

ఏమి లేదు సి.బి.ఐ.కి కేసు అప్పగించిన తరువాత. ఏది ఏమైనప్పటికి, మీరన్నట్టుగా ప్రపంచంలోని ఇతర 66 దేశాల్లో ఈ కంపెనీ ఆపరేషన్స్ చేస్తుంది కాబట్టి C.B.I. will take every thing into consideration.

మ. 3.00

ఆల్‌రెడీ లెటర్ వ్రాసి ఉన్నారు. త్వరలోనే వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏదన్నా ఇచ్చినప్పుడు దానికి సెక్యూరిటీ క్రింద సేఫ్ గార్డ్ కొరకు ఇప్పటివరకూ all mobilized advances are secured by bank guarantees. దీనిలో 2.5 EMD of agreement value is kept with the Government mostly in the form of bank guarantees. Work ఏదైనా బిల్స్ పూర్తి చేసింది. వర్క్ అయిపోయిన తరువాత 7.5 Security deposit is kept on the running bills. దీనిలో ఐదు శాతం ఫైనల్ బిల్ అప్పుడు రిలీజ్ చేస్తారు. 2.5 is the defect liability period Sir. పని చేసిన తరువాత ఈ విధంగా చేపట్టడం జరుగుతుంది. గౌరవ సభ్యులు కాన్సిల్ చేయమని అడిగారు. కాన్సిల్ చేయడానికి కొన్ని ఇబ్బందులు వస్తాయి. లిటిగేషన్లండి. It is not a single company Sir. It is a consortium. అప్పుడు వేరే పార్ట్‌నర్స్ కూడా లిటిగేషన్స్‌కి పోయే అవకాశం ఉంటుంది. దానివల్ల గవర్నమెంట్‌కి చాలా నష్టం వాటిల్లుతుంది. ఒకవైపు పనులు ఆగిపోతాయి. పనులు ఆగినా రీ-టెండరింగ్‌కి పిలిచినపుడు ఎస్టిమేషన్ రేట్స్ ఎక్కువ అవుతున్నాయి. ఇవన్నీ లీగల్‌గా చూసిన తరువాత ఏమైనా ఉన్నట్లయితే, మనకి బ్యాంకు గ్యారంటీలున్నాయి. క్యాన్సిలేషన్‌కి కూడా కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఏది ఏమైనా కూడా ఈ ప్రభుత్వం...

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ :- భూములు కేటాయించారన్నారు.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- సత్యం కంప్యూటర్స్‌కి మాత్రమే మూడు భూములను కేటాయించాము. మిగిలినవన్నీ వాళ్ళ స్వంత భూములు. 109 కంపెనీలు – రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వాళ్లు వీరికి సంబంధించినవి పూర్తిగా వెలికితీశారు. రామలింగరాజుకి గానీ, మిగిలిన పార్ట్‌నర్లకి సంబందించినవి. ఏదైనా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌పరెన్సీగా ఉన్నది. గౌరవ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావుగారు బయటకు వెళ్ళినట్లున్నారు. ఆయన అన్నారు అని ఈ ప్రభుత్వం భయపడుతున్నట్లున్నది. ఈ ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రులు గానీ ఎవరూ భయపడరు. భయపడాల్సిన అవసరం లేదు.

(సభలో సభ్యులు హర్షధ్వానాలు)

తప్పుచేసిన వాళ్లు భయపడతారు. మేము తప్పు చెయ్యలేదు. మేము పారదర్శకంగా ఉన్నాం. మీరు ఏదైనా చూసుకోండి సార్. కేంద్ర ప్రభుత్వం ఇన్ఫర్‌మేషన్ యాక్ట్ తీసుకువచ్చిన తరువాత సామాన్య పౌరుడు కూడా రాష్ట్రంలో మాకు ఫలానా ఇన్ఫర్‌మెషన్ కావాలంటే దానిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉంది సర్. ఈ దేశంలో ఇన్ఫర్‌మేషన్ యాక్ట్ క్రింద ఎక్కువ సమాచారం ఇచ్చింది కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వమే అని మరొకసారి మనవి చేస్తున్నాను.

(సభ్యులు హర్షధ్వానాలు)

Our Government is a very powerful Government Sir.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, వారు ఫేక్ డాక్యుమెంట్స్‌తో, ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్స్‌తో మీకు ప్రెజెంట్ చేశారు. ఆ డాక్యుమెంట్స్ మెటాస్‌కి సమర్పించారు. వాటి మీద ఆధారపడి మీరు పరిపాలన నడుపుతారంటే - మేము అంగీకరించము. ఏది ఏమైనా మీరు వీటన్నింటినీ రద్దు చేయడానికి అంగీకరించకుండా, ఆ కంపెనీతో కొల్యూడ్ అయిన పరిస్థితి ఉంది కనుక దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం.

(సభలో తెలుగు దేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడేటప్పుడు అసలు సత్యంలో ఉన్న ఉద్యోగస్థుల గురించి కానీ, సంస్థ గురించి కానీ ఏమీ మాట్లాడలేదు.

(అంతరాయం)

సిబిఐ విచారణ చేసి, సత్యం సంస్థని, అందులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులని, కాపాడవలసిన అవసరం ఉంది. ఇంకొక అంశం ఏమంటే కాంట్రాక్ట్ నిబంధనలని పాటిస్తున్నారా! పాటిస్తే ఇంత పెద్ద ఎత్తున ఎలా వాళ్లకు కాంట్రాక్ట్‌లు ఇచ్చారు? రెండవ విషయం - ఈ మేటాస్ వ్యాపార సంస్థలకి - ముఖ్యమంత్రిగారి కొడుకు వ్యాపారాలకి సంబంధం ఉందనే అంశం పత్రికలలో పెద్ద ఎత్తున చర్చకు వస్తున్నది. దీనిమీద మంత్రిగారు జవాబు చెప్పవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ :- మంత్రిగారు జవాబు చెప్పండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. నేను ఈ కౌన్సిల్‌ని మనసారా అభినందిస్తున్నాను. ప్రత్యేకంగా ఛైర్మన్‌గారినీ, డిప్యూటీ ఛైర్మన్‌గారిని. ఇంత సజావుగా చర్చలు అసెంబ్లీలో జరిగినట్లయితే వాస్తవాలు ఇంకా బాగా వచ్చి ఉండేవి. ముఖ్యమంత్రిగారు ప్రతి దానికీ జవాబు చ్చారు. ప్రతిపక్షనాయకులకు, ప్రతిపక్ష పార్టీలకు గానీ చిత్తశుద్ధి ఉండి, ఈ సత్యం కంపెనీలో ఉద్యోగస్థులు కానీ, ఇన్వెస్టర్లు కానీ...

(అంతరాయం)

(సభలో సిపిఐఎం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

ఎందుకంటే వారు వాకౌట్ చేశారు. జవాబు చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ) :- అధ్యక్షా, మంత్రిగారికి గానీ, అధికార పక్షాలకి గానీ, వాకౌట్ చేయించుకోవాలన్న ఆలోచన కూడా ఎక్కువ కన్పిస్తున్నది. మా డిమాండు ఒక్కటే. పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పిన డిమాండ్లలో ఉద్యోగస్థులకి రక్షణ, షేర్ హోల్డర్లకి రక్షణ కల్పించాలని, అలాగే సిబిఐ ఎంక్వైరీ

చేయించాలి అని అన్నారు. ఒక క్లారిఫికేషన్ కావాలి. ఈ మేటాస్ కంపెనీ ప్రైవేటు భూములను ఆకుల రాజయ్యగారి లాంటి వారి దగ్గర నుంచి కొనుగోలు చేసింది. రిజిస్ట్రేషన్ చేసిన సందర్భంలో భూ సంస్కరణల చట్టం, దాని యొక్క నిబంధనలు గానీ పాటించి ఈ భూముల యొక్క బదలాయింపు జరిగిందా, లేదా అనేది మంత్రిగారు చెప్పాలి. రంగారెడ్డి జిల్లాకి సంబంధించిన ఇబ్రహీంపట్నం ఏరియాలోనే 6,800 ఎకరాలని ఒకే చోట, కొనుగోలు చేసి, ఇష్టారాజ్యంగా తీసుకోవడం జరిగింది. దీని విషయంలో క్లారిఫికేషన్ కావాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- నేను ఇంతకు ముందే చెప్పానండి. మెటాస్‌కి, సత్యానికి సంబంధించిన భూములు ఏవైతే ఉన్నాయో,....

(అంతరాయం)

మ. 3.10

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : ఈ మధ్య కాలంలో ప్రసాద్ గారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. సత్యం డబ్బులు ఒక యూనివర్సిటీలో రూ.10 కోట్లు, స్టాన్‌ఫోర్డు యూనివర్సిటీలో రూ.15 కోట్లు కట్టారని చెప్పారు. ఇది ప్రజల డబ్బు. ఈ డబ్బు తిరిగి తెప్పించడానికి మంత్రి గారేమైనా ప్రయత్నం చేస్తారా? ఇది టోటల్‌గా పబ్లిక్ మనీ. ఇన్వెస్టర్స్ మనీ.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : రిజిస్ట్రేషన్ కంపెనీస్ వారు మాకు పంపిన ఇన్ఫర్మేషను ప్రకారం 109 కంపెనీలు, 1817 ఎకరాల 87 సెంట్లు. దీని విలువ రూ.193 కోట్ల 78 లక్షల 66 వేలు. కంపెనీలు రిజిస్ట్రేషను అయ్యాయి కాబట్టి, కావాలంటే ఆ లిస్టు కూడా ఇస్తాను, ఏ ఏ కంపెనీ లన్నవి విచారణ చేసుకోవచ్చు.

అధ్యక్షా, ఇప్పుడు తెలుగుదేశం వారు, సీతారాములు గారు వాకౌట్ చేశారు. నేను చెబుతున్నాను, 53 వేల మంది ఉద్యోగులు, లక్షలాది మంది ఇన్వెస్టర్ల గురించి నిజంగా వారికి చిత్తశుద్ధి వుంటే, వారిని కాపాడా లని ఉంటే, ఈ విధంగా వాకౌట్ చేసేవారు కాదు. చర్చకు వారికి బాగా అవకాశం ఇచ్చారు. అయితే ఒక్క టన్నా సూచన, సలహా ఇవ్వలేదు. ప్రభుత్వం పైన బురద జల్లే ప్రయత్నమే తప్ప వారికి వేరే ఉద్దేశ్యం లేదు. రాజ కీయ ఉద్దేశ్యంతోనే ఈ చర్చ తీసుకువచ్చారు. నిన్న అసెంబ్లీలో నేనున్నాను. న్యూస్ పేపర్సులోను, ఎలక్ట్రానిక్ మీడియాలోనూ మీరు చూసి వుంటారు. ఏ విధంగా జరిగింది? సత్యం ఉద్యోగుల గురించి గాని, ఇన్వెస్టర్సు గురించి గాని ప్రతిపక్ష నాయకులు గాని, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గాని ఏవైనా సూచనలు ఇచ్చారా? చర్చకు అవకాశం ఇచ్చింది సత్యం, మేటాస్ గురించి. వారు మాట్లాడింది సాక్షి న్యూస్ పేపరు గురించి. అందుకే వారిది బాధ్యతా రాహిత్యం అన్న పదం వాడేను సార్. అది కరెక్టు. 53 వేల మంది ఉద్యోగుల విషయం ప్రధానమైన అంశం. ఈ రోజు ఆ కంపెనీ ఉద్యోగులు ఆత్మ స్థయిర్యం కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఇన్వెస్టర్సు ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. మన ప్రధాన మంత్రి గారు, మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు చర్య తీసు కున్నారు. రాజశేఖర రెడ్డి గారు సిఐడి ఎంక్వయిరీ వేస్తున్నారు. మా డిపార్టుమెంటు, మంత్రివర్గ సహచరులు విధివిధానాలు ఏ విధంగా వుండాలో, పని అప్పజెప్పడంలో గాని, భూముల కేటాయింపులో గాని పూర్తిగా ట్రాన్స్‌ప రెంట్‌గా వున్నాము. మేమెప్పుడూ తప్పు చేయలేదు. మేము గాని, మా ముఖ్యమంత్రి గారు గాని, మంత్రులు గాని తప్పు చేయలేదు. గౌరవ సభ్యులు చెప్పారు భయపడుతున్నామని. మేము భయపడటం లేదు. తప్పు

చేసిన వారు భయపడతారు గాని, ఈ ప్రభుత్వం గాని, మా ముఖ్యమంత్రి గారు గాని, మా మంత్రులు గాని, మా పార్టీ వారు గాని ఎవరూ భయపడరని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ జేస్తూ ముగిస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned to meet again at 5.00 PM today.

(The House adjourned at 3-14 PM to meet again at 5-00 PM on the same day)

సా. 5.00

(The House Re-assembled at 5.00 P.M. with the Hon'ble Chairman in the Chair).

MR.CHAIRMAN: Hon'ble Chief Minister to read the statement.

## ప్రకటన

## ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు గురించి ముఖ్యమంత్రి ప్రకటన

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి (ముఖ్యమంత్రి) : అధ్యక్షా, గడచిన దశాబ్ద కాలంగా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులలో ప్రత్యేకంగా, 1994వ సంవత్సరం నుండి 2004 వరకు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన సేద్యపు నీటి రంగంలో అభివృద్ధి బాగా వెనుకబడింది అనే భావం వుంది. అంతే కాకుండా, పది సంవత్సరాల తెలుగుదేశం హయాంలో, దాదాపు 8 సంవత్సరాలుగా వరుస కరువు వచ్చింది. కనీసం కరువు వచ్చినప్పుడైనా సేద్యపు నీటి రంగంలో ప్రాజెక్టులు కట్టాలన్న ఆలోచన కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి రాలేదు. ఆరోజు ఆహారధాన్యాల ఉత్పత్తి ఒక్కో సంవత్సరంలో 50, 55 శాతం పడిపోయినా, రైతులు తీవ్రమైన అప్పుల ఊబిలో ఇరుక్కుపోయినా అటువంటి సమయంలో, కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి, ఒప్పించి, రైతులకు సంబంధించిన బకాయిలు మాఫీ చేయించాలనే ఆలోచనా రాలేదు. కనీసం రైతాంగానికి సంబంధించిన గిట్టుబాటు ధర ఇప్పించే ప్రయత్నాలు చేయలేదు. మా ప్రాంతంపై ప్రత్యేకమైన శ్రద్ధ సేద్యపు నీటి రంగంలో చూపించాల్సి ఉన్నా, ఏమాత్రం పట్టించుకోలేదని, కొత్తగా ఒక్క సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని ఇటువంటి పరిస్థితుల్లో సమగ్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మాకు సంబంధించిన మేళ్లను చేయలేదనే ఉద్దేశ్యంతో, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన శాసనసభ్యులు 1999వ సంవత్సరంలో కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలైన శ్రీమతి సోనియా గాంధీ ముందు 'మాకు ప్రత్యేకమైన రాష్ట్రం వస్తే, మేము బాగుపడతామ'నే ఆలోచనని ఉంచడం జరిగింది. కాంగ్రేస్ పార్టీ దీని గురించి తగు విధంగా సంప్రతింపులు జరిపి, ఏదైనా చిన్న రాష్ట్రాలో లేక, ప్రత్యేకమైన తెలంగాణా రాష్ట్రమో ఇస్తే ... తెలంగాణాలో ఇటువంటి డిమాండ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. అలాగే విదర్భలో కూడా ఈ డిమాండ్ ఉంది ఈ రెండు చోట్ల ఈ డిమాండ్ బాగా ఎక్కువగా ఉంది. కాబట్టి ప్రత్యేకమైన రాష్ట్ర విభజన కమీషన్‌ని ఏర్పాటు చేసి, ఈ సమస్యకు పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని, కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ కమిటీలో తీర్మానించి, ఆ తీర్మానాన్ని ఆ రోజు అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి పంపిస్తే, ఆ ఎన్.డి.ఏ. ప్రభుత్వం వారికి ఉన్న కారణాలను బట్టి వారు నిర్ద్వందంగా తిరస్కరించారు. వారికి ఉన్న కారణాలేమిటో మొన్నీ మాధ్యనే రెండు పర్యాయాలు అద్వాని గారు బహిరంగంగానే హైదరాబాద్‌లో విజయవాడలో ప్రకటించారు. ఆ రోజు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం దీన్ని పూర్తిగా వ్యతిరేకించింది కాబట్టే మేము ప్రత్యేక తెలంగాణా ఇవ్వలేకపోయామని

ఆయన చెప్పారు. ఏదేమైనా అది చరిత్ర. అదే విధమైన పద్ధతుల్లో 2004వ సంవత్సరంలో వచ్చిన శాసనసభ ఎన్నికల కంటే ముందు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తప్పనిసరిగా ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, రెండవ రాష్ట్ర పునర్విభజన కమీషన్‌ని ఏర్పాటు చేస్తామని, ఆ రెండవ రాష్ట్ర పునర్విభజన కమీషన్ ఏర్పాటు చేసే పద్ధతి ద్వారా ఈ సమస్య పరిష్కారం చేస్తామని, ప్రజలకు వాగ్దానం చేయడం జరిగింది. కానీ దురదృష్ట వశాత్తు ఆ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి తనకు తాను ప్రభుత్వం ఏర్పాటు చేసే మెజారిటీ రాకపోగా, మిత్రపక్షాలు మరి ముఖ్యంగా టిఆర్ఎస్. పార్టీ రెండవ ఎస్.ఆర్.సి. కాదు, అన్ని పార్టీలను సంప్రతించి, కన్‌సెన్సస్ ఎవాల్వు చేసి, ఆ కన్‌సెన్సస్ ద్వారా తెలంగాణా సాధించడానికి ప్రయత్నం చేయాలని కోరితే, ప్రణబ్ ముఖర్జీ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఏకాభిప్రాయాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేసింది. దురదృష్టవశాత్తు ప్రణబ్ ముఖర్జీ కమిటీలో కొన్ని పార్టీలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి అనుకూలం గాను, మరి కొన్ని పార్టీలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి ప్రతికూలంగాను, ఒక నిర్దిష్టమైన స్టాండ్ తీసుకొన్నాయి కాబట్టి ఏకాభిప్రాయ సాధన వీలు కాలేదు. ఏకాభిప్రాయ సాధన వీలు కాలేదు కాబట్టి, ఏదోరకంగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని, రకరకాలైన ఆలోచనలు, రకరకాలైన జవాబులు చెపుతున్నారు. ఏదేమైనా గడచిన ఐదు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకమైన మేళ్లు ఎక్కువగా చేశాము. తెలంగాణా సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు కనీ వినీ ఎరుగని రీతిలో లక్షన్నర కోట్ల రూపాయలు, మొత్తం రాష్ట్రంలో సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు తీసుకొంటే, అందులో సింహ భాగం దాదాపు 55, 60 శాతం తెలంగాణా ప్రాంతానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. సింహభాగం కూడా తెలంగాణా ప్రాంతంలో ఖర్చు చేశాము. వారి జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ భాగాన్నే ఖర్చు చేయడం జరిగింది. ఇప్పటికే పనులు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. కానీ ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కూడా రావాల్సిన అవసరం ఉంది. కానీ కొన్ని ప్రధానమైన సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రత్యేకమైన తెలంగాణా ఇచ్చే విషయంలో మా పరిస్థితి ఏమిటి అని కొందరు మైనారిటీ సోదరులు ప్రత్యేకంగా మైనారిటీ వర్గాలకు సంబందించిన వారు, ముఖ్యంగా ముస్లీమ్ మైనారిటి వర్గాల వారు, మాకు సంబంధించిన భద్రత లేకుండా పోతోందని, ఇంతకు ముందు ఉన్న పరిస్థితులు మళ్లీ తెలంగాణా ప్రాంతంలో వస్తాయన్న భయం వారిలో.... అలాగే, కోస్తా, రాయలసీమ ప్రాంతాలకు సంబంధించి, గడచిన 30, 40 సంవత్సరాల్లో ఈ ప్రాంతానికి వచ్చిన వారందరూ నేడు ప్రత్యేకమైన రాష్ట్రం వస్తే మా పరిస్థితి ఏమిటి ?

సా. 5.10

ఇది ఆంధ్ర ప్రదేశ్ క్యాపిటల్, ఆంధ్ర ప్రదేశ్ రాజదాని అని మేం వచ్చాం, మా పరిస్థితి ఏమిటని వారంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో , ఈ సమస్యలన్నింటినీ కూడా తేల్చవలసిన అవసరం వుంది. ప్రత్యేక మైన రాష్ట్రాన్ని యివ్వవలసిన అవసరం వుందని, తెలంగాణాకు ప్రాంతానికి సంబంధించిన సెంటిమెంటును కాంగ్రెసు పార్టీ గౌరవిస్తూనే, ఇటువంటి సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి, సంబంధించిన పరిష్కారాలను కనుగొన లేకపోతే, సమస్యకు శాశ్వతమైన పరిష్కారం రాదని , ఒక సమస్యను తీర్చడంలో మరొక కొత్త సమస్యను సృష్టించుకోవలసిన అవసరం వుండకూడదన్న ఉద్దేశ్యంతో, పరిస్థితి రాకూడదన్న ఉద్దేశ్యంతో అసెంబ్లీ, కౌన్సిలుకు సంబంధించిన ఒక జాయింట్ లెజిస్లేటివ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఈ సమస్యల న్నింటిని చర్చించిన తర్వాత ఈ కమిటీ యిచ్చిన సిఫార్సును ప్రభుత్వం పరిశీలన చేసి తగు విధమైన నిర్ణయం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. కాబట్టి, దీనికి ఒక సమగ్రంగా ఒక స్టేట్‌మెంట్ రూపంలో తయారు చేసి ఈ రోజు ఈ సభ ముందుంచుతున్నాను. మీరు అను మతిస్తే నేను స్టేట్‌మెంట్ చదువుతాను.

MR.CHAIRMAN: Now, statement.

Dr.Y.S.RAJASEKHARA REDDY: The demand for the formation of a separate Telangana State is a highly emotive issue and is one which is close to my heart and the Congress Party. The Congress Party always respected the sentiment of Telangana people and its stand on demand for a Separate Telangana State was clear from the beginning. We have never in the past deceived any one on this issue nor will do in the future. Right from the beginning we were for the constitution of Second States Reorganisation Commission to go into this issue.

The previous Government of Telugu Desam had completely neglected the region's development. Then the Congress leaders from the region raised the issue of separate Telangana because of the negligence. The Congress Legislators from Telangana met Congress President Smt.Sonia Gandhi after the 1999 Assembly elections and expressed their concern that the Government of Telugu Desam will not be able to deliver development of Telangana in an integrated Andhra Pradesh. The matter was taken up with the NDA Government, which rejected outright the request for the constitution of the Second SRC.

It was once again based upon the request from the Congress MLAs and leaders from Telangana and based on the resolution of Congress Working Committee adopted in 2001, state Congress Election manifesto of 2004 stated. I quote "…………. **there are many valid reasons for formation of separate states in Vidarbha and Telangana. However, the reorganization of existing states raises a large number of issues. The Congress Party feels that the whole matter could be best addressed by another States Reorganisation Commission to look into all the issues involved".**

The State Congress Manifesto for 2004 Legislative Assembly elections clearly brought out the concern and the importance it attaches to the Telangana issue. I quote **"The Congress party recognizes the growing emotions and aspirations of the people of Telangana region".**

The Common Minimum Programme of the UPA Government also echoed the sentiments of the people of Telangana in its categorical statement,. **"The UPA Government will consider the demand for the formation of a Telangana State at an appropriate time after due consultations and consensus".**

The UPA Government took up the issue of Telangana and constituted a committee headed by Sri Pranab Kumar Mukherjee, which strived to arrive at a consensus on the formation of a separate Telangana State. However, consensus could not be arrived at that point of time.

The Welfare of the people of Telangana region is foremost in the agenda of my Government and a number of development initiatives have been taken to address the development and growth concerns of the region.

The Government of Andhra Pradesh has no objection for the formation of Telangana State in principle and feels that the time has come to move forward decisively on this issue. However, before taking a decision many of the issues need to be resolved as serious concerns have been raised by the stake – holders.

**The Government has, therefore, decided to constitute a committee of Members of both the Houses to deliberate the issues and concerns on the formation of Telangana and further steps could be taken after the report from the Joint Committee of Members from both the Houses is submitted to Government**.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర రావు గారూ there is no clarification under Rule "307" which you have addressed yesterday also.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, నేను దీనిని డిస్ప్యూట్ చేయడానికి కాదు. మా పార్టీ దీనిని అంగీకరించలేకపోతోంది. Let me make it clear.

MR.CHAIRMAN: Now, there are Bills, the Minister for Finance will move the Bill No. 5 of 2009 and Bill No.6 of 2009.

**ప్రభుత్వ బిల్లులు**
**(i) ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినిమయ (ఓట్ ఆన్ అకౌంట్) బిల్లు.**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K.ROSAIAH: Sri, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (Vote on Account) . Bill, 2009 (As passed by APLA)".

MR.CHAIRMAN: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (Vote on Account). Bill, 2009 (As passed by APLA)".

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

SRI K. ROSAIAH: Sri, I beg to move:

“That the Andhra Pradesh Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2009 (As passed by APLA) be taken into consideration”.

MR.CHAIRMAN: Motion moved.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖ మంత్రి) : నిన్న జరిగిన చర్చకు అనుబంధంగా చర్చలో ప్రతిపాదించినటువంటి ప్రతిపాదనల ప్రకారంగా 6 నెలలు కావలసిననటువంటి డబ్బును విత్ డ్రా చేసుకుఓవడానికి అప్రాప్రయేషన్ బిల్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఫైవ్ అండ్ సిక్స్ రెండు బిల్లులూ వున్నాయి సార్. తమరు అనుమతిస్తే రెండోది కూడా ప్రవేశపెడతాను.

**(i) 2009 ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినిమయ (నెం.2) బిల్లు**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K.ROSAIAH: Sri, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2009 (As passed by APLA) ".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2009 (As passed by APLA)".

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

SRI K, ROSAIAH: Sri, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2009 (As passed by APLA) (Vote on Account) be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved.

శ్రీ కె. రోశయ్య: ఈ రెండూ మామూలుగా, ఒరిజినల్‌గా బడ్జెటులో 6 మాసాలకు, అలాగే సప్లి మెంటరీ ఎస్టిమేట్స్ కూడా ప్రెజెంట్ చేయడం జరిగింది. వాటికి సంబంధించి అప్రోప్రియేషన్సు అనుమతించి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఆమోదిద్దామా ఏకగ్రీవంగా?

శ్రీ దాడి వీరభద్ర రావు : ఆమోదించక తప్పదు కదండీ. ఒక పది నిమిషాలు మాట్లాడిన తర్వాత ఆమో దిద్దాము.

అధ్యక్షా, ఎన్నికలు సమీపిస్తున్నాయి. అన్ని పార్టీలూ, అందరూ కూడా ఎన్నికల మీదే దృష్టి పెట్టుకో వడం జరిగింది. ప్రజలు కూడా ఎటువంటి తీర్పు యిస్తారోనని రాజకీయ పార్టీలు ఆశించేటువంటి పరిస్థి తులు ఈ రోజు వున్నాయి. కాబట్టి ఓటాన్ అకౌంట్ కొద్ది కాలానికి మాత్రమే ఆర్థిక శాఖా మంత్రి గారు ప్రవేశ పెట్టడం జరిగింది. నిన్న కూడా ఎక్కువ సేపు మాట్లాడటం జరిగింది కాబట్టి, ఈ సందర్భంగా చాలా క్లుప్తంగానే తెలియజేస్తాను.

ఈ రాష్ట్రంలో ఈ రోజు ఫిజికల్ లయబిలిటీస్ రూ. లక్షా 30 వేల 668 కోట్లు వున్నాయి. ఇందులో 2002-03 వరకూ అన్ని సంవత్సరాలదీ కలుపుకుని బై ది ఎండ్ ఆఫ్ మార్చ్ 2003 లో రూ. 54 వేల 831 కోట్లు వుంటే, ఈ నాలుగు సంవత్సరాలలోనూ కూడా రూ. 42 వేల 537 కోట్లు ఈ ఫిజికల్ లయబిలిటీ పెరి గింది. మొత్తం రూ. 97 వేల 368 కోట్ల ఫిజికల్ లయబిలిటీ వుంటే, గ్యారంటీస్ రూ. 18 వేల 798 కోట్లు వున్నాయి. అయితే ఈ ప్రభుత్వం ఒక రూ. 10 వేల కోట్ల వరకూ గ్యారంటీస్‌ని తగ్గించడం జరిగింది. ఆ విష యంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని అనవసరమైన గ్యారంటీస్‌ను విత్ డ్రా చేసుకుంటారు. అందులో ప్రగతి సాధించారు. అలాగే , అవుట్ స్టాండింగ్ గ్యారంటీస్ పాతవి రూ. 14,502 కోట్లు అలాగే వుండిపోయాయి, మొత్తం అంతా కలిపినట్లైతే , రూ. లక్షా 30 వేల 668 కోట్లు అవుట్ స్టాండింగ్ లయబిలిటీస్ ఇంక్లూడింగ్ గ్యారంటీస్ రావడం జరిగింది.

ఇకపోతే, కొత్తగా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ అన్నవి గతంలో అంటే 2001 నుంచి 2004 వరకూ రూ. 948 కోట్లు వుంటే దానిని అక్కడితో ఆపుతారని మేం ఆశించాము. కాని అప్పటి నుంచి అంటే 2004 నుంచీ ఈరోజు వరకూ, అంటే ఈ నాలుగేళ్లూ కూడా రూ. 2,569 కోట్లు ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ తీసుకోవడం జరిగింది.

మంత్రి గారికి తెలుసు, రాజ్యాంగ పరంగా యిది అనుమతించబడదు. అయినప్పటికీ కూడా దీనిని తీసుకునేటువంటి సంప్రదాయం గతంలో వుంది దానిని కొనసాగించడం జరిగింది. రోశయ్య గారి టైంలో దానిని కొనసాగిస్తారని అనుకోలేదు. కాని దానిని వారు కొనసాగించారు. తర్వాత ట్యాక్సెస్ గురించి వస్తే, మేం ఈ ట్యాక్సెస్‌ను పెంచలేదు , రాష్ట్ర రాబడి పెరిగింది అన్నారు. పెరగడంలో ఈ ట్యాక్సెస్ నుంచే రాష్ట్ర రాబడి పెరిగింది సార్. అది ఏ రకంగా పెరిగిందో అందరికీ తెలిసిందే. అన్నిటిలోనూ ట్యాక్సెస్ విపరీతంగా పెంచడం జరిగింది. రిజిస్ట్రేషన్స్ రేట్స్ ప్రతి 6 నెలలకూ పెంచడం జరిగింది. గతంలో ఒక్కొక్క సంవత్సరానికి ఒకొక్క సారి పెంచడం జరిగేది. ఒక్కొక్క సంవత్సరానికి ఒక్కొక్క పర్యాయం రిజిస్ట్రేషన్ రేట్స్ పెంచే పరిస్థితి వుండేది.

సా. 5.20

కాని, ఈసారి ప్రతి ఆరు నెలలకు అవసరమైతే, ప్రతి నాలుగు నెలలకు కూడా అప్పుడప్పుడు, ఎప్పుడు అవసరమని అనిపిస్తే అప్పుడు, భూముల రేట్స్ పెరిగిన దానిని దృష్టిలో పెట్టుకొని, బహుశా, దానిని రివైజ్ చేసుకుంటూ, వెళ్లారు. ఇలా చేసుకుంటూ, వచ్చినట్లయితే, 20 శాతం టాక్స్ రెవెన్యూ పెరగడం జరిగింది. గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకూ కూడా." During the current year, over previous years, the lion share of State revenue came from Sales Tax that is 66% on account of implementation of V.A.T. followed by State Excise i.e., 14% and Stamps and Registration while taxes contributing 6%." ఆ విధంగా, ఎక్సైజ్‌లో కూడా విపరీతంగా 14 శాతం రాబడి రావడం జరిగింది. ఈవిధంగా, చూసినట్లయితే, మనకు, కేవలం ట్యాక్స్ రెవెన్యూస్‌లో 2007-08 సంవత్సరానికి రూ.28,794-00 రావడం అనేది జరిగింది. దీన్నిబట్టి, చూసినట్లయితే, ఈ ట్యాక్సెస్, ఎప్పటికప్పుడు పెరుగుతున్న పరిస్థితి చాలా స్పష్టంగా కనబడుతుంది.

అదేవిధంగా, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తరువాత, బెల్ట్ షాపులను తీసేస్తారని మేము ఆశించాము. క్రమంగా ప్రొహిబిషన్‌ని ఇంట్రడ్యూస్ చేస్తున్నామని, గతంలో వారు హామీనిచ్చారు. ఆ హామీని స్ట్రిక్ట్‌గా, వారు అమలు పరుస్తారని మేము ఆశించాం. కాని, ఆ ఆశ నిరాశైపోయింది. పైగా నిరంతరం 24 గంటలు కూడా బీరు తయారు చేయడానికి అనుమతులను ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం, రాబడే ధ్యేయంగా పెట్టుకొని, ట్యాక్స్ రెవెన్యూస్‌లో ఎక్సైజ్ రాబడిని 14 శాతం పెంచడం అనేది జరిగింది. అంటే, విలువలకు, వారిచ్చిన హామీలకు ప్రాధాన్యతనివ్వకుండా, ఇచ్చిన హామీలను మర్చిపోయి, పూర్తిగా ప్రజలను తాగించడమే ధ్యేయంగా పెట్టుకొని, దీనిని ప్రోత్సహించడం అనేది జరిగింది. మరి ఎక్కడ కావాలంటే అక్కడ బెల్ట్ షాపులు ఉండటమనేది జరిగింది. ఎక్కడ చూసినా విపరీతంగా, un-authorisedగా బెల్ట్ షాపులు పెరిగిపోయి, దానివల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా అనేక రకాలుగా వచ్చే పరిస్థితులు దాపరించడం జరిగింది. ఒక సంవత్సరం క్రిందట, బెల్ట్ షాపులన్నీ తొలగించాలని మేము కోరాం. తొలగిస్తామని వారు హామీనిచ్చారు. తొలగించడానికి సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసారని, మేము న్యూస్ పేపర్లో చదివాం. కాని ఎక్కడి బెల్ట్ షాపులు అక్కడే ఉన్నాయి.

మీ అయిదు సంవత్సరాల పరిపాలనా కాలంలో ప్రాజెక్టులకు సంబంధించి, జలయజ్ఞానికి అత్యధికమైన ప్రాధాన్యతనివ్వడం జరిగింది. అయితే, జలయజ్ఞం కార్యక్రమాన్ని చూసిన తరువాత, ఇందులో కూడా ఎంత ఖర్చు అయ్యిందంటే, దాదాపు రూ.37 వేల కోట్లు ఖర్చయిందని, గవర్నర్ ప్రసంగంలో లేటెస్ట్‌గా ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. మొన్న మార్చివరకూ ఇచ్చిన Controller and Auditor General రిపోర్టును చూసినట్లయితే, వారు రిమార్క్స్‌ను పాస్ చేయడం జరిగింది. 5 Major Irrigation Projects commencing from 1964 to 1997 were not completed**,** even after incurring an expenditure of Rs. 4931 Cr to the end of March, 2008. Similarly, 21 Medium Irrigation Projects commenced between 1962to 2004 were not completed even after incurring an expenditure of Rs. 13096 Cr. to the end of March, 2008 besides another 27 Irrigation Projects commenced between 1967 and 2004 have not been completed even after incurring an expenditure of Rs. 24,610 Cr. The delay in completion of these projects escalated the cost by Rs. 57, 205 Cr. ఇంత ఖర్చుపెట్టినప్పటికీ, ప్రభుత్వం ఆ పాత ప్రాజెక్టుల్ని పూర్తి చేయలేకపోయింది. గతంలో 1997 వరకు ఉన్న ప్రాజెక్టులను కూడా కంప్లీట్ చేయలేదు. మేము ఇరిగేషన్‌కి ప్రాధాన్యతనిస్తున్నాం అనే ప్రభుత్వం, మరి అత్యధికమైన ప్రాధాన్యతనిచ్చి, తెలుగుదేశం పార్టీ హయంలో ప్రారంభించిన 21 మిడియం ఇరిగేషన్ ప్రాజెక్టులనైనా కంప్లీట్ చేయలేదు. తరువాత మీరు ప్రారంభించిన 27 ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడా, రూ.24,610 కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ, అవి పూర్తిగాని పరిస్థితులు ఉన్నాయి. పూర్తి కాకపోతే పర్వాలేదు, ఎప్పుడోఒక్కప్పుడు పూర్తవుతాయి. కాని, డిలే వల్ల ఎస్కలేషన్, దాని రేట్స్ పెరిగిపోయి రూ.57,205 కోట్లు నష్టం వచ్చింది. పెరిగిన దానిని కాంట్రాక్టర్లు డిమాండ్ చేసే పరిస్థితి రావడమనేది జరిగింది. అంటే ఇవ్వాళ, మీరు సెలక్షన్ చేసిన కాంట్రాక్టర్స్ ఏ రకంగా తయారయ్యారంటే, వాళ్లే ఎస్టిమేషన్ వేసుకోవడమనే ఒక క్రొత్త విధానం ప్రవేశపెట్టారు. ఇంజనీర్స్ ఎస్టిమేషన్స్ వేసి, టెండర్స్ పిలిచే విధానానికి ఈ ప్రభుత్వం స్వస్థిచెప్పింది.

శ్రీ కె.రోశయ్య: వీరభద్రరావుగారు, మీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పద్ధతిని మొదలు పెట్టారు.

శ్రీ దాడి వీరభద్రరావు: పోనీ, మీరు తీసేయవచ్చుకదా?

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు ఒకటి మర్చిపోయారు. ఈ ఇపిసి విధానవనేది, తెలుగుదేశం ప్రభుత్వ హయంలో, వారంతా ప్రపంచమంతా తిరిగొచ్చి, వారికి చాలా అధునాతనమైన టెక్నాలజీ, నాలెడ్జ్ ఉంది కాబట్టి. వారు స్వయంగా కంప్యూటర్సును.. ఏమేమిటో అపరేట్ చేసి, the best in the World అని పెట్టారు. మేము ఎప్పుడో చెప్పాం. మంచి జరుగుతూ ఉంటే, పాత ప్రభుత్వం మొదలు పెట్టిందా, క్రొత్త ప్రభుత్వం మొదలు పెట్టిందా, అన్నది కాదు. అలాగే ఇపిసి వల్ల ఎస్కలేషన్‌కు స్కోప్ లేకుండా ఉన్నయని, అది కూడా వాళ్లు చేసిన ఎక్స్‌పర్ట్స్ స్టడీని ఆధారం చేసుకొని, వారికి బాగా నాలెడ్జ్ ఉంది. మంచి పద్ధతి పెట్టారు. Why should we change అని పోయామే తప్పా, మేము క్రొత్తగా ఇంట్రడ్యూస్ చేయలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆనాడు ఏదో రూ.200 కోట్లు, రూ.300 కోట్లతో, చిన్న అమౌంట్‌కి ఆ రకంగా పెట్టారేమో, నాకు పెద్దగా దాని గురించి ఐడియా లేదు. కాని ఈవేళ, ఇరిగేషన్‌లో రూ.2 లక్షల కోట్ల విలువైన వర్క్స్ టేకప్ చేస్తున్నారు. వేల కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. ఇటువంటప్పుడు, మనం కాంట్రాక్టర్ల ఇష్టానుసారంగా వదిలిపెట్టే విధానం, గతంలో ఏదైనా మేము ప్రవేశపెట్టిఉంటే, huge amounts కాబట్టి, దానికి స్వస్తిచెప్పాల్సిన అవసరం ఉంది. ఇది ప్రజల తాలూకు డబ్బు. ఈ ప్రజల డబ్బు

ఏదో కొన్ని చేతుల్లోకి వెళ్లడానికి, మనం యాక్సెప్ట్ చేయకూడదు. అతి తక్కువ మంది, ఎవరైతే క్యాపిటలిస్ట్‌లున్నారో, వాళ్లు ఇందులో చేరి, కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తే, ఈ రాష్ట్ర సంపద అంతా, జలయజ్ఞం పేరుతో, వాళ్ల చేతులలోకి వెళ్లిపోయేటువంటి పరిస్థితి ఇవ్వాళ్ల రావడం అనేది జరిగింది.

కాబట్టి, దానికి మీరు బాహాటంగా తలుపులు తెరవడం అనేది చాలా విచారకరమైన విషయం. పైగా కొన్ని కంపెనీల వాళ్లు ఏమిచేస్తున్నారంటే, సకాలంలో వాళ్లు పనిచేయడం మానేసి, ప్రభుత్వం మీద కోర్టులలో దావాలు వేసేటువంటి పరిస్థితులు వచ్చాయి. మేము సకాలంలో వర్క్ చేయకపోవడానికి కారణం, సిమెంట్ రేటు పెరిగిపోయింది, ఐరన్ రేటు పెరిగిపోయింది. పెరిగిన దానిని బట్టి, మీరింకా పెంచాల్సిన అవసరం ఉందని చెప్పేటువంటి పరిస్థితి, దానిని డిమాండ్ చేసేటువంటి పరిస్థితి, ఈ రకంగా బ్లాక్ మెయిల్ చే సే విధానానికి వాళ్లు పాల్పడుతున్నారు. కారణమేమిటంటే, ఏదోరకంగా ఈ పని పూర్తి చేయకుండా, డిలే చేసే వ్యవహారంలో కొంతమంది నిమగ్నమయ్యారు.

కాబట్టి, ఈరోజు పరిస్థితిని మీరు చూసినట్లయితే, ఈ జలయజ్ఞం ఎప్పటికి పూర్తవుతుందో, తెలియదు. ఇది నిరంతర యజ్ఞంలా కనిపిస్తుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా.. ఎన్నాళ్లకు ఈ జలయజ్ఞాలు పూరవుతాయి? చేసినకాడికే పూర్తి చేయాలేని పరిస్థితులలో ఉండగా, మళ్లీ క్రొత్తగా ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు ఎక్కడికి వెళ్లితే అక్కడ, ఎలక్షన్ అనౌన్స్‌మెంట్స్ చేయడమనేది జరుగుతుంది. ఎక్కడ చూస్తే అక్కడ, ఏ ప్రాంతంలో కనబడితే ఆ ప్రాంతంలో అనౌన్స్‌మెంట్స్ చేస్తున్నారు. మా విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం వచ్చారు. అక్కడ సృజల స్రవంతని, ఇక్కడ పెట్టేస్తున్నానని, ఒక అనౌన్స్‌మెంట్ చేసారు. అనౌన్స్‌మెంట్ చేసేసిన తరువాత, ఈ సృజల స్రవంతి తాలూకు రిపోర్టును, ఏమైనా తయారు చేసారా అని, ఆ రోజు రాత్రి ఎస్.ఇ గారిని అడిగారు. వాళ్లు ఆరోజు రాత్రికిరాత్రి తెల్లవార్లు తయారు చేసి, ఉదయం ఇచ్చారు. ఉదయమే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. ఇంత అదరాబదరాగా చేయాల్సిన అవసరమేమిటి?

అలాగే ప్రాణహిత చేవెళ్లకు కూడా, దానికి కేటాంపులు తక్కువ అమౌంట్ ఏమీ కాదు. ఇప్పటికీ కమిట్ చేసి, కమెన్స్ చేసిన ప్రాజెక్ట్‌లను చిత్తశుద్ధితో కృషిచేసి, వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకొనుంటే, ప్రజలు హర్షించుండేవాళ్లు, అది మీకు ప్లస్ పాయింట్ అయి ఉండేది. ప్రాజెక్టులన్నింటినీ అలాగే వదిలేసి, కేవలం ఎన్నికల కొరకు ముందుకెళ్లి, ఎవరు ఏది అడిగితే అది ఇచ్చేసి, శంకుస్థాపన చేసేటువంటి కార్యక్రమాన్ని, అంత ఆతృతగా ఎందుకు చేయాల్సి వస్తుంది? దీనివల్ల ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్థితి లేదు. మీరు చేసిన వాగ్దానాలను నెరవేర్చి, తరువాత వేరే ప్రాజెక్టులను వాగ్దానం చేస్తే, ప్రజలు మిమ్ములను నమ్ముండేవారు. ఆ ప్రాజెక్టులు పూర్తవుతున్నాయి, తరువాత మనకిస్తారులే అనే నమ్మకం, కాన్ఫిడెన్స్ ప్రజకు వచ్చియుండేది. ఆ కాన్ఫిడెన్స్‌ను మీరే పోగొట్టుకుంటున్నారు. ఆతృతగా శంకుస్థాపనలు చేసి క్రొత్త ప్రాజెక్టులు అనౌన్స్‌చేసే పరిస్థితులు రావడం వల్ల, మీ మీద ప్రజలకు విశ్వాసం పోయే పరిస్థితులు రావడం జరుగుతుంది. ఇంకా బోలెడు కమిట్‌మెట్స్ ఉన్నాయి.

సా. 5.30

మొన్న మేం చూడటం అనేది జరిగింది ట్రాన్స్‌కో, జెన్‌కో వాళ్లందరికి కూడా రూ.17,000/- కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని వింటున్నాం, అది ఎంత వరకు నిజమో ఆర్థిక శాఖా మంత్రిగారు చెప్పాలి. దాంట్లో మీరు కేటాయించింది రూ.5 వేల కోట్లు మాత్రమే. మిగిలిన డబ్బు ఎప్పుడు ఇస్తారని వాళ్లు

అడిగేటటువంటి పరిస్థితి ఇవ్వాళ కనిపిస్తుంది. అంతే కాకుండా అది అంత వరకూ వదిలి వేయకుండా మిగిలిన ఎక్స్‌పెండీచర్ ఎంతైతే వుందో, ఇంకా మనకు కమిట్‌మెంట్సు ఏవైతే వున్నాయో వీటన్నింటిని కూడా చూసుకోవలసిన పరిస్థితి. కొత్త కమిట్‌మెంట్సు అనేవి కూడా ఇప్పుడు రావడం జరుగుతుంది. ఇక ఈ లోపల ఆర్థిక శాఖా మంత్రి గారికి చేసేటటువంటి సాహసం లేక ఇక చేయడానికి చాలా స్ట్రాంగ్‌గా, స్ట్రిక్ట్‌గా వుంటారు కాబట్టి ఇంకా ఏమైనా కొత్తగా వచ్చినా ఏప్రిల్ నుంచి మేం ఇస్తామని వాళ్లకు జి.ఓలు ఇవ్వడం ప్రారంభించారు. Suppose, దీనికి మీ provisionalization of Municipal employees అలాగే provisionalization of Panchayat Raj employees ఇవన్నీ ఇవ్వడం సంతోషమే. కాని గతంలో మీరు చేసుంటే చాలా బాగుండేది. మీరు వుంటున్న టైంలో మీరు ఎస్టాబ్లిష్ అయి దాన్ని అమలు జరిపుంటే ప్రజలు నమ్మేవారు. ఇవ్వాళ కొత్తగా వచ్చి మళ్లీ ఏప్రిల్ నుంచే మేము ఇస్తామని జి.ఓలు యివ్వడానికి మీరు సాహసం చేసినందుకు మేం చాలా సంతోషిస్తున్నాం. ఇది ప్రస్తుతం అమలు జరిపే అవకాశం లేదు కాబట్టి ఇప్పుడు మేం ఇచ్చే ప్రసక్తే లేదు అనే దాని మీద భీష్మించుకు కూర్చున్నారు. కాబట్టి అందులో విజయం సాధించడం అన్నది జరిగింది. కాబట్టి వచ్చే సంవత్సరం అప్పుడు ఏ ప్రభుత్వం వుంటుందో తెలియని పరిస్థితులలో మీరు వుంటారో వుండరో తెలియని పరిస్థితి. ఇప్పుడు ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చేస్తారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత మీకు షెడ్యూల్ వచ్చేసింది. షెడ్యూల్ తాలూకు నోటిఫికేషన్ వచ్చేసింది. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఇప్పుడు మీరు ఇంప్లిమెంటు చేస్తున్నారు. Is it not contempt of notification? Ofcourse announce చేశాం కాబట్టి జి.ఓ ఇచ్చేస్తారు ఇక ముందు to avoid that. ఇవన్నీ కూడా మీరు చేస్తున్నారు. ఏదో ఇచ్చినందుకు సంతోషిస్తున్నాం. మేమేం అభ్యంతరం పెట్టడం లేదు. మొత్తం మీద ఆత్రుత ఆరాటం చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి.

ఎందుచేతనంటే మీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ నాలుగున్నర సంవత్సరాలలో ముఖ్య మంత్రిగారు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే వున్నాయో వాటన్నింటిని ప్రక్కన పెట్టి మీరు ఒకటే ధ్యేయం పెట్టుకున్నారు ఆఖరి ఆరు నెలలు ప్రజల కోసం బాగా పని చేద్దాం, మొదటి నాలుగున్నర సంవత్సరాలు మన కోసం పని చేద్దాం. మొదటి నాలుగున్నర సంవత్సరాలు మన ప్రగతి, తర్వాత ఆరు నెలలు ప్రజల ప్రగతి అనేటటువంటి సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ పెట్టుకుని ఈ ప్రభుత్వం చాలా విజయవంతంగా నాలుగున్నర సంవత్సరాలు జరపడం జరిగింది. రైతులకు కూడా సెజ్‌లను ప్రవేశపెట్టే భారత దేశంలోనే ఎక్కడా లేనన్ని సెజ్‌లను ఇవ్వాళ ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రవేశపెట్టి రాష్ట్రంలో వుండే రైతులందరిని భయ కంపితులను చేస్తున్నారు. వాళ్ల స్వంత భూములకు రక్షణ లేనటువంటి పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం అనేది జరిగింది. ఎవరికైనా పచ్చగా ఉన్నటువంటి భూములు అయిదు వేల ఎకరాలు కళ్లకు కనబడితే ఈ అయిదు వేల ఎకరాలు నాకు కావాలని చెప్పి ప్రభుత్వం దగ్గరకు వెళితే నీకు ఎంత కావాలో తీసుకోవయ్యా అది రైతులదే కదా, నేను నోటిఫికేషన్ ఇచ్చేస్తాను, పట్టుకుని వెళ్లిపో అని అంటారు.

కాని మరి సోనియా గాంధీ గారు చెప్పారు సన్నకారు, చిన్న రైతులు ఎవరైతే వున్నారో వాళ్ల భూములను మీరు ఎక్విజీషన్ చేయడానికి వీలు లేదని చెప్పి వారు కాన్ఫరెన్సులో చెప్పడం జరిగింది. మన్మోహన్ సింగ్ గారు కూడా చెప్పడం అనేది జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కూడా ఇష్యూ చేయడం జరిగింది. కాని ఏది అమలు జరుపుతున్నారు? మీకేంటంటే చట్టాలతో సంబంధం లేదు. రూల్స్‌తో సంబంధం లేదు. నియమ నిబంధనలతో సంబంధం లేదు, ఎథిక్స్‌తో సంబంధం లేదు, మీరు అనుకున్నది చేసెయ్యడమే. ముఖ్యమంత్రి గారు మాత్రం చాలా ఫేమస్ అయ్యారు. ఏ విధంగా ఫేమస్ అయ్యారంటే ముఖ్యమంత్రి గారిని నమ్ముకున్న నాయకులందరు కూడా బ్రహ్మాండంగా బాగుపడాలని ఏకంగా ధ్యేయం పెట్టుకున్నారు. అందులో

మీరు విజయం సాధించడం జరిగింది. ముఖ్యమంత్రి గారిని నమ్ముకున్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో గతంలో వున్నవారు ఎవరైతే వున్నారో వాళ్లందరికి కూడా చాలా మంచి చేసి మీ ప్రగతే నా ప్రగతి, నా ప్రగతే ప్రజల ప్రగతి అనే సిద్ధాంతాన్ని బాగా నమ్మి ఆ నమ్మకంలో కూడా అందరిని బాగు చేసినటువంటి పరిస్థితి ఇవ్వాళ వున్నది. ప్రజలకు దక్కింది ఏంటయ్యా అంటే పెన్షన్లు, హౌజింగు. ఇవి రెండే దక్కాయి. ఆ రెండూ పారేస్తే ప్రజలు నోరిప్పకుండా వుంటారు. దానికి ఇందిరమ్మ అనే పేరు.

ఇందిరా గాంధీ గారికి ఎంత గౌరవం వుందో ఆ గౌరవం కాస్త ఈ ప్రభుత్వం వారు తీసేశారు. ఎక్కడ చూసిన ఇందిరమ్మ బొమ్మ, ఇందిరమ్మను అందరూ గౌరవించే తల్లి. ఎమర్జెన్సీ తప్ప మిగిలినటువంటివన్ని చక్కగా తీసినటువంటివే. మేమూ ఆమె వెనకాల పరుగెత్తిన వాళ్లమే. అటువంటి ఇందిరమ్మను నడి వీధిలో నిలబెట్టి అవమానం పాలు చేస్తున్నారంటే మేం కూడా భరించలేక పోతున్నాం. అసలు ఇందిరమ్మ అనే పేరు దేనికి వచ్చింది, ఎందుకు వచ్చింది? ఇంకేదో పేరు పెట్టుకుని దాన్ని అపవిత్రం చేసినా పరవా లేదు. ఇందిరమ్మను అపవిత్రం చేసేటటువంటి పరిస్థితి రావడం అనేది జరుగుతుంది. ఎక్కడ చూసినా అవినీతి. మీరు మనస్పూర్తిగా గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి ఏ గ్రామంలో పెన్షన్లకు మరియు హౌజింగ్‌కు సంబంధించి అవనీతి లేదని నేను ప్రశ్నిస్తున్నాను. హౌజింగ్ చూస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉంది.

మన ఫైనాన్స్ మినిస్టర్ గారికి నేను ఒకటే అడ్వైజ్ చేస్తున్నాను. గ్రామ స్థాయిలో 2004 సంవత్సరానికి ఎక్కడెక్కడైతే అసెస్‌మెంట్సు వున్నాయో, ఇళ్లు కట్టుకున్న వారు ఎన్‌రోల్ అవుతారు, వారు టాక్స్ కూడా కడతారు. గ్రామ పంచాయతీల్లో అసెస్‌మెంట్సు రిజిష్టరు అయి వుంటాయి. రిజిష్టరు అయిన సందర్భంలో ఆ లిస్టు మీరు తెప్పించుకోండి. 2004 తర్వాత ఈ నాలుగు సంవత్సరాలలో ఎన్ని ఇళ్లు మీరు మంజూరు చేశారు. ఆ గ్రామంలో 2004 సంవత్సరం వరకు ఎన్ని ఇళ్లు ఉన్నాయి? మీరు మంజూరు చేసిన ఇళ్లు ఎన్ని వున్నాయి? ఈ టోటల్ హౌసెస్ మీకు ఆ గ్రామంలో కనిపిస్తున్నాయా? మీరు ఎగ్జామిన్ చేయించండవి. టోటల్‌గా ఆ గ్రామంలో ప్రైవేటు కానివ్వండి లేక ప్రభుత్వ ఇళ్లు కానివ్వండి మొత్తం ఎన్ని హౌజెస్ వున్నాయి. ఆ హౌజెస్ తాలూకు మీ దగ్గర అసెస్‌మెంట్సు వున్నాయి అంతే కాకుండా మీరు ఆ గ్రామంలో 300 ఇళ్లు సాంక్షన్ చేస్తే మరి ఈ నాలుగు సంవత్సరాలలో ప్లస్ 300 వుండాలి కదా అవి కౌంట్ చేయించండి. ఆర్థిక శాఖా మంత్రి గారికి నచ్చిన గ్రామాలను ర్యాండమ్‌గా సెలక్ట్ చేసి జిల్లాకు ఒక గ్రామాన్ని మీ వీలును బట్టి లాటరీలో తీసి సెలక్ట్ చేయండి, సెలెక్టు చేసి మీరు రిపోర్టు తెప్పించుకోండి. For your information మేం ఎవరమూ ఎటువంటి ఆరోపణలు చేసే పరిస్థితిలో లేము. ఎంత న్యాయం జరుగుతున్నదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తుంది. మా ఎక్స్‌పీరియన్స్ ప్రకారంగా చూసినట్లైతే 30 to 40% కంటే హెచ్చుగా ఇళ్ల నిర్మాణం కరెక్టుగా లేదు. 60 to 70% ఫ్రాడ్ జరిగింది. ఇదంతా కూడా నిధుల దుర్వినియోగం కాదా? మీరు కష్టపడి కష్టపడి నానా బాధలు పడి భూములమ్మి, ఇసుకనమ్మి, ఖనిజాలమ్మి అన్ని రకాలుగా ఈ సంపదంతా అమ్మేసి ప్రభుత్వం తాలూకు భూముల్ని BOT అని PPP అని ఏదో ఒక పేరు చెప్పి ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పి అంత సంపాదించి తీసుకువస్తున్నటువంటిది నిజంగా ప్రజల కోసం మీరు ఖర్చు పెడితే మీకు సంతృప్తి. కాని ఇవ్వాళ ఎక్కడుంది ఆ సంతృప్తి? ప్రజలకు రావడం లేదు. ఇవన్నీ కొంత మంది చేతుల్లోకి వెళ్లిపోవడం అనేది జరిగింది. ఇంకా ముందుకు వెళితే వాటిల్లో ప్రభుత్వం తీసుకున్నటువంటి కమీషన్లు. మరి ఇవ్వాళ ముఖ్యమంత్రి గారు కమీషన్లు తీసుకుని వర్కులన్నీ అప్పజెబుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇవన్నీ నిజం కావా? మరి ఇదంతా ఏమై పోతుంది? దీనికి ఒక సిస్టం లేనటువంటి పరిస్థితులు ఇవ్వాళ రావడం అనేది జరిగింది. ఏది ఏమైనా ఇవన్నీ కూడా వ్యవస్థ అనేటటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ నాశనం చేశారండి. ప్రజాస్వామిక

వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అనేది జరిగింది. ఉనాహరణకు చెబుతున్నాను పి.వి.నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా వుండగా చెప్పారు. ఏ డెమోక్రసీ కోసం ఈ దేశం పోరాటం సాగించిందో ఆ డెమోక్రసీ రెస్టోర్ అవ్వలేదు. ఆ డెమోక్రసీ రెస్టోర్ అయినట్లయితే బాగుండేది. బ్యూరోక్రసీ ఎక్కువగా వుందని చెప్పడం జరిగింది still I remember. నిజమేననిపించింది ఎందుచేతనంటే బ్యూరోక్రాట్సే ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలిస్తున్నారు.Even తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో కూడా బ్యూరోక్రాట్స్‌కి అత్యధికమైన ప్రాధాన్యతను ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది. దాని వల్ల లాభం జరిగిందా, నష్టం జరిగిందా రిజల్ట్స్ చెప్పాయి అది వేరే సంగతి.

ఇవాళ మరి రాజశేఖర్‌రెడ్డి గారిని చూస్తే బ్యూరోక్రాట్స్‌కు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ఒక extremist, డెమోక్రసీకి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ఆ డెమోక్రసీ అంటే ఏమిటంటే కాంగ్రెస్ కార్యకర్తల డెమోక్రసీ. ఈ ప్రభుత్వం నడిపింది ఎవరయ్యా అంటే ఆనాడు మేం బ్యూరోక్రాట్స్‌ను పెట్టుకుని మేం నడిపితే ఇవ్వాళ కాంగ్రెస్ కార్యకర్తలను పెట్టుకుని మీరు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. Where is the balance? బ్యాలెన్సును గవర్నమెంటును రన్ చేస్తే తప్ప ప్రభుత్వాలు సక్రమంగా నిలబడవు. పూర్తిగా బ్యూరోక్రసీ మీద ఆధారపడి మేం నష్టపోయాము. పూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తలనే బ్యూరోక్రాట్‌ల క్రింద తయారు చేస్తే, బ్యూరోక్రాట్స్‌ను కూడా కాంగ్రెస్ కార్యకర్తలు శాసించే స్థాయికి మీరు తీసుకువచ్చి ఈ రాష్ట్రాన్ని నట్టేట ముంచారు. ఏ మాత్రం కూడా సందేహం లేదు. అధికారులకు కనీస విలువ లేని రోజు ఇవ్వాళ వచ్చింది. They are Executives. కనీస సామాన్యమైనవి కూడా చేయలేని పరిస్థితులకు మీరు తీసుకురావడం జరిగింది. వ్యవస్థను భ్రష్టు పట్టించారు, ఇందులో ఏ మాత్రం సందే హం లేదు. దీన్ని రికూప్ చేయడం అనేటటువంటిది చాలా కష్టమైన కార్యక్రమం.

సా. 5.40

రోశయ్య గారు ప్రస్తుతం ఎం.ఎల్.సిగా ఎన్నుకోబడడం చాలా సంతోషం. ఈ సందర్భంగా వారికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను. కొత్తగా ఎన్నికైన అనేక మంది శాసనమండలి సభ్యులున్నారు వారికి కూడా అభినందనలు, ఈరోజుతో టర్మ్ పూర్తయ్యే వారికి కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. మంత్రి గారి పరిస్థితి ఏమిటంటే, he is not a member of either Council or Assembly. రోశయ్య గారంటే నాకు చాలా గౌరవం. రోశయ్య గారు ఎం.ఎల్.ఏ పదవి రాజీనామా చేసినట్లు మంత్రి పదవికి రాజీనామా చేసి ఉంటే బాగుండేది. ఎందుకంటే రేపు ప్రమాణస్వీకారం చేసిన తరువాత మళ్లీ మంత్రి అవుతారు. అందుత వారు హుందాగా రాజీనామా చేసి ఉంటే బాగుండేది. ఎం.ఎల్.ఏగా కాక ఎం.ఎల్.సిగా కాక మంత్రిగా కొనసాగే సాంప్రదాయం లేకపోతే చాలా అద్భుతంగా ఉండేది, వారికి గౌరవంగా ఉండేది. రికార్డ్ ఉండేది రోశయ్య గారికి. రోశయ్య గారు లేకుండా ఒక్క రోజు కూడా ఈ ప్రభుత్వం నిలబడలేదు. That is the situation. వారు లేనటువంటి ప్రభుత్వం లేదు. రాజశేఖర రెడ్డి గారు రోశయ్య గారు లేని ప్రభుత్వాన్ని నడపలేరు. నేను ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసాను. విజయభాస్కర రెడ్డి గారు, జనార్ధనరెడ్డి గారు ఇట్లా చాలా మందిని చూసాను. రోశయ్య గారు లేనటువంటి ప్రభుత్వం లేదు. వారు మా పార్టీలోకి వచ్చి ఉంటే బాగుండేది. అటువంటి క్యారెక్టర్ ఉన్న వ్యక్తి పూర్వం నుండి కాంగ్రెస్‌లో ఉండిపోయారు. కాంగ్రెస్ పార్టీలో అపోజిషన్ లీడర్‌గా కూడా ఉన్నారు. ప్రభుత్వాన్ని అప్పుడు గజగజలాడించారు. ఎన్.టి.రామారావు గారు ఈయన ఎవరు అనే పరిస్థితి వచ్చింది. వారు ఈ బిల్లును ప్రవేశపెట్టారు కాబట్టి వారి మీద ఉన్న గౌరవంతో అన్ని బిల్లులను యాక్సెప్ట్ చేస్తున్నాము, బహుశ: రేపు ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఇప్పుడు మహాకూటమి రావడం జరిగింది. తప్పనిసరిగా ఈసారి ప్రజలు మార్పును కోరుతారు. ఎందుకంటే వారు విసిగివేసారిపోయారు.

కాంగ్రెస్ పార్టీ చేసే కార్యక్రమాలు చూస్తే, ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని, ఎప్పుడు వీళ్లకి బుద్ధి చెబుదామా అని ఉన్నారు.

అధ్యక్షా, ప్రజలు చూస్తూ ఉన్నారు. మాకేమో రెండు వందల రూపాయల పెన్షన్ ఇచ్చారు, ముప్పై వేల రూపాయల ఇల్లు ఇచ్చారు. ఈ ఊరిలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సైకిల్ కూడా ఉండేది కాదు. ఇవ్వాళ ఆరు కార్లు కొంటున్నారు. ఇవ్వాళో రేపో అవుతుంది. తెలుగుదేశం పార్టీ హయాంలో తెలుగుదేశం కార్యకర్తలు రెండు, మూడు బస్తాల బియ్యం తింటేనే చంద్రబాబు నాయుడు గారు ఎంక్వయిరీ వేశారు. ఇవ్వాళ ఎంక్వయిరీ లేదు. ఇప్పుడు ఎంత ఎక్కువ తింటే అంత గౌరవం. ప్రభుత్వం వైపు నుండి వచ్చే లయన్ షేర్ కాంగ్రెస్ నాయకులు తినేస్తున్నారు. పెన్షన్స్ పెడుతున్నారు వీళ్లకి తగిన విధంగా బుద్ధి చెబుదామని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రోశయ్య గారి మీద గౌరవంతో చెబుతున్నాను. వారికి క్యాబినెట్ ర్యాంక్ ఉంటుంది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా వారు ఇక్కడ ఉంటారు. నేను అక్కడికి వస్తాను. ఈ రెండు, మూడు నెలలైనా మీరు చేసే శంఖుస్థాపనలు ఆపండి. కమిట్‌మెంట్‌తో ఉన్నవి పూర్తి చెయ్యండి. కరప్షన్‌ని ఆపండి. నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు ఎంత గొప్పో ఈ రెండు, మూడు నెలలు అంత గొప్పవి. వెళ్లిపోయే ముందు ఆత్రుత ఎక్కువై కబళించుకొని తినేస్తారు. దానిని అరికట్టే ప్రయత్నం చెయ్యండి. రోశయ్య గారు కలం దులపాలి. రోశయ్య గారు కలం దులిపితే ఫరవాలేదు. రాజశేఖర రెడ్డి గారు ఏమనుకుంటారో అని వారు అనుకుంటే నేను ఏమీ చెయ్యలేను. ఆర్థికశాఖామంత్రి గారి మీద అభిమానంతో ఈ బిల్లును ఆమోదిస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, రెండు మాటలు చెబుతాను. ఇది అప్రాప్రియేషన్ బిల్లు. తాత్కాలిక బడ్జెట్. ఆరు నెలలకు సరిపడా జీతభత్యాలు మరియు ఇతర డెవలప్‌మెంట్ ఖర్చుల కోసం మన ఆమోదం కోసం పెట్టారు. పోయినసారి కూడా అప్రాప్రియేషన్ బిల్లు రోశయ్య గారు ప్రవేశపెట్టారు. రోశయ్య గారు అప్రమత్తంగా ఉంటారని అప్పుడు కూడా కొద్దిపాటి మాటలు మేము చెప్పాము. వారికి ఫుల్ పర్మిషన్ ఇచ్చాము. గతంలో జరిగిన ఘటనలు చూస్తే, ఈ అప్రాప్రియేషన్ కోసం పెట్టినటువంటి బడ్జెట్‌లో ఎంతో కొంత సరసాదేవి లాంటి వాళ్లు తినేశారు. డిపెప్ కుంభకోణం జరిగి కోట్ల రూపాయలు దుర్వినియోగమయ్యాయి. ఒక డిపార్ట్‌మెంట్‌లోనే కావచ్చు. వెలుగుబంటి గురించి ఉదయం డిస్కషన్ జరిగింది. ఆయనకు బెయిల్ కూడా ఇచ్చారు. అయిదు కోట్ల యాభై లక్షల రూపాయలు దుర్వినియోగమయ్యాయి. అతను అక్రమంగా సంపాదించాడని అన్నారు. వీరభద్రరావు గారు కాంగ్రెస్‌నాయకుల గురించి చెప్పారు. నాకు తెలిసిన విషయాన్ని చెబితే నాగేశ్వరరావు గారు మంచి అభిప్రాయం చెప్పారని రోశయ్య గారు అనుకుంటారు. ప్రజాస్వామ్యంలో మాకున్న విలువలతో ఒక మాట చెబుతాను. ప్రతి మండలానికి తొంభై లక్షల రూపాయలతో నియోజక వర్గ ఫండ్ అని ఇంఛార్జ్ మినిస్టర్లకు ఇచ్చారు. ఎవరుంటే వాళ్లకి పదకొండు మండలాలకి అభివృద్ధి కార్యక్రమాల మేరకు ఇయర్‌మార్క్ చెయ్యడం జరిగింది. ప్రతి మండలానికి తొంభై లక్షల రూపాయలు ఇయర్‌మార్క్ చేశారు. ఖమ్మం జిల్లాలో బూర్గంపహాడ్ నియోజకవర్గం ఉంది. మా పార్టీ ఎం.ఎల్.ఏ ఇంఛార్జ్‌మినిస్టర్‌ని కలవడానికి వచ్చారు. మేము ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నాము కాబట్టి అంత స్వేచ్ఛగా ఖర్చుపెట్టడానికి వీలు లేదు. కాంగ్రెస్ డిఫీటెడ్ ఎం.ఎల్.ఏకి ఇచ్చారు. ఇప్పుడు ఈ బూర్గంపహాడ్ నియోజకవర్గంలోని మూడు మండలాలు అడ్జాయినింగ్ టు సత్తుపల్లి అండ్ డౌన్‌స్ట్రీమ్. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు కట్టడానికి అప్‌స్ట్రీమ్‌లో పాతిక, ముప్పై కిలోమీటర్లు వెళ్తే కొన్ని మండలాలున్నాయి. ఇప్పుడు కొత్తగా అశ్వరావుపేట నియోజకవర్గం ఏర్పడింది. ఈ నియోజకవర్గానికి ఇంఛార్జ్ ఎం.ఎల్.ఏ లేడు. కాబట్టి సత్తుపలి ఎం.ఎల్.ఏ అయిన జలగం వెంకట్రావు ... I am also known to him. ఆయన నాకు మంచి మిత్రుడు. వారికి బాధ్యత అప్పజెప్పారు. ఆయన

నియోజకవర్గం ఇప్పుడు రిజర్వ్‌డ్ కాబడింది. ఖమ్మం వచ్చి ఇద్దరు సిటింగ్ ఎం.ఎల్.ఏలు, ఇంకొక ఆయనా మొత్తం ముగ్గురు మాకు ఈ సీటే కావాలని దెబ్బలాడుకుంటున్నారు. ఈ మూడు మండలాలలో ఖర్చుపెట్టే డబ్బు నేను పెట్టాలంటే నేను పెట్టాలని దెబ్బలాడుకుంటున్నారు. అల్టిమేట్‌గా జిల్లా కాంగ్రెస్ ఆఫీసు ముందు ధర్నాకు వచ్చారు.

సా. 5.50

సార్, అందరూ ఒక రోజంతా స్ట్రైక్ చేశారు. దినపత్రికలన్నీ ఏమిటి ఇదంతా ఇంత పెద్ద ఇంట్రెస్టుగా, దేని గురించి, డెవెలప్‌మెంట్ కోసం చేస్తున్నారంటే, ఆయనకు ఇవ్వడమేమిటి ఆ డబ్బు, ఆ ఇన్‌ఛార్జ్, నేను, లేకపోతే మా కాంగ్రేసు పార్టీ కూడా ఆయనకివ్వడానికి వీలు లేదని తగాదా పెడుతున్నారు. చాలా తగాదాలొస్తాయి. No body is happy. నియోజక అభివృద్ధికి గ్రాంటుగా శాసన మండలి సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి గారిని రూ.50.00లక్షల రూపాయలు అడుగుదామని అనుకున్నారు, కానీ నావరకైతే అడగడానికి ఇష్టపడను. ఇష్టంగా లేదు కూడ. ప్రతిపక్షనాయకుడు గారు కూడా తొందరపడి మనం అడగడం ఎందుకులేండి. నాకు కూడా ఇష్టం లేదని నాతో వారు అన్నారు. ఎందుకంటే అందులో మనకున్న అనుభవమేమిటంటే, ఇది పర్సెంటేజీలకు కొంత మొత్తం పోతుంది. వారికి మంచి పేరు రావడం లేదు. గతంలో మనకు మంచి పేరు వచ్చిందని నేను అనుకోవడం లేదు. అయినా, ఎవరిని రూ.50.00 లక్షలు నియోజక అభివృద్ధి గ్రాంటుతో తృప్తి పరచలేమని నాకున్నటువంటి అభిప్రాయం. అందులో ఇప్పుడున్న పరిస్థితుల్లో రూ.50.00 లక్షలకు విలువ ఎక్కడ వుంది? 1992వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు బియ్యం పథకాన్ని రద్దు చేసినప్పుడు నియోజక వర్గ అభివృద్ధికి ఇచ్చే గ్రాంటు రూ. 50.00 లక్షలకు కొద్దో, గొప్పో విలువ వుండేది. ఇప్పుడు అంత విలువ వుందని నేను అనుకోవడం లేదు. ఈ అభివృద్ధికి ఇచ్చే ఫండ్ అనేది ప్రజా ప్రతినిధులకు మంచి పేరు తెచ్చేది కాదు. అందుకని ఇప్పుడు కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం, లేకపోతే మండలాల ఇన్‌ఛార్జీలుగా కొంత మంది కాంగ్రేస్ కార్యకర్తలను పెడుతున్నారే, పెడితే నష్టమేమిటి, మా ఇష్టమని అన్నారు. ఆనాడు మంత్రిగా వుండి, నేడు రాష్ట్ర పి.సి.సి. అధ్యక్షుడుగా వున్నటువంటి డి.శ్రీనివాస్ గారు. ఆయనే కాంగ్రేసు పార్టీ అధ్యక్షుడిగా వుండి చెబుతుంటే నేను విన్నాను. ఏమి తప్పేమి వుంది, ఇంత కాలం వాళ్లు తినలేదా? ఇప్పుడు మా వాళ్లు కష్టపడ్డారు, తింటే తప్పేమిటి అని అనడం జరిగింది. This is very bad. ఎవరి ఇష్టమొచ్చినట్టు వాళ్లు తినడానికి, వీళ్లు, వాళ్లు తినడానికి, ఆర్థిక శాఖ మంత్రి, రోశయ్య గారు పర్మిట్ చేస్తారని నేను అనుకోను. ఆయన ఎవరిని తిననివ్వరనేదే, రాష్ట్ర ఖజానాను కాపలా కాయాలనేదే మా కోరిక.

శ్రీ యస్. ఇంద్రసేన్ రెడ్డి: సార్, కాంగ్రేస్ అధ్యక్షుడు అలా అనలేదు. మీరు పెద్దలు అట్లా మాట్లాడకూడదు. అట్లా అన్నట్టుగా మీవద్ద బుజువు వుంటే చూపించండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అనలేదా, సరే లేండి ఇంద్రసేన్ రెడ్డి గారు. అన్నాడనే నాకు తెలుసు. నిజంగానే డబ్బు తినేస్తారండి ఎక్కడైనా ఎవరైనా?

సార్, మా కాంగ్రేస్ కార్యకర్తలకు ఇచ్చుకోవడంలో తప్పులేదు, కష్టపడ్డారు వాళ్లు అని ఆయన అన్నాడు. నేను కూడా చాలా గౌరవంతోనే అంటున్నాను. సరిచేసుకొమ్మని మిమ్మల్ని క్షమాపణ అడుగుతాను. నేను మిమ్మల్ని గాయపరచాడానికి అనడం లేదు. నాకు ఏమి ప్రిస్టేజి పోతుందని అనుకోవడం లేదు. ఇప్పటికీ కూడ

నేను నెలలో పాతిక, ముప్పై వేల కొలోమీటర్ల దూరం మేర నియోజకవర్గంలో తిరుగుతూ వుంటాను. ప్రొద్దున లేచింది మొదలుకుని ప్రజలను కలుస్తూనే వుంటాను.

శ్రీ యస్. ఇంద్రసేన్ రెడ్డి: ఆ విషయం అందరికి తెలుసు. మీరు ప్రజల దగ్గరకు వెళ్లుతారని అందరికి తెలిసిన విషయమే.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అందుకని నేను తెలియజేసేదేమిటంటే, ఆ విషయంలో మంచి పేరు వచ్చే బదులు చెడు పేరు వస్తోంది. అందుకని, కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు ఇస్తాం, మా వాళ్లకే ఇస్తామంటే, సరికాదు. ప్రజలు ప్రజలే. అట్లా డివియేట్ చేసి డిఫరెన్సియేట్ చేయడానికి ప్రయత్నం చేయవద్దని, మీ అప్రాప్రియేషన్ ప్రాపర్‌గా ఖర్చు అవడానికి, గత అనువభవాలను దృష్టిలో పెట్టుకుని, అవినీతి వైపు కాకుండా ఖర్చు అవడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

ఇంకొక మాట చెప్పి నా ఈ ప్రసంగాన్ని ముగిస్తాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటి దాక సభలో వున్నారు. వుంటారని అనుకున్నాను. దురదృష్టవశాత్తు వారు సభ నుండి బయలుదేరి వెళ్లడం జరిగింది. వారు సభ నుండి వెళ్లుతూ, ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి వెళ్లారు. మీరు చెప్పారు కాబట్టి, ఆ విషయం జోలికి కూడా నేను పోదలుచుకోలేదు. సభలో ఆర్థిక శాఖమాత్యులైన రోశయ్య గారు సభలో వున్నారు. నేను చెప్పబోయే మెసేజ్ వారి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి చేరుతుందని ఆశిస్తున్నాను. అందుకనే వారి దృష్టికి తీసుకువచ్చేందుకు నేను చెబుతున్నాను. ఏమిటంటే నేను విషయాన్ని ఆవేదనతో చెబుతున్నాను. మీరు ఏమైనా మీ పార్టీ వైఖరిని మార్చుకున్నారా? ఎందుకంటే త్వరలో మళ్లీ మనం ప్రజల్లోకి వెళ్తున్నాం. మీరు మీ వైఖరిని మార్చుకున్నారా? ఇప్పుడు కేంద్రంలో యు.పి.ఏ. ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీలను చేర్చుకున్నారు. U.P.A. Government is continuing. ప్రెసిడెన్షియల్ అడ్రస్‌లో ఒక మాట చెప్పించారు. "President has gone on record". ఒక మాట చెప్పించారు వారితో. "We are committed for Telangana at appropriate time after arriving at consensus". It's alright. ఎప్పుడు ఇస్తారు? ఇవ్వరా? That is left to the people. అది మీరేమైనా మీకు వున్నటువంటి విధానాన్ని మార్చుకున్నారా? లేకపోతే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అని అంటారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అప్పుడప్పుడు చెబుతూ వుంటారు. ఏమనంటే, ఏ విధానమని క్రొత్తగా మేము చెప్పకపోతే, మా విధానం మాకుంది. For Second Re-organization, we have objections. ఆ ఒక్క మాటను వారన్నారు. ఆయనవున్నప్పుడే at least మా పార్టీ అభిప్రాయంగా వారి ముందే చెబుదామని అనుకున్నాను. pendulum spots ఓపెన్ చేయడం లాంటివి. ఈ తెలంగాణ విధర్భ స్టేట్‌లాగ ఆగేటట్టులేదు. ఇది ఓ పాతిక, ముప్పై స్టేట్స్‌కు వెళ్లేటటువంటి పరిస్థితి వుంది. కొన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలనే పేరు మీద, since Telangana is a genuine issue; ఎందుకంటే 1956వ సంవత్సరంలో ఏర్పాటు చేసేటప్పుడే, ''తొందరపడి పెళ్లి చేసుకోవద్దు, ఒక వేళ పెళ్లి అయిందనుకోండి, డైవర్స్ ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకోవడానికి సిద్ధంగా వుండాలని'' స్వర్గీయ శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పి వెళ్లారు. దురదృష్టవశాత్తు, ఇప్పుడు ఆయన లేరు. కొద్దిమంది పెద్ద మనుషులను ఒప్పించి ఎట్లో, Formation of Andhra Pradesh real senseతో కావాలని అనుకున్నాం. దురదృష్టవశాత్తు కొన్ని ఇల్ ఫీలింగ్స్ వచ్చినాయి. లేకపోతే, ఇతరత్రా కొంత మంది బ్యాలెన్స్‌డ్ వ్యూ తీసుకోలేదు. ఎవరైనా కానివ్వండి. తెలంగాణ ప్రజలు 1971వ సంవత్సరంలోనే తీర్పు చెప్పారు. ప్రజల తీర్పే కావాల్సి వస్తే, మర్రి చెన్నారెడ్డి గారు వున్న టైమ్‌లో he got 11 seats out of 14 seats in Telangana area. తరువాత మళ్లీ శ్రీమతి ఇందిరాగాంధీ గారి

దగ్గరకు వెళ్లి ఆ పార్టీతో పార్టీని కలపడం జరిగిందనుకోండి. అది వేరే విషయం. కాబట్టి ఇప్పుడు కూడా మీరేమైనా తెలంగాణ అంశం మీద మీ పార్టీ అభిప్రాయాన్ని మార్చుకున్నట్లైతే, చెప్పడానికి మీకు స్వేచ్ఛ వుంది. ఎందుకంటే any political party after having an experience, can change its view. మార్చుకుంటే బాగుంటుందని అనుకుంటున్నాను. మీరు మళ్లీ ఆ విషయంలో వెనక్కుపోతే, it is nothing but cheating the people of Telangana. మీరేమో ఒక కమిటీని వేశారు. కమిటీకి ఏమైనా విలువ వుంటుందా? ఇక్కడ శాసన మండలి విషయానికి వస్తే, మళ్లీ రెండేళ్లకు కొంత మంది సభ్యులు ఎన్నికైనారు కాబట్టి, It is a continuous House. Every one accepts it. But in the Legislative Assembly, Members are going to cease within two months. క్రొత్తగా ఎన్నికయ్యే సభ్యులు, ఇలాగే మళ్లీ ఎన్నిక కావల్సి వస్తోంది.

సార్, ఇప్పుడు మీరు కమిటీలో వేసే వాళు మళ్లీ మెంబర్లుగా సభకు రాకపోవచ్చు. ఎన్నికకాకపోవచ్చు. కాకపోతే, ఆ కమిటీ సరైన టైమ్‌లో రిపోర్టు ఇవ్వలేకపోవచ్చు. ఈ క్లాజ్ further draw back.

MR. CHAIRMAN: Nageswara Rao garu, somehow you are getting to the statement.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, చివరిగా మీ ద్వారా ఆర్థిక శాఖ మంత్రి, రోశయ్య గారికి తెలియజేసేదేమిటంటే, ఆ విషయంలో ఏమి చేయగల్గుతారనే మెసేజ్ ప్రజలకు పంపండి. పంపడానికి కనీసం ప్రయత్నమైనా చేయండి. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. ఎందుకంటే కాస్త ఆలోచించేవాళ్లుగా భావించి వారికి మీ ద్వారా తెలియజేస్తున్నా ను. రాష్ట్రాన్ని ఇంకా అభివద్ధిపథాన నడిపించగలరనే నేను ఆశిస్తున్నాను. ఏదైనా సరే, గవర్నమెంట్ మళ్లీ వారిదే కావచ్చు. వీళ్లదే కావచ్చు, లేకుంటే వేరే వాళ్లైనా కావచ్చు. నాకు తెలిసినంతవరకు ప్రజలు ఏదో మార్పు కోరడానికి ప్రయత్నం చేస్తున్నారనిపిస్తోంది. People are ready to judge. రోశయ్య గారి లాంటి వాళ్లు పర్మనెంట్‌గా ఆరు సంవత్సరాలు వుండడానికి శాసన మండలికి ఎన్నికైనారు. వారికి ఏదో ఒక పదవి గ్యారెంటీగా లభిస్తుంది. అందులో అనుమానమేమి లేదు. He will be in the Government, Oppositionలో వున్నాకూడ, Opposition Leaderలాగ, మాలాంటి వాళ్లు అందరం భావించి, గౌరవించేటటువంటి మనిషి ఆయన కాబట్టి, ఆయన చేతుల్లో రాష్ట్ర ఖజానా భద్రంగా వుండాలని నేను కోరుకుంటున్నాను. అయినా, గత అనుభవాలను దృష్టిలో వుంచుకుని నేను ఈ సలహా మీ ద్వారా వారికి ఇస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి బడ్జెట్ ప్రసంగంలో అనేక అంశాలను నేను నిన్ననే తెలియజేశాను. కనుక ముఖ్యంగా నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం, ప్రాజెక్టులకు రూ.37,500.00 కోట్లు ఖర్చుపెట్టి కట్టడమనేది గత సంవత్సరం జరిగింది. సరే ఈ సంవత్సరం కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ. 18,000.00 కోట్లు కేటాయించారు. శంఖుస్థాపనలు ఎక్కువైనాయి, కేటాయింపులు తక్కువైనావనేది నా వరకు వున్నటువంటి అభిప్రాయం. ఇప్పటికైనా మీ ద్వారా ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే, వచ్చినటువంటి, కేటాయించినటువంటి ఈ డబ్బులనైనా ఒక ప్రాధాన్యతా క్రమంలో ఖర్చుపెట్టి, సద్వినియోగం చేస్తే అటు ఆయకట్టు పెరుగుతుంది, ఇటు ఆహారోత్పత్తి పెరుగుతుంది. అట్లా కాకుండా రాజకీయ ప్రయోజనాలను, రాజకీయ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని డబ్బులు ఖర్చు పెడితే మాత్రం అది వృధా ప్రయాస అవుతుంది కానీ, మరొకటి కాదని తెలియజేస్తున్నాను. అది గౌరవనీయులైనా

ఆర్థిక శాఖ మంత్రి, రోశయ్య గారి విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎందుకంటే ఇప్పటి దాక ప్రభుత్వం అనుసరించిన పెద్దతులన్నీ, ..........

సా. 6.00

రాజకీయ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, ప్రాధాన్యతా క్రమానికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, నా అభిప్రాయం. వచ్చిన సంపదని ప్రణాళికా బద్ధంగా ఖర్చుపెడితే మనకి మంచి ఫలితాలు వచ్చేవి. సోషియో ఎకనామిక్ సర్వేలో 2007-08 సంవత్సరం కన్నా, 2008-09 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గింది, హెక్టారు సేద్యం తగ్గింది. సోషియో ఎకనామిక్ సర్వే రిపోర్టు తమరి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టినపుడు సేద్యం, ఆహారోత్పత్తి పెరగాలి. ఇప్పటికయినా సమర్థతా దృక్పథంతో ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా కోరడం జరిగింది.

కరెంటుకి సంబంధించిన విషయం. ఉచితంగా 7 గంటలు అంటున్నారు. కానీ 6 గంటలు ఆచరణలో అమలు జరుగుతున్నది. ఉచితంగా రైతులకు ఇవ్వడం మంచిది. నాకేమీ అభ్యంతరం లేదు. నా అభిప్రాయం ఏమిటంటే, కరంటు 7 గంటలకన్నా 9 గంటలు పెంచితే మరింత ఎక్కువ సేద్యం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. నాలుగు, మూడు ఎకరాలు నీరు పారించుకునే వారు ప్రస్తుతం రెండు ఎకరాలతో సరిపుచ్చుకుంటున్నారు. అందువలన కరంటుకి 7 గంటలకన్నా 9 గంటలు పెంచితే బాగుంటుందేమో అని మరొకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈసారి బడ్జెట్‌లో రూ. 5,673 కోట్లు కేటాయించారు. పంపిణీ వ్యవస్థ రెవెన్యూ లోటు రూ. 17,181 కోట్లు ఉంది. మన బడ్జెట్ రూ. 5,673 కోట్లు అయితే, పంపిణీ వ్యవస్థకు సంబంధించిన రెవెన్యూ లోటు రూ. 17,181 కోట్లు ఉందని ఏ బడ్జెట్‌లోనూ చూపించలేదు. భవిష్యత్తులో కరెంటు ఛార్జీలు పెంచుతారా! ఉచిత విద్యుత్తును తగ్గిస్తారా! ఏ విధంగా జరుగుతుందో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది. దీనికి వివరణ, గ్యారంటీ ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ఎప్పటికప్పుడు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆ లోటు బడ్జెట్‌ని ఇచ్చి ఉంటే, ఇంత అమోంట్ వచ్చేది కాదు. 2005-06 సంవత్సరంలో రూ. 13 కోట్లు, 2006-07 లో 812 కోట్లు, 2007-08లో రూ. 837 కోట్లు, 2008-09లో రూ. 191 కోట్లు కాగా, జెన్‌కో, ట్రాన్స్‌కోకి గానీ అదనపు ఖర్చు అయినట్లుగా వివరాలున్నాయి. ఈ రూ. 12,104 కోట్ల రూపాయల సంగతి బడ్జెట్‌లో ప్రజలకి ఏమి చెబుతారో, తమరి ద్వారా అడుగుతున్నాను.

గృహ నిర్మాణానికి సంబంధించి రోశయ్యగారు చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో ఒక తీరుగా ఉంది. బడ్జెట్ ప్రసంగంలో వేరొక రకంగా ఉంది, ఆచరణలో వేరుగా ఉంది. పెద్దలు దీనిని దృష్టిలో పెట్టుకుని చెప్పాలి. దీనిమీద రివ్యూ చేయడం వలన ప్రజలకు ఉపయోగం, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. కానీ రూ. 80 లక్షలు ఆశయం పెట్టుకుని, గవర్నరుగారి ప్రసంగంలో 69 లక్షలనీ, ఆశలు పెట్టుకుని, బడ్జెట్‌లో 80 లక్షలనీ, ఆచరణలో 30లక్షలన్నారు. ఇందులో ఏది నిజం? గృహ నిర్మాణంలో 40 శాతం ఇళ్లు పూర్తికానిమాట వాస్తవం. ఎందుకు పూర్తి కావడం లేదు? అందులో ఎస్.సి., ఎస్.టి.కి సంబంధించిన ఇళ్లు 33 శాతం పూర్తి అయినట్లుగా గవర్నమెంట్ రికార్డుల్లో ఉంది. ఎస్.సి., ఎస్.టి. ఇళ్ళకి 33 శాతం ఎందుకు జరుగుతున్నది? అంటే వాటికి రూ. 20,000 రూపాయలు గవర్నమెంట్ వారు అప్పు ఇస్తున్నారు అంటున్నారు. ఎవరూ అప్పులు ఇవ్వడం లేదు. దానివలన వాళ్లు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఉన్నది. ఈ విషయాన్ని కూడా మీరు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

ఇక వృత్తిదారుల బడ్జెట్‌కి సంబంధించినది. చేనేత కార్మికులకు సంబంధించి 312 కోట్లు ఋణ మాఫీ అని పెట్టారు. చాలా సంతోషం. అదే విధంగా పి.ఎం.ఆర్.వై., రాజీవ్ యువశక్తికి సంబంధించిన అప్పులు, సహకార సంఘాలకు సంబంధించిన అప్పుల వరకే పరిమితం చేశారు. మైక్రోఫైనాన్స్ అప్పులు కానీ, గవర్నమెంట్‌కి సంబంధించిన లూమ్‌లెస్ వీవర్స్ స్కీమ్స్‌కి సంబంధించిన అప్పులు కూడా Add చేసి, వీటిని కూడా రద్దు చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా చేతినిండా పని, పనికి తగిన కూలీ ఇవ్వాలి. అదేవిధంగా మార్కెట్ వసతి కల్పించాలి. ఇవి లేకుండా ఏమి చేసినా ప్రయోజనం లేదు. వీటిని కూడా పరిశీలించాలని మనవి చేస్తున్నాను. మత్స్యశాఖలో 2008-09 సంవత్సరానికి 70 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం 35 కోట్ల 53 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. అనగా మత్స్య, కార్మిక శాఖ ఆదాయం సర్కారుకు పెరుగుతున్నది, వీరికి ఇచ్చేటటువంటిది తగ్గుతున్నది. ఏ విధంగా న్యాయం జరుగుతుందో ఆలోచించాలి. పశు సంవర్ధక శాఖకు 2008 – 09 లో రూ. 277 కోట్లకి, రూ. 187 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ శాఖకు కూడా బడ్జెట్ కేటాయింపులు తగ్గడం జరిగింది. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కి క్రిందటిసారి 50 లక్షలు ఇస్తే 5 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు. కల్లు గీత సంఘానికి 15 కోట్లు ఇచ్చారు. ఎకౌంటే ఓపెన్ చెయ్యలేదు. రజక ఫెడరేషన్‌కి సంబంధించి కోటి రూపాయలు మంజూరు చేస్తే, దానిలో 50 లక్షలు ఖర్చు పెట్టారు, మళ్ళీ ఇప్పుడు కోటి రూపాయలు ఇచ్చారు. ఇలా ఫెడరేషన్లు పెడుతూ వెడుతున్నారు. రోజూ ప్రకటనలు వస్తున్నాయి. కానీ ఫెడరేషన్‌కి నిధులు రావడం లేదు, వచ్చిన నిధులు ఖర్చు పెట్టడం లేదు. చేతి వృత్తుల వారికి చాలా అన్యాయం జరుగుతున్నది. బడ్జెట్ లేదు. ఇచ్చిన బడ్జెట్ ఖర్చు పెట్టడం లేదు. కొత్త ఫెడరేషన్లు పుట్టుకొస్తున్నాయి. ఈ విషయంలో కూడా రోశయ్యగారు చేతి వృత్తుల వారికి తగిన న్యాయం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చెప్పారు. ఇప్పటివరకూ అవకాశవాదం అని మమ్మల్ని అంటున్నారు. ఈ స్టేట్‌మెంట్ అవకాశవాదం కాక మరేమి ఉన్నది? క్రిందటి సారి ఎన్నికలలో అవకాశవాదంగా వ్యవహరించారు. తెలంగాణా విషయంలో కాంగ్రెస్‌పార్టీ అవకాశ వాదంగా వ్యవహరిస్తున్నది. తెలుగు దేశం పార్టీ అవకాశ వాదం కాదు. మా పార్టీ అభిప్రాయాలని నిష్కర్షగా అనేక సందర్భాలలో చెప్పాము. తెలంగాణా విషయంలో కాంగ్రెస్ పార్టీ అవకాశవాదమా, సిపిఎం అవకాశ వాదమా? తెలంగాణా విషయంలో మేము సమైక్యతా వాదులమని ఒకటికి పదిసార్లు చెప్పాము. మేము వద్దన్నా మీరు ఆగలేదు. బి.జే.పి. మూడు రాష్ట్రాలు ఇచ్చేశారు, పాలక పక్షాలు అవకాశ వాదంతో, ఓట్ల కోసం ఇలాంటి వాగ్దానాలు చేస్తున్నారు. విస్పష్టమైన సూత్రాల ప్రకారంగా, నిబద్ధతతో ఉన్న మా పార్టీని అవకాశవాదమని ప్రకటించడానికి నైతిక అర్హత మీకు ఏమి ఉందని ఈ సందర్భంగా మిమ్మల్ని అడుగుతున్నాను. ఎన్నికలలో ప్రజలను మోసం చేయడం కాక మరేమంటారు? చెప్పదలచుకున్న విషయాన్ని మీరు స్పష్టంగా చెప్పండి మీరు సమైక్యతా వాదులా? ప్రత్యేకతా వాదులా? తెలంగాణా ఇస్తారా? లేదా? ఏదో ఒక విషయం స్పష్టం చెయ్యండి. మీరు ఏదీ చెప్పరు. ఇవన్నీ ప్రజలు తెలుసుకుంటారు. రేపు రాబాయే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు. అదే పరిష్కారం తప్ప వేరొకటి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సా. 6.10

SRI B KAMALAKER RAO: Thank you Mr. Chairman Sir, for giving me this opportunity to speak on the two bills.

Sir, I stand here to support these two bills.

Sir, with regard to Bill No.4, it deals with Vote on Account presented for a limited period. So, we cannot have a wide raging discussion on that. Sir, in fact, the discussion that took place on Governor's Address as well as on the Vote on Account seems to be one and the same. The Opposition Parties repeated the same arguments. I, therefore, confine to the technical aspects of this Appropriation Bill.

Sir, through you, I would like to draw the attention of the Hon'ble Finance Minister to two aspects, namely, School Education and Higher Education. Sir, Capital Outlay for School Education is Rs.122, 64, 22,000/-. Sir, we had a plan to have complete literacy by the year 2015. To that extent, we have to give lot of thrust to School Education. From that perspective, I feel that the Rs.122, 64,22,000, which was allotted, is not sufficient for the first year of the coming five years. That is one aspect of it.

With regard to Higher Education, we are embarking upon a plan to have a university for every district. We have already opened some and are in the process of opening some more. The Capital Expenditure for Higher Education is only Rs.7, 06,25,000, which I feel is in-insufficient. Therefore, through you, I would like to request the Hon'ble Minister to increase the capital outlays for School as well as Higher Education.

Sir, coming to the capital expenditure for Medical and Health, it was found to be Rs.23 crores whereas the Revenue Expenditure was 1.074 cores. May be Revenue Expenditure is related to Arogyasri Programme and I would appreciate it. Simultaneously, I would also request the Hon'ble Minister to kindly increase the Capital Expenditure, so that we can start new medical colleges, new hospitals and create more infrastructural facilities in health sector.

Sir, now, I would like to touch upon the allocations made for Women and Child Welfare Sector. Sir, there also the Revenue Expenditure seems to be Rs.656,00,34,092/- where the Capital Expenditure found to be only Rs.4,00,64,000/- Sir, I would like to utilize this opportunity to inform that I was awarded by the UNICEF the Best Child-Friendly Legislator's Award. Therefore, through you, I would like to impress upon the Hon'ble Finance Minister to kindly increase the allocations made for Women and Chief Welfare Sector.

Sir, with these words, I would conclude my speech thanking you once again for giving me this opportunity.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద నిన్న బడ్జెటులో చెప్పిన అంశాలనే కొద్దిగా మార్చి చెప్పాల్సిన పరిస్థితి. ఎందుకంటే దాని మీద రిప్లై రాకుండానే మధ్యలో ఆగిపోయింది. అంతా చెప్ప డానికి టైం లేదు. కొన్ని ముఖ్యమైన అంశాలు, ప్రస్తావించిన అంశాలు, రెండు మూడు కొత్త అంశాలూ కలిపి సంక్షిప్తంగా ముగిస్తాను.

మునిసిపల్ ఉపాధ్యాయులకు, మునిసిపల్ ఎంప్లాయీస్‌కు ఒకే మేనేజ్‌మెంట్. మీరు మునిసిపల్ ఎంప్లాయీస్‌కు 010 కింద జీతాలు యివ్వడానికి అంగీకరించినట్లు పత్రికలలో వచ్చింది. వంద శాతం టీచర్లకు మీరే డబ్బు యిస్తున్నారు. కాకపోతే, గ్రాంట్ యిన్ ఎయిడ్ కింద యిస్తున్నారు. ఇది 010 హెడ్ కింద యిస్తున్నారు. రోశయ్యగారూ, దయచేసి వారిద్దరినీ వేరు పెట్టకుండా, వారిద్దరికీ 010 కిందే యివ్వండి. మునిసిపల్ ఎంప్లాయీస్‌కు యిచ్చే సౌకర్యాలు మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటివి వీరికి కూడా యిస్తే తేడా లేకుండా వుంటుంది. అది మీకు కష్టం కాదు. డబ్బు కూడా పెరిగేది కాదు. అది ఒకటి మీరు ఆలోచించండి. ఇక ఎయిడెడ్‌కు సంబంధించి కొన్ని రాష్ట్రాలలో ట్రెజరీల ద్వారానే జీతాలు యిస్తున్నారు. ఉదాహరణకు – కేరళలో గ్రాంట్ యిన్ ఎయిడ్ కింద మూడు లేక నాలుగు నెలలకు యిచ్చే పద్ధతి కాదు. 010 కింద యిస్తున్నారు. సిస్టంలో మనకూ వారికీ తేడా వుంటే కాస్త వుండవచ్చు . కాని బ్యూరోక్రసీ ఒక తప్పుడు నిర్వచనం యిస్తోంది ఎయిడెడ్‌కు. మనం కొంచెం సహాయం చేస్తున్నాం , యిది వాళ్లది కదా అనే మిస్ యింటర్‌ప్రెటేషన్. ఇందాక వీరభద్ర రావు గారు చెప్పారు, మేము బ్యూరోక్రసీని నమ్మామని. ఇప్పుడు ఆ బ్యూరోక్రసీ మీ వద్ద కూడా కాస్త ఎక్కువైనట్లుంది. ఒకప్పుడు బ్రిటిష్ వాళ్ల కాలంలో యిది కరెక్టేమో గాని, మన గవర్నమెంటు వచ్చాక వంద శాతం జీతాలు టీచర్సుకి యిస్తున్నారు, మేనేజ్‌మెంట్‌కు అసలు గ్రాంటు లేనే లేదు. టీచర్లకు పిఆర్‌సి వంటి అన్ని సౌకర్యాలూ గవర్నమెంటు టీచర్సుకు యిచ్చినట్లే యిస్తున్నారు. అందు కని వారికి కూడా 010 కింద యిస్తే ప్రతి రోజూ మేం జీతాలు అడగడం , గొడవ పడటాలూ వుండవు. సగం గొడవ పడటం తప్పిపోతుంది.

రెండవది, ఖాళీలు భర్తీ చేయమని అడిగితే రోశయ్య గారు చమత్కారంగా, ఎట్లయ్యా డబ్బులు లేకపోయెను అంటున్నారు. మేం మిమ్మల్ని కొత్తగా ఒక్క రూపాయి కూడా శాంక్షన్ చేయమనడం లేదు. ఒక రిటైర్డ్ వేకెన్సీకి మీరు ఈ పద్దులో కేటాయించిన డబ్బు ఒక కొత్త వ్యక్తిని వేస్తే కొంత మిగులుతుంది గాని తగలదు. ఆ రకంగా రిటైర్డు వేకెన్సీలు భర్తీ చేయండి. ప్రమోషన్సు యిచ్చినప్పటికీ మీకు అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు కాదు. అక్కడ ఖాళీ వుంటుంది. ఫిక్సేషన్, ఒక ఇంక్రిమెంటు వుంటుంది. కాబట్టి ఎయిడెడ్ టీచర్లకు రిక్రూట్‌మెంట్సు, ప్రమోషన్సు అంగీకరిస్తే, ఈ బడ్జెట్‌లో అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండానే ఒక పెద్ద సమస్య పరిష్కారం చేసినట్లు అవుతుంది. అది మీరు ఆలోచించండి. రూ. 90 లక్షల నిధుల గురించి యిందాక నాగేశ్వర రావు గారు చెప్పారు.

ఇందాక మంత్రి గారిని నేను అడిగాను, ఏవండీ నేను పెట్టింది ఒక్కటి కూడా పాస్ చేయలేదు అని. అంటే, ఏమి చేయమంటారండీ మా కాంగ్రెసు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పెట్టిందీ ఏవీ చేయవద్దు, మేము చెప్పిందే చేయమని చెప్పారు, నేనేం చేయను అన్నారు.

మనం ఎమ్మెల్సీల హక్కుల కోసం పోరాడుతున్నాం. మీరు ఏదో సందర్భంలో క్లారిఫై చేసి, ఎమ్మెల్సీలు అడిగిన వాటికి కూడా ఒక పర్సెంటేజ్ పెట్టండి. 90 శాతం ఎమ్మెల్యే చెప్పింది వింటే, 10 శాతం ఎమ్మెల్సీ

చెప్పింది వినమని ఒక ఎమెండ్‌మెంట్ పెడితే దానిలో కూడా మీకు అదనంగా ఖర్చు ఏమీ కాదు. ఈ వున్న బడ్జెటులోనే ఖర్చు చేయడానికి అవకాశం వుంటుంది.

ఆఖరుగా, 2015 నాటికి కమలాకర్ గారు విద్యాభివృద్ధి గురించి చాలా చక్కగా చెప్పారు. అసలు అడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రెంగ్దెన్ చేయకుండా మీరు ఎంత డబ్బు జీతాల కొరకు పెట్టిన దానినే ఇంక్రీజ్ చేశామని అంటే ఇన్‌ఫ్లేషన్‌లో ఆటోమేటిక్‌గా పెరుగుతుంది. అడ్మినిస్ట్రేషన్‌ను ఎట్లా స్ట్రెంగ్దెన్ చేస్తారు? అందుకే నిన్న చెప్పాము. డిఇఓలు, ఇన్‌స్పెక్టర్సు స్థాయి పెరగాలి. ఎమ్ఇఓస్‌కి స్టాఫ్ కావాలి. హైస్కూళ్లకు వాచ్‌మెన్ కావాలి. మేము పెద్ద పెద్ద ప్రిన్సిపాల్స్ వంటి పోస్టులు అడగడం లేదు. వాచ్‌మెన్ లేకుండా, ఊరు అవతల కట్టిన స్కూళ్లలో కంప్యూ టర్సు వుంటే వాటికి భద్రత ఏది? వంట పాత్రల భద్రత ఏది? మీకు ఒక విషయం చెబితే ఆశ్చర్యం కలుగు తుంది. మా ఊరిలో నడి మధ్యలో వున్న స్కూలులో వాచ్‌మెన్ లేకపోతే లెట్రిన్ వాటర్ ట్యాంకులో పోకిరీ పిల్లలు వెళ్లి కూర్చున్నారు. వాచ్‌మెన్ లేని చిన్న కారణంగా ఇది జరిగింది. అందువల్ల మీరు చిన్న చిన్న విషయా లను కూడా నెగ్లెక్ట్ చేయకండి.

అందువల్ల బడ్జెట్ కొంచెం పెంచితే తప్ప యిది సాధ్యం కాదు. అందువల్ల బడ్జెట్ మీరు పెంచండి. నిన్న మీరన్నారు, డబ్బులు వచ్చే మార్గాలు మీరు చెప్పలేదని. డబ్బులు వచ్చే మార్గాలు మేము చాలా సార్లు చెప్పాము. మీకు గనులు వున్నాయి. లారీలకు పాస్‌లు యిస్తున్నారు. మీరు ఒక సారి యిచ్చిన పర్మిట్ మీద 20 సార్లు వాళ్లు తిరుగుతున్నారు. దానిని అరికట్ట వచ్చు కదా? అది గనులు గాని, పలకలుగాని, వొడ్లు గాని , బియ్యం గాని. సగం డబ్బు అక్కడే పోతోంది. అటువంటివి బిగించండి. మీరడిగిన డబ్బులు మీకు వస్తాయి.

ఇక ముఖ్యమంత్రి గారిచ్చిన ఉత్తర్వులు కూడా బ్యూరోక్రసీ అంగీకరించడం లేదు. నెంబరు 223 లో పంచాయితీ రాజ్‌లో జూనియర్ లెక్చరర్సుకు ప్రమోషన్ యిస్తూ ఉత్తర్వులు వుండేవి. ముఖ్యమంత్రి గారు దానికి స్టే యిచ్చారు. ఆ సెక్రటరీ ముఖ్యమంత్రి చెప్పినా వినరు, మీరు చెప్పినా వినరు. నేను అమలు జరపను అని కూర్చున్నాడు. నేనిప్పుడు చెప్పి వస్తున్నాను. బ్యూరోక్రసీని మీరు కాస్త కంట్రోలు చేయకపోతే, వారు మీకు తలనెప్పిగా మారే అవకాశం వుంటుంది.

ఇక ఆఖరుగా వొకేషనల్ టీచర్సు విషయంలో ఎన్.టి. రామారావు గారు ఒక స్కీం పెట్టారు, వృత్తి విద్య నేర్వాలి అందరికీ అని. పైలెట్‌గా 230/240 స్కూళ్లు పెట్టారు. మీరు కూడా మీ ప్రణాళికలో మొత్తం రాష్ట్రంలో వృత్తి విద్య నేర్వాలి. 10 వ తరగతి తర్వాత వాడి బతుకు వాడు బతకాలి అని చెప్పారు. ఈ 230 స్కూళ్లలో ఆ రోజు పెట్టిన వారిని యింత వరకూ టైం స్కేలులో ఎపాయింట్ చేయలేదు, ఎబ్జార్బు చేయలేదు. అందువల్ల మీరు అన్ని స్కూళ్లలో వొకేషనల్ పెట్టండి. వారిని కూడా ఎబ్జార్బ్ చేయండి. చివరగా మీరు ఆ ఒక్క పనీ చేస్తే ఈ అప్రాప్రియేషన్ బిల్లులో ఒక రూపాయి కూడా అదనంగా ఖర్చు కాకుండా చేసినట్లు అవుతుంది. అయితే మీరు వొకేషనల్ పెట్టడానికి డబ్బు ఎక్కడ అని అంటారు. మీ కోణం నాకు తెలుసు. మీరు డ్రాయింగ్ టీచరు పోస్టులను భర్తీ చేయడం లేదు. క్రాఫ్ట్ టీచర్సు పోస్టులను భర్తీ చేయడం లేదు. ఈ డబ్బు యింత గుట్ట అయి వుంది. ఆ గుట్ట నుంచి తీసి ఈ 2 వేల మందికీ మీరిచ్చేస్తే మీకు యింకా డబ్బు మిగులుతుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : రోశయ్య గారు ప్రవేశ పెట్టిన ఈ బడ్జెటుకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ప్రాథమిక విద్యకు రూ. 9 వేల 47 కోట్లు కేటాయించడం జరిగింది. సాధారణంగా చాలా వరకూ

జీతభత్యాలకే సరిపోతాయి. ప్లానులో ఎక్కువ వుంటే లేబరేటరీలకు గాని, సైన్సు పరికరాలు కొనడానికి గాని, విద్యా శాఖలో కొత్త కొత్త పథకాలు ప్రవేశ పెట్టడానికి గాని అవకాశం వుంటుంది. కాబట్టి విద్యా శాఖకు ఎక్కువ నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు రావడానికి అవకాశం వుంది. సమాజం అభివృద్ధి కావడానికి అవకాశం వుంది. నేను యిప్పుడు ఇందిరా పార్కు వద్ద ఒక ధర్నాకు పోయి వస్తున్నాను. అక్కడ వేలాది మంది భాషా పండితులు నిరశన తెలుపుతున్నారు. సక్సెస్ స్కూళ్లు, అన్ని స్కూళ్లకూ అసిస్టెంట్లు యిచ్చారు, మా భాషా పండితులము ఏం పాపం చేశాము? మాకు ఎందుకు మీరు పెంచలేదు. ఎమ్మెల్సీలు వుండి ఏమిటి ప్రయోజనం, మాకు న్యాయం జరగడం లేదు, ఒక్క పోస్టుకు కూడా అర్హత లేదా అని అంటున్నారు.

సా. 6.20

29,900ల పోస్టులు మీరు మంజూరు చేశారు, ఒక తెలుగు పండిట్ పోస్టుని ఎందుకు చేయలేదని వారు నన్ను ప్రశ్నించారు. ఈ విషయాన్ని రోశయ్య గారి దృష్టికి తెస్తున్నాను. ఇతర సబ్జక్టులకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసినట్లే, ఈ బడ్జెట్‌లో భాషా పండితుల పోస్టులను, స్కూల్ అసిస్టెంట్ స్థాయిలో మంజూరు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన, ఆర్థిక మంత్రిపైన ఉందని తెలియజేస్తున్నాను. లెక్కలు, సైన్స్ భోధించే అధ్యాపకులు ఎంత అవసరమో, హై స్కూల్స్‌లో ఈ భాషా పండితులది కూడా అంతే అవసరం ఉంది. ప్రతి పాఠశాలలో భాషా పండితులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జూనియర్ లెక్చరర్ల విషయంలో, 40శాతం స్కూల్ అసిస్టెంట్స్‌కి జూనియర్ లెక్చరర్స్‌గా వెళ్లే అవకాశం ఉండేది. దాన్ని తొలగిస్తూ, 223 జి.ఓ. జారీ చేసింది. 8మంది ఎమ్.ఎల్.సి.లం ముఖ్యమంత్రి గారితో కలిసి ఇదేమన్యాయం అని ప్రశ్నిస్తే, ఆయన పరిశీలించి, 223 జీ.ఓ.ని వెంటనే అబేయన్స్‌లో పెట్టారు. ఆబేయన్స్ ఆర్డర్ రాకపోవడం వల్ల కాలేజీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికి ప్రమోషన్స్ ఇస్తున్నట్లు తీసుకువచ్చారు. ఇది అన్యాయం. ఎప్పటి నుండో ఉన్న జీ.ఓ.ని రద్దు చేసి 223వస్తే ముఖ్యమంత్రిగారు వెంటనే కన్విన్సై ఆదేశాలు ఇచ్చినా, ఇంత వరకు స్టే ఆర్డర్ రాలేదు. ఈ విధంగా మూడు మాసాలు గడిచిపోయాయి. కాబట్టి, ఈ విషయన్నై తక్షణమే విద్యాశాఖ కార్యదర్శిగారు చర్యలు తీసుకొనే విధంగా ఆదేశించి, అందరికి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

విద్యా శాఖలో నైట్ వాచ్‌మెన్ లేరు. కుక్స్ లేరు. మధ్యాహ్న భోజన పథకం నిమిత్తం వంట వండే ప్రదేశం స్కూల్‌కి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి గాను ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలి. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో లాగా విద్యార్థులకు వంట చేసి పెట్టే గది స్కూల్‌కి దూరంగా నిర్మించి, కిచన్ తయారు చేసి రెగ్యులర్ స్కేల్‌తో కుక్‌ని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలి. వివిధ రాష్ట్రలను పర్యటించి ఆ విధంగా చేయాలని మేము గతంలోనే ఒక రిపోర్టుని ప్రభుత్వానికి అందజేశాము. ఈ మధ్యాహ్నభోజన పథక ం తీసేసేది కాదు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నడుస్తున్నది. ఇది శాశ్వతంగా ఉంటుంది. శాశ్వతమైన ఎర్పాట్లు చేసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి స్కూల్‌కి ఫిజికల్ డైరెక్టర్ పోస్టు మంజూరు చేయాలి. ప్రైమరీ స్కూల్‌కి పి.ఇ.టి. ని ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. వీరిచే పిల్లలకు చిన్నప్పుడే శిక్షణ ఇస్తే, వారు భవిష్యత్తులో మరో సచిన్ టెండూల్కర్లు, ధోనీలు కావచ్చు. వివిధ స్పోర్ట్స్‌లో ప్రావీణ్యత విద్యార్థులు సాధించడానికి అవకాశం ఉంటుంది.

ఎయిడెడ్ టీచర్స్ రిక్రూట్‌మెంట్స్ లేవు. ప్రమోషన్స్ లేవు. జి.ఓ. నెం.30 రావడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎయిడెడ్ టీచర్స్‌కి ఏదో ఒక రకమైన మార్గం చూపించాలి. ఎయిడెడ్ యాజమాన్యాలే నియమించుకొనే విధంగా చేయాలి, లేకపోతే ప్రభుత్వమైనా అప్పాయింట్ చేయాలి. ఎయిడెడ్ పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. టీచర్స్‌ని అప్పాయింట్ చేయకపోతే ఆ పాఠశాలలు ఏ విధంగా నడుస్తాయని అడుగుతున్నాను. ఈ విషయమై ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో విరివిగా ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. పేద విద్యార్థులకు ప్రభుత్వం లక్షల రూపాయల ఫీజు రాయతీలను ఇస్తున్నది. అలాగే జూనియర్, డిగ్రీ కాలేజీలను ప్రభుత్వం రెండు మూడు మండాలలకు కలిపి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. తద్వారా విద్యార్థులు కార్పోరేట్ కాలేజీలకు వెళ్లకుండా చూడ్డానికి ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను. 1030 మంది ఒకేషనల్ టీచర్స్‌ని రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఫైల్ ఆమోదించినందుకు ఆర్థిక మంత్రి రోశయ్య గార్కి, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది చారిత్రాత్మకమైన ఉత్తర్వుగా నేను భావిస్తున్నాను. కఠినమైన అంశాలపైన ఉత్తర్వులు జారీ చేయడం రాజశేఖరరెడ్డి గారి స్టైల్‌గా మేము భావిస్తున్నాము. ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన ఫైళ్లకు ఒక స్వరూపాన్ని కల్పించారు. ఒకలక్షా78వేల400మంది అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వడం చారిత్రాత్మకమైన ఉత్తర్వు అని మేము భావిస్తున్నాం. 1994వ సంవత్సరం నుండి రూ.1200/-లు, రూ.1500/-ల జీతం తీసుకొని పనిచేస్తున్నామని ఈ టీచర్లు బాధ పడుతున్నారు. వారందరికి 1994 నుండి నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వడం గొప్ప విషయమని తెలియజేస్తున్నాను. మునిసిపాలిటీల్లో, ఎయిడెడ్ సంస్థలో అప్రెంటీస్ టీచర్లు ఎవరైతే పనిచేస్తున్నారో వారికి కూడా రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ ముఖ్యమంత్రి గారు ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. సుదీర్ఘకాలం నుండి పెండింగ్ ఉన్న సమస్యలను ఉపాధ్యాయ సంఘాలు, టీచర్ ఎమ్.ఎల్.సి.ల కోరిక మేరకు రాజశేఖరరెడ్డి గారు తగు విధంగా స్పందించి, వారి సమస్యలను పరిష్కారం చేస్తూ, జీ.ఓ.లు జారీ చేయడమన్నది చాలా గొప్ప విషయంగా తెలియజేస్తున్నాను.

52వేల మంది ఉపాధ్యాయులను డి.ఎస్.సి. ద్వారా నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం ప్రకటిస్తున్నాము. రాష్ట్రంలోని మూడు లక్షల మంది ఉపాధ్యాయులు ఏకీకృత సర్వీసు రూల్స్ నిమిత్తం ఎదురు చూస్తున్నారు. వీటిని తీసుకురావడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు ఉపాధ్యాయ ఎమ్.ఎల్.సి.లకు, ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో గత మూడు మాసాలుగా స్పందన లేదు. ఏమి జరుగుతోందో అన్న ఆత్రుత ఉంది. గతంలో ఊర్మిళా సుబ్బారావు గార్ని ప్రత్యేక అధికారిగా ఢిల్లీలో నియమించారు. ఈమె భర్త రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్‌గా ముంబాయిలో ఉండడం వల్ల ఆమె కూడా ముంబాయికి ట్రాన్స్‌ఫర్ పెట్టుకొని వెళ్లిపోయారు. ఇప్పుడు ఢిల్లీలో ఈ ఏకీకృత సర్వీసు నిభందనల ఫైల్‌ని చూసే అధికారి లేకుండా పోయారు. కాగా, రాష్ట్రంలో ఆరు వందల ఎమ్.ఇ.ఓ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డెప్యూటీ డి.ఇ.ఓ.లు రిటైర్ కాగా 70, 80 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏకీకృత సర్వీసు రూల్స్ లేకపోవడం వల్ల ఎక్కువ ప్రమోషన్స్ ఇవ్వలేకపోతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ ఏకీకృత సర్వీసు రూల్స్‌ని తీసుకువస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అది ఒక ప్లస్ పాయింట్ ఔతుందని తెలియజేస్తున్నాను.

రాజశేఖరరెడ్డి గారు ఎవరూ ఊహించని విధంగా 22% ఐ.ఆర్.ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చి అందర్ని సంతోషంలో ముంచారు. ఉద్యోగులు మంచి పి.ఆర్.సి.ని ఇస్తారని ఆశిస్తున్నారు. రోశయ్యగారు పి.ఆర్.సి.నిమిత్తం బడ్జెట్‌ని కేటాయిస్తున్నట్లు ఈ బడ్జెట్‌లో చూపించలేదు. ఎన్నికలైన తరువాత పది లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కు పి.ఆర్.సి. ఇస్తారు, కాబట్టి ఈ బడ్జెట్‌లో పెట్టలేదన్న ఉద్దేశ్యం కనిపిస్తున్నట్లు ఉంది. ఐదు సంవత్సరాలకు ఒక పర్యాయం తన జీతం ఎప్పుడు పెరుగుతుందా అన్న ఆశతో ఉద్యోగులు ఎదురు చూస్తుంటారు. ఏదేని ఎన్నికల గురించి చేస్తుంటారు. కాబట్టి, అదేదో పి.ఆర్.సి.కి బడ్జెట్‌ని తొందరగా పెడితే ఉద్యోగులు ధన ధన మని ఓట్లు గుద్దేస్తారని తెలియజేస్తున్నాను.

సా. 6.30

ఇప్పుడు ప్రజలను ఎట్రాక్ట్ చేయడానికి ఎన్నో సంక్షేమ పథకాలు పెడుతున్నారు. మరి 10 లక్షల మంది ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ కష్టపడుతున్నారు. కాబట్టి మీరు పి.ఆర్.సి కూడా యిన్ని కోట్లు పెట్టా మని బడ్జెటులో చూపిస్తే , అరే యిది నా కొరకు ముద్ద వున్నది అని ప్రభుత్వం రావడానికి గ్యారంటీ వున్నదని కొద్దిగా సంసిద్ధులుగా వుంటారని ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా విషయాలున్నాయి, కాని మీరు టైం యివ్వడం లేదు. ఏది ఏమైనా మీరు నాకు అవకాశం యిచ్చినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలియజేస్తున్నాను. మరి ఆర్థిక మంత్రి రోశయ్య గారిని నేను నిజంగా అభినందిస్తూ, ఒక శాసన మండలి సభ్యుడిగా, శాసన మండలిలో వున్నందుకు గర్విస్తూ, వారి అనుభవంలో మేం కొద్దిగా అయినా నేర్చుకోవడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఈ నాడు పెద్దలు గౌరవనీయులైన రోశయ్య గారు ప్రవేశ పెడుతున్నటు వంటి ఈ బిల్లును ఎలాగూ మా నాయకుడు ఆమోదించాడు, బలపరచాడు, అంగీకరించాడు కాబట్టి నేను కూడా దీనిని బలపరుస్తున్నాను. అయితే, రోశయ్య గారు ఎప్పుడూ నన్ను ఏదో అంటూ వుంటారు. కాని నీవు సీరియస్‌గా వుండవు. నాన్ సీరియస్ అని అంటూ వుంటారు. నేను ఈ పూట సీరియస్‌గా కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు రోశయ్య గారు మన హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ. ఎందుకంటే ఈ ఆదాయ వ్యయాలు, ఖర్చులూ యివన్నీ కూడా వారు చూస్తారు. ఒక కుటుంబంలో హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ గా తండ్రి వుంటాడు. అతను తన పిల్లలు ఎంత మంది, కుటుంబ ఖర్చు ఎంత వుంది, తన ఆదాయం ఎంత అన్నవి అతను చూడటం జరుగుతుంది. అంటే అతను తన జీతం ఎంత, ఇతర ఆదాయాలు ఎంత అన్నవి చూస్తాడు. నెలకు ఎంత ఆదాయం ఎంత వస్తున్నది, దేనికి, ఎవరికి ఎంత ఖర్చు పెట్టాలి అన్న విషయాలను గమనించాల్సి వుంది. అది న్యాయంగా, కుటుంబ పెద్దగా ఆలోచించి ఖర్చు పెట్టాల్సి వుంది. లేకపోతే ఆ కుటుంబంలో కల హాలు తలెత్తుతాయి. కొందరు పిల్లలు అలుగుతారు. వెళ్లిపోతారు. ఎందుకూ పనికి రాకుండా పోతారు. కాబట్టి సమపాళ్లలో, సమ న్యాయం ఆ కుటుంబ పెద్దగా వారు చేయాలి. అదే విధంగా మన రాష్ట్రం కూడా ఒక కుటుంబం అనుకున్నప్పుడు , మన ఆదాయం ఎంత, ఏ విధంగా వస్తుంది, దానిని ఏ ఏ శాఖలకు ఎంతెంత ఖర్చు పెట్టాలి, ఏ రకంగా ఖర్చు పెట్టాలి, ఏ విధంగా అదుపు చేయాలి అనేది కూడా రోశయ్య గారు జాగ్రత్తగా ఆలోచిస్తారు. వారి విషయంలో నో డౌట్ అధ్యక్షా. వారు వృధా కానివ్వరు. వృధాగా ఖర్చు పెట్టరు. కాని మన దురదృష్టవశాత్తూ ఈ అభివృద్ధి పథకాలూ, రకరకాల పథకాలుంటాయి కదా అందులో కొంత దుబారా అవుతున్నది. అయితే నేను ఇక్కడ ముఖ్యంగా మనకు వచ్చే ఆదాయం , వనరులూ రెవిన్యూ

ద్వారా వస్తున్నాయి. ఆ వచ్చిన రెవిన్యూను వారు ఖర్చు పెడుతున్నారు. పంచుతున్నారు అందరికీ . కాని నేను అనేది ఏమంటే సరైన విధంగా సరైన పాళ్లలో , అందరికీ సమ న్యాయం జరగడంలేదని. ఒకటి రెండు ఉదా హరణలే నేను చెబుతాను. ఈ రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారటీలు 80 శాతం పైగా వున్నారు. అలాంటి వారికి మనం బడ్జెటులో ఖర్చు పెట్టేది ఎంత అధ్యక్షా? నామ మాత్రంగా 2 శాతం ఖర్చు పెడుతున్నాం . మూడు శాతం, నాలుగు శాతం, అయిదు శాతం ఖర్చు పెడుతున్నాం. 15 శాతం వున్న అగ్రకులాలకో, ఇతరులకో మిగతాదంతా ఖర్చు పెడుతున్నాము. 80 శాతం వున్న వారికి నామ మాత్రపు బడ్జెటు కేటాయిస్తే ఏ విధంగా జరుగుతుంది? ఏ విధంగా బి.సి సంక్షేమం జరుగుతుంది? వారేవిధంగా బాగు పడతారు? ఇంకా బాగు పడటానికి, డెవలప్ అవడానికీ దానికీ వేరే రకరకాలున్నాయనుకోండి. ప్రాజె క్టులు తీసుకున్నాము. చాలా సంతోషం. కానీ సాధ్యా సాధ్యాలను దృష్టిలో పెట్టుకోవాలి కదండీ ? ఒకే సారి 40, 45 ప్రాజెక్టులను కడతామని శంకు స్థాపనచేస్తూ, రాళ్లేస్తూ పోతే అవి అవుతాయా సార్? వీళ్ల మ్యానిఫెస్టోలో ఏముందధ్యక్షా? మూడు సంవత్సరాలలో యిన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం, 5 సంవత్సరాలలో యిన్ని ప్రాజె క్టులు పూర్తి చేస్తామని, మిగిలినవి తర్వాత చూద్దామని అంటున్నారు.

దయచేసి నన్ను ట్రాక్ తప్పనీయకండి. నేననేది ఆ మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్న ప్రాజె క్టులు, 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టులు కాలేదు. ఇంకా చేయాల్సి వుంది. దానికి రూ. 30 వేల కోట్లో రూ. 40 వేల కోట్లో కేటాయించారు. మళ్లీ ఇంకో రూ. 17 వేల కోట్లో, 18 వేల కోట్లో కేటాయిస్తు న్నారు. నేననేది ఏమంటే విషయం మంచిది, మీ పథకం మంచిది, మీ ఉద్దేశ్యం మంచిది, మీ విజన్ మంచిది. కాని దానిని స్టెప్ బై స్టెప్ ఒక పథకం ప్రకారం చేయండి. లేకపోతే అందులో దుబారా రకరకా లుగా అవుతుంది. ఇందులో కాంట్రాక్టర్లు వేల కోట్ల రూపాయలు లబ్ధి పొందుతున్నారు. ఒక్క నా నియోజక వర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టులోనే రూ. 350 కోట్ల దాకా దుబారా అయింది. అంటే అంచనాలు పెరిగాయి. అవును తప్పదు అంచనాలు పెరుగుతాయి. ఎందుకంటే ఎప్పుడో 15, 20 సంవత్సరాల క్రితం పూర్తి కావలసిన ప్రాజెక్టులకు , 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలలో కడతామంటే ఆ కాంట్రాక్టర్సు ఏంచేస్తారు? ధరలు పెరిగా యంటారు. అంచనాలు పెరిగాయంటారు. మళ్లీ పాపం రోశయ్య గారికి యిబ్బంది. మళ్లీ 4 వేల కోట్ల రూపా యలు తీసుకు రావాలి. అందువల్ల నేననేది, ఎవరికి అవసరం, ఎవరికి చాలా అవసరం, ఎవరికి అత్యవసరం అన్నది చూసి, ఒక పథకం ప్రకారం దానిని దృష్టిలో పెట్టుకుని కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తు న్నాను.

ఇకపోతే , తెలంగాణా ప్రాంతం వారికైతే పూర్తిగా అన్యాయం జరుగుతోంది. మా వైపు యిక్కడ వుండే వన్నీ కూడా లిఫ్ట్ ఇరిగేషన్స్ . అది ఖర్చుతో కూడుకున్నపని. దానికి కరెంటు కావాలి. మోటర్సు కావాలి. రైతు లకు పెట్టుబడులు కావాలి. మాకు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఒకటి వుంది. దానితో 15 లేక 16 లక్షల ఎకరాలకు నీరు పారుతుంది అనుకున్నాము. కాని దురదృష్టవశాత్తూ, యిప్పుడు ఆ ప్రాజెక్టుకు పై భాగంలో ఇల్లీగల్‌గా మరో 10 లేక 11 ప్రాజెక్టులు కడుతున్నారు. ఎన్నోసార్లు మేం మొరపెట్టుకున్నాం, ఢిల్లీ వెళ్లాం, ఉద్యమాలు చేశాం. ప్రెసిడెంటు గారిని, ప్రైమినిష్టరు గారిని కలిసాము. అగ్రికల్చర్ మినిష్టరు గారిని కలిశాము. అయినప్ప టికీ దానిని ఆపలేకపోయాము. ఇక్కడ ఈ విషయమై అవును శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు మనకు అన్యాయం జరుగుతోందని మన వారందరూ ఒప్పుకున్నారు. దానిని ఏ విధంగా అయినా ఆపాల్సిందిగా మేం అందరినీ కోరడం జరిగింది. ఆ విధంగా ప్రాజెక్టులలో జరుగుతున్న అన్యాయాన్ని ఆపడం లేదు. అందుచేత యిప్పుడు ఆ ప్రాజెక్టుకు ఒక్క చుక్క నీరు కూడా రావడం లేదు. తెలంగాణా అంతా ఎడారిగా మారిపోతున్నది. ఈ లిఫ్ట్

ఇరిగేషన్ ప్రాజెక్టులయితే పూర్తి కావు. కానీ మనం అయితే వాటికోసం డబ్బు ఖర్చు పెడుతున్నాము. పాపం రోశయ్య గారు వాటికోసం రూ. వేల కోట్ల బడ్జెటు యిస్తున్నారు. కాని దాని మూలంగా ఏం లాభమని నేను అడుగుతున్నాను. ఈ నాడు మనం ఖర్చు పెట్టే ప్రతి పైసా సద్వినియోగం కావాలి. పేద వాడికి అందాలి. ఈ రోజు మనం ఒకే సారి కోట్లు కావాలనుకుంటున్నామా? కోరుతున్నామా? మిద్దెలు మేడలు కావాలనుకుంటు న్నామా? క్యాపిటలిస్టులము కావాలనుకుంటున్నామా? తినడానికి తిండి, కష్టపడి పని చేసే వాడికి కష్టానికి తగ్గ ఫలితం కావాలనుకుంటున్నాము. కష్టానికి తగ్గ ఫలితం, పంటకు తగ్గ ఫలితం కావాలనుకుంటున్నాము. ఈ మాట నేను ఎందుకు చెబుతున్నానంటే, వ్యవసాయదారుల విషయం ఆలోచిస్తే, మనం స్వామి నాథన్ కమిషన్ పెట్టుకున్నాము. ఆ కమిషన్ రిపోర్టులు సబ్మిట్ చేసి రెండున్నర సంవత్సరాలు అయింది. ఇంతవరకూ ఎటువంటి చర్యా తీసుకోలేదు. వరికి రూ. 1000 మద్దతు ధర అన్నారు, అది ఎక్కడా యివ్వడం లేదు. అలాగే పంటలకు గిట్టుబాటు ధరలన్నారు. అవేవీ కూడా ఎక్కడా యివ్వడం లేదు. ఈ రోజు వ్యవసాయదా రులను అలా చేస్తున్నారు. కార్మికులను యిలా చేస్తున్నారు. విద్యార్థులను యిలా చేస్తున్నారు. అసలు ఏ సెక్షన్ బాగుంది?

ఇక ఇందిరమ్మ ఇళ్లు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడారు. నేను వాటిని గురించి పూర్తిగా వ్యతిరేకించడం లేదు. కొన్ని పనులు జరుగుతున్నాయి. కాని ఏ రేషియోలో జరగాలో ఆ రేషియోలో జరగడం లేదు. మనం ఏ రేషియోలో ఖర్చు పెడుతున్నామో ఆ రేషియోలో పనులు జరగడం లేదు. చాలా దుబారా అవు తున్నది. అకౌంటబిలిటీ లేదు. అడిగే నాథుడు లేడు. దానికి తనిఖీ లేదు. కాబట్టి, ఆ విధంగా జరుగుతున్న దుబారాను తగ్గించుకోవాలని నేను రోశయ్య గారికి మనవి చేస్తున్నాను.

ప్రకటనల కోసం ఎందుకు వందల కోట్ల రూపాయలు పెడుతున్నారు? ఆ విషయం అడిగితే మీరేమంటారంటే, మీ అప్పుడు రూ. 10 కోట్లు ఖర్చు పెట్టారని. అవునయ్యా, మేం రూ. 10 కోట్లు ప్రకటన లకు ఖర్చు పెడితే మీరు తగ్గించాలి. మీరు రూ. 5 కోట్లు ఖర్చు పెట్టాలి. కాని పదింతలు ఎక్కువ పెడ తారా? మేం 10 కోట్లు ఖర్చు పెడితే, మీరు రూ. 100 కోట్లు ఖర్చు పెడతారా? ఇదెక్కడి న్యాయం? ఇది న్యాయం కాదు అధ్యక్షా.

సా. 6.40

ఇది ప్రజల సొమ్ము, ప్రజలకు జవాబుదారీగా మనం ఉండాలి. ప్రజలకు ఎకౌంటబులిటీగా ఉండాలి. ఇంకా రకరకాలుగా విమర్శిస్తున్నారు. కాని నేను ఆ విమర్శలకు పోదలచుకోలేదు. ఒకటి మాత్రం వాస్తం, నేను సీరియస్‌గా చెబుతున్నాను. పెద్దలు రోశయ్య గారు కూడా మొన్న ఒక మాట అన్నారు. మీ చంద్రబాబు నాయుడు గారి హయాంలో 365 రోజులలో 3 రోజులు మినహా, మిగిలిన 362 రోజులు వరల్డ్ బ్యాంక్ నుండి ఒ.డి లేకుండా ప్రభుత్వాన్ని నడపలేదని అన్నారు.

కాని, ఈరోజు నేను చెబుతున్నాను. 365 రోజుల్లో, ఒక్కరోజు ఆర్థిక శాఖ మంత్రి రోశయ్యగారు లేకుండా ఈ ప్రభుత్వం నడవదు. వారు ఏదోవిధంగా గారడీచేసి తెచ్చిపెడుతున్నారు. కాని, అప్రతిష్ట జరుగుతుంది. పేదలకు కష్టమవుతుంది. దుబారా అవుతుంది. ఎవరండీ.. ఈ ఎలుగుబంటి సూర్యనారాయణ? అన్ని కోట్లా అండీ ! సరసాదేవి ఎవరండీ? ఆమెకు కూడా అన్ని కోట్లా అండీ! అవన్నీ ప్రజల సొమ్ము, ప్రజల ఆస్థి గనుక ప్రజలకు హక్కు ఉంది. భూములమ్ముతున్నారు అధ్యక్షా...

(హెరిటేజ్, హెరిటేజ్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

హెరిటేజ్ సబ్జెక్ట్ కూడా ఉంది, హెరిటేజ్ మీద కూడా మాట్లాడదాం.

(హెరిటేజ్‌సబ్జెక్ట్‌ను ప్రారంభించండని, అధికార పక్ష సభ్యులు అన్నారు)

అధ్యక్షా, భూములమ్ముతున్నారు పర్వాలేదు అమ్మండి. నేను అనేదేమిటంటే, ఎప్పుడూ ప్రభుత్వానికి నిఖర ఆదాయాన్ని ఆలోచించాలి. ఒక ఉపాధ్యాయుడు ఉంటాడు, అతనికి నెలకు రూ.5 వేలు వస్తాయి. ఆ రూ.5 వేలలో ఏవిధంగా ఖర్చుపెట్టాలని ఆలోచించుకోవాలిగాని, వచ్చే నెలలో ఆ పని చేస్తే, రూ.2 వేలు వస్తాయని, ఈ పనిచేస్తే, మరో రూ.2 వేలు వస్తాయని మొత్తం రూ.9 వేలకు ఎస్టిమేషన్ వేసుకోడు. ఆ రూ.5 వేలకే లెక్కలేసుకుంటాడు.

నేను అనేదేమిటంటే, మన రెవెన్యూ ఆదాయం నిఖరంగా వచ్చేది ఎంత ఉంది? దానిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి గాని, ఈ భూములమ్మితే ఇన్ని వేల కోట్లు వస్తాయి. బ్రాంది, విస్కీ, బీరు, రమ్ము, జిన్ను తాగిస్తే, ఇన్ని వేల కోట్లు వస్తాయి. ఎందుకు అధ్యక్షా, ఒకసారి త్రాగుతారు, మరోసారి త్రాగరు. ఒకసారి లాభాలొస్తాయి, మరోసారి లాభాలు రావు.

సత్యం రామలింగరాజు విషయం ఏమైయ్యింది? డబ్బులున్నాయి కదా అని, ఆరు వేల ఎకరాలు కొనుక్కున్నాడట, కాని, ఈరోజు ఏమైయ్యింది? జైల్లోకి పోయి కూర్చున్నాడు. ఎందుకంటే, నష్టం వచ్చింది. నష్టం రావడం కాదు, ఎప్పుడో మళ్లీ రేటు వస్తుంది. ఇప్పుడు ఆ భూములకు ఆ గిరాకీ లేదు. కాబట్టి, నేను అనేదేమిటంటే, కేవలం ఎక్సైజ్ మీదనే వస్తుంది.. భూములు అమ్మితేనే వస్తుంది.. ఒక రూ.30, రూ.40 వేల కోట్లు వస్తాయని, పాపం రోశయ్య గారు అందులో కలిపితే, అవి రానప్పుడు ఇబ్బందవుతుంది. అప్పుడు ఎక్కడికి పోతాం. కాబట్టి, ఇలాంటివి జరగకుండా ఉన్నంతలో జాగ్రత్తగా, దుబారా కాకుండా, సిస్టమేటిక్‌గా, పేద వాళ్లను దృష్టిలో పెట్టుకొని, సగటు మానవుడిని దృష్టిలో పెట్టుకొని, మనం ఖర్చుపెట్టాలి.

ఆనాడు, రాజీవ్ గాంధీ గారు అన్నారు. నేను కూడా ఆ ఆర్టికల్‌ని చూసాను. సగటు మనిషి అయిన ఆ పేదవాడికి రూ.100 పంపిస్తే, రూ.15 మాత్రమే చేరుతుందట. 1985 కి ముందు వారు రాసారు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: మీ గవర్నమెంట్‌లో రాసుంటారు.

శ్రీ పి. యాదగిరి: శ్రీ రాజీవ్ గాంధీ గారు చెప్పారండి ..

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: మీ గవర్నమెంట్‌లో ....

శ్రీ పి.యాదగిరి: మా గవర్నమెంటా? మీ గవర్నమెంటా? అంటే మీకు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెటు ఒకసారి చదవండి. అందులో వారేమన్నారు.

అప్పుడు తెలంగాణా నెగ్లిజన్స్ కాబడ్డది, అందుకే తెలంగాణా ఉద్యమాలు ప్రారంభమయ్యాయని అన్నారు. తెలంగాణా ఉద్యమం 1969లో ప్రారంభించబడిందని, గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియదా? కాని మా తెలుగు దేశం పార్టీ 1982-83వ సంత్సరంలో అధికారంలోకి వచ్చింది. ఎవరు నెగ్లిజ న్స్ చేసారు? ఎవరు తెలంగాణాకు అన్యాయం చేసారు? మీ కాంగ్రెస్ నాయకులైన డా.మర్రి చెన్నారెడ్డిగారి నాయకత్వంలో తెలంగాణాకి అన్యాయం జరిగింది. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉంది, రాష్ట్రంలో కూడా ఉంది. వాళ్ల మూలంగా......

(అంతరాయం)

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, ఈ సబ్జెక్ట్ ఇప్పుడు అవసరమా?

శ్రీ పి. యాదగిరి: మీ ప్రభుత్వం అన్నందుకు చెప్పాను. ఈ స్టేట్‌మెంట్‌లో రాంగ్ ఉంది.

MR.CHAIRMAN: Don't go into unnecessary subjects.

శ్రీ పి. యాదగిరి: సరే అధ్యక్షా, ఏది ఏమైనా, ఆనాడు 1969వ సంత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో లేదు. అసలు తెలుగు దేశం పార్టీనే ఆవిర్భవించలేదు. మర్రి చెన్నారెడ్డిగారు అధికారంలో ఉన్నారు, అప్పుడు ఎజిటేషన్ జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, 1969 వ సంవత్సరంలో నాకు అప్పుడే హెచ్ఎస్సీ అయిపోయింది. పియుసిలోకి వచ్చాను. అది కంప్లీట్ చేసాను. ఇక్కడ నుంచి మా విద్యార్థి నాయకులైన మల్లికార్జున్‌గారు, మదన్ మోహన్ గారు కాల్ చేసారు. అయితే, అప్పుడు తెలంగాణా ఉద్యమం చేసారు. అందులో నేను కూడా పార్టిసిపేట్ చేసాను. అది కాంగ్రెస్ వాళ్లు చేసిన ఉద్యమం అయినా, నేను కూడా అందులో పార్టిసిపేట్ చేసి, ఆరు మాసాలు ముషీరాబాద్ జైల్లో కూడా ఉన్నాను.

MR.CHAIRMAN: Everybody knows these things.

శ్రీ పి. యాదగిరి: ఆరోజు కాంగ్రెస్ ఉంది. ఇలాంటి రాంగ్ స్టేట్‌మెంట్లు ఇవ్వొద్దని మనవిచేస్తున్నాను.

MR.CHAIRMAN: I am not allowing you, resume your seat.

శ్రీ పి. యాదగిరి: పెద్దలు రోశయ్యగారు ఉన్నారు. పెద్దలు చెప్పినవి గౌరవంగా ఉండాలి. (మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: అప్రాప్రియేషన్ బిల్లు మీద మీరు మాట్లాడండి.

శ్రీ పి. యాదగిరి: అధ్యక్షా, ప్రభుత్వం అత్యవసరాలకు ఖర్చుపెట్టాలి. ఉపాధ్యాయుల గురించి ఆలోచించాలి. అసలు ఉర్దు పండితులు ఉన్నారా? ఉర్దు ఈరోజు రాష్ట్రంలో రెండవ అధికార భాషగా ఉంది. ఆ ఉర్దు స్కూళ్లకు ఏమి చేస్తున్నారు? స్టాఫ్ లేరు, ఫర్నీచర్ లేదు. ఉర్దు పండితులు లేరు. ఇంత అన్యాయమా అధ్యక్షా, ఎందుకావివక్ష? మీరు విద్యకు, హెల్త్‌కి ప్రిఫరెన్స్ ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్: కంప్లీట్ చేయండి.

శ్రీ పి. యాదగిరి: అధ్యక్షా, ఆరోగ్య శ్రీ బాగానే ఉంది. అందులో కొద్దిగా అవకతవకలున్నాయి, మార్చుకోవాలి. కాకపోతే, ఆరోగ్య శ్రీ పేరుమీద జిల్లాల్లో ఉండే ప్రైమరీ హెల్త్ సెంటర్లను, నిర్వీర్యం చేస్తున్నారు. అక్కడ సిబ్బంది లేరు, మందులు లేవు, డాక్టర్లు లేరు, నర్సులు లేరు. కాబట్టి, నేను రోశయ్యగారికి ప్రత్యేకంగా విన్నవిస్తున్నాను.

మీరు ఆరోగ్యశ్రీ ని డెవలప్ చేయండి. 104ను, 108ను పెట్టండి. కాని, గ్రామాలలో, మండలాల్లో, జిల్లాలలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లను పరిపుష్టిగా చేయండి. వాటిని నిర్వీర్యం చేయకండి. కాబట్టి, ఈ సలహాలను ప్రభుత్వానికిస్తూ, ఈ యొక్క అప్రాప్రియేషన్ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఇంతమంది గౌరవ సభ్యులను మాట్లాడనిచ్చారు. కనీసం congratulations చెప్పడానికైనా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్: వైన్డ్ అప్ అయ్యిందండి. Your name was not there.

శ్రీ పాలడుగు వెంకట్రావు: కంగ్ర్యాట్యులేషన్స్ చెప్పడానికైనా అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN: I will give you later. దీని తరువాత ఇంకొక బిల్లు కూడా ఉంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఏడుగురు గౌరవ సభ్యులు మాట్లాడారు. చాలా సలహాలిచ్చారు. ప్రశాంతంగానే చర్చ జరిగింది. అయితే, అప్రాప్రియేషన్ బిల్స్ అంటే నిన్న ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్, సప్లిమెంటరీ డిమాండ్స్ కూడా ప్రవేశపెట్టాం. కాబట్టి, చర్చ చేసారు. ఒక అయిదుపది నిమిషాలలో ఏదో సూచనలు చేసి పంపిస్తారు అనుకున్నాను. కాని, కౌన్సిల్‌కి ఉన్న ప్రాధాన్యతని బహుశా, జనం కూడా అర్థం చేసుకుంటారు. మంచి సలహాలిచ్చారు. మొట్టమొదటి మాటగా అందరూ నా పట్ల గౌరవం చూపించారు. నేను కూడా 1968 నుంచి 1985 వరకు 17 ఏళ్లు ఇక్కడ సభ్యుడిగా ఉన్నాను.

సా. 6.50

మళ్లా హోం కమింగ్‌లాగా ఇంటికి వచ్చినట్లుగానే నాకు కూడా అనుభూతి వుంది. మిత్రులందరు కూడా అభిమానంతో నువ్వు కూడా కౌన్సిల్‌కు రావడం, మాతో ఒకడిగా కూర్చోవడం మంచిదనే మాట అన్నారు. మాట్లాడిన ఏడుగురికే కాదు మిగిలిన సభ్యులందరికి కూడా కృతజ్ఞతలు తెలుపుతూ నేను చాలా గొప్ప అదృ ష్టంగా భావిస్తున్నాను. జనరల్‌గా శాసన సభలో ఇవ్వాళ ఉదయం జరిగిన సమావేశాలే పన్నెండవ శాసన సభ

ఆఖరి సమావేశం. ప్రశాంతమైన వాతావరణంలో సభ జరిగితే సభ్యులందరికీ ఫేర్‌వెల్‌లాగా ఒక మాట చెప్పి మరలా మీరందరూ తిరిగి రావాలని ఆకాంక్షను చెప్పి, కార్యక్రమాల్లో సహకరించినందుకు మీకందరికి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేయాలి కాని అవకాశం లేకుండా అర్థంతరంగా సభ వాయిదా పడింది.

కౌన్సిల్‌లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నటువంటి మిత్రులు ఎవరైతే వున్నారో వారందరికి కూడా ప్రభుత్వం తరపున నా శుభాకాంక్షలు, నా కృతజ్ఞత వారిచ్చినటువంటి పార్టిసిపేషన్‌కు మరియు సలహాలకు. అవకాశాన్ని బట్టి మీ మీ పార్టీల వారు మరలా మిమ్మల్నే అభ్యర్థులుగా పెట్టి ప్రజలు కూడా సహకరించి మళ్లీ మిమ్మల్నే గెలిపించి పంపిస్తే మళ్లీ మీరు శాసన మండలికి రావాలని నేను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, దీంట్లో ఒకటి రెండు జనరల్ ఇష్యూస్ వున్నాయి. ఒకటి more than one member మాట్లాడినది. ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇన్ని ఎందుకు పెట్టారు, ఏదో కొద్ది కొద్దిగా ప్రాక్టికల్‌గా ఆలోచించి ఒకటో రెండో తీసుకుంటే సరిపోతుంది కదా అని. వీరభద్రరావు గారు అయితే కాగ్ రిపోర్ట్స్ కూడా చదివి వినిపించారు. 1966 నుంచి 1998 వరకు పూర్తి కాని ప్రాజెక్టులు కూడా ఉన్నాయన్నారు. ఆ పీయడ్‌లో ఎవరెవరున్నారు, ఎంత మంది ఉన్నారు అనే వివరాల్లోకి నేను వెళ్లనవసరం లేదు. ప్రాజెక్టులు అనేవి మనం భవిష్యత్ అవసరాల దృష్ట్యా సరైన అంచనా వేసుకుని మనం ధైర్యం చేసి ఈ కార్యక్రమం తీసుకోకపోతే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుంది.

ఇవ్వాళ అంతర్జాతీయంగా వున్న అగ్రశ్రేణి నిపుణులందరు కూడా చెప్పేది రాబోయే భవిష్యత్తులో నీటి కోసం దేశ దేశాల మధ్య యుద్ధాలు వస్తాయి, రాష్ట్రాల మధ్య వివాదాలు వస్తాయి అని. ఇప్పటికే మన రాష్ట్రాల మధ్య వివాదాలు చూస్తున్నాం. కృష్ణాపైన మనకు ఎగువన వున్న రాష్ట్రాలకు నిరంతరం పేచీలు జరుగుతూనే వున్నాయి, కోర్టులకు వెళుతూనే వున్నాం, గోదావరి ప్రాజెక్టులపైన కూడా అంతర్ రాష్ట్ర వివాదాలు వున్నాయి. NDA, UPA ఎవరున్నా, కేంద్రం కూడా రెండు రాష్ట్రాలు నీటి పంపిణీలో పోటీ పడి వాద ప్రతివాదాలు చేస్తుంటే వారు ఎవరిని కూడా నీది రైటు, నీది తప్పు అని అనలేకుండా ట్రిబ్యునల్ పెట్టి వ్యవహారం నడుపుతున్నారు. గతంలో కంటే ఇవ్వాళ నీటికి చాలా ఎద్దడి ఏర్పడుతున్నటువంటి పరిస్థితి. మన కంటి ఎదురుగానే గోదావరిలో మూడు వేల టి.యం.సి ల నీరు రఫ్‌గా సముద్రంలో వెళ్లి కలుస్తున్నది. ఈ నీటిని మనం వినియోగించుకోకపోతే భవిష్యత్ తరాలు మనను క్షమించరు అనే మాట నేను మనవి చేస్తున్నాను. నేను కూడా మీలాగా చాలా కన్సర్‌వేటివ్‌గా ఆలోచిస్తాను. నేను కూడా ముఖ్యమంత్రిగారితో వాదించాను. సార్ ఇన్ని ప్రాజెక్టులు టేకప్ చేస్తే వీటికి కావలసిన ఆర్థిక తోడ్పాటు కష్టమవుతుందేమో, on going projects చాలా కాలంగా వున్న ప్రాజెక్టులు వున్నాయి. నత్త నడక నడుస్తున్నాయి. వాటిని పూర్తి చేద్దాం, కొత్తగా ఏదైనా నాలుగు ప్రాజెక్టులు next year take-up చేద్దాం అని నేను కూడా సూచించాను. కాని వారు చెప్పినటువంటి సమాధానం అట్లా కాదు, రాబోయే కాలంలో నీటి కోసం చాలా ప్రమాదమైన కొరత ఏర్పడుతుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని మనం తిన్నా తినకపోయినా భవిష్యత్ తరాల కోసం నీటి ప్రాజెక్టులు టేకప్ చేయాలి, యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని గత పది సంవత్సరాల కాలంలో కూడా ఇరిగేషన్ కోసం కేవలం రూ.10,175 కోట్లు పది సంవత్సరాల మీద ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజశేఖర్ రెడ్డి గారు మొట్ట మొదటి సంవత్సరమే రూ.3,350 కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించారు. దీని గురించి చాలా మంది సందేహం వ్యక్తం చేశారు. యావరేజున పది సంవత్సరాలలో రూ.10,175 కోట్లు అంటే ఏడాదికి వెయ్యి కోట్లు, ఏంటి రాజశేఖర్ రెడ్డి గారు రూ.3,350 కోట్లు అంటున్నారు, ఇది జరుగుతుందా, ఇది వట్టిది అన్నారు. భయపడ్డ నేను ఫెయిల్

అయ్యాను, నాది తప్పు అనిపించింది. వారి ఆలోచన, వారి పట్టుదలనే నెగ్గింది, రూ.3,350 కోట్లు మొదటి సంవత్సరంలోనే ఖర్చు పెట్టారు.

రెండవ సంవత్సరంలో రూ.6,300 కోట్లు ఖర్చు పెట్టారు. అబ్బా డబల్ చేశారే, ఇంత డబ్బు వస్తుందా అని చాలా మంది అన్నారు. కాని అలాగే చేయగలిగాం .

మూడవ సంవత్సరంలో రూ.10,500 కోట్లు ఖర్చు పెట్టాం. నాల్గవ సంవత్సరంలో రూ.13,500 కోట్లు ఖర్చు పెట్టాం, అయిదవ సంవత్సరంలో రూ.16,500 కోట్లు కేటాయించాం, భారత దేశంలో ఏ రాష్ట్రం ఇంత సాహసం చేసి ఒక్క ఇరిగేషన్‌కు ఇంత కేటాయింపు చేయలేదు. అయితే ఈ సంవత్సరం 8, 9 ఆర్థిక సంవత్సరంలో అనేకమైన కారణాల వల్ల అంటే ఆర్థిక మాంద్యం అంతర్జాతీయంగా ఏర్పడటం, దాని ప్రభావం మన దేశం మీద కూడా వద్దనుకున్నా, నివారించాలని ప్రయత్నం చేసినా ఇంతో అంతో ఎఫెక్ట్ పడటం, తిరిగి మన రాష్ట్రం మీద కూడా పడటం జరిగింది. భూముల ధరలు తగ్గిపోయాయి, భూములకు ధరలు రాలేదని చెప్పిన మాట కూడా వాస్తవం. ముఖ్యమంత్రి గారు చెప్పారు నేను కూడా అనేక సార్లు చెప్పాను. మేం రూ.12,500 కోట్లు భూముల అమ్మకం ద్వారా వస్తుందనుకున్నాం, నిన్న కూడా చెప్పాను. భూముల అమ్మకం అనేది మేం మొదలు పెట్టిన ప్రక్రియ కాదు. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. 1995 లో ఆనాటి ప్రభుత్వం వీటిని కాపాడటం కష్టంగా వుంది, ఎంక్రోచ్‌మెంట్స్ అయిపోతున్నాయి, దొరల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి, బలవంతుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి, కనుక వీటిని మనం అక్కడక్కడ అమ్మాలి అనే ఆలోచన 1995 సంవత్సరంలో మొదలు పెట్టారు. 2002 సంవత్సరంలో మనకు జి.ఓ ఇచ్చారు. అయితే జి.ఓలు ఎలా ఇచ్చారు, భూములు ఏం చేశారు అనే దానికి వెళితే చాలా సమయం పడుతుంది. అందువల్ల నేను ఆ జోలికి వెళ్లకుండా గవర్నమెంటు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఇచ్చిన ప్రాధాన్యతను మీకు వివరించే దానికి ప్రయత్నం చేస్తున్నాను. దయచేసి మనందరం కూడా ఇంతో అంతో విజ్ఞతతో ఆలోచించే వాళ్లం కాబట్టి, ప్రశాంతంగా ఆలోచించే స్వభావం వుంది కాబట్టి మనవి చేస్తున్నాను.

అసలు మనిషి అంతరిక్షయానం చేయడం ఎందుకండి. మనకేమైనా అక్కడి నుంచి బువ్వ పెడతాడా లేకపోతే నీళ్లు పట్టుకొస్తాడా. కాని సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో భారత దేశం కూడా పేద దేశం, వీళ్లకేం చాత కాదు, చదువులు లేవు, వీరికి పరిజ్ఞానం లేదని ప్రపంచం భావించకుండానే ప్రపంచంలో అగ్ర దేశాలతో పోటీపడి రాకేష్ శర్మ అనే ఒక తెలుగు బిడ్డను సోవియట్ రష్యా సహకారంతో చంద్ర మండలానికి పంపించినటువంటి రాష్ట్రం, అంటే తెలుగువాడు వెళ్లాడు మనం కాదు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా పంపించింది. దానికి మనం ఆరోజు సంతోషించాం. అలాగే ఇవ్వాళ కూడా ఎన్ని ఉపగ్రహాలను ప్రయోగం చేస్తున్నాం, వీటి వల్ల ప్రయోజనం వుందా లేదా ఖర్చు చూస్తే కేంద్ర ప్రభుత్వం చాలా పెద్ద యెత్తున ఖర్చు పెడుతుంది. కొందరు అర్థం చేసుకోలేక ఎందుకు ఈ ఖర్చు పెడుతున్నారు, ఇది మాకు ఇవ్వవచ్చు కదా, తలా కాస్త పంచి పెడితే సరిపోతుంది కదా అనే వాళ్లు కూడా వున్నారు. కాని ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కోసం ఎంతో ఉపయుక్తం, దేశ సౌభాగ్యాన్ని పెంచే దానికి దేశ భద్రతతకు కూడా ఎంతో అవసరం.

నాకు వున్న ఒక చిన్న అనుభవం చెబుతాను అధ్యక్షా. నేను కూడా ఒక చిన్న కుగ్రామం నుంచి వచ్చాను. మా గ్రామంలో ల్యాండు సర్వేకు కరణం గారు, ల్యాండు సర్వే ఆఫీసర్‌గారు వస్తే ఒక ఎకరమో, రెండు

ఎకరాలో భూమి కొన్నతను, అమ్మినతను ప్రొద్దున గుడ్డ నెత్తిన వేసుకుని వారితో వెళితే మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎండలో చైను పట్టుకోవడం, ఆ చైను మధ్యలో సరిగా లాగలేదనడం ఇవన్నీ సరిపెట్టుకుని ఒక ఎకరం కొలత వేసి వచ్చేవారు. ఇవ్వాళ సర్వే ఉపగ్రహాల ద్వారా ఎంత సులువైపోతుంది? యాక్చువల్లీ ప్రతి పీస్ ఆఫ్ ల్యాండు కూడా ఇవ్వాళ ఉపగ్రహం ద్వారా సర్వే చేయించుకుంటున్నాం కదా. కనుక నేను ఏమంటున్నానంటే మారుతున్న ప్రపంచంలో మనం కూడా భాగస్వాములం కావాలి. అలాగే నీటి పారుదల ప్రాజెక్టులకు కూడా మనం ఇంత ఖర్చు పెట్టడానికి తగిన శక్తి వుందా లేదా అనే ఆలోచన కాకుండా ఉన్నటువంటి శక్తిని సమీకరించుకుని ఖర్చు పెట్టి ఇవి కంప్లీట్ చేసుకోవాలి, కంప్లీట్ చేసుకుంటేనే మన రాజకీయాలు ఎలా వున్నా భవిష్యత్ తరాలకు ఇంతో అంతో సౌభాగ్యం వుంటుంది.

రా. 7.00

మనం ఇంకా పని చేస్తున్నాము. కర్నాటకలో ఎన్నో ప్రాజెక్టులు కడుతున్నారు. ఆపుతున్నారా? కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆల్మట్టి ప్రాజెక్టు గురించి మీరు సరైన చర్యలు తీసుకోలేదని అన్నాము. అలాగే ఇప్పుడు మీరు అంటున్నారు. ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని కాదు. మన వ్యవస్థ సక్రమంగా వ్యవహరించాలి. కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార వంటి జీవన దుల నీటిని మనం సద్వినియోగం చేసుకోకపోతే ప్రజలు మనల్ని క్షమించరు. అవనీతి గురించి పెద్దలు మాట్లాడారు. నేను దాని జోలికి వెళ్లను. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులని, నిపుణులను వెంట తీసుకొని 42 ప్రాజెక్టుల సైట్స్ వద్దకు వెళ్లి ప్రాజెక్ట్ వైజ్‌గా చర్చ చేసి తప్పు ఉంటే చూపించండని చెబితే ఏమి జరిగింది? ఇ.పి.సి గురించి దాడి వీరభద్రరావు గారు చెప్పారు. ఇ.పి.సిలో ప్రైస్ ఎస్కలేషన్ జరగలేదు. మనం ఒరిజినల్‌గా ఎస్టిమేట్ వేసి అంగీకరించిన డిజైన్‌కి తోడు ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు అదనపు ఆయకట్టును సాగులోకి తీసుకురావాలని డిజైన్ ఛేంజ్ చేసినప్పుడు కొంత అదనంగా అమౌంట్ అవుతుంది. అంతేకాని వాళ్లేదో మతలబు చేసింది కాదు. దీనికి ఒక సిస్టమ్ ఉంది. మీరు ప్రవేశపెట్టారు కాబట్టి మిమ్మల్ని అనడం బాగుండదు. ఆనాడు ఒక సిస్టమ్ పెట్టారు, కమిటీ వేశారు, ఎక్స్‌పర్ట్స్‌ని పెట్టారు, ఇవన్నీ ఉన్నాయి. గతంలో కూడా ఆరోపణలున్నాయి. అప్పుడు విచారణకు సంసిద్ధం కాలేదు. ఇప్పుడు విచారణకు సంసిద్ధం కావడం జరిగింది. క్వింటాల్ ధాన్యానికి వెయ్యి రూపాయల మద్దతు ధర ఇప్పించలేకపోయారని మిత్రుడు యాదగిరి అన్నారు.

అధ్యక్షా, ఇటీవల ఒకరోజున పిఠాపురం నుండి ఒక రైతు వచ్చాడు. నేను ఇంటి వద్ద నుండి బయటకి వెళ్తున్న సందర్భంలో ఆయన వచ్చాడు. నేను ఒక రైతును, మిమ్మల్ని చూడడానికి వచ్చాను అన్నాడు. కూర్చోండి అని వారిని కూర్చోబెట్టాను. ఆయన రెండు మాటలు మాట్లాడారు. మిమ్మల్ని టీవిలలో చూస్తుంటాను, స్వయంగా మిమ్మల్ని ఇప్పుడు చూస్తున్నాను ఒక మాట చెప్పాలి అన్నాడు. ఏమిటి చెప్పండి అన్నాను. ఈ చంద్రబాబు నాయుడు, టి.వి. రాఘవులు అని చెప్పబోతుంటే టి.వి. రాఘవులు కాదు బి.వి రాఘవులు అని సరి చేసాను. వీళ్లిద్దరూ కూడా క్వింటాలెయ్యి, క్వింటాలెయ్యి అని అంటారేంటండి అన్నాడు. 75 కేజీల బస్తాను నేను రాత్రి 1030 రూపాయలకు అమ్ముకొని వచ్చాను, మాకు బస్తాకు రానివ్వరు ఇంక క్వింటాల్‌కి ఇప్పిస్తారంట అని అన్నాడు. మేము డిమాండ్‌ని కేంద్ర ప్రభుత్వం ముందు పెడుతూనే ఉన్నాము. నేను వివాదాలలోకి పోవడం లేదు. గత తొమ్మిదేళ్లలో క్వింటాల్‌కి ఎంత ఎన్‌హ్యాన్స్ చేశారు, ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎంత ఎన్‌హ్యాన్స్ చేశారో ఒకసారి చూడండి యాదగిరి గారూ ! వ్యవసాయ ఖర్చులు కూడా పెరగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం తరపున మేము కృషి చేస్తున్నాము. ప్రతిపక్షంలో ఉన్న వారు గాని, ప్రజాసంక్షేమాన్ని కోరుకునే అన్ని పార్టీలు కూడా రిప్రజెంట్ చేశాయి. మేము తప్పుపట్టడం లేదు.

కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాము. మీరు గోధుమలకు మద్దతుధర ఇచ్చినట్లు మాకు ధాన్యానికి ఇవ్వడం లేదని 1962 నుండి ఇవ్వాల్టి వరకూ ఆందోళన చేస్తూనే ఉన్నాము. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎంత మంది ప్రధాన మంత్రులు మారినా ఆ విధానం అలాగే కొనసాగుతుంది. మొట్టమొదటి బేసిస్ తీసుకున్నప్పుడు, 1962లో పంజాబ్ వారిచ్చిన ఫిగర్ వేరు, మనం ప్యాడీకి ఇచ్చిన ఫిగర్ వేరు. పెంపుదల అన్నప్పుడు దీనికి వంద రూపాయలు పెంచితే దానికి వంద రూపాయలు పెంచాలి. ఒరిజినల్‌గా ఉన్న హెచ్చు రేటు అట్లాగే కొనసాగుతుంది. అయినప్పటికి కూడా వాళ్లు రైతులే. అదనంగా ధర వస్తుందని అనుకుంటారు. అవినీతి గురించి ప్రస్తావించారు. సరసాదేవి, వెలుగుబంటి సూర్యనారాయణ అని అన్నారు. వారు మరొక మాట మరచిపోయారు. తెల్గీ అని ఒకతనున్నాడు.

శ్రీ పి. యాదగిరి : అది పాతది సార్.

శ్రీ కె. రోశయ్య : యాదగిరీ, నేను పాత విషయం చెప్పి నిన్ను ట్రాక్ తప్పించను. ఈ మధ్య నేను చూస్తున్నాను. నీ ట్రెయిన్ కంప్లీట్ ఓవర్‌హాల్ కావాలి. లేకపోతే నీ ట్రెయిన్ గాడి తప్పుతుంది. ఎప్పుడో ఒకసారి గాడి తప్పితే ఏదో అనుకోవచ్చు. నేను ఇందాక చెప్పాను. తెల్గీ అనే అతను 30 వేల కోట్ల రూపాయల స్కామ్‌ను, అక్రమంగా గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌తో చేశాడు. అదృష్టమో, దురదృష్టమో, అందులో నిజం ఎంతో నాకు తెలియదు. ఆనాడు మంత్రిగా ఉన్నటువంటి మిత్రులు కృష్ణయాదవ్‌ని ఆ కేసులో నిర్బంధించడం జరిగింది. ఆయన దోషి అని నేను చెప్పడం లేదు. ఆ కేసులో ఆయన ఇన్‌వాల్వ్ అవడం జరిగింది. ఆ స్కామ్ చంద్రబాబునాయుడు హయాంలో జరిగింది కాబట్టి ఇది చంద్రబాబునాయుడు చేయించారని అని నేను అనను, అలా అనగలుగుతామా? అది ధర్మమా? చర్యలు తీసుకోవాలని అందరూ కోరారు. అలాగే సరసాదేవి ఇష్యూ. ఎన్ని సంవత్సరాల నుండి జరుగుతుంది ఈ ఇష్యూ? ఆవిడే చెప్పింది. నేను ఆ స్టేట్‌మెంట్ జోలికి, డాక్యుమెంట్స్ జోలికీ వెళ్లడం లేదు. నేను ఒకరోజు యాక్సిడెండల్‌గా టీవీ ముందు కూర్చున్నాను. టీవీ యాంకర్ ఒకావిడ ఆమెను ఇంటర్వ్యూ చేశాడు. ఏమ్మా! నువ్వు ఈ అక్రమాలు ఎన్ని రోజుల నుండి చేస్తున్నావు అని ఆమెను ఇంటర్వ్యూ చేశాడు. అప్పుడామె, నాకు గుర్తున్నంతవరకూ పది, పదిహేను సంవత్సరాల నుండీ చేస్తున్నానని ఆవిడే చెప్పింది. ఎప్పటి నుండో ఆమె ఆ విధంగా చేస్తుంది అది ఇప్పుడు బయటకు వచ్చింది కాబట్టి ఈ విషయంతో మాకు సంబంధం లేదని నేను అనడం లేదు. ఏ ప్రభుత్వంలో ఏ ఆరోపణలు వచ్చినా వాటిని టేకప్ చేసి ఇన్వెస్టిగేషన్ చేయాలి. There is a system for investigation. ఈ వెలుగుబంటి సూర్యనారాయణ కథ ఏమిటి? ఎప్పటి నుండి అతనికి వర్క్స్ ఇస్తున్నారు? వీధుల్లో మాట్లాడుకున్నట్లు నువ్వు ఛ అంటే నువ్వు ఛ అని ఈ విధంగా మాట్లాడుకోవడం పద్ధతి కాదు. వీటిని మనం కలసి కంట్రోల్ చేయడానికి ఇప్పుడున్నటువంటి మెకానిజం కాక ఇంకా ఎఫెక్టివ్ మెకానిజం కోసం ప్రయత్నం చెయ్యాలని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు బెల్టు షాపులను ఎత్తివేస్తే మంచిదని అన్నారు. మద్యపాన నిషేధం అమలుకు నేను ముందు ఉంటాను. వారూ కూడా అదే బాపతుకు చెందిన వారు. ప్రపంచంలో ఎక్కడైనా మద్యపాన నిషేధం సక్సెస్ అయిన దాఖలాలు లేవు. 1992 వ సంవత్సరంలో కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా మద్యపాన నిషేధం గురించి ఉద్యమం ప్రారంభమైనది. దూబగుంట లో రోశమ్మ దీనిని ప్రారంభించింది. ఆనాడు పెద్దలు ఎన్.టి.రామారావు గారు ఆ స్ఫూర్తితో వారి పచ్చ జెండా కాకుండా తెల్ల జెండా పట్టుకొని నెల్లూరు నుండి విశాఖపట్నం వరకూ ట్రెయిన్‌లో ప్రయాణం చేసి, ప్రతి రైల్వేస్టేషన్‌ను రెడీమేడ్ ప్లాట్‌ఫామ్‌గా కన్వర్ట్ చేసి ఈరోజు ఉదయం చేరవలసిన ట్రెయిన్ మరుసటి రోజు మధ్యాహ్నానికి చేరే

విధంగా ప్రచారం చేశారు. నేను, మిత్రులు ప్రభాకారరావు గారు, మాదాడి నరసింహారెడ్డి గారు ఈ విధంగా మమ్మల్ని ఒక సబ్ కమిటీగా వేశారు. ఇది ఏ విధంగా సాధ్యమవుతుంది, ఆచరణ సాధ్యమైతే చేద్దాం, ఆర్థికంగా ఆలోచించకండీ అని మాకు చెప్పారు. నేను చాలా రాష్ట్రాలకు వెళ్లాను. గుజరాత్‌లో బాబూబాయ్ పటేల్ అని ఒక గాంధేయ వాది ఉండేవాడు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆయన బట్టలు ఆయనే ఉతుక్కునేవారు. కూరగాయల మార్కెట్‌కు ఆయన ఒక సంచి తగిలించుకొని సైకిల్ మీద వెళ్లేవాడు. అలాంటి మంచి వ్యక్తులుంటారని మనకు తెలియదు. సెక్రటేరియేట్‌కి మాత్రం గవర్నమెంట్ కార్‌లో వెళ్లేవారు. ఆయన రిటైర్డ్ అయ్యారు. మేము ఆయన గురించి విని వారితో కూర్చొని మాట్లాడాము. రోజుకు రెండున్నర గంటలు ఈ విధంగా రెండు రోజులలో అయిదు గంటలు ఆయనతో కూర్చొని మాకు సలహా చెప్పండి అని విసిగిస్తే ఆయన ఒక కంక్లూజన్ ఇచ్చారు. ఆ రిపోర్ట్ 600 పేజీలుంది. It is available in the Government. ఆయన చెప్పిన మాట ఏమిటంటే, మీరు ప్రజలను మోసగించి ఓట్లు పొందాలని అనుకుంటే మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పండి, ప్రజలు అమాయకులు ఓట్లు వేస్తారు అని అన్నారు.

రా. 7.10

మీరు అధికారంలోకి వస్తారు, మీరు, ఎవరూ కూడ బ్రతికున్నంత కాలం అది అమలుజరుగదు. మహాత్మాగాంధీ గారు పుట్టినటువంటి గుజరాత్ రాష్ట్రంలో, గాంధేయవాదం బలంగా వున్నటువంటి చోట, మేమందరం కూడా ఆ రోజుల్లో ఖద్దర్ టోపి, గాంధీగారు లాంచనంగా పెట్టుకునేటటువంటి ఆ రాష్ట్రంలో టోటల్‌గా మద్యపాన నిషేదం ఫేల్ అయిందని ఆనాటి ముఖ్యమంత్రిగా వున్నటువంటి చిమన్‌బాయ్‌పటేల్ గారు అన్నారు. ఆ రాష్ట్రానికి వెళ్లిన సందర్భంగా, ఆయన వారి ఇంటికి భోజనానికి పిలిస్తే వెళ్లినప్పుడు, శ్రీ చిమన్‌బాయ్‌పటేల్, శ్రీ బాబు బాయ్ పటేల్ ఇద్దరూ కలిసి నన్ను అక్కడికి దగ్గర్లోని ఒక ఆదర్శ గ్రామానికి తీసుకువెళ్లారు. ఆ గ్రామం పేరు హిందీ బాషలో వున్న కారణాన నాకు పేరు గుర్తులేదు. ఆ గ్రామాన్ని మేము సందర్శించినప్పుడు మాకు అక్కడ ఏమి కనబడలేదు. అంటే ఆ గ్రామంలో కిళ్లీ షాపు లేదు, బీడి దుకాణం గానీ, హోటల్ గానీ, వైన్ షాపు గానీ, చిల్లర దుకాణం గానీ, ఎలాంటి దుకాణాలు ఆ గ్రామంలో కనబడలేదు మరియు లేవు కూడ. అన్నింటికి కలిపి, టోటల్‌గా ఒక కో ఆపరేటివ్ సొసైటీ ఉంది. ఆ గ్రామానికి సంబంధించినటువంటి ఆ ఊరిలో పండే ఉత్పత్తులను సొసైటి పర్చేజ్ చేస్తుంది. ఆ ఊరిలోని ప్రజలకు కావల్సినటువంటి ఏ రిక్వైర్‌మెంట్ వున్నా, ఉదాహరణకు మెడిసిన్ కావల్సినా, విద్యార్థులకు చదువుకోవడానికి పలక కావాలన్నా, పుస్తకాలు కావల్సివచ్చినా కో ఆపరేటివ్ సొసైటీలోనే కొనాల్సి వుంటుంది. ఆ సొసైటీలో క్యాష్ డీలింగ్స్ వుండవు. అంతా అకౌంట్, అతని పేరుతో జమా ఖర్చు అంతా మెయింటెనెన్స్ అవుతూ వుంటుంది. ఆ గ్రామంలో మహాత్మాగాంధీ గారు ఒక స్కూలుకు ఫౌండేషన్ వేశారు. అలాంటి స్కూలును నేను దేశంలో ఇప్పటివరకూ ఎక్కడా చూడలేదు. అక్కడ స్కూలుకు తలుపులు లేవు, కిటికీలు లేవు, ఎవరో ఒక విదేశీయుడు డిజైన్ చేసినట్టుగా తెలిపారు. అది గమ్మత్తుగా వుంటుంది. మొత్తం స్కూలుకు ఏడు, ఎనిమిది గదులుంటాయి. ఏ గదికి ఆ గది సపరేట్‌గా వుంటుంది. ఒక గదిలో మాట్లాడుతుంటే మరో గదిలో వినపడుతుంది. అక్కడ వీచే గాలి కూడ తరగతుల్లో కూర్చునటువంటి విద్యార్థులకు గానీ, ఉపాధ్యాయులకు గానీ, ఆ గాలి ద్వారా ఏమి వినిపిస్తుందో తెలియదు. ఆ స్కూలు అంత టెక్నికల్‌గా నాలెడ్జ్ వున్నటువంటి వాళ్లు ఎవరో డిజైన్ చేశారు. ఆ స్కూల్‌కు మహాత్మాగాంధీగారు ఫౌండేషన్ వేశారని ఎవరో చెబితే ఆ స్కూలుకు వెళ్లి చూసి వచ్చాం. ఆ స్కూలు ఆవరణలో actualగా ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి హాజరైనటువంటి ప్రతి ఒక్కరూ ఖద్దర్ టోపిలు ధరించి వచ్చారు. ఆ ఊరిలో వున్నటువంటి ప్రాధాన్యతను, ఆ ఊరి గొప్ప తనాన్ని గురించి అందరూ చెప్పారు. అందులో ఒక యువకుడు నాదగ్గరకు వచ్చి, సార్, వీరందరి ఉపాన్యాసాలు విన్నారు కదా,

వారు ఎందుకు అడుగుతున్నారో గానీ, నేను అర్థం చేసుకోగల్గాను. అయిన, ఆ యువకుడు నాతో చెబుతూ, మీకు నిజం చెప్పమంటారా అని అన్నాడు. నేను నిజం తెల్సుకోవడానికే ఇక్కడకు వచ్చిందని అన్నాను. సార్, వారు ఇక్కడ చెప్పినటువంటివి అన్నీ కూడ పచ్చి అబద్ధాలు, ఇందులో 50% రోజు మా గ్రామ సరిహద్దు దాటంగానే, త్రాగి, మాంసం తిని, కావల్సిన చెడు పనులన్నీ చేసి, గ్రామానికి తిరిగి వచ్చేటప్పుడు, నోట్లో నీళ్లు పోసుకుని ఉమ్మేసి గ్రామంలో అడుగుపెడతారని చెబుతూ, అయితే గ్రామంలో మాత్రం అలాంటి పనులు చేయరని, మా గ్రామ పరిస్థితి అది అని అతను చెప్పాడు. శ్రీ చిమన్‌బాయ్ పటేల్ మాకు చెప్పారు, ఏమనంటే, I am doing my best to implement prohibition. కానీ, this is the situation అలాగే శ్రీ బాబు బాయ్ పటేల్ చెప్పాడు. వారు ఇంటికొచ్చిన తరువాత నాతో చెబుతూ, రోశయ్య గారు అతను చెప్పింది విన్నారు కదా, అక్కడి పరిస్థితి అది అని చెప్పడం జరిగింది. కానీ, నాకు ఆశ్చర్యమేసింది ఏమిటంటే, అది ఆదర్శ గ్రామం, అటువంటి గ్రామంలో కూడా ఆ పరిస్థితి వుంది. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, సభకు మనవి చేసేదేమిటంటే, మద్యపానమనేది ఒక సామాజికమైనటువంటి దురలవాటు. సంసారాలను కృంగదీసేటటువంటి అలవాటు. ఆరోగ్యాలను భంగపరిచే అలవాటు. పిల్లలను వ్యసనపరులుగా తీర్చిదిద్దేటటువంటి అలవాటు. ఉదాహరణకు ఇంట్లో కూర్చొని పెద్దవాడు మందు బాటిల్ ఓపెన్ చేసి, చిన్న పిల్లవాడి ముందు రోజు త్రాగుతూ వుంటే, ఎంత కాలం అని ఆ చిన్న పిల్లవాడు ఓపికతో చూస్తూ వుంటాడు, చూసి, చూసి, ఏదో ఒక రోజు మందు త్రాగుతూ మధ్యలో లేచి అటో, ఇటో వెళ్లితే, దీని సంగతి మనం కూడా చూద్దామని, నేర్చుకుంటాడా, నేర్చుకోడా మీరే చెప్పండి? ఇంత దౌర్భాగ్యమైనటువంటి వ్యసనాన్ని ఎందుకో సమాజంలో చాలా మంది వద్దని అనుకుంటున్నా, ఏ ప్రభుత్వాలు మద్యపానాన్ని నిషేధించలేకపోతున్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, చాలా ఇంట్రెస్టెడ్ అయిన సబ్జెక్టును చెప్పడం మొదలు పెట్టారు.

మిస్టర్ ఛైర్మన్: మీరు కూడా చాలా ఇంట్రెస్టుగా వారు చెప్పేది వింటున్నారు. You also got interest now, at this time.

శ్రీ దాడి వీరభద్రరావు: ఏమి చేస్తాం చెప్పండి. తప్పదు కదా. దీనిపై ఒక చర్చ పెడితే బాగుండేది.

మిస్టర్ ఛైర్మన్: ఆ అంశంపై ప్రభుత్వం సెమినార్‌ను ఆర్గనైజ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఈ మధ్యన, మీ ప్రభుత్వ కాలంలోనే, ఇక్కడ ఒక లిక్కర్ షాపు అలాట్‌మెంట్ గురించి చెపుతాము. ఇక్కడేదో నాకు లిక్కర్ షాపు అలాట్‌మెంట్ విషయంలో గవర్నమెంటు ఏదో అన్యాయం చేసిందని నాకు అలాట్‌మెంట్ తక్కువగా ఇచ్చారని, ఆ విషయమై హై కోర్టుకు అతను వెళ్లితే, కేసు హై కోర్టు కొట్టేసింది. హై కోర్టు నుండి అదే విషయమై, సుప్రీమ్ కోర్టుకు అతను వెళ్లడం జరిగింది. అప్పుడు సుప్రీమ్ కోర్టు ఆ కేసులో ఒక అద్భుతమైన రిమార్క్స్ పాస్ చేసింది. ఏమనంటే, "అసలు లిక్కర్ ఉపయోగించడమనేటటువంటిది, It is unconstitutional, illegal ఇది, ఇందులో అన్యాయం జరిగిందని సుప్రీమ్ కోర్టు దగ్గరకు వచ్చారు, అందుచేత దీన్ని ఎంటర్‌టైన్ చేసేటటువంటి ప్రసక్తే లేదు, దీని మీద, అసలు ఈ అల్‌కాయిజం మీద దీన్ని వేరే విషయంగా కేసు వేసినట్లైతే, మేము డిఫెరెంట్‌గా ఒక జడ్జిమెంట్ ఇచ్చి వుండేవాళ్లమని" చెప్పడం జరిగింది. కాబట్టి, దేశం అంతా కూడా దీంతో ఒక అరాచకం ప్రభలుతుందని చెప్పి డిఫెరెంటుగా సుప్రీమ్ కోర్టు ఒక కామెంట్ పాస్ చేసింది.

సార్, మీ ద్వారా గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారికి తెలియజేసేదేమిటంటే, ఇవాళైనా సరే, అన్ని రాజకీయ పార్టీలు కలిసి, సమైక్యంగా పార్టీలకు అతీతంగా ఒక నిర్ణయం మద్యపానంపై తీసుకోకపోతే, ఈ జనరేషన్ పూర్తిగా పాడైపోయే పరిస్థితి వస్తోంది. ఇవాళ పరిస్థితి ఎట్లా వుందంటే, పద్నాల్గు, పదహేను సంవత్సరాల వయస్సు గల యువత, చివరకు మహిళలు కూడా పబ్లిక్‌గా త్రాగడం మొదలు పెట్టారు. పబ్స్‌లకు వెళ్లడం, త్రాగడం మొదలు పెట్టారు. చాలా ఘోరంగా పరిస్థితి వుంది. ఎక్కడికి పోతుందో కూడా తెలియనటువంటి పరిస్థితి ప్రస్తుతం నెలకొని వుంది. At any stage, కేవలం ప్రభుత్వ రెవిన్యూ కోసమే అన్ని ప్రభుత్వాలు కూడ పనిచేసేదనేటటువంటి భావన కాకుండా, ఇది కాకుంటే ఇంకొక విధంగా రెవిన్యూ ప్రభుత్వానికి వస్తుంది. దీనికి ఆలటర్‌నేటివ్ ఇంకొకటి వస్తుంది కాబట్టి, దీని విషయమై వేరే ఒక ఆలోచన చేసి, దీని మీద ఒక నిర్ణయం అన్ని రాజకీయపార్టీలు ఒకత్రాటిపై నిలిచి తీసుకునేందుకు, రోశయ్య గారి లాంటి వారు పూనుకుంటే మంచిది. ఎందుకంటే, ఈ విషయమై ప్రభుత్వం ఒక ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి, సమావేశపరచి, అందరిని ఒక మైండ్ సెట్ చేసి, మీరు కాదన్నారు, మేము అవునన్నాం, మీరు అవునన్నారు, మేము కాదనడం, చివరకు అల్టిమేట్‌గా ఏమౌతుందంటే, ప్రజలకు ఓట్ క్యాచింగ్ కొరకు ఏదో చెప్పడం, తరువాత ఏదో ఒకటి జరగడం అవుతుంది. ఇవన్నీ కూడా, పబ్లిక్ ఇంటరెస్టును ప్రక్కన పెట్టేస్తున్నాం. అందుచేత ఎప్పటికైనా సరే, దీన్ని eradicate చేస్తే, పబ్లిక్‌లో ఒక పర్చేజింగ్ పవర్ కూడా పెరుగుతుంది. యన్.టి. రామారావు గారు కొన్నాళ్లు దీన్ని స్ట్రిక్ట్‌గా అమలుపరచడం కూడా జరిగింది. ఆ విషయం తమకు తెలుసు. కొంతవరకు చేయగలిగారు వారు. అప్పుడు పర్చేజింగ్ పవర్ పెరిగింది. క్రైమ్స్ తగ్గాయి. రిజల్ట్స్ వచ్చాయి. తరువాతర్వాతేమో ఇంట్రెస్టు వేరు, వేరుగా జరిగిపోతున్నాయి. ఇప్పటికైనా ఆల్ పార్టీస్ కలిసి ఒక నిర్ణయం తీసుకోకపోతే మాత్రం, ఈ జాతికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి అవమానం చేసినటువంటి వారమౌతామని నేను మీ ద్వారా ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి రోశయ్య గారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య: సార్, నేను కూడా శ్రీ దాడి వీరభద్రరావు గారి ఆలోచన కల్గినవాడినే. కానీ, నా వయస్సు దానికి పర్మిట్ చేయదనేది ఒకటి. రెండవది ప్రయత్నం చేసినటువంటి వారు మనకు తెలిసి, మన రాష్ట్రానికి సంబంధించిన వారు కూడా ఫెయిల్ అయ్యారు. రామోజీరావు గారు ఒక పెద్ద ఉద్యమం పెట్టి తాను గానీ, తన పత్రిక గానీ, దీనికి అంకితమని చెప్పి, వారు కూడా ఆ ఉద్యమానికి ఆయన సారథ్యం వహించారు. కృష్ణకాంత్ గారు, గవర్నర్‌గా ఆ రోజున రాష్ట్రానికి వున్న వారు, అలాగే కోట్ల విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆ విషయమై నిర్వహించిన సమావేశంలో, స్వర్గీయ యన్.టి.రామారావు గారు ప్రతిపక్షనాయకుడుగా ఆ సమావేశానికి వచ్చి మాట్లాడడమనేటటువంటిది జరిగింది, సరే ఆ జోలికి వెళ్లను. ఎందుకంటే ఒక వేళ ప్రయత్నం చేస్తే, చివరకు అసలుకు మద్యపానం నిషేధం అమలు గురించి మారి, రెండు రూపాయలకు కిలో బియ్యమో, ఉల్లిపాయలో చర్చకు వచ్చాయి. సమావేశం రసాభాస అయింది. రద్దు అయిపోయింది. నేనదేమిటంటే, మనం ప్రయత్నం చేయడంలో తప్పు అని నేను అనను గానీ, ప్రయత్నం చేసి ఏమైనా సఫలీకృతులంకాగల్గుతామా? చెప్పండి?

శ్రీ పాలడుగు వెంకట్రావు: సార్, ఈ సందర్భంలో నేను ఒక విషయం గురించి మాట్లాడదలచాను. రోశయ్య గారికి నేను చెప్పబోయేది బాగా గుర్తు వుండాలి. ముఖ్యంగా కర్నూలు జిల్లా నుండి వచ్చిన మీకు కూడా బాగా గుర్తుంటుందని అనుకుంటున్నాను. 1954వ సంవత్సరం, నవంబర్ నెల 7వ తేదీన కర్నూలు నుండి వచ్చిన గవర్నమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ అవిశ్వాస తీర్మానం వచ్చింది కూడా మద్యపాన నిషేధంపైననే అని తెలియజేస్తున్నాను. రొడ్డం దొర గారు అసెంబ్లీ స్పీకర్‌గా ఆ కాలంలో వున్నారు.

నేను ఈ మధ్యనే అప్పటి రికార్డునంతా ఎందుకో అవసరమొచ్చి చదవడం జరిగింది. ఆ విషయమై సభకు మనవి చేసేదేమిటంటే, వావిలాల గోపాలకృష్ణయ్య గారు, రామోజీరావు గారు, మల్లాది సుబ్బమ్మ గారితో కలిసి, బ్రహ్మాండమైన ఉద్యమంగా ఊరు, ఊరు వెళ్లడం, ప్రజలకు చెప్పడం జరిగింది. ఇదంతా ఒక మాట చెప్పడానికే చెబుతున్నాను. ఆ రోజున వావిలాల గోపాలకృష్ణయ్య గారు మద్యపాన నిషేధం వద్దు, మద్యపాన నిషేధం ఉండడానికి వీలు లేదు అని కమ్యూనిస్టు పార్టీ, మిగిలిన ఇండిపెండెంట్ సభ్యులు కలిసి పెట్టినటువంటి తీర్మానానికి ఓటు వేశారు. దాని వల్ల, ఆ రోజున ఒక ఓటుతో అధికారం కాంగ్రేసు పార్టీ ప్రభుత్వం పడిపోవడం జరిగింది. అన్ని సంవత్సరాల తరువాత, ఇక్కడకు వచ్చి మళ్లీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు మద్యపాన నిషేధ కమిటీకి ఛైర్మెన్ అవడం జరిగింది. ఇదంతా కేవలం రికార్డులో వుండడం కోసమే నేను చెబుతున్నాను. ఆయన ఆరోజున కర్నూలులో ప్రభుత్వం పడిపోవడానికి కారణభూతులైనారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యులతో కలిసి అవిశ్వాసానికి ఓటు వేయడం కూడా జరిగింది. ఈ విషయం కేవలం రికార్డు కోసమే సభకు మనవిచేస్తున్నాను. ఇది ఆనాటి నుంచి ఎప్పుడు కాంగ్రేసు పార్టీ వెళ్లలేదు. కాంగ్రేసు పార్టీ కేంద్రంలో అధికారంలో వుండడం కోసం విశాఖపట్టణంలో ఆ విషయమై పెద్ద చర్చ కూడ జరిగింది.

రా. 7.20

మనము గాంధీగారిని మోసం చేయవద్దు. మనం ఏ పరిస్థితిలో ఉన్నామో తరువాత విషయం. మనం కాంగ్రెస్ పార్టీగా మోసం చేయడానికి వీలు లేదు. మద్యపాన నిషేధాన్ని కంటిన్యూ చెయ్యాలి. తెలంగాణా విషయాన్ని మనము ఆపాదించుకోవడానికి వీలు లేదు అని కాంగ్రెస్ పార్టీ తీర్మానం. ఖచ్చితంగా దీనికి నిలబడి సంజీవరెడ్డి గారు, నాగిరెడ్డి గారు బ్రహండమైన ఆర్గ్యుమెంట్స్ చేసుకున్నారు. నేను మనవి చేసేది ఏమిటంటే మద్యపాన నిషేధం అనేది కావాలసిందే. అది ఏ విధంగా రావాలి, ఏ విధంగా అమలు జరగాలి అనేటటువంటి వాటి మీద అన్ని రాజకీయపార్టీలు కలసికట్టుగా పనిచేస్తే దానివలన ప్రయోజనం, ఉపయోగం ఉంటుందని, ఇది కేవలం రికార్డులో ఉండడం కోసమే నేను చెబుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) :- వావిలాల గోపాలకృష్ణయ్యతోపాటు నేను కూడా 8 నెలలపాటు మద్యపాన నిషేధం కోసం వారితో కలిసి తిరిగాను. మద్యపాన ఉద్యమం రావడానికి కారణమని చెప్పబడుతున్న సీతమ్మ కథ రచయితని కూడా నేనే. సీతమ్మ కథ గురించి అడల్ట్స్ ఎడ్యుకేషన్ లో రాత్రిపూట పాఠాలు చెపుతూ ఉండేటప్పుడు, మద్యపానం వల్ల ఏ విధమైన నష్టం వస్తుంది, దీని వలన ఒక కుటుంబం, ఒక గ్రామం ఏవిధంగా దెబ్బతినిపోయింది, అని ఒక మహిళ ఆత్మకథ రూపంలో తనకు తాను చెబుతుంది. ఆ చెప్పడం అనే కథ వల్ల అది చదివిన తరువాత మద్యపాన నిషేధం వచ్చింది అనే నానుడి ఉంది. ఆ సందర్భంలో వావిలాలతోపాటు నేను తిరిగితే, మా మీద చాలా ఆంక్షలు విధించారు. ఆ తరువాత బిబిసి ఈ మద్యపాన ఉద్యమం, దానివలన వచ్చిన ఫలితాలు, మద్యపాన నిషేధం చేసినప్పుడు వచ్చినటువంటి పరిణామాలు, వాటి ఫలితాలమీద ఒక అధ్యయనం చేసింది. అలాగే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి హ్యూమన్ రిసోర్సెస్ డిపార్టుమెంట్ కూడా ఒక రిపోర్టును, దానికి సంబంధించి ఆ ఉద్యమము, దాని పూర్వాపరాలు, దాని వలన ఫలితాలు, దానిని అక్కడే ఆపకుండా ఇంకా ఏమైనా ప్రయత్నాలు ఆ విషయంలో చేసి ఉంటే బాగుండేదా, హాట్ డ్రింక్స్ని కాకుండా, సాఫ్ట్ డ్రింక్స్ని ఏమైనా ప్రమోట్ చేసి ఉంటే బాగుండేదా-మొత్తం ఇవన్నీ కలిపి ప్రభుత్వాన్ని ఏకరువు పెట్టదలచుకోలేదు కానీ, ఒక మాట వాస్తవం. చిత్త శుద్ధితో ఒక పద్ధతిగా పనిచేసినట్లయితే, మద్యపానాన్ని సంపూర్ణంగా నిషేధించడం సాధ్యం కాదు గానీ, నియంత్రించడం మాత్రం సాధ్యం అవుతుంది. ప్రభుత్వ పరంగా ఒక కాంపైన్ జరిపి, కొన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను. ఆ

విధంగా చేసినట్లయితే, ఖచ్చితంగా దీనిని తగ్గించవచ్చని రిపోర్టురులోనే ఉంది. మీరు ఆ హిస్టరీలోకి వెళ్ళారు కాబట్టి, దీనిలో భాగస్వామ్యం నాకు ఉంది కాబట్టి నాలుగు మాటలు చెప్పడం జరిగింది. It can be done. నేను రేపు సాయంత్రానికల్లా మద్యపానం పై నిషేధం విధించమని చెప్పడం లేదు. దీని వైఖరి పట్ల మాత్రం ఖచ్చితంగా, మార్పు రావాలని మాత్రమే చెపుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- మద్యపాన నిషేధాన్ని ప్రక్కత్రోవ పట్టించేది పక్కా రాజకీయ నాయకులే. హోటళ్లు పెట్టి, పెద్ద పెద్ద రాజకీయ పార్టీల నాయకులే ప్రజలచేత మద్యాన్ని త్రాగించడం, తినిపించడమనేటటువంటి కార్యక్రమాలు చేస్తుంటారు. రాజకీయ నాయకులే షాపులు పెట్టి, నడిపిస్తున్నారు. మీరు నమ్మితే నమ్మండి, లేకపోతే లేదు. ఇది వాస్తవంగా ఇప్పటికీ జరుగుతున్నది .

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య :- నాకు ఉన్న కొద్ది పాటి అనుభవంలో మద్యపాన నిషేధం సాధ్యం కావడం లేదని అనుకుంటున్నాను. మీలాంటి మంచి ఆలోచనలు, పుస్తకాలు వ్రాసి, పరిశోధనలు చేసినటువంటి మిత్రులు ఈ ఉద్యమాన్ని నియంత్రించవచ్చు అన్న మాటతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. నియంత్రించడం వేరు, మద్యపాన నిషేధం వేరు. ఇంతకు ముందు ప్రయత్నం చేసినప్పుడు మద్యపాన నిషేధమును చాలా పెద్ద పెద్ద వాళ్లు మొదలు పెట్టారు.

అధ్యక్షా, నేను పొరపాటు చేశాను, క్షమించమని కోరుతున్నాను ఇది Unending subject. నేను ఒక యావలో పడి గడియారం కూడా చూడకుండా మొదలుపెట్టాను. ఈ విషయాన్ని ఇంతటితో వదిలిపెట్టేసి, మరోసారి దీని గురించి మాట్లాడుకుందాము.

మిత్రులు కొన్ని ప్రధాన విషయాలు చెప్పారు. టోటల్ డెబ్ట్స్ రూ. 1,04,883 కోట్లు ఉంది. ఇది జి.ఎస్.డి లో 25.37%. Permited limits according to FRBM, Planning Commission and Finance Commission రెండూ కూడా కలిపి 35% of GSDP is permitted to raise total debts. But we are well within the limits 25.37. కనుక ఎవరూ కూడా ఈ అప్పు పెరిగిందని కాదు, అయితే ఒకటి తెచ్చే అప్పు గురించి నిన్నే చెప్పాను. అది క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కి ఉపయోగించాలి. అప్పుడు రాష్ట్రం బాగుపడుతుంది. రెండవది Half budject barrowings 2004-2005 దాకా ఉన్న మాట నిజం. ఇప్పుడు ఆ బారోయింగ్స్ అన్నీ కూడా బడ్జెట్‌లో చూపించడం జరిగింది. ఇవన్నీ కలిపి హాఫ్ బడ్జెట్ బారోయింగ్స్ అని అంటారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నటువంటి పరిస్థితులలో ప్రధానమైన రంగాలకి ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు ప్రధానమైన రంగాలకి 2009-10 సంవత్సరంలో రూ. 4,825 కోట్లు కేటాయించారు. అలాగే వెల్ఫేర్ పెన్షన్‌కి రూ. 2,004 కోట్లు, వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాంకి 2009-10 సంవత్సరంలో రూ. 5,000 కోట్లు, సబ్సిడీ ఫర్ రైస్ - రూ. 3,000 కోట్లు, పవర్ సబ్సిడీ - రూ. 5,040 కోట్లు, ఆరోగ్య శ్రీ (మెడికల్ అండ్ హెల్త్ కాకుండా) 625 కోట్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ పావలా వడ్డీ క్రింద రూ. 200 కోట్లు, క్రాప్ లోన్ క్రింద రైతాంగానికి కూడా పావలా వడ్డీ క్రింద ఇవ్వడానికి రూ. 240 కోట్లు, ఇలా కేటాయింపులు పెట్టడం జరిగింది. కనుక ఉన్నంతలో we have tried to do our best. మీ అందరి మంచి ఆలోచనలు కూడా దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తులో కూడా

ఇంకా జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రయత్నిస్తానని, ఈ రెండు అప్రాప్రియేషన్ బిల్స్‌ని పాస్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2009 (As passed by APLA) be taken into account".

(Pause)

The motion was carried and the Bill was considered.

**Clauses 2, and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title.**

MR. CHAIRMAN: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

"The Question is :

"That clauses 2 and 3, schedule, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. CHAIRMAN : I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2009.

SRI K. ROSAIAH : Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2009 (As passed by APLA) be passed."

MR.CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2009 (As passed by APLA) be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR. CHAIRMAN : The Question is :

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2009 (As passed by APLA) be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title.**

MR. CHAIRMAN : I shall now put the clauses to vote. There are no ammendments to clauses 2 and 3, schedule, clause 1, Enacting Formula and Long Title and there are before the House.

The Question is :

"That Clauses 2 and 3, schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

"The motion was adopted and clauses 2 and 3, schedule, Enacting Formula and Long Title were added to the Bill".

SRI K. ROSAIAH : Sir, I beg to move :

"That the Andhra Pradesh appropriation (No.2) Bill 2009, (As passed by APLA) be passed."

MR. CHAIRMAN : Motion moves.

The Question is :

"That the Andhra Pradesh appropriation (No.2) Bill 2009, (As passed by APLA) be passed."

The motion was adopted and the bill was passed.

**(iii) 2009 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు.**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

MR. CHAIRMAN: The Minister for Panchayat Raj will move the motion for taking into consideration of the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2009.

SRI J.C. DIWAKAR REDDY :(MINISTER FOR PANCHAYAT RAJ) :Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2009 be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved. Now discussion.

రా. 7.30

SRI J.C. DIWAKAR REDDY: Sir, ఇది చాలా చిన్న బిల్లు. పోయిన సెషన్‌లో మునిసిపల్ ఎమెండ్‌మెంట్ బిల్లు కూడా పాస్ చేశారు. ఈవ్వాళ వున్న పరిస్థితులలో ఈ రెండు సంవత్సరాలలో చాలా కార్యక్రమాలు చేస్తున్నారు పంచాయితీ అధ్యక్షులు, ఎంపిపి అధ్యక్షులు. మీకు తెలియనటువంటిది కాదు, ఈ వాళ పొలిటికల్ ప్రెషర్స్ చాలా ఎక్కువ వున్నందున కొన్ని కార్యక్రమాలు భయపడుతూ భయపడుతూ చేస్తున్న పరిస్థితులు వున్నాయి కాబట్టి వారికి అటువంటి యిబ్బంది లేకుండా ఆయా కార్యక్రమాలు సంపూర్ణంగా విజయవంతంగా చేయాలన్న ఉద్దేశ్యంతో వారందరూ వచ్చి అడిగిన ఫలితంగా దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. ఇది అందరికీ ఆమోదకరమైన బిల్లే . అందువల్ల దయచేసి చర్చ అవసరం లేదని భావిస్తున్నాను. దయచేసి దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గౌరవ పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థించక తప్పడం లేదు. ఎందుకంటే మేం కాదన్నా మీరు పాస్ చేస్తారు. కాకపోతే రెండు మూడు సలహాలు. దీనిలో సర్పంచ్‌ల మీద అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం లేదని నా అభి ప్రాయం. కారణం ఏమంటే, అది కూడా యిక్కడ మెన్షన్ చేశారు. వాళ్లు ప్రత్యక్ష ఎన్నికలలో గెలిచారు. డైరెక్టు ఓటింగ్ కాబట్టి యిది సర్పంచ్‌లకు వర్తించదని నా అభిప్రాయం .

రెండవది, 4 సంవత్సరాలు పెట్టారు. 5 వ సంవత్సరంలో కొత్త వారు వచ్చినప్పుడు కూడా ఏమీ ఉపయోగం వుండదు. పెట్టేదేదో 5 సంవత్సరాలకే పెట్టాలి. లేకపోతే 3 సంవత్సరాలు పెట్టినా బాగుండేదేమో. ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత మీరు గాని, మేము గాని దాదాపు ఎంపిపిలు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరూ పోటీపడితే రెండున్నర సంవత్సరాలు ఒకరు, రెండున్నర సంవత్సరాలు మరొకరు చేయాలని ఆ రోజు ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందాలకు యిబ్బంది వచ్చే అవకాశం వుంది. కాబట్టి వీలైతే మూడు సంవత్సరాలకు పెడితే, తర్వాత వారికి రెండు సంవత్సరాలకు అవకాశం వుంటుంది.

తర్వాతి పాయింట్, ఇవన్నీ లేకుండా గతంలో ఒకసారి ఎంపిపిలు గాని, సర్పంచ్‌లు గాని జడ్పి ఛైర్మన్లు గాని, మునిసిపల్ ఛైర్మన్లు గాని ప్రత్యక్ష ఎన్నికలలో గెలిచేలాగా ఎమెండ్‌మెంట్ ఏమైనా తీసుకు వస్తే, అదిగాని ఇంప్లిమెంట్ చేస్తే ఈ పదవులు నిలబెట్టుకోవడానికి తమ శక్తిసామర్థ్యాలు ఉపయోగించుకునేలా కాకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వైపు దృష్టి మరల్చుకోవడానికి అవకాశం వుంటుంది. కాబట్టి దీనిని పరిశీలిస్తే బాగుంటుంది. ఏమైనప్పటికీ ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ ఆర్. వెంకట్రామా రెడ్డి : అధ్యక్షా, ఈ పంచాయతీ రాజ్ బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తు న్నాను. ఎందుకంటే యిప్పుడున్న రాజకీయ పరిస్థితుల వల్ల నైతేనేమి, పరిపాలన పరిస్థితుల వల్లనైతేనేమి విపరీతంగా ఇన్‌స్టెబిలిటీ మండల ప్రెసిడెంట్లు, జెడ్‌పి ప్రెసిడెంట్లుకు అవుతోంది కాబట్టి దీని వల్ల ఆ యిబ్బందులు తొలగిపోతాయి. ఇది 5 సంవత్సరాలకు కాకుండా 4 సంవత్సరాలకు పెడితే కాస్త భయం వుంటుంది. రఘునాథ రెడ్డి గారు చెప్పినట్లు 3 సంవత్సరాలకు పెట్టడం మంచిది కాదు. అలాగే 5 సంవత్సరా లకు పెట్టడం సమస్యా కాదు. ఈ మాత్రమైనా భయం వుంటుంది కాబట్టి పరోక్ష ఎన్నికలకు ఈ త్రెట్ వుంటుంది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చాక పంచాయతీ రాజ్‌లో పటిష్టంగా చేయవలసిన కార్యక్రమా లలో యిదొకటి. గత తెలుగు దేశం ప్రభుత్వం అసలు పంచాయతీ రాజ్ వ్యవస్థను పట్టించుకోలేదు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ ఛైర్మన్‌గా జిల్లా పరిషత్ ఛైర్మన్లను చేయడం జరిగింది. ఇది ఎంతో మంచి నిర్ణయం. వేరే రాష్ట్రంలో మినిస్టర్లు వున్నారు. మన రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లు కన్వీనర్లుగా వున్నారు. కాబట్టి ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేస్తూ తెచ్చిన ఈ బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఈ బిల్లు యాక్ట్ కాగానే ఎఫెక్ట్ అవుతుంది. ఈ మధ్య నోటీసులు జారీ చేశాక అవిశ్వాస తీర్మానం పెడితే వాలిడ్ అవుతుందా?

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు నాలుగు సంవత్సరాల వరకూ పెట్టారు. కొన్ని మండల పరిషత్, జిల్లా పరిషత్తులకు అదివరకే పెట్టారు. అంటే ఎలెక్టు అయిన వారు 4 సంవత్సరాల వరకూ వుండకూడదా? గతంలోనే అవిశ్వాస తీర్మానం పెట్టి కొత్తగా ఛైర్మన్లు అయిన వారు వున్నారు. వాళ్లకు 4 సంవత్సరాలకు పదవి పూర్తి అయిపోతుందా? లేక జిల్లా పరిషత్తు ఏర్పడి 4 సంవత్సరాల తర్వాత మళ్లీ పెట్టే అవకాశం వుంటుందా? ఈ క్లారిఫికేషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ఇందులో పెద్దగా ఏమీ లేదు. ఇది మొదటి నుంచి 4 సంవత్సరాలు. ఈ బిల్లు ఎఫెక్టులోకి ఎప్పుడు వస్తుంది అంటే శాసన సభ, కౌన్సిల్ ఆమోదం తెలిపిన తర్వాత, గవర్నరు గారి ఆమోద ముద్ర పడిన తర్వాత యిది ఎఫెక్టులోకి వస్తుంది తప్ప అంతకుముందు రాదు. తర్వాత, వారు చెప్పినట్లు యిప్పటికే ఈ సభ, ఆ సభ మునిసిపల్ యాక్టులో ఎమెండ్‌మెంట్ చేశారు కాబట్టి దీనిని తప్పక చేయాల్సి వచ్చింది. మళ్లీ దీనిలో రెండో అభిప్రాయం వుండాల్సిన అవసరం లేదు. 4 సంవత్సరాల తర్వాత అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చు. వారు చెప్పినట్లు అగ్రిమెంట్ అనేది పెద్ద మనుషుల మధ్య అవుతుంది. రెండున్నర సంవత్సరాల తర్వాత ఆ అగ్రిమెంట్ ప్రకారం వారు చేసేది రాజీనామా తప్ప అవిశ్వాస తీర్మానం కాదు. కాబట్టి దానికి ఎలాంటి భంగం కలగదు. ఈ బిల్లును ఆమోదించ వలసిందిగా సభను కోరుతున్నాను.

MR. CHAIRMAN:- The question is :

“That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2009 (As passed APLA) be taken into consideration.”

( Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title**

MR. CHAIRMAN: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1,Enacting Formula and Long Title and they are before the House.

MR. CHAIRMAN :- The question is :

“That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

( Pause )

The motion was adopted and Clause 2, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

MR. CHAIRMAN : - I shall now request the Minister for Panchayat Raj to move the motion for passing the Bill.

SRI J.C. DIWAKAR REDDY:- Sir, I beg to move :

“That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2009 (As passed by APLA) be passed.”

MR. CHAIRMAN:- Motion moved. The question is :

“That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2009 (As passed by APLA) be passed.”

( Pause)

The motion was adopted and the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2009 was passed.

<u>సభా కార్యక్రమం</u>

<u>రిటైర్ అవుతున్న గౌరవ సభ్యులకు వీడ్కోలు మరియు ఎన్నికైన సభ్యులకు స్వాగతం గురించి.</u>

మిస్టర్ ఛైర్మన్ : హౌస్ కాన్సిస్టిట్యూట్ చేసి దాదాపు రెండు సంవత్సరాలు అవుతోంది ఒక నెల తక్కువగా. మీ అందరి సహకారంతో సక్రమంగా, సంతోషంగా జరుపుకున్నాము. అందరు సభ్యులూ కూడా చాలా గౌరవ ప్రదంగా, శ్రద్ధతో హాజరై ప్రజా సమస్యలపై సమర్థవంతంగా చర్చించి , మంచి ఆదేశాలు కూడా యివ్వడం జరిగింది. ఈ యొక్క రిటైర్ అయిన 29 మంది గౌరవ సభ్యులలో ఎలక్టై వచ్చిన వారు సర్వశ్రీ తిప్పే స్వామి, షబ్బీర్ అహమ్మద్, కె.ఆర్. అమోస్, ఎన్. రాజలింగం, ఆర్. పద్మరాజు, శింగం బసవ పున్నయ్య, కె.యాదవ రెడ్డి, ఐలాపురం వెంకయ్య, కె.ఎస్. లక్ష్మణ రావు, డా. కె. నాగేశ్వర్, దిలీప్ కుమార్ తిరిగి ఎలెక్టు కావడం జరిగింది. ఈ 29 మందిలో 18 మందికి రెండు సంవత్సరాల టెర్మ్ ఈ రోజు ఆఖరు. వారు సర్వశ్రీ మహమ్మద్ సుల్తాన్ అహమ్మద్, కె. బాపిరాజు, ఎమ్. మాణిక్య రావు, పి.గోవర్ధన రెడ్డి, వెంకట రమణా రెడ్డి, జి.వి.శేషు, సోమేశ్వర రావు , నేతి విద్యా సాగర్, వి.భూపాల్ రెడ్డి, ఆర్. వెంకట్రామ రెడ్డి, భట్టి విక్రమార్క, సి.ఎస్. సుధాకర్ రావు, రేవంత్ రెడ్డి, ఎన్. శేషా రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావు, బి. కమలాకర్ రావు, శ్రీమతి రత్న కుమారి, శ్రీ షేక్ హుస్సేన్. ఈ 18 మందికీ ఈ సెవెంత్ సెషన్ ఏదైతే వుందో అది వీరికి లాస్ట్ సెషన్. మనందరం కూడా మరొకసారి దీవించి, వారు కూడా మరలా ఎలెక్టై రావాల్సిందిగా హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను.

రా. 7.40

వారు ప్రజా సేవకు అంకితమై మళ్లీ తిరిగి ఎన్నికై రావాలని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు :అధ్యక్షా, ఇప్పుడు మీరు చెప్పారు. అది ఫైనల్. మళ్లీ మీరెందుకో మాకు అవకాశం ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెప్పే ప్రతి విషయం కూడా ఈ సభ్యులందరికీ వర్తించాలనే ఉద్ధేశ్యంతో నేను పేర్లను చెప్పడం జరిగింది.

శ్రీ పాలడుగు వెంకట్రావు :అధ్యక్షా, మీరు పేర్లు చెప్పారు. అవన్నీ కూడా రికార్డ్స్‌లో ఉన్నాయి. ఈ పెద్దల సభకి పెద్దలు రోశయ్య గారు మళ్లీ రావడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : నేను చివర్లో రోశయ్య గారి గురించి చెపుతాను. I reserved that for me.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు ఈ సభకి మళ్లీ ఎన్నికై వస్తున్నందుకు నేను అభినందిస్తూ, స్వాగతిస్తున్నాను. మళ్లీ మేమిద్దరం కలిసి పనిచేయడానికి అవకాశం ఉంది. పెద్దలు రోశయ్య గార్ని నేను విద్యార్థిగా 1962వ సంవత్సరంలో చూశాను. రాజాజీ, రంగా గారి శిష్యునిగా భారతదేశంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడిగా ఆయన్ని నేను చూడడం జరిగింది. ఆ రోజుల్లో మైకులు పెద్దగా లేకపోయినా, 20,30 వేల మంది జనం ఉన్నప్పటికీ ఆయన మాట అందరికీ వినిపించేది. నేను దూరంగా కూర్చొన్నా వినపడేది. ఇప్పటికీ రోశయ్య గారు ఆ స్టైల్‌ని వీడలేదు. ప్రజాస్వామ్యం పట్ల ఆయనకు ఉన్న అభిరుచి మారలేదు. చేనేత కార్మికుల విషయంలో, అనేక సంవత్సరాలుగా ఆయన చూపినటువంటి విలువలపైన ఏ రకమైన తేడా లేకుండా ఇప్పటికీ ఆ విషయాలపైన ఆయన పోరాటం చేస్తూనే ఉన్నాడు. గతంలో నేను ఆయన సహచర

మంత్రిగా ప్రభుత్వంలో పనిచేశాను. ఎమ్.ఎల్.సి.గా ఇద్దరం ఇదే సభలో ఉండేవారం. ఆయన ప్రక్కనే కూర్చొనేవాణ్ణి. ఆనాడు మీరు కూడా సభలో ఉన్నారు. చెంగారెడ్డి, రాఘవాచారి గారు కూడా ఉండేవారు. చాలా పెద్ద పెద్ద ప్రముఖులు అనాడు ఉండేవారు. నాకు 30 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, 1972వ సంవత్సరంలో ఎమ్.ఎల్.సి.గా నేను ఈ సభకి వచ్చినప్పుడు, వారు నాకు చక్కని ట్రైనింగ్ ఇచ్చారు. ఆ ట్రైనింగ్ నేను ఇప్పటికీ మర్చిపోలేను. నేడు, రోశయ్యగారు ఈ సభకి వచ్చి ఎక్కడ కూర్చేంటారో నాకు తెలియదు. కానీ, వచ్చే సభలో మాత్రం నేను సీటు మార్చుకొని ఆయన ప్రక్కనే కూర్చొంటాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి కావాలనే కోరికను మీరు కోరికను చెప్పకనే చెపుతున్నారు. మీరు చాలా తెలివి కలవారు.

(సభలో నవ్వులు)

శ్రీ పాలడుగువెంకటరావు : మంత్రి పదవి కావాలని నేను అనలేదు. వారి ప్రక్కన కూర్చొని ట్రైనింగ్ తీసుకొన్నాను కాబట్టి వారి ప్రక్కనే మళ్లీ శిష్యునిగా కూర్చోవాలనే కోరికను వెల్లడిస్తున్నాను. చాలా మంది సభ్యుల పేర్లు చెప్పారు. ఔట్ గోయింగ్ ఎవరైతే ఉన్నారో, వారందరూ అతి ప్రేమగా మనతో గానీ, ప్రతిపక్షంతోగానీ ఎక్కడా గొడవలు పడకుండా ఉన్నారు. ఇది పెద్దల సభ అన్న గౌరవంతోనే అందరూ మెలిగారు. ఈ వాతావరణానికి విత్‌డ్రా ఔతున్నందుకు నాకు బాధగా ఉంది. వారందరు తిరిగి రావాలని కోరుకొంటున్నాను. మిత్రులు ఆమోస్ గారు, వెంకయ్య గారు మంచి మెజారిటీతో తిరిగి ఎన్నికై వచ్చారు. రాజలింగం గారు, యాదవరెడ్డి గారు అనేమంది మిత్రులు సభలో ప్రస్తుతం హాజరుకాకపోయినా వారందరికీ స్వాగతం చెపుతున్నాను. విత్‌డ్రా అవుతున్న సభ్యులు తిరిగి ఇక్కడకు వస్తారా, పార్లమెంట్‌కి వెళతారా తెలియదు. కానీ, వారంతా ప్రజా ప్రతినిధులుగా, ప్రజలకు నాయకత్వం వహించాలని కోరుతూ వారందరికి నేను బెస్ట్ విషస్ చెపుతున్నాను. రోశయ్య గారు తిరిగి ఈ సభకి వచ్చినందుకు చాలా సంతోషంగా వుంది. ఈ భారతదేశంలో ఒక విశిష్టమైన వ్యక్తిగా రోశయ్య గారు ఉన్నారు. ఆయన ఈ సభకి తిరిగి వచ్చినందుకు నేను స్వాగతం చెపుతున్నాను. రోశయ్య గారు కష్ట పడకుండా ఉండాలని డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు చాలా చక్కని నిర్ణయం తీసుకొన్నారు. ఆయన సర్వీసెస్ చాలా చక్కగా ఉపయోగించుకోవాలని ఈ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ శాసనపరిషత్ కంటిన్యువస్ ఇన్‌స్టిట్యూషన్ అయినందున ప్రతి రెండు సంవత్సరాలకు ఈ అనుభవాలు వస్తూనే ఉంటాయి. కంటిన్యువస్ ఇన్‌స్టిట్యూషన్‌గా రాజ్యసభ, కౌన్సిల్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెలాఖరుకి కొంత మంది సభ్యులు రిటైర్ అవుతున్నారు. కొంత మంది సభ్యులు తిరిగి ఎన్నిక కాబడి ఇక్కడకు వచ్చారు. రోశయ్య గారు ఇక్కడకు రావడం ఆనందించాల్సిన విషయం. కౌన్సిల్లో ఛైర్మన్ గారి సారథ్యంలో గత రెండు సంవత్సరాలుగా సభ సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి. ఇక్కడ ఉన్న సభ్యుల్లో చాలా మంది శాసనసభలోనూ, శాసనమండకలిలోనూ మంచి అనుభవం ఉంది. ఆవేశకావేశాలకు ఎక్కువగా లోను కాకుండా, వీలైనంత ఎక్కువ సమయాన్ని చర్చలు జరుపుకొనేందుకు అవకాశం ఇచ్చా రు. ఆ శాసనసభ డిబేట్స్‌ని కవర్ చేసే కొంత మంది పత్రికా విలేఖరులు ఇక్కడకు వచ్చి కూర్చొని సభలో జరుగుతున్న డిబేట్స్‌ని చూశారు. వారు నా దగ్గరకు వచ్చి ఇక్కడ ఇంత క్వాలిటీ ఆఫ్ డిబేట్స్ ఉంటాయని తాము అనుకోలేదని వారు అన్నారు. మన తాలుకా డ్యూటీ మనం సక్రమంగా చేస్తున్నామా అన్న శ్యాటిస్‌ఫ్యాక్షన్ మనందరికి ఉండాలి. అది ముఖ్యం. ఛైర్మన్ గారితో పట్టు పట్టి ఆయా అంశాలను చర్చించాలని

కోరడం, వారు అంగీకరించడం జరుగుతోంది. లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి రోశయ్య గారు బి.ఎ.సి కమిటీలో మీకు ఏ ఏ అంశాలపై చర్చించాలని అనుకొంటున్నారో అవి చెప్పండి, వాటన్నిటినీ మీరు పెట్టుకోండి అని ఏమీ రిస్ట్రిక్షన్స్ లేకుండా అనడం జరుగుతోంది. ఛైర్మన్ గారు, రోశయ్య గారు ఏ అంశాన్నైనా సభలో చర్చించుకోవచ్చని, కాకపోతే టైమ్ అడ్జస్ట్ మెంట్ చేసుకోవాలని సూచించిన విషయాన్ని మేము చంద్రబాబునాయుడు గారి దృష్టికి కూడా తీసుకువెళ్లగా, వారు కూడా అప్రీషియేట్ చేయడం జరిగింది.

రోశయ్య గారు సభకి రావడమంటే పూర్వపు కాంతి తిరిగి రావడంగానే ఉంది. ఆనాడు రోశయ్య గారు కౌన్సిల్ మెంబర్‌గా పాపులర్. ఆ రోజుల్లో మేము కౌన్సిల్‌కి వచ్చి వీరిని చూసే వారం. శాసనసభలో సుందరయ్యగార్ని చూసేవారం. అపోజిషన్ లీడర్స్ ఎక్కువగా అట్రాక్ట్ చేసే పరిస్థితి ఉండేది. ఆనాడు చెన్నారెడ్డి గార్ని వీరు మాటలతో బెదిరించే వారు. చెన్నారెడ్డి గారి మీద చేసిన వ్యాఖ్యలన్నీ రికార్డ్స్ చదువుతుంటే తెలుస్తుంది. ఆనాడు అంత ఫెరోషియస్ గా ఉండే రోశయ్య గారు, ఇప్పుడున్న ప్రతిపక్షనాయకులకు మాత్రం అంత ఫ్రీడం ఇవ్వడం లేదు. మళ్లీ వారు ప్రతిపక్షనాయకులైతే, ప్రతిపక్ష నాయకుని హోదాకు మా కంటేఎక్కువ న్యాయం వారు చేసినవారౌతారు. ఈ సీటుకి మరింత హుందా తీసుకువచ్చే పరిస్థితి రావడం జరుగుతుంది.

రా. 7.50

తర్వాత ముఖ్యంగా ఏమిటంటే కౌన్సిల్‌కి ఎవరైతే మెంబర్స్‌గా వున్నారో యింకా కొన్ని గ్రామ్స్ యాడ్ అవ్వాలి. ఎందుకంటే యింకా విలువలు రాలేదు. మొన్న మీరు రాలేదు. దీని మీద యిక్కడ ఎక్కువ చర్చించడం జరిగింది. ఇంకా కొన్ని ప్రివిలేజెస్ గాని, కొన్ని న్యాయం చేయడం గాని జిల్లా స్థాయిలో గాని, స్థానిక స్థాయిలో గాని, అధికారుల స్థాయిలో గాని జరగాల్సినవి కొన్ని వున్నాయి. వాటన్నింటి మీద మీరు యిక్కడ మెంబర్ అయ్యారు కాబట్టి కాన్సన్‌ట్రేట్ చేయడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా కాన్సన్ట్రేట్ చేసి దానికి మరింత పరిపుష్టిని చేకూర్చే విధంగా ,రోశయ్య గారు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా రోశయ్య గారికి , మళ్లీ ఎలక్టు అయినటువంటి పెద్దలందరికీ, సోదురులందరికీ కూడా మా అభినందనలు తెలియపరుస్తున్నాను. అలాగే, రిటైర్ అయిపోతున్నటువంటి సభ్యులందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అలాగే, వారందరూ కూడా ఏదో ఒక చట్ట సభలో సభ్యులు కావాలని ఆశిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినటువంటి ఛైర్మన్ గారికి ధన్యవాదాలు. ఛైర్మన్ గారు, ఎవరు ఏ సీటులోకి మారినా కూడా మీరు అక్కడ నుంచి మారరు. ఎందుకంటే సభ్యులు యిటు నుంచి అటు, అటు నుంచి యిటు , లెఫ్ట్ నుంచి రైటుకు, రైటు నుంచి లెఫ్ట్‌కు మారడానికి అవకాశం వుంటుంది. కాని తమరి సీటు మాత్రం మారదు. అది ఎప్పుడూ వుండేటువంటి సీటు. కాబట్టి మీరు ఆ సీటులోనే, అక్కడే వుంటూ, మా అందరికీ కూడా తగినటువంటి సలహాలు యిస్తూ సభను నడపాలని కోరుతూ, ఆకాంక్షిస్తూ, మరొకసారి తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : చాలా సంతోషం. ప్రత్యేకించి రోశయ్య గారు 24 సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ హౌస్‌లోకి మెంబర్‌గా రావడం మనందరికీ కూడా చాలా సంతోషం. His becoming Member of this House certainly strengthens the House and its functioning. He is always a friend, philosopher and guide to this House. On this occasion, I would like to extend my best wishes to Sri Rosaiah Garu and his family members. Thank you all.

Now, I would like to read statistics pertaining to VII Session of Andhra Pradesh Legislative Council, held from 02-02-2009 to 12-02-2009.

**7వ సమావేశపు గణాంక వివరముల పట్టిక**

**02-02-2009 నుండి 12-02-2009 వరకు**

**(అనుబంధము)**

I heartily welcome Sri Laxmana Rao garu to this House. (Addressing Sri N. Laxaman Rao) Laxaman Rao garu, on behalf of this House, I would extend warm welcome to you. We all wish you best of luck.

Now, with the consent of the House, I would adjourn the House Sine Die.

(The House adjourned Sine Die at 7-57 PM on Tuesday, the 12th day of February, 2009)

* * * * *